Madras University Telugu Series—No. 10.

GENERAL EDITOR
K. RAMAKRISHNIAH, M.A.

GOVERNMENT ORIENTAL MSS LIBRARY
20 OCT 1943
TRIPLICANE P.O., MADRAS
Tel 835

PARATATVARASAYANA

BY
ISWARA PHANIBHATTA

835

Madras University Telugu Series—No. 10.

PARATATVARASAYANA

BY

ISWARA PHANIBHATTA

EDITED BY

K. RAMAKRISHNIAH, M.A.,

Head of the Telugu Department

AND

S. LAKSHMIPATHI SASTRI,

Junior Lecturer in Telugu.

GOVERNMENT ORIENTAL MSS LIBRARY
20 OCT 1943
TRIPLICANE P.O., MADRAS

DOCTRINA VIM PROMOVET INSITAM

UNIVERSITY OF MADRAS

1941

Price Rs. 1—8—0

835.

PRINTED AT
THE MADRAS LAW JOURNAL PRESS,
MYLAPORE, MADRAS.
1941

మద్రాసు విశ్వవిద్యాలయాంధ్రగ్రంథమాల నెం. 10.

పరతత్త్వరసాయనము.

ఈశ్వర ఫణిభట్ట
విరచితము.

సంపాదకులు :
కోరాడ రామకృష్ణయ్య, ఎం.ఏ.
శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రి

తెలుఁగుశాఖ
ప్రాచ్యపరిశోధనసంస్థ
మద్రాసు విశ్వవిద్యాలయము.

మద్రాసు లా జర్నల్ ముద్రణాలయమున
ముద్రితము.

1941

వెల రూ. 1—8—0

GOVERNMENT ORIENTAL MSS. LIBRARY
20 OCT 1943
TRIPLICANE P.O., MADRAS

PARATATVARASAYANA

BY

ISWARA PHANIBHATTA.

This is one of the very few Prabandhas in Telugu Literature that have Vedanta or Philosophy for their theme. Telugu poets of the Prabandha period generally selected as their theme some Purānic legend or other that would lend itself more conveniently for the development of the sentiment of Sringara which is considered as the foremost of all *Rasas*. But it was Nandi Mallayya and Ghanta Singayya the joint poets of the later half of the 15th century A.D. that have adopted the subject of a Philosophic Drama in Sanskrit, namely, the *Prabodhachandrodaya*, as the theme for the composition of a prabandha in Telugu. It is perhaps the example of these joint poets that encouraged Phanibhatta to adopt a philosophic theme in his prabandha Paratatvarasayana, though at the same time, it must be admitted, that we are not in a position to say with any amount of certainty that Phanibhatta succeeded the authors of *Prabodhachandrodaya*. Anyhow, although the work of Paratatvarasayana does not supply us with any material which would help us in determining the date of its author, the classical dignity of the style and the prabandha mould into which the theme has been cast do not seem to allow us to remove him very far from the times of Nandi Mallayya and Ghanta Singayya.

Paratatvarasayana, as mentioned above, is a philosophic work in five chapters cast into the prabandha mould according to the fashion of those times. The general setting of the work has been borrowed from *Mahābhārata*, though, as regards the subject and treatment, the author liked to have his own way like other poets of the prabandha period, who would borrow a topic from puranic legend and make suitable alterations of their own in the treatment of that subject. Phanibhatta has adopted the setting from *Mahābhārata*, Anusasanika Parva, where Suta being asked by the Rishis of the Nimisāranya, as to the best method of attaining Salvation or Mukti, is said to have narrated to them the Hara-Sanat Kumāra Samvāda as described by Bhīsma to Yudhīstira when questioned by the latter. But in the introductory portion of the work Phanibhatta did not make any particular mention of this fact, *viz.*, that he was adopting the story of Harasanatkumāra samvāda from *Mahābhārata*, as mentioned

by Veeresalingampantulu in his 'History of the Telugu Poets', nor does the name given by the author to the work indicate any such idea. From the manuscripts available to us, it appears that Phanibhatta wanted to write a Prabandha dealing with Paratatva, the final goal or the Ultimate Truth, as taught to him by his Guru Sadānandāvadhūta to whom this work has been dedicated. He has already dedicated to him his body, mind, life and wealth 'artha-prana-manah-kāyambulu', and by way of dedicating his speech also he composed this kāvya. Even in this he would only repeat the teachings of his guru as a pet parrot repeats the story of Rāma. It is for doing so that he seems to have borrowed the setting of the story from *Mahābhārata*, where the sages ask Suta about the best way of attaining Salvation. The question is answered straightway. Knowledge attained through Sānkhya and Yōga developed by intense devotion to Hari is said to be the only way for liberation and in support of this idea the Harasanatkumāra samvāda as narrated by Bhīsma to Yudhīstira in the Dāna-Dharma-Parva of Anusasanika Parva of *Mahābhārata* is brought in. This Samvāda between Siva and Sanatkumāra, which is found only in the southern recension of the *Mahābhārata*, seems to be a later interpolation, wherein Sanatkumāra explaining at the request of Siva the true nature of Sānkhya and Yōga to him finds occasion to extol the greatness of Hari, the Nārāyana before him. Phanibhatta also seems to have got Vaishnavite tendencies and though his main object was to explain in a popular manner the principles of Sānkhya and Yōga as means of final liberation, he managed to indicate his leanings towards Vishnu by singing his praise here and there in the manner and style of Potana in his Bhāgavata.

The introduction of Siva in the connection mentioned above has also been made use of by the poet for his own poetic-rather *'prabandhaic'* purposes. It is almost a general tradition among the Prabandha poets in Telugu that they should find some opportunity or other to introduce at least some of the eighteen traditional descriptions, *viz.*, that of a city, mountain, seasons, risings of the Sun and the Moon, etc., etc., in connection with the story of the hero most probably a Sringara Nāyaka. It is perhaps in obedience to that Prabandha traditi n that our poet finds an opportunity in this incident for an elaborate description of the mount Kailās, and of the city of Kailāsa on it, the capital of Siva—the so-called hero of the poem here—wherefrom he is described as ruling the three worlds and giving audience to various groups of celestial deities, seated in his court-hall on a diamond throne of dazzling brilliance. Then in the strict Prabandha style there is a description of the Spring Season and of the night fall on a particular day, of the

rise of the Moon and Śiva spending a happy night with Pārvati. Hearing the eulogistic songs of the bards this emperor of the three worlds rises at daybreak, bathes in the rose water handed over to him in golden vessels by the women in attendance, decks himself in tiger's skin and having the curved moon as an ornament on his head and snakes for his girdle, enters the court hall with his consort Pārvati, stays there for a while receiving the salutes and hearing the praises of gods. Then he goes out with a desire to see the forest scenery, enters Brindāvana, meets the sage Sanatkumāra in a hermitage, expresses his desire to have a talk with him, and questions him about the way of attaining Supreme Knowledge. Then Sanatkumāra in all humility sings in praise of Sadānanda parabrahma who is said to be also in the form of Hari. Here Phanibhatta seems to identify his Guru Sadānanda with the Supreme Lord in the form of Hari, and sings in his praise through the mouth of Sanatkumāra, who begins his discourse on Supreme Knowledge by declaring that it can be obtained only through Sānkhya and Yōga developed by devotion to the Lord Hari. Karma also leads indirectly to Supreme Knowledge and so he deals with the Karma Yōga in the first Āswāsa. In the second and the third the poet deals with Sānkhya, the former particularly with aparasānkhya, *i.e.*, the origin and development of the world through Māya, and the latter with para-sānkhya, regarding the nature of the Supreme Soul. In the fourth Āswāsa, Yōgatantra is dealt with. Here Yudhīstira is puzzled and asks Bhīsma thus: "It is said that Liberation can be obtained by Sānkhya. How can Yōga also affect the same purpose? Is it not a fact that different causes bring about different effects? I am perturbed. Please explain." Bhīsma then says, "there is not much difference between Sānkhya and Yōga; only as much as there is between Ghee and Butter", and explains by saying that the knowledge of the Supreme Soul determined by Sānkhya can be attained by the practice of Yōga. This again is of four kinds: Mantra Yōga, Laya Yōga, Hatha Yōga and Raja Yōga. Under Hatha Yōga Śiva seems to have taught 84 lakhs of āsanās. Other sages practised only 84. Of them only four have been mentioned here, of which Siddhāsana is said to be the best and most useful in practice. In the fifth Āswāsa, Rāja Yōga has been described. This is the only thing that can lead to final beatitude. None of the others, including Sānkhya, can lead to it, though they may help in their own way. Herein the Astāngās have been described with their spiritual significance, and they are said to lead eventually to Samādhi—a state free from opposites and from all kinds of change, which is also described as Unmani-avastha or Amanaska-yōga.

The Poet Phanibhatta though dealing in this Prabandha with a philosophic theme which is generally considered as dry or abstract, has managed to create a lively interest in it, by treating the subject in a clear and popular manner and in the simple flowing style of the purānic poets. The philosophic subjects like Sānkhya and Yōga have no doubt been dealt with from the sāstraic point of view in various purānas and other works, but Telugu poets like Potana, Phanibhatta, Vēmana, etc., seem to have tried to give a more popular treatment or a practical turn to the old teachings of Philosophy with a view to bring them within the easy reach of the work-a-day Telugu world. Thus has developed a philosophic branch of Telugu Literature, which like the Telugu Prabandha, though taking its source from the original fountain of Sanskrit Literature, traversed new fields and attained a development of its own. Some have adopted the Prabandha form while others have taken to the Dvipāda metre for the sake of a wider appeal. Vēmana has chosen the indigeneous metres, Kanda, Gīta, Ātaveladi and found in them easy and effective vehicles of his philosophic thought. Many other works of this branch have been written in prose, sometimes in the colloquial language so that they may have more popular appeal. There are even a few new schools of philosophy started by some saints belonging to the lower classes of society in the Telugu country, whose teachings are propagated by means of songs, ballads and sayings which not having been composed in the literary standard language are not generally accorded a place in Literature.

One important work which draws our attention in connection with this branch of Literature is "*Sitaramanjaneyam*" by Parasurāma Pantulu Lingamurty of Maṭṭivāda near Warangal, Nizam's dominions. Lingamurty was a devotee of Rāma and a disciple of Mahādeva Yōgi from whom he received initiation into Rāmatāraka Mantra. This Guru in the form of Rāma appeared to him in a dream and asked him to write a prabandha developing into a fit theme "*Sreerāmahridaya*" which is in the form of a conversation between Rāma and Sīta as found in the *Adhyātma Rāmāyaṇa* which formed a portion of the *Brahmānda Purāṇa*. This Adhyātmarāmāyaṇa of the Brahmānda Purāṇa is again in the form of a conversation between Śiva and Pārvati. Thus we see another point of parallelism between Phanibhatta's work and this *Seetarāmānjaneyam*. The fact that the theme happened to be originally in the form of a conversation between Śiva and Pārvati (just as the Hara-Sanatkumāra-Samvāda of the *Mahābhārata* in the case of Phanibhatta's work) gave an opportunity to the poet Lingamurty to begin his story with an elaborate description of the Kailāsa and of Śiva, its sole monarch after the manner of Phanibhatta. Like

him Lingamurty deals mainly with Yōga, and its three aspects, the chief among them being the Rāja Yōga, all the others leading to it. The work consists of three Āswāsas of which the first deals with Thāraka yōga, the second with Sānkhya yōga and the third with Amanaska yōga. The style is flowing like that of Phanibhatta and so simple and clear that the abstract ideas of Vedanta and Yōga are made sufficiently interesting. Thus the work of Lingamurty seems to have been modelled on that of Phanibhatta.

The following are some of the important independent works in Telugu that can be brought under this philosophic branch of Telugu Literature. Most of them are unpublished.

1. *Prabodhachandrodaya*—a prabandha in adaptation of the Sanskrit Drama of the same name by Nandi Mallayya and Ghanta Singayya.
2. *Seetarāmānjaneya Samvādamu*—by Parasurāma Pantulu Lingamurty.
3. *Sukacharitamu*, *Vivekasāramu*, *Nāradaparamesthi Samvādamu*, *Vedanta Kirtanalu* — by Parasurāma Pantulu Ramamurty.
4. *Rājayōgasāramu*—by Tarigonda Venkamma in Dvipada metre.
5. *Krishnārjuna Samvāda* or *Yōga Sāstra*—by Venuganti Dattoji Pandit.
6. *Kapilagosamvādamu*—by Kondubhattu.
7. *Vivekasindhu*—by Veginati Kondanarya
8. *Paratatva Prakasika* in 8 Āswāsas—by Penumatcha Buchchiraju.
9. *Jivaprobodha*, in 4 Āswāsas—by Vāsudeva Yōgi.
10. *Gurusishya Samvādamu*, in Dvipada metre—by Yōgananda Swami.
11. *Sivajnanamanjari*, in Dvipada metre—by Paramananda Tirtha Yati.
12. *Ajnanadhvanta Chanda Bhaskaramu* in Prose—by Khambhampati Amareswara Sastri.
13. *Sātvikabrahmavidyavilasamu*, in Prose.
14. *Swarūpopaya Purushārtha Nirnayamu*, in Prose.
15. *Sūksmathamvida Vilasamu*
16. *Swatmarama Suka Saramu* — (15–16) by Kommadi Subbaraya Kavi.
17. *Akhandananda Bōdha Paratatva Sāramu*—by Bhumananda Rāmavadhuta.

18. *Advaita Sudhanidhi,* in verse, in four parts.
19. *Jīvabrahmaikya Rājayōgāmrita Sāramu,* in Prose.
20. *Muktichintamani*—by Mallikarjuna Kavi.

Besides these there are innumerable works in Prose and in song. Some of them go by the name of a particular saint or the propounder of a particular theory, as

1. Ēgantivari Vachanālu.
2. Kōtappagāri Kīrtanalu.
3. Achala Guru Bōdha.
4. Veerabrahmamgāri Vachanālu.
5. Jīvayerukala Kuravanji.
6. Totavāri Vachanamu.

All these show how the Vedantic ideas have been propagated among the masses by certain saints or gurus who have emanated even from the lower classes of Society.

This Paratatvarasayana of Phanibhatta is to be considered as one of the pioneer works in the Vedantic branch of Telugu Literature which in itself speaks high of the general culture of the Andhras.

K. R.

పరతత్త్వరసాయనము.

పీఠిక.

పరతత్త్వరసాయన మీశ్వరఫణిభట్ట విరచితమగు నాంధ్ర ప్రబంధము. సంస్కృతమునఁ బురాణేతిహాసముల శైలి వేఱుగను మహాకావ్యముల శైలివేఱుగను స్పష్టముగాఁ గనఁబడుచున్నది. ఆంధ్రమునఁ బురాణేతిహాసములఁ దెలిఁగించినవారు కావ్యశైలినే సాధారణముగా నుపయోగించి వానిని బ్రబంధపదముతోనే వాడిరి. కావుననే తిక్కన సోమయాజి భారతభాగములను బ్రబంధములని తెలిపినాఁడు.

క్రమముగాఁ బురాణేతిహాసములలో నొక కథాభాగమును స్వీకరించి వీరశృంగారరసములలో నొకదానిని బ్రధానముగాను మిగిలిన రసములను గౌణముగాను గ్రహించి సంస్కృత మహాకావ్యములలో నుండఁదగిన పురవర్ణనాద్యష్టాదశవర్ణనలలోఁ గొన్నిటినైనను ముఖ్యముగాఁ జేర్చి తత్తద్రసోచిత వృత్తిరీతులసంస్కృత(మార్గ)పద్ధతిని దేశీయ(దేసి)పద్ధతిని జేర్చి రససంపూర్ణముగ రచించిన కృతులను బ్రబంధములని విశేషాఖ్యతో వ్యవహరించుట యాంధ్రకవి సంప్రదాయసిద్ధము. ఆ ప్రబంధములను మహాకావ్యము లనియు వాడిరి.

కేవలము వీరశృంగారములనేకాక ధర్మమునుగాని భక్తినిగాని ప్రధానముగాఁ గొని రచించిన హరిశ్చంద్రోపాఖ్యానము, పరమయోగివిలాసము మొదలగు ప్రబంధములు కొన్ని గలవు. వానిలో నేదియో యొక సందర్భమును జూచికొని పురవర్ణనాది మహాకావ్యలక్షణముల జొనిపి పాఠకులను సర్వరసానందమగ్నులఁ గావించు రీతిని రచించిన ప్రబంధములు గొన్నిగలవు. ప్రకృతిలో సహజ మనోహరములగు వనాభోగాదుల వర్ణనముల వలనఁగలుగు నానందమును బ్రహ్మజ్ఞాన సంపన్నులుఁగూడ ననుభవించు పద్ధతిని బ్రబంధ

కర్తలు గ్రహించిరి. సాంఖ్యయోగశాస్త్ర విషయములను గురూపదిష్ట మార్గమున సవివరముగా హృదయరంజకముగాఁ బ్రబంధరూపమున రచించిన మన పరతత్త్వరసాయనము వేదాంత ప్రబంధములలో నుత్తమమైనది. అరవమున నున్నన్ని మతగ్రంథములు తెనుఁగున లేవు. ఇట్టి ప్రబంధములు—సీతారామాంజనేయము, రాజయోగవిలాసము మొదలగునవి—తర్వాత బయలుదేఱినవి.

సంస్కృతమున వేదాంతబోధమును నాటకరూపమునఁ బ్రబలింపఁ జేసిన శ్రీకృష్ణమిశ్రుని ప్రబోధచంద్రోదయనాటకమును పదియేనవ శతాబ్దియందు వెలసిన నందిమల్లయ్య ఘంటసింగయ్య అను కవులు తెనుఁగున నప్పటికే వ్యాప్తిచెందిన ప్రబంధఫక్కినే రచించిరి. దానికాధారముగా సంస్కృతనాటకము గలదు. మనకవి శాస్త్రజ్ఞానముతోను స్వప్రతిభతోను పరతత్త్వము దెలిపినవాఁడు. ఆంధ్రప్రబోధచంద్రోదయమే యీ ప్రబంధ రచనకు ప్రోత్సాహమును గలిగించినదో యంతకుముందే భారతభాగవతాదులలోఁ బ్రసిద్ధమగు హరసనత్కుమారసంవాద, కపిలదేవహూతిసంవాదాది భాగమే దీనికిఁ గారకమో చెప్ప సాధనములు లభింపలేదు.

కవికాలమును నిర్ణయించుటకు సాధనములు కృత్యాదిని రచించిన కవివంశవర్ణన కృతిపతివర్ణనములయందు లభింపవలెను. ఆతని వంశవర్ణన మిట్లున్నది.

కవివంశము.

"శ్రీకరకవిత్వవిద్యా,
సాకల్యం బఖిలశాస్త్రచతురము నిగమ
వ్యాకీర్ణ మీశ్వరాన్వయ,
మాకల్పయశోభిరామమై ధరవెలయున్.

అందు.

సీ. సురుచిరాపస్తంబ సూత్రుఁ డీశ్వరవంశ
పాత్రుండు గార్గ్యసగోత్రుఁ డఖిల
వేదశాస్త్రపురాణ విఖ్యాతుఁ డభినవ
వ్యాసుండు సద్యశోభాసురుండు
ఫణిపతిభట్టనఁ బ్రఖ్యాతుఁడు . . .

ఉండెను. ఈతఁడు మనకవికి ముత్తాత—ప్రపితామహుఁడు. ఈతని పేరే మనకవికిఁ బెట్టియుండురు. ఆతనికి వెంగళభట్టు, సూరార్యుఁడు, గరుడాద్రిభట్టు అను మువ్వురు కుమారులు. వారిలో వేంగళభట్టున కీశ్వరభట్టను పుత్రుఁడుండెను. ఆ యీశ్వరభట్టునకు ముగ్గురు కుమారులు. వారి పేళ్లు కొండయ్య, నారాయణయ్య, ఫణిపతి. ఈ ఫణిపతియే మన కృతికర్త యగు ఫణిభట్టు. కవియే యీ రెండుపేళ్లు నుపయోగించుకొనెను,

౩౮. "కొండయ నారాయణయ్య ఫణిపతి యనఁగన్."

౩౯. "ధీయుతుఁడ నుభయ కవనోపాయుఁడ ఫణిభట్టనంగఁ బ్రబలినవాఁడన్" ఆశ్వాసాంతగద్యములందు, "ఫణిభట్టప్రణీత" అనియున్నది. ఈతని వంశస్థులు వేదశాస్త్రపురాణనిష్ణాతులును ఉభయభాషాకవితానిపుణులును అని తెలియుచున్నది. ఈతని కాలమందున్న రాజాదులస్మరణ మిందు లేదు.

కృతిపతివర్ణన.

ఇంకఁ గృతిపతివర్ణన చూతము. కృతిపతి కవికి గురువైన సదానందావధూత. ఆతని పవిత్రతయు పుణ్యచరిత్రమును బ్రహ్మజ్ఞాన సంపత్తియు నిందు వర్ణింపఁబడినవిగాని యాతని దేశకాలములను దెలుపు సాధనము లిందుఁ జెప్పఁబడలేదు.

కావుననే కవులచరిత్రలో కీ. శే. వీరేశలింగము పంతులుగారు ఫణిభట్టునుగుఱించి వ్రాయుచు "కృతికర్తవంశానువర్ణనమునుబట్టిగాని కృతిభర్తవర్ణనమునుబట్టిగాని కవికాలము నిర్ణయించుటకు నాకాధారమేదియుఁ గానరాలేదు. అందఱు నీతఁడు పూర్వకవి యనుచున్నారుగనుక కాఁడనుటకుఁ దగిన కారణమేదియుఁ గనఁబడనందున నేనును నీతనిఁ బూర్వకవిగానే పరిగణించెదను" అని వ్రాసి కవిస్తుతిపద్యము నుదాహరించి యిట్లు వ్రాసిరి. "నన్నపార్యుఁ దిక్కయజ్వాది పూర్వప్రథితకవుల నుతించి అనుదాని నాధారము చేసికొని కవి నన్నయతిక్కనలను మాత్రమే స్తుతించినందున మిక్కిలి ప్రాచీనకవి యనియు తిక్కయజ్వాదిపూర్వప్రథితకవులనుటచేతఁ దిక్కనాదులకుఁ దర్వాతఁ గొంతకాలమున కుండెననియుఁ జెప్పుదును. కర్తృకాలము నిర్ణయించుట కిట్టివే యాధారములైనయెడల, తమపుస్తకములోఁ గవిస్తుతులను చేయనివారందఱును నన్నయాదులకుఁ బూర్వులే యని చెప్పవలసి వచ్చును."

GOVERNMENT ORIENTAL MSS LIBRARY
20 OCT 1947

శ్రీమానవల్లి రామకృష్ణకవిగారు పంచమాశ్వాసముగల పరతత్త్వరసాయనము ప్రకటించినారని విని యందు కవికాలనిర్ణయమును వారు చేసియుందురేమో యని యా పుస్తకమునకై ప్రయత్నింప లభింపలేదని వీరేశలింగము పంతులుగారు వ్రాసిరి. ఆ పుస్తకము మాకు లభించినది. అందు పంచమాశ్వాసము మాత్రము గలదు. మిగిలిన గ్రంథముగాని పీఠికగాని యందు లేవు. తిక్కన సోమయాజి ప్రభృతులు మనకవికిఁ బూర్వప్రథితులు గావునఁ దిక్కయజ్వకుఁ దర్వాతఁ గొంతకాలమునకున్నవాఁడనుట యుక్తమనియే తోఁచెడిని.

ఇతరాధారములు లేనపుడు కవియనుకరించిన యితర కవులనుబట్టి కొంత యూహ చేసికొనుట యుచితము. ఆ దృష్టితోఁ జూడ నీగ్రంథమందు దఱచు పోతనామాత్యుని పద్యముల యనుకరణము గనఁబడుచున్నది. ఇతరకవి పద్యానుకరణమును గలదు. కాని పోతనపద్యముల యనుకరణ మధికముగానున్నది గానఁ బోతనపద్యములు సుప్రసిద్ధిని జెందినకాలమువాఁడని యూహింప నవకాశము గలదు. కావున పదునేనవ శతాబ్ది చివరభాగమున నున్నవాఁడని యనుకొనవచ్చును. మనుచరిత్రాదిధోరణి దీనిలో లేదు గాన నీతఁడంతకంటెఁ గ్రిందికి దిగఁడు. వేదాంతప్రబంధమగు ప్రబోధచంద్రోదయమును నాప్రాంతపుదేగదా. ఇప్పుడును కవులచరిత్రలోని సంకేతముప్రకార మితఁడు పూర్వకవులలోనే చేరును. ఈతనియనుకరణరీతిని జూతము.

అనుకరణము.

ఇందు ౨౮. క. చిలుకను బంజరమున నిడి
పలికింపఁగ రామకథలు పలికినయట్లేఁ
బలికెదఁ బరతత్త్వార్థపుఁ
బలుకులు పలుకులకుగురుఁడు పలుకై యుండన్.

భాగవతము. క. పలికెడిది భాగవతమఁట
పలికించువిభుండు రామభద్రుండఁట నేఁ
బలికిన భవహర మగునఁట
పలికెదవేఱొండుగాథ పలుకఁగనేలా.

ఇందు ౫౬. కమలాక్షుమూర్తి నా కాంక్షఁ జింతింపదే,
మనము గా దది దుఃఖవనముగాని

పరమాత్మచర్య లాదరణఁ గీర్తింపదే
నాల్క గా దది చెడుముల్కిగాని
భువనేశుపూజ లేప్రొ ద్దాచరింపదే
గరము గా దది భవాకరముగాని
కేశవార్పితవిధిక్రియలందు బడలదే,
మూర్తి గా దది రుజాస్ఫూర్తిగాని
పరమపురుషావలోక నపారవశ్యఁ
డగుచు సర్వేంద్రియ వ్యవహారములను
హరిపరాయత్తుఁడై యుండఁడయ్యేనేని,
నరవరుఁడుగాఁడువాఁడు వానరవరుండు.

భాగవతము ౭-౧౭౦. కంజాక్షునకుఁగాని కాయంబుగాయమే
పవనగుంభితచర్మ భస్త్రిగాక
వైకుంఠుఁ బొగడని వక్త్రంబు వక్త్రమే
ఢమఢమధ్వనితోడి ఢక్కగాక
హరిపూజనములేని హస్తంబు హస్తమే
తరుశాఖనిర్మిత దర్విగాక
కమలేశుఁ జూడని కన్నులు కన్నులే
తనుకుడ్యజాలరంధ్రములుగాక
చక్రిచింతలేని జన్మంబు జన్మమే
తరళ సలిలబుద్బుదంబుగాక
విష్ణుభక్తిలేని విబుధుండు విబుధుఁడే
పాదయుగముతోడి పశువుగాక.

ఇందు ౨౯౮. పద్యము.
సీ. హరినామకథనజంఝూనిలోద్ధతిచేతఁ దూలదే ఘోరాఘతూలసమితి
కంజాక్షవర్ణనాకర్ణనార్కునిచేతఁ బాఱదే మాయాంధకారపటలి
విష్ణుసేవామృత వృష్టిధారలచేత నాఱదే కర్మతాపానలంబు
కమలేశ్వరధ్యాన గారుడాస్త్రముచేత, విరియదే విషయాహి విషభయంబు
జన్మలయ వేలనుగుదుర్విచారవారి
పూరదుర్వారకామాది ఘోరనక్ర

చారసంసారవారాశి సమసిపోదె
పంకజోదరపదభక్తిబాడబమున.

భాగవతము ౭–౧౭౧.

సీ. సంసారజీమూతసంఘంబు విచ్చునే చక్రిదాస్యప్రభంజనము లేక
తాపత్రయాభీల దావాగ్నులాఱునే విష్ణుసేవామృత వృష్టి లేక
సర్వంకషాఘౌఘజలరాసు లింకునే హరిమనీషాబడబాగ్ని లేక
ఘనవిపద్గాఢాంధకారంబు లడఁగునే పద్మాక్షునుతిరవి ప్రభలు లేక
నిరుపమాపునరావృత్తి నిష్కళంక
ముక్తి నిధిగానవచ్చునే ముఖ్యమైన
శార్ఙ్గకోదండ చింతనాంజనము లేక
తామరస గర్భునకునైన దానవేంద్ర.

ఇందు ౨౨. కర్ణరంధ్రములాఘనుని పల్కాలించు
చవి నంది యొకవంక జరుగ వెపుడు
చూపు లా విభునిలోఁ జూచువేడుక నంటి
యితరరూపులపొంత కేఁగవెపుడు
....
కరములా పుణ్యపదసేవ మరిగి లోక
కృతుల నొల్లవు మన సల కీర్తనీయు
ధ్యానరతినొంది యితరంబుఁ దలఁపదెపుడు
నాదు సర్వేంద్రియము లాత్మనాథుఁ బొంది.

భాగవతమున. మందారమకరంద మాధుర్యమునఁ దేలు
మధుపంబు పోవునే మదనములకు
....

ఏకవిషయమును భంగ్యంతరమునఁ జెప్పుటచేఁ బోతనపద్యముల స్వారస్య మీ కవిపద్యములందుఁ గానరాదు. ఇట్టివింకను గలవు.

రచన.

ఈతఁడేకాక యాతని వంశములో ననేకు లుభయభాషాకవులు అని వంశవర్ణనమునఁ దెలియుచున్నది. ఈతని రచన యుభయభాషాసంప్రదా

యానుసారమై సలక్షణమై నిర్దుష్టమై యున్నది. "హరికబ్బంబిది తప్పులున్న బుధు లత్యాదృతిం దీర్చి విస్ఫురితప్రౌఢి గ్రహింతురు" అని చెప్పిన వాక్యము వినయసూచకము.

ఈ గ్రంథమునఁ దప్పులు లేవుగాని రెండు మూఁడపభ్రంశ రూపములు మాత్రము కనఁబడుచున్నవి. అవి వాడుకనుబట్టి పడినవో ప్రక్షిప్తములో నిర్ణయింప వీలు లేదు. అవి చూతము.

I. 'ఒక' అనుదానికి 'వక, వొక' అను రూపములు వాడుకలో నుండెడివి ఇప్పుడును నున్నవి. మన కవిపద్యములలో నవి కనఁబడుచున్నవి. "వొక్కొక రాత్రియందు శశిపోవుచు" మఱొక ప్రతిలో "వొక్కొక రాత్రు లందు శశి వొచ్చుచు" అని యున్నది. చూ. 70 పద్యము.

సీ. వకవేళ సంసారి వలెను దా వర్తించు
వకసారినిస్సంగి వడువుఁ జూపు
నొకపూట ననురక్తినుండు పోలికనుండు.... ....

II. 'ఓ'ను 'వో'గాఁ బలుకుట వినుచుందుము.
వో దయామృతసాగరా నినుఁ బోలు తత్త్వ. ౩౬౧

III. జపమో దానమొ.... ....
యెపుడేపూర్వభవంబునం దెచటనో యేంజేసి యీ భూమియం
దిపుడీ రూపునఁ గంటి ముక్తిఁగృప నీవియ్యన్నదీ నందనా.

ఇందు ఏంజేసి అనుచోట ఏఁజేసి అని గ్రహించి నేను చేసి అను నర్థమును చెప్పవచ్చునుగాని సందర్భమునుబట్టి ఏమిచేసి అనుట సరసముగాఁ గనఁబడుచున్నది. ఏమిచేసి అనుదానికి అపభ్రంశమున ఏంజేసి అని వాడుకలోఁ బ్రసిద్ధముగా నున్నది. 'నీ వేంజేసినావు' అని వినికిడి గలదు. విసంధియు, ద్రుతముపై నచ్చు చేరినపుడు మరొక ద్రుతము వచ్చుటయు, నిల్చుక, అటకు అను ప్రయోగములు నిందు గలవు.

మత్తకోకిలా గర్భితసీసమును, దండకము, ప్రహరణాదివిశేషవృత్తములును కవికిఁగల ఛందోజ్ఞానమును జిత్రకవితానైపుణ్యమును జాటుచున్నవి.

ఇతివృత్తము.

ఏ కవియైనను దాను రచింపఁదలచిన గ్రంథమునకు నితివృత్తమును దన యుద్దేశమునుబట్టి యేర్పఱచుకొనుట సహజము. మన కవి యుద్దేశమును ఈ గ్రంథమందలి విషయమునుబట్టి గ్రహింతము. మనకవికి సదానందావధూత యుపదేశము చేసిన తర్వాత నాతఁడు భక్తితో నర్థమనః ప్రాణకాయంబు లతనిం జేర్చి వాగ్వ్యాపారంబు వృథగాకుండ గురు వుపదేశించిన రీతిని నొక ప్రబంధరాజంబు రచించి గురువున కర్పింపఁ దలఁచెను. గురువు పలికించు పరతత్త్వార్థపుఁ బలుకులంతోఁ బరతత్త్వరసాయనంబను ప్రబంధరాజంబు గావింతునని యుద్దేశించి హరిభక్తివిజృంభితంబులైన సాంఖ్యయోగంబులవలన జ్ఞానసిద్ధియు దానివలన ముక్తియునను సిద్ధాంతము తాను బోధింపఁ దలఁచెను. దానిలో మహాకావ్యలక్షణములును జేర్చి మహాకావ్యమనఁ దలఁచెను. ఆ కాలమునఁ బ్రబంధరచనయే కవితకుఁ బరమావధియై యుండుటచేతఁ గాఁబోలు నతని కాభావము గలిగియుండును. అట్టి తన సంకల్పమున కనుగుణమగు కథాభాగమును భారతమునుండి గ్రహింపనెంచి "సాంఖ్యయోగోభయశాస్త్రాధిగత యాథాత్మ్య దర్శనసంపన్నయో రాచార్యయో స్సంవాదమనువ్యాఖ్యాస్యామః"[1] అను నదిమొదలుకొని సంస్కృతభారతమున ఆశ్రమవాసపర్వమందుఁ జెప్పిన హరసనత్కుమార సంవాదమును ప్రధాన భాగముగాఁ గొని ఆ సంవాదమును దెలుపుటకుఁ గారణమైన భీష్మ యుధిష్ఠిర సంలాపమును దానిని నైమిశారణ్యమున శౌనకాది మహర్షులకు సూతుఁడు చెప్పుటయుఁగల కథాభాగమును మనకవి తన గ్రంథమున కితివృత్తముగా స్వీకరించెను. భారతములోని హరసనత్కుమార సంవాదమున హరిభక్తికిఁ బ్రాధాన్యముకలదు. మనకవియు నీ ప్రబంధమునను నట్లే యొనర్చెను.

ఇంక మహాకావ్యసిద్ధికి కావ్యవర్ణనలలోఁ గొన్నిటిని వనపురాదివర్ణనలను నైమిశారణ్య కైలాసపురాదివర్ణనలలోఁ జేర్చెను. పార్వతి వామాంకముననుండఁ బరమేశ్వరుఁడు నిండుకొలువుండి త్రిభువనముల శాసించుచు మహారాజభోగము లనుభవించుట దక్క నాయికానాయకాది నిరూపణమును

1. కుంభకోణపుఁ బ్రతి ౧౬౫ అధ్యాయము మొదలు ౫ అధ్యాయములు. మహాభారతమ్ టి. ఆర్. కృష్ణమాచార్యేణ, టి. ఆర్. వ్యాసాచార్యేణ చ కుంభకోణస్థేన ముంబాపుర్యాం నిర్ణయసాగర ముద్రణయంత్రే ముద్రాపయిత్వా ప్రకాశితమ్.

శృంగార రసవిజృంభణము నిందు లేవు. నైమిశారణ్య వర్ణనము మొదలు రాజయోగమే యుత్తమోత్తమని హరునకు సనత్కుమారుఁడు వచించు భాగమువఱకును గల కథయిందలి యితివృత్తము.

సంస్కృతభారతమునఁ గొన్ని ప్రతులలో ఈ హరసనత్కుమార సంవాదమను భాగము లేదు. వావిళ్లవారు పూర్వము తెలుఁగు లిపిని ముద్రించిన ప్రతిలోను లేదు. కుంభకోణమువారు బొంబాయిలో ముద్రింపించి ప్రకటించిన ప్రతిలో నున్నది. వారు ఈ భాగము దాక్షిణాత్యపుఁ బ్రతులలో మాత్రము గనఁబడుచున్నదని[1] వ్రాసిరి. దాక్షిణాత్యపాఠానుసారముగా వావిళ్లవారు నాగరలిపిలోఁ బ్రకటించిన ప్రతిలో నున్నది. ఇది యుత్తరదేశపుఁ బ్రతిలో లేకుండుటయు విష్ణుభక్తిని విశేషముగ బోధించుటయుఁ జూడ విష్ణుభక్తి దక్షిణదేశమునఁ బ్రబలినకాలమునఁ జేర్పఁబడినదేమో యని తోఁచెడిని. అట్టి ప్రక్షిప్తములు భారతమున నెన్నో యున్నవి గదా.

భారతమాంధ్రీకరించిన తిక్కనసోమయాజికి లభించిన ప్రతిలోను హరసనత్కుమార సంవాదముండెను. కావుననే యాతఁ డాంధ్రీకరించెను.[2] ఆంధ్రీకరణము స్వేచ్ఛానువాదమే అయినను ఒక్క విశేష మిందు గనఁబడుచున్నది. ఈ హరసనత్కుమార సంవాదమున ఆధ్యాత్మికాధిదైవికాధిభౌతికములను గుఱించి చెప్పవలసి వచ్చినపుడు ఈ విషయము పూర్వ మనేకస్థలములలో గతార్థమయి యుండుటచేత సంస్కృతమున సంగ్రహముగాను స్వల్పభేదముతోను జెప్పఁబడినది. ఆ భాగము నాంధ్రీకరించునపుడు తిక్కనసోమయాజి యిట్లు రచించెను.

[3]"అని చెప్పిన తదనంతరంబ యధ్యాత్మంబుల నధిభూతంబుల నధిదైవతంబుల నుపన్యసించె నా సనత్కుమారుండు తత్ప్రపంచంబు నారదునకుఁ జెప్పుటయేను నీకెఱింగించి యప్పరిపాటి నిన్ను మున్న వినిపించితి. ధర్మనందనా యమ్మునిపతి మఱియు నప్పశుపతితో నిట్లనియె" అని యున్నది.

1. కుంభకోణపుఁ బ్రతిలో 165 .అధ్యాయాదిని గీతక్రింద "ఏతదాదిపంచాధ్యాయా దాక్షిణాత్యకోశేష్వేవ దృశ్యంతే".

2. ఆను. 4 అ. 129 ప్రారంభము.

3. అను. 4 అ. 146.

తిక్కన సంస్కృతముననున్న యధ్యాత్మాదివివరణము విడిచి ఈ విషయము మున్ను చెప్పిన నారదసనత్కుమార సంవాదమును స్మృతికిఁ దెచ్చినాఁడు. నారదసనత్కుమార సంవాదము [1]సంస్కృతమును దెనుఁగునను గూడ నధ్యాత్మాది విషయములతో నున్నది. సంస్కృతమున నారదసనత్కుమార సంవాదమునకును హరసనత్కుమార సంవాదమునకును అధ్యాత్మాది విషయమునఁ గొంచెము భేదమున్నది. తెనుఁగున నదే విషయము సంగ్రహముగానున్నను నారదునకు సనత్సుజాతుఁ డుపదేశించినట్లున్నది. అది ప్రామాదికమేమో. ఇందే మఱియొక చోట మరణసూచకారిష్టములను తెలిపిన సంస్కృత భాగమును తిక్కన విడిచి యీ క్రింద రీతిని వ్రాసెను.

"అరిష్టంబు లవధరింపుమను పలుకు పలికి వాని నెల్లను వివరించెదనని పరాశరసంయమీశ్వరుండు శిష్యుల కుపదేశించిన విధంబులై యుండునంత వట్టమును నీవాకర్ణించి తని యమ్మునివరుండు మఱియు నమ్మహాదేవుతో . . . . . ."

ఇట్టి వింకను గలవు. ఆ రీతి తిక్కన సంగ్రహీకరణమున వచ్చినదో యాతనికి దొరకిన మూలగ్రంథమున నట్లున్నదో చెప్పఁజాలము.

మన ప్రబంధమున నధ్యాత్మాది విషయములను మనకవి[2] సాంఖ్య వివరణమందు పంచీకరణవిధానమున నిమిడ్చెను.

సంస్కృతమున హరసనత్కుమార సంవాదము 249 శ్లోకములలో నున్నది, తెనుఁగున 70 గద్యపద్యములలో నిమిడినది మన ప్రబంధమున రమారమి 550 గద్యపద్యము లయినవి. దానికిఁ గారణము సాంఖ్యయోగ శాస్త్రముల వివరణమును గురూపదేశప్రకారము దెలుపుటయే యగును.

యోగప్రాశస్త్యమును దానిఫలితమును భారతమున నున్నచోట మన ప్రబంధకర్త యోగశాస్త్రప్రోక్తములగు భేదములను వాని నాచరించు విధులను తత్ఫలితములను వివరించెను.

---

1. సంస్కృతమున కుంభకోణపుఁబ్రతి. 39 అధ్యాయము. వావిళ్లవారినాగర లిపిప్రతి. 20 అధ్యా. తిక్కనభారతము. ఆను. 1 అ. 130 పద్య.

2. ఆను. 4 అ. 232.

హరసనత్కుమార సంవాదమును ప్రబంధమునకు నాధారముగా గ్రహించినను మనకవి ప్రబంధమునకు హరసనత్కుమారసంవాద మని పేరు పెట్టలేదు. గురువుపదేశించిన పరతత్త్వమునకుఁ బ్రాధాన్య మిచ్చి పరతత్త్వ రసాయన మని పేరిడెను. అది యెంతయు సమంజసముగా నున్నది.

ఏ కారణముననో కాని కీ. శే. వీరేశలింగము పంతులుగారు కవుల చరిత్రలో నిట్లు వ్రాసిరి. "శ్రీ మహాభారతమునందు భీష్ముఁడు ధర్మరాజున కుపదేశించినట్లున్న హరసనత్కుమార సంవాదమునే తాను ప్రబంధరూపముగా రచించినట్లు కవి చెప్పెను. గాని భారతమునందలి హరసనత్కుమార సంవాదములో నిందలియుపదేశములు గానరావు." ఇది వింతగా నున్నది.

హరసనత్కుమార సంవాదమునే తాను ప్రబంధరూపముగా రచించెద నని కవి యెక్కడను చెప్పలేదు. కథాక్రమమున మాత్రమే హరసనత్కుమారసంవాదప్రసక్తి వచ్చినది. మాకు లభించిన ప్రతులలో గ్రంథాదిని 'పరతత్త్వరసాయనంబను ప్రబంధరాజం'బనియు, గద్యములందు 'పరతత్త్వ రసాయనంబను మహాకావ్యమున' అనియు నున్నది.

ఈ ప్రబంధము భారతమందలి విషయములకు వివరణము వంటిది. ఇందలి యుపదేశములు భారతమున లభించుట కవకాశము లేదుకాని ఇందలి యుపదేశములకు బీజములు భారతమందు సంక్షిప్తముగా నిక్షిప్తములై యున్నవి. అవి సవిమర్శముగాఁ బరిశీలించిన లభించును.

అంతేకాక, కొన్ని ఘట్టములలో సంస్కృతభారతమునను తిక్కయజ్వ భారతమునను గల భావములను తన ప్రబంధమున మనకవి గ్రహించి యున్నాఁడు.

భారతముల పోలిక.

సంస్కృతభారత తిక్కయజ్వభారత పరతత్వరసాయనముల పోలికలు గొన్ని యిందుఁ జూపఁబడును.

I. హరుడు సనత్కుమారునితో నన్న వాక్యము.

పర. ౧.౨౧. "నీవు విధాతృసూనుఁడవు . . .
శుభంకరమై తగునీదుదర్శనం
బీవసుధఁ జనప్రతతికిట్టి నినుం గని వేడ్క మీఱఁగాఁ.

౧౨౨. క. నీతోఁడుత భాషించుట
చేత్రోహర్షం బటంచుఁ జిత్తం బలరన్
బ్రీతిం జనుదెంచితి నిట
కాతతగుణశీల నిన్ను నడిగెద నొకటిన్.

౬౪౩. మహాత్మా నీవు బ్రహ్మమానసపుత్రుఁడవు
బ్రహ్మనిష్ఠాగరిష్ఠుండవగుట నీతోడి గోష్ఠీవినోదం బభీ
ష్టంబుగా మేమడిగినంత కథికంబుగా . . . .

తె. భారత. అనిన నీతోడి గోష్ఠికి నర్థి పుట్టి
ఆను. ౪–౧౭౦. యరుగుదెంచితి తమ్ముఁడ యనిప్రమోద
మెసఁగఁబల్కి యప్పరమేశుఁ డిట్టులనియె.

సంస్కృత— ఈ భావము సంస్కృతమున లేదు.

పర. ౬౦౬. యక్షకిన్నరగంధర్వ పక్షిరాజ
సిద్ధసాధ్యుల కధికప్రసిద్ధిగాని
రాజయోగామనస్క సామ్రాజ్యపదవి
పొందరా దొక్క గురుకృప పొందులేక.

తె. భార. మదనహరయోగ నిరతు
అను. ౪. ౨౧౨. లది గని దుఃఖములఁదొఱఁగి యజరామరతా
స్పదమగు నెలవున నిలుతురు
పొదలుదు రణిమాదిచయ విభూతిపదమునన్.

మఱియును.

. . . . ౧౧౪. యక్షగంధర్వ సిద్ధసాధ్యాదిభూత
కోటికంటెను మిగిలి యోగులు నిజేచ్ఛఁ
బరగుదురు భవ్యయోగ తత్పరుల మేము
నిటులగుట యోగీశ నీయెఱుఁగుపనియ.

సంస్కృత. ౧౬౬. అధ్యాయ. ౨౮ శ్లో.
దేవదానవగంధర్వ యక్షరాక్షస కింనరాః
య న్నజానంతి కో హ్యేషః కుతో వా భగవానితి.
....

శ్రీహరిస్తోత్రమునఁ జేర్చిన స్తవదశకములోని భావములు భారతములోని హరిస్తుతి ననుసరించియే యున్నవి. వానిలో నొక్క భావము చూతము.

పర. ౧౩౦. "శ్రుతిశిరోభాగ సంగతి నొప్పునకలంక, ముక్తాలలామమే
ముఖ్యపదము.

చ. అవికలభక్తి నెవ్వని మహాత్ములు చిత్తములందుఁ జేర్చి . . .
భజియించి మృత్యుపాశవిరహులై సుఖింతురనిశంబును నా హరి కేను
మ్రొక్కెదన్"

తె. భారత. ఆను. ౪. ౧౮౨, ౧౮౩.—"వ. శ్రుతిపురుషునమృతార్థ తత్త్వంబనియు బ్రహ్మంబనియు నిర్దేశించి.

తె. అన్ని తత్త్వంబులకు నమృతార్థ తత్త్వ
మెక్కుడది యీశ్వరంబు ననీశ్వరంబు
సత్యపాకంబు నతిరహస్యంబు దానిఁ
గనిన మృత్యుజాలముచిక్కుఁగడవవచ్చు.

సంస్కృత. ౧౬౮, అధ్యా. ౧౪౨.
యందృష్ట్వా యతయ స్తాత
నశోచంతి గతజ్వరాః
జన్మమృత్యు భయాన్ముక్తాః
తీర్ణాస్సంసార సాగరమ్.
....

పర. ౪౮౮. అల్పద్వారనీరంధ్రంబు—పుష్పాది సకలవస్తు సంపన్నంబుగా శాస్త్రోక్తమార్గంబున మఠంబు రచియించి యందు.

క. అతితీక్ష్ణం బతిశీతల, మతిజడ మాసశనము డిగి యమలాన్నంబున్
మితముగ గోక్షీరాంబువు, లతిపానం బుడిగి కొనుట యగునాదిమెడన్.

క. ఆపోవనితిండియు మఱి, యూపిరిగొనరాకపలుకు టుద్ధతపుఁ బనుల్
రాపగు గతియు నధైర్యం, బేపట్టుల నుడుగవలయు నెలమిన్ మొదలన్.

తె. భారత, ఆను. ౪–౨౦౬,

క. మునివనమున శూన్యాలయ, మునసైన గుహాని కేతనమున నేని నినా
సనబంధ ధీరుఁడై మన, మునఁగొని యింద్రియము విషయమునఁ బెడబాపున్.

౪. ౨౦౭.

క. గురునుపదేశము నడపుం, బురహర విణ్మూత్ర వేగములనాఁకలితోఁ
బోరయండయ్యభ్యసనము, గురువుగనాహార మెపుడుగొనఁ డేచవుల౯.

ఆను. ౪-౨౧౦. తే. అనఘ నిర్జన నిశ్శబ్దమైనయట్టి
చోటు హృదయస్థుఁడగు దేవుఁ జూచుపనికి
వలయు లేకున్న శబ్దసంకలితమేని
సజ్జనాన్విత స్థలమార్య సమ్మతంబు.

సంస్కృత. ౧౬౯ అధ్యా. ౨౭.
శూన్యా గారేష్వరణ్యేషు సాగరేవా గుహాసువా
లఘ్వాహారోయుక్తోదాంతః త్రికాల పరివర్జకః
విధావమానం ధైర్యేణ విస్ఫురంత మిత స్తతః
నిరుధ్య సర్వసంకల్పాం స్తతోవై స్థిరతాంవ్రజేత్.
....

పర. ౬౪౯. గోప్యములకుఁ బరమగోప్య మీయర్థంబు
కష్టమతుల కీకు మిష్టనియతి
భక్తిరతులకిమ్ము ఫలియించు శీఘ్రంబు
విమలభూమి నిడిన విత్తుభంగి.

తె. భారత. ఆను. ౪-౪౮౩.
"ఉత్తమశ్రద్ధ లేకున్నఁ జిత్తమేక
ముఖముగాకున్న నింద్రియములు జయింప
కున్న వేదంబు సదువక యున్న నతని
కీ పరిజ్ఞాన మీఁదగ దిద్ధచరిత.

సంస్కృత. ౧౬౬. రహస్యమే వాన్యదవాప్య దివ్యం
అధ్యా. ౩. పవిత్రపూత స్తవమృత్యుజాలమ్
పృథ్వీమిమాం యద్యపి రత్నపూర్ణాం
దద్యాన్న దేయం త్వపరీక్షితాయ
నాశ్రద్ధధానాయ నచాన్యబుద్ధేః
నాజ్ఞానయుక్తాయ న విస్మితాయ
స్వాధ్యాయయుక్తాయ గుణాన్వితాయ
ప్రదేయ మేత న్నియతేంద్రియాయ.

కొన్ని యుపనిషదర్థములు సందర్భానుసారముగా నిందు గ్రహింపఁబడినవి.

౨౦౮. దేహంబురథమగుఁ దిఖిరి యింద్రియములు
ఘోటములు మనసు దా వాటమైన
రజ్జువుబుద్ధియె రాజిల్లుసారథి
రథికుండు జీవుండు రాజవర్య
దెరవరియైన వివేకుని చేశిక్ష
లేకున్నసారథి జోకదప్పి
యేమఱియుండఁగ నింద్రియాశ్వంబులు
విషయభూములవెంట వెసలనీడ్చి
కొనుచుఁ గొనిపోయి రథికునిఁ గూల్చునెంత
గామముఖశత్రుషట్కవిక్రాంతభూమిఁ
గర్మపాశంబు లను వారు గట్టివైవ
దీనమతినుండుఁ బురుషుండు తెలివిలేక.

ఆత్మానం రథినంవిద్ధి శరీరంరథమేవతు
బుద్ధింతు సారథింవిద్ధి మనః ప్రగ్రహ మేవచ.
ఇంద్రియాణి హయా నాహు ర్విషయాం స్తేషు గోచరా౯
ఆత్మేంద్రియ మనోయుక్తం భోక్తేత్యాహు ర్మనీషిణః.

అను కఠోపనిషత్తు భావమును సందర్భోచితముగా నుపయోగించుకొనియెను. ఇట్టివి యనేకము లున్నవి.

కథాక్రమము.

మనకవి కథాక్రమము నెట్లు నడిపించెనో చూతము. ఈతఁడు తన గురువగు సదానందయోగికిని బరబ్రహ్మపదవాచ్యమయిన హరికిని నభేదముచేసి భావించువాఁడు కావున సదానందదేవుఁడు నాకిష్టార్థ మొసంగుఁ గావుతమని ప్రారంభించి యిష్టసిద్ధికి సదానందాదిమబ్రహ్మమును బుద్ధింగొల్చి యర్చింతు నని హరిరూపునిగాఁ గొల్చి "యా హరికాదిమూర్తికై, మెదనుఘటించి యేశాక మహాకృతి హరమొనర్తు ధీరత౯" అని ప్రతినఁ జేసెను.

అనంతరంబ విధాతృశ్రీపతిశంభు భారతీవిఘ్నేశ్వర స్తుతులఁ గావించి వాల్మీకి వ్యాస కాళిదాస మాఘచోర బాణమయూరులను సంస్కృతకవులను

తెనుఁగుకవులలో నన్నయ తిక్కయజ్వాదిపూర్వప్రథితకవులను కవికాలపుఁగవులను భావికావ్య కవులను బహూకరించి యొక కృతిఁ జేసెదనని ప్రతినఁ దెల్పెను. సత్కవి పురస్కార కుకవితిరస్కారంబులు గావించి తాను రచియింపఁ బూనిన ప్రబంధరాజంబున కధీశ్వరుండైన శ్రీసదానందావధూత గురువర్యు నభి వర్ణించెదనని గురువును వర్ణించెను.

గురువు తన గృహంబునకు రాఁగాఁ దానాదరించి వాని యనుగ్రహము వడిసి భయభక్తితాత్పర్యంబులతోన యొదిఁగియుండె. అంత గురువు సకల వేదాంతసిద్ధాంతంబైన యద్వయబ్రహ్మవిద్యారహస్యం బుపదేశించిన నాతని పాదంబుల కెఱఁగి భక్తిచే సర్వప్రాణమనః కాయంబు లతనిం జేర్చి వాగ్వ్యాపారంబు వృథగాకుండ నొక కృతి రచించి యర్పించెద నని తలఁచి గురునాథకరుణావిశేషంబునఁ బరతత్త్వార్థపుఁ బలుకులు పలికెద నని పలికి తన వంశమగు నీశ్వరవంశమును వర్ణించె. కవిసంప్రదాయము ననుసరించి షష్ఠ్యంతములతో గురుని వర్ణించి సదానందగురువరులకు “సమర్పితంబుగా నా యొనర్పంబూనిన పరతత్త్వరసాయనంబను ప్రబంధరాజంబునకుఁ గథాక్రమం బెట్టి దనిన” అని కథోపక్రమణమును గావించెను.

ప్రబంధఫక్కి నవలంబించి నైమిశారణ్యవర్ణనమును గావించెను. సత్ర యాగసందర్భమున సూతుఁడు శౌనకాదిమహర్షులకు భారతకథాశ్రవణంబు సేయించుచు శాంతనవుండు సకల ధర్మంబులు నధ్యాత్మ విషయంబులైన యితిహాసంబులు యుధిష్ఠిరునకు బోధించిన యట్లంతవట్టును జెప్పిన విని వారలు ముక్తిఁబడయ మూలమా సాధనమెయ్యది. భీష్ముఁడుఁ ధర్మజునకే సరణి నెఱుఁగఁజెప్పెనని సూతు నడుగుటయు నాతఁడు వారలకిట్లనియె.

“హరియె మోక్షాధిపతి —కోరి భజియించువారికిఁ జేరుగడయు ముక్తిదాయకుఁడును” అని హరిస్తుతి గావించె. “భగవద్భక్తి విజృంభితంబులైన సాంఖ్య యోగంబులవలన జ్ఞానంబు ప్రకాశించు అదియె మోక్షంబునకు ముఖ్య సాధనంబు. ఈ యర్థంబు ధర్మజుండు భీష్మునడిగిన నతఁడతనికి హర సనత్కుమార సంవాదంబను నితిహాసంబువలన బోధించె నది మీకును జెప్పెద” నని తెలిపి కవి హరసనత్కుమారసంవాదంబుఁ జెప్ప నుపక్రమించెను.

అంతఁగవి ప్రబంధశైలినందుకొని కైలాసగిరివరంబు వర్ణించి కైలాస నగముమీఁదనుండు కైలాసపట్టణమును ప్రబంధములలో రాజపురమును

వర్ణించిన రీతిని సర్వాలంకారాలంకృతంబుగా వర్ణించి యందుండు బ్రహ్మక్షత్త్రియ వైశ్య శూద్రులను రథికగంధనాగాశ్వవ్రాతమహాభటులను నగరాంగనాజనమును అవ్వీటి చెలులను అవ్వీటివిలువచెలులను బుష్పలావీజనమును శివభక్తులను తత్తదుచిత ప్రబంధరీతిని వర్ణించెను. శివుని నికాయమును వర్ణించి యందలి యాస్థానమంటపంబున రత్నసింహాసమున గౌరి వామాంకమున నుండ బ్రహ్మాదులు నుతింప శివుఁడు కొలువుండి పురము నేలుచుండుటయు, ఆ పురంబు రాజధానిగాఁ జేసికొని త్రిభువనశాసనంబు సేయుచుండుటయు వర్ణించెను.

అట్లుండఁ గొన్ని దినంబులకు వసంతంబు వచ్చెనని మహాకావ్యలక్షణములలో నొకటగు వసంతవర్ణనమును గావించెను. శంకరుఁడు కొలువున్న సమయంబున భాస్కరుఁడస్తమించె నని సూర్యాస్తమయమును వర్ణించి యంధకారమతిశయించెనని చెప్పి యనంతరము చంద్రోదయమును వర్ణించెను.

అట్టి నిశాసమయంబున భవుండును భవానియు రత్నకలితంబైన హంసతూలికాతల్పంబున నభ్యంతర వినోదంబునఁ గొంతప్రొద్దుగడపి యనంతరంబ సుఖనిద్రను జెంది, వేగుటయు వందిమాగధస్తుతులమేల్కని యూడిగంపుఁ జేడియలు పసిఁడిగిన్నియల నొసంగుపన్నీటజలకంబుదీర్చ్చి, గజచర్మత్రిపుండ్రరుద్రాక్షనాగభూషణంబులుదాల్చి పదనూపురముగాఫణులఁగూర్చి పార్వతితోఁ గూడి మనకేళిఁదవ్విలికాంక్ష మించియాస్థానభూమి కేఁగెనని తెల్పెను.

ఇచట ఫణిపతిని పాదనూపురముగాఁ గూర్చుటను కవి ప్రత్యేకించి శ్లేషాలంకారముతోఁ దనకును దనగురువునకు సరిపడునట్లు రచించినపద్యము కవినైపుణ్యమును దెలుపుచున్నది.

“అమరభోగీశ్వరాన్వయ మందుఁబుట్టి,
యాది దేవుని హృదయమం దాను పుణ్య
మబ్బెఁ ద్రిభువన సామ్రాజ్యమయ్యెనాకుఁ
జాలదే యని ఫణిపతి సంతసించె.”

ఇందుఁ గవిపక్షమున ఫణిపతి=ఫణిభట్టు. ఆతఁడు భోగము ననుభవించు ఈశ్వరాఖ్యమగు వంశమునఁబుట్టినవాఁడు. ఆతని హృదయమం దానిన యాదిదేవుఁడు సదానందయోగి. అట్టి పుణ్యమబ్బుట త్రిభువన సామ్రాజ్య

మబ్బుటయె. అది నాకుఁ జాలదాయని మన ఫణిభట్టు సంతసించెను. ఏమి యీతనిధన్యత. అదిశేషునిపక్షమున సుగమమే.

అంతఁబరమేశ్వరుఁడు మహావైభవముతో సపరివారముగా వనభూముల కేఁగి యచట బదరీవనమును గాంచి యా పుణ్యప్రదేశంబునకు డాయంజను సమయంబున సనత్కుమారుండు హాసంగని యెదురేగి నమస్కారములు చేసి తన గృహంబునకుఁ దోడి తెచ్చి యున్నతాసనంబునఁ గూర్చుండఁబెట్టి యర్ఘ్యపాద్యాదులిచ్చి సకలోపచారంబులు చేసి నమస్కరించి స్తుతించె.*

అంతఁబరమేశ్వరుండు ప్రసన్నుఁడై సనత్కుమారునితో సనత్కుమారా! నీవు బ్రహ్మపుత్త్రుఁడవు. ఆత్మబోధసుఖపారగుఁడవు.... ....నీతోఁడుత భాషించుట చే తోహర్షము అని వచ్చితిని. నిన్నొక్కటి యడిగెదను.

“ శా. కైవల్యైకనిధానమై.... ....చిన్మాత్రమై స్వప్రభావంబై
—కనుబోధ మేవలనసంభావ్యంబగుం దెల్పుమా.

అని యడుగ సనత్కుమారుఁడు వినయమున నిట్లనియెను.

“ ఉ. నీవు పరాత్పరుండవు
....
దేవసమస్తముఁ భవదధీనత నుండఁగ నీ కగోచరం
బేవిషయంబు నేఁదెలుప నెంతటివాఁడను నీకుబోధమున్”

అయినను నాయందుఁ గటాక్షబాహుళ్యంబున నీవు నన్నడుగుటయ్యది మదీయప్రసిద్ధికొఱకై యుండుం గాని యన్యంబుగాదు. నీ ప్రసాదంబున నాకు గోచరంబైనదంతయుం జెప్పెదఁగాక యని పలికి హరిమూర్తియైన సదానంద బ్రహ్మంబును స్తుతించె. ఆ స్తుతియందుఁ బది పద్యములు రచించి స్తవదశక మని పేరిడెను.

అట్లు బ్రహ్మంబును స్తుతించి శంకరుంజూచి ‘మహాత్మా! చెప్పెదవినుము. స్వప్రకాశ పరోక్షవిజ్ఞానంబు భగవద్భక్తి ప్రేరితంబులైన సాంఖ్యయోగంబుల వలనంగాని సిద్ధింపదు. అందుఁ గర్మంబునుంబర్యాయంబున జ్ఞానసాధనంబగు”. అని చెప్పి కర్మయోగంబును వివరించెను.

---

* ఇందు కవిమత్తకోకిలాగర్భితసీసముతో స్తుతించి తన విద్వత్కవితను బ్రకటించెను.

అందును బాహ్యయాగంబుకంటె నంతర్యాగమే యుత్తమమని చెప్పి “బాహ్యపూజలు షదివేలభంగులైన మానసార్చన కెనగావు” అని సిద్ధాంతీకరించెను.

ద్వితీయతృతీయాశ్వాసములలో క్రమముగా అనాత్మవివరణమును ఆత్మవివరణమును దెలిపి సాంఖ్యశాస్త్రవిషయముల వివరించెను.

నాల్గవయాశ్వాసమున యోగవిషయమును అందలిభేదములను విశేషముగా హఠయోగమును దెలుపుచు పాతంజలాది శాస్త్రపద్ధతులను బోధించెను.

అయిదవయాశ్వాసమున ఉపనిషదర్థసారమగు రాజయోగమును బోధించెను.

తానుపదేశించినవానిని సింహావలోకన న్యాయమున దెలిపి వానిలో పరబ్రహ్మైక్యభావోన్నతిని గలిగించు రాజయోగ ముత్తమోత్తమని దెలిపిన పద్యమును చూడుఁడు.

సీ. అజపాఖ్యమగుఁగాని యన్మంత్రయోగంబ
యక్షరద్వయ మూల మంటలేదు
నాదలీన (లీల?) మనఃప్రమోదమె యగుఁ గాని
లయ మనాహతనిజాలయము గాదు
దేహజరా మృతిద్రోహముల్ సెడుఁ గాని
హఠయోగమున నాత్మనంటరాదు
తత్వార్థమునకుఁ బ్రధానంబ యగుఁ గాని
సాంఖ్యమా యపరోక్షసౌఖ్య మీదు
కాదుకా దన్య మున్నతగతికిఁ బాదు
సాధుబోధప్రబోధ్యమై సన్మునీంద్ర
భోగదంబైనశ్రీరాజ యోగమునకు
సమము లే దండ్రు భువనత్రయమున నరయ.

ఉపనిషదర్థప్రతిపాదకమును శాస్త్రీకగోచరమునైన విషయమును సుబోధమగునట్లు హృద్యములగు గద్యపద్యములలోఁ గర్ణరసాయనముగాఁ బ్రబంధించిన ఫణిభట్టు ఆంధ్రవాఙ్మయమున కొక నూతనాలంకారమును గూర్చినవాఁడయ్యెను. ఇట్టి గ్రంథమును జెడకుండఁగ నుంచినవారు లోకోపకారులు..

GOVERNMENT ORIENTAL MSS
20 OCT 1943
TRIPLICANE P.O. MA

ప్రతులు.

దీని ప్రతులు మూఁడు చోట్లనుండి తెప్పించి చేర్చినఁగాని గ్రంథము పూర్తిగా లభింపలేదు.

దొరతనమువారి ప్రాచ్యలిఖితపుస్తకభాండాగారమున దీనిప్రతియొకటి కలదు. అందైదాశ్వాసములు గలవు. మరొక ప్రతిలో అయిదవయాశ్వాసముమాత్రము గలదు. శ్రీ. మానవల్లి రామకృష్ణకవిగారు పరతత్త్వరసాయనమను పేరితో అయిదవయాశ్వాసముమాత్రము ప్రకటించియున్నారు.

ఆంధ్రసాహిత్య పరిషత్తులోనున్న ప్రతులు తెప్పించిచూడఁగా నందొక ప్రతిలోఁ బ్రథమాశ్వాసముమాత్రమును మఱొకప్రతిలో పంచమాశ్వాసముమాత్రమును గలవు. మొదట మాకు లభించిన ప్రతిలో ప్రథమాశ్వాసమునపద్యములలోఁ గొన్నిచోట్లఁ బాతములు గలవు. పరిషత్పుస్తకము వానిని బూర్తి చేసికొనుట కుపయోగపడినది. ఆ ప్రతులను బంపి మాకుఁ దోడ్పడినందులకుఁ బరిషదధికారులకు మిగులఁ గృతజ్ఞులము.

దీనిని ప్రకటించినందులకు మద్రాసు విశ్వవిద్యాలయాధికారులకుఁ గృతజ్ఞత తెలుపుచున్నాము.

శ్రీ. ల. శా.

ఓమ్

పరతత్త్వరసాయనము.

ఫణిభట్టు.

ప్రథమాశ్వాసము.

శ్రీకైవల్యరమావివాహమునకై ♦ చిత్రంపుభూపాళిగా
లోకంబుల్ పదమస్తకావధి సమా ♦ లోక్యంబులై మించు వి
శ్వాకారస్థితిఁ బొల్చు బ్రహ్మము దయా ♦ స్వాంతుండు నిత్యంబు దా
నా కిష్టార్థ మొసంగుఁగావుత సదా ♦ నందాదిదేవుం డిలన్. ౧

మ. శ్రితకల్పద్రుఫలంబు సేవకమన ♦ శ్చిత్రాంబరాలేఖ్యము
న్నత మానిప్రభుయోగసిద్ధఘుటికా ♦ నాళంబు నానందవా
ర్ధితరంగావళిరాజహంసము[1]ను బు ♦ ద్ధిం గొల్చి యర్చింతు నే
నతచింతామణి నిష్టసిద్ధికి సదా ♦ నందాదిమబ్రహ్మమున్. ౨

మ. విరతి[2]ప్రావృషవాప్తిఁ బ్రాజ్ఞహాలికుల్ ♦ వేవేగ మష్టాంగపు[3]
ష్కరసామగ్రిని యోగభూమిఁ బదనె ♦ క్కం దున్ని చిత్తౌషధుల్
నెరపన్ బోధమయాంకురాళి వెరుగన్ ♦ నిండారు పైరై సుఖా
న్నరతిన్ వారికిఁ దృప్తిఁజేసెడి సదా ♦ నందున్ హరిం గొల్చెదన్. 3

చ. మొదలఁ బ్రధానయుక్తి నతి ♦ ముక్తిగుణాకరబోధ సూచుటం
బ్రిదిలి తదాజ్ఞ లోకతతిఁ ♦ బెంపడరంగ సుఖాబ్ధిఁ దేలుచుం
బొదలి మహాప్రభుత్వమును ♦ బూనిన యాహరి కాదిమూర్తికై
యదను ఘటించి యే నొకమ ♦ హాకృతిహార మొనర్తు ధీరతన్. ౪

---

1. చ. నుబుద్ధింగూర్చి. 2. ప్రాకృతప్రాజప్రౌఢి. 3. దుష్కర.

మ. చరణాంభోరుహనూపురాళినిగమాం ♦ చద్వర్ణముల్ దాళస
స్వరగానోన్నతి నూన నాత్మముఖజి ♦ హ్వాలాస్యరంగంబు సొం
పు రహింపన్ నటియించువాణి సమిత ♦ స్ఫూర్తిన్ దృఢాలింగనా
[1]దరణన్ మెచ్చు విధాత యాకృతిఁ జమ ♦ త్కారంబు నా కీవుతన్. ౫

చ. పతిహృదయంబునంటుసతి ♦ పాల్పడు నే యితరానువృత్తి క
న్నతనకు నోఁ బతివ్రతలు ♦ నాథకటాక్షము గల్గ వారికిన్
హిత మొనరించు టొప్పు నని ♦ యిందిర యుత్తర మీయ మెచ్చు శ్రీ
పతి కవితావిధానపటు ♦ భావచమత్కృతి నాకు నీవుతన్. ౬

ఉ. పెట్టుదు చిల్వసొమ్ము భళి ♦ బెబ్బులితోలునుగట్టఁబోలుఁ బో
చుట్టితి వేటి[2] నీరు తల ♦ చుట్టది యెట్టని నర్మభాషలన్
జట్టుల రేనికూఁతు రెక ♦ సక్కెములాడఁగ నవ్వుశంభుఁ డీ
దట్టపుఁగావ్యవైఖరుల ♦ ధాటు లొసంగెడు నాకు నిచ్చలున్. ౭

మ. లలనా నీపదనూపురార్భటుల లీ ♦ లాస్ఫూర్తుల న్మామకో
జ్జ్వలజిహ్వాంగణభూమి నర్థకలనా ♦ సందర్భముల్ శబ్దస్ప
ష్టు లలంకారవిధుల్ పొసంగుకృతియ ♦ ట్టుల్ గాఁగఁ దార్యత్రికా
కలితంబౌ సుజనానురాగనటనం ♦ గావింపుమో భారతీ. ౮

శా. హస్తం బొక్కటఁ బట్టి యొక్కకుచ మ ♦ న్యం బాత్మతుండాగ్రవి
న్యస్తప్రౌఢిమ దుగ్ధముల్ గొనుచు ది ♦ వ్యామోదమౌ మోదకం
బస్తోకాకృతి మెక్కుచున్ జనని నా ♦ హ్లాదించువిఘ్నేశుఁ డీ
ప్రస్తోతవ్యమదీయకావ్యమున కా ♦ పాదించు నిర్విఘ్నమున్. ౯

సీ. ప్రథమకవిత్వ[3]హే ♦ వాకి వాల్మీకిని, భారతాదికథావి ♦ భాసు వ్యాసుఁ
గావ్యత్రయాతివి[4] ♦ కాసుఁ గాళీదాసు, హరికథాదళితమ ♦ హాఘు మాఘు
వివిధప్రబంధవా ♦ గ్విశ్రాణు బాణుని, సారార్థవిజ్ఞాన ♦ ధీరుఁ జోరు
నఖిలవిద్యామనో ♦ హారు మయూరుని, సన్నుతకవివర్యు ♦ నన్నపార్యుఁ

తే. దిక్కయజ్వాదిపూర్వప్ర ♦ థితకవుల [1]ను
తించి యేతత్ కత్కవీంద్రుల ♦ నెంచి భావి
కావ్యకరుల బహు[2]ప్రియా ♦ కలన నుంచి
పూని చేసెద నొకకృతిఁ ♦ బుణ్యనియతి. ౧౦

మ. హరికబ్బం బిది తప్పు లున్న బుధు ల ♦ త్యంతాదృతిం దీర్చి వి
స్ఫురితప్రౌఢిఁ బరిగ్రహింతు రనఁగాఁ ♦ జోద్యంబు గాదెట్లనన్
నెరసుల్ గల్గిన తేనె చేపడినచో ♦ నేరొప్పస్వచ్ఛంబుఁ జే
సి రసజ్ఞుల్ దగఁ గ్రోల[3]కుండుదురె చ ♦ ర్చింపన్ మహీమండలిన్. ౧౧

మ. పదముల్ వక్రము లెందు దండకము వి ♦ భ్రాంతంబు వృత్తాంగసం
పదలు ల్స్తంబగు గద్దెపొందికలు చె ♦ ప్పం గ్రిందుమీఁదెట్టి కే
వ దగం గందము డొంకు గీతమగు వై ♦ వర్ణ్యం బెత్తుగాల్ సొట్టలా
ట దలంపం గువికప్రణీతకృతి యు ♦ ష్ట్రప్రాయ మౌఁగా మహిన్. ౧౨

వ. అనియిష్టదేవతానమస్కారంబును త్రైకాలిక సత్కవిపురస్కారంబును గుకవితిరస్కారంబునొనరించి సద్గురుకరుణావిశేషంబున నేను రచియింపం బూనినయొక్కప్రబంధరాజంబున కధీశ్వరుండైన శ్రీ సదానందావధూతగురువర్యు నభివర్ణించెద. ౧౩

సీ. ఏపుణ్యచారిత్ర ♦ మాపన్నజనతాప, వహ్నికి నవసుధా ♦ వారివర్ష
మేధన్యదర్శనం ♦ బెడలేనిదుష్కర్మ, భూధరంబులకు దం ♦ భోళిధార[4]
యేమహాత్మునిసేవ ♦ కామాద్యరిద్రుమ, స్తోమంబునకు[5]నతి ♦ స్ఫురితహేతి
యేయోగిసత్పూజ ♦ మాయావిమాయాంధ, కారంబునకుఁ బ్రభా ♦ కరకరాళి

తే. యేమునీంద్రునికరుణామ ♦ యేక్షణంబు
లాశ్రితాఘౌఘరోగర ♦ సాయనంబు
లాతఁ డలరు సదానంద ♦ యతి యనంగ
నవనిఁ బెంపొందు భువనత్ర ♦ యంబు పొగడ. ౧౪

చ. పరమమునీంద్రసేవితుఁడు ♦ భక్తమనోరథపారిజాతవి
స్ఫురితపదాబ్జుఁ డుత్తముఁడు ♦ భూరిచతుర్విధయోగచాతురీ
బిరుదజగత్ప్రసిద్ధుఁ డతి ♦ [1]పేలవవాచకతత్త్వబోధనో
ద్ధురచతురత్వధుర్యుఁ డవ ♦ ధూతవరుం డతఁ డొప్పు భూస్థలిన్. ౧౫

మ. పతితుం బావను మూర్ఖునిన్ సుగుణసం ♦ పన్నాఢ్యమూఢున్ మహా
మతిపాండిత్యుని దుశ్చరిత్రు నియతా ♦ మ్నాయత్రయీధర్మసం
గతుఁ జేయం బరతత్త్వబోధనమహా ♦ గంభీరవాక్ప్రౌఢిమో [౧౬
న్నతిఁ జెన్నొందుఁ బ్రసిద్ధుఁడై యలసదా ♦ నందావధూతాఖ్య[2]తోన్.

క. సంపూర్ణబ్రహ్మకళా, సంపన్నుఁ డపూర్వవిభవ ♦ సంధానుఁ డఘో
త్కంపితులఁ బ్రోచు నెపు డను, కంప సదానందగురుఁడు ♦ ఘనగుణుఁ
డవనిన్. ౧౭

వ. ఇట్టి మహాపుణ్యచరిత్రుండైన యవధూతపతి యొక్కనాఁడు

సీ. తనమనోహరమూర్తి ♦ ధాళధళ్యంబులు, దిక్కామినీదేహ ♦ దీప్తిఁ బెనుపఁ
దనముఖచంద్రికా ♦ తతిదర్శనాగత, జనలోచనచకోర ♦ చయముఁ దనుపఁ
దనయానపదరేణు ♦ వనుగతాఖిలమాన, వావలీకల్మష ♦ వర్గ మడఁపఁ
దనకటాక్షేక్షణ ♦ ఘనసుధాధారాళి, భక్తౌఘపరితాప ♦ పటలి నాఁపఁ ౧౮

తే. దనదుసల్లాపరుచి పార్శ్వ ♦ జనుల[3]శ్రుతుల
దప్పిఁ దీర్పంగ వేంచేసెఁ ♦ దగ మదీయ
మందిరంబున కల సదా ♦ నందమౌని
విభుఁడు మత్పూర్వభవపుణ్య ♦ విభవమునను. ౧౯

క. వచ్చినమునిఁ గని నామదిఁ, బెచ్చు పెరుగ మ్రొక్కి భక్తి ♦ వినయము హర్షం
బచ్చుపడఁగ నర్ఘ్యాదుల, విచ్చలవిడిఁ బూజసేసి ♦ వివిధాన్నంబుల్. ౨౦

వ. నైవేద్యం బిడి తాంబూలం బొసంగి వివిక్తస్థలంబున సుఖోప
విష్టుండైన యతని చరణారవిందంబులకుఁ బునఃపునఃప్రణామంబు లాచరించి
హస్తంబులు ముగుడ్చుకొని వినయనమ్రదేహుండనై తత్పాదపద్మంబులపయిం
జూడ్కినిలిపి భయభక్తితాత్పర్యంబులతోడ నేకపార్శ్వంబున నొదిఁగియున్న

1. చ. పిశీలతవా. 2. 'తక్'. 3. క. దృతుల.

నన్నుం గరుణారసపూరితకటాక్షేక్షణంబుల నిరీక్షించి సాదరంబుగా మెల్లన
రమ్మని పిలిచి సమీపంబునఁ గూర్చుండ నియమించి దీనాభయదానప్రశస్తం
బైన తనదివ్యహస్తంబు మన్మస్తకంబుపై నిడి యభయం బొసంగి మదీయ
పూర్వభవసంచిత పుణ్యఫలం బెట్టిదియో యెఱుంగ నత్యద్భుతంబుగా సకల
వేదాంతసిద్ధాంతం బైన యద్వయబ్రహ్మవిద్యారహస్యం బుపదేశించిన నే నత్యా
శ్చర్యరసావేశపులకితతనుండను, హర్షాశ్రుపూరితనేత్రుండను నై పాదంబుల
కెఱఁగిన నతికృతార్థుండవు గమ్మని దీవించి యథేచ్ఛ నరిగె నాఁటనుండియు. ౨౧

సీ. కర్ణరంధ్రంబు లా♦ఘనునిప ల్కాలించు, చవినంది యొకవంక ♦ జరుగ వెపుడు
చూపు లావిభుని లోఁ♦జూచు వేడుక నంటి, యితరరూపులపొంత♦ కేఁగ వెపుడు
రసన యాప్రాణేశు♦రమణీయచరితామృ, తము లంటి రుచులందుఁ♦దవుల దెపుడు
ఘ్రాణ మాధన్యుని ♦ స్రగ్వాసనల నంటి, యన్యగంధేచ్ఛల ♦ నరుగ దెపుడు

తే. గరము లాపుణ్యుపదసేవ ♦ మరిగి లోక
కృతుల నొల్లవు మన సల ♦ కీర్తనీయు
ధ్యానరతి నొంది యితరంబుఁ ♦ దలఁప దెపుడు
నాదుసర్వేంద్రియము లాత్మ ♦ నాథుఁ బొంది. ౨౨

వ. ఇట్టు పరమేశ్వరుండైన సదానందగురునియందలిభక్తి దినదిన
ప్రవర్ధమానం బగుచుండె నర్థప్రాణమనఃకాయంబు లతనిం జేర్చి వాగ్వ్యాపా
రంబు వృథగాకుండ నొకకృతి రచియించి యర్పించెద నని తలంచి మద్గురునాథ
సంపూర్ణకరుణావిశేషంబున. ౨౩

క. చిలుకను బంజరమున నిడి, పలికింపఁగ రామకథలు ♦ పలికినయట్లేఁ
బలికెదఁ బరతత్త్వార్థముఁ, బలుకులు పలుకులకు గురుఁడు ♦ పలుకై యుండన్.

వ. ఇట్లు విరచింపం బూని సుదీయవంశావతారం బభివర్ణించెద. ౨౪

క. శ్రీకరకవిత్వవిద్యా, సాకల్యం బఖిలశాస్త్ర ♦ చతురము నిగమ
వ్యాకీర్ణమీశ్వరాన్వయ, మాకల్పయశోభిరామ ♦ మై ధర వెలయున్. ౨౫

వ. అందు. ౨౬

సీ. సురుచిరాపస్తంబ ♦ సూత్రుఁడీశ్వరవంశ, పాత్రుండు గార్గ్యస ♦ గోత్రుఁ డఖిల
వేదశాస్త్రపురాణ ♦ విఖ్యాతుఁ డభినవ, వ్యాసుండు సద్యశో ♦ భాసురుండు

ఫణిపతిభ ట్టనఁ ♦ బ్రఖ్యాతుఁ డతనికి, లక్ష్మమ్మ యనుశుభ ♦ లక్షణాంగి
పరమపాతివ్రత్య ♦ గరిమచే గిరిజాత, యన నుతిఁ గన్నయ ♦ య్యతివ పత్ని
తే. వారి కుదయించి రఖిలవి ♦ ద్యారసజ్ఞు
లైనవెంగళభట్టు సూ ♦ రాహ్వయుఁ డనఘుఁ
డైనగరుడాద్రిభ ట్టన ♦ నాత్రిమూర్తు
లందుఁ బూర్వజుఁ డగువెంగ ♦ ళార్యమౌళి. ౨౭

క. అతనిసతి యన్నపాన, వ్రతయుక్తి హితార్థిబంధు ♦ వర్గసమగ్రా
దృతి పత్యనురక్తియుఁ గల, యతిసద్గుణకొండమాంబ ♦ యలరు ధరిత్రిన్. ౨౮

క. ఆదంపతులకు[1] సుతుఁడై, మేదిని వెలుఁగొందె విబుధ ♦ మిత్రుం డనఁ గా
వేదవిదుం డీశ్వరభ, ట్టాదరమున నరణులందు ♦ నగ్నియుఁ బోలెన్. ౨౯

తే. విద్యలకుబ్రహ్మ ప్రావీణ్య ♦ విభవమునకు
విష్ణుఁ డమలత కీశుండు ♦ వేదవిత్త్వ
మున కలవశిష్ఠుఁ డగు జ్ఞాన ♦ మునకు గురుఁడు
వక్తృత కహీశుఁ డీశ్వర ♦ భట్లు జగతి. ౩౦

గీ. అతని కొసఁగెను[2] ద్రోణాల ♦ చతురుఁ డనఘుఁ
డమలవాధూలగోత్రతి ♦ రుమలభట్టు
అఖిలవిదుఁ డలలక్ష్మమ్మ ♦ యందుఁ గనిన
కన్య రామమ్మ నధికసౌ ♦ జన్య నెలమి. ౩౧

సీ. సురభిసద్వంశప్ర ♦ సూతయౌ నాయరుం, ధతి యీమె కెనయని ♦ తలఁపవచ్చుఁ
బతిఁ బొమ్ము మెట్టి సం ♦ పద వెచ్చపెట్టదా, సిరిని నీసతిసాటి ♦ సేయవచ్చుఁ
బురుషునం దరలేని ♦ గరిమ వాటించెనా, గిరిజ నీచెలి సరి ♦ నెరపవచ్చుఁ
బరులనోరికి రాని ♦ చరిత వర్తించెనా, వాణి నీపెకు దీటు[3] ♦ వలుపవచ్చు
తే. నొరుల నన నేల యీసాధ్వి ♦ యుభయకులప
విత్ర యని తను సుజనులు ♦ వినుతిసేయఁ
బ్రబలె ధరలోన నీశ్వర ♦ భట్లరాఘ
వమ్మ సుగుణంబులకుఁ బట్టు ♦ గొమ్మ యగుచు. ౩౨

1. క. పుట్టెను. 2. ద్రోణలఁ. 3. చ. దీటుయనఁగనచ్చు.

క. ఆమిథునమునకుఁ బుట్టితి, మేము త్రిమూర్తులను బోలి ♦ నిల ముచ్చర ము
ద్దామయశుఁడు గొండయ శో, భామణి నారాయణయ్య ♦ ఫణిపతి యనఁగన్.

తే. అందుఁ బూర్వుండు కొండుభ ♦ ట్లఖిలయంత్ర
మంత్రతంత్రోద్ధరణుఁ డాగ ♦ మములఁ బూర్ణుఁ
డతని కనుజుండు నారాయ ♦ ణార్యుఁ[1] డుభయ
కావ్యదక్షుఁ డినోపాస్తి ♦ కలితమతుఁడు. ౩౪

క. ఆయిరువుర కనుజన్ముఁడ, నాయతగురుసేవనాగ ♦ తాద్వయవిద్యా [౩౫
ధీయుతుఁడ నుభయకవనో, పాయుఁడ ఫణిభ ట్టనంగఁ ♦ బ్రబలినవాఁడన్.

వ. అట్టినే నొక ప్రబంధంబు రచియింపం బూనితి నందు. ౩౬

షష్ఠ్యంతములు.

క. ఆజ్ఞాకృతభువనునకు బు, ధజ్ఞానజ్ఞేయునకును ♦ దజ్ఞ మనోజ్ఞ
ప్రజ్ఞాకృతికిని భక్తజ, నాజ్ఞానధ్వంసునకును ♦ నఖిలజ్ఞునకున్. ౩౭

క. పూర్ణున కఖిల శ్రుతివా, జ్నిర్ణీతార్థావబోధ ♦ నిపుణత్వే(ష్టా)
కర్ణేశ్వరునకు సజ్జన, వర్ణితసుగుణార్ణవున క ♦ వర్ణ్యా[2] కృతికిన్. ౩౮

క. శిక్షిత రక్షోధ్యక్షున, కక్షీణ కటాక్ష వీక్ష ♦ ణామృతలహరీ
రక్షిత విబుధునకు జగత్, కుక్షింభరునకు ననంత ♦ గుణ[3] లక్ష్యునకున్. ౩౯

క. అధ్యాత్మ మహావిద్యా, బోధ్యునకు నుసాధ్య యోగ ♦ బుద్ధ్యుపరమ సం
[4] బోధ్యా విద్యా ధ్యాసికి, సుధ్యానా[5] ధ్యక్షునకును ♦ సుఖసాధ్యునకున్. ౪౦

క. నిర్వాణాధీశునకు న, పూర్వానిర్వాచ్య సుగుణ ♦ పూర్వునకు మహా
దుర్వారిత పూర్వామర, గర్వహరణధూర్వహున క ♦ ఖర్వ[6] ద్యుతికిన్. ౪౧

క. శౌరికి శ్రీ హరి మూర్తి వి, హారికి సద్భక్త కలుష ♦ హారికి భువనో
ద్ధారికి ధీరమనో వ్యా, పారిసదానంద గురువరా[7] ధారునకున్. ౪౨

వ. సమర్పితంబుగా నా యొనర్పం బూనిన పరతత్త్వరసాయనంబను ప్రబంధరాజంబునకుఁ గథాప్రారంభం బెట్టి దనిన. ౪౩

1. క. ర్యుడు...కవివినుతుడు' 2. చ. కుపర్ణాకృతికి.
3. క. "గ......ణతిక్షునకు నె". 4. చ. 'బోధ్యావిద్యాధన్యాలికి'.
5. చ. సుధ్యానాధునునకు. 6. చ. ధృతికిన్. 7. క. విభాధారు.

శా. శ్రీమత్పుణ్య తపోధనాశ్రమముఖ ♦ శ్రేణీ సమభ్యస్త కీ
రామందా[1]గమబుగ్యజు శ్శ్రవణ కా ♦ లాయాత దేవౌఘమా
ర్గాశ్వ ముంచద్ఘనసస్వన త్రికవరేణ్యం ♦ [2]బభ్రగ ఝోణిజా
యామ స్కంధత నొప్పె నైమిశ మర ♦ ణ్యానీ[3] ప్రగణ్యాఖ్యమై. ౪౩

సీ. శుక[4]పోత ముఖఘాత♦వికలాయితానేక, ఫలగళ ద్రసజల♦ప్రాయవహము
అళిడింభ గరుడుంభి ♦ తలతాంత ధూళికా, పాండుర త్తరువర ♦ప్రాంగణంబు
కరిఘటోద్ధురకట ♦ స్ఫురదమందమదప్ర, వాహసచ్ఛాద్వల ♦ గ్రాహకంబు
గిరిదరీ పరిసర ♦ ఝ్జరసర స్తటమల్లి, కా[5]సు మఘుమఘుమ♦త్కటక భూమి,
తే. లసిత బిసరుహ బిసరస ♦ గ్రసనధిషణ
విసరదసమ మరాళ రా ♦ జిసరసీ ప
యోవిలాస వసన్మరు[6] ♦ ద్యావతంబు
గణ్యా[7]మ(ఖవాటి) నైమిశా ♦ రణ్యవాటి. ౪౪

వ. అది మఱియును వివిధపలాశిసమావృతంబయి లంకానగరంబును సుమనోమనోహరంబయి నాకలోకంబును నానాద్విజసమాకులంబయి బ్రహ్మసభను హరివిహారభాసురంబై వైకుంఠ నగరంబును సంతానసమృద్ధంబై పుత్త్రివన్మందిరంబును రంభాప్రభృతికాంతంబై యింద్రగేహంబును సంభృతకాంచనంబై ధనికుభాండాగారంబును బోలె నందు ఫలకిసలయభారనతశాఖాగ్రకూజితశుకపికనికరకలకలంబులు నికటతటినీతటంబుల జక్రదంపతుల గుంపులకు సంధ్యాసమయం బను నులుకు సంపాదింపు సొంపు గల గుజ్జుమావులపజ్జల రేరేనిరాకట్టు తిన్నెలపయిఁ బన్నిన క్రొన్ననల సెజ్జలం గ్రీడించు ఖచరదంపతులగళరవంబులు నూతన జలధర గర్జితంబు లని యనూన మనోమోదంబుల గొప్పలగు పించెంబులు విప్పి తప్పక నటించు మయూరంబుల మొయూరంపురవళి కలికి పణఁకులం జొరఁబాఱు భుజంగంబులం గని యంగంబు లుప్పొంగ లంఘించి గమనించు సంకువులయొడళ్ల మొల్లంబులై

1. చ. 'మరుశ్రవణశ్రవణ' క. ఇది లుప్తము. 2. క. బభ్రగశ్రేణి. క. బిభ్రగఝోణి.
3. చ. 'నివృ్విగ. క. నీప్ర. తర్వాత లుప్తము'. 4. క. 'పిక'
5. చ. 'సుమోదుదుఘుయ' క. లుప్తము. కాసు......భూమి.
6. క. స్మరుద్యువతిగణము. 7. చ. గణ్యమగు......నైమి......మధ్యలుప్తము.
క. 'గం......వాటి'.

పెల్లుగా జల్లించు జవాదులుపాదుల నాదుకొనం గుబాళించు విరవాది తీవలం బొదివులయిన లేమావుల కెంజిగురుల వగరులఁ బొగరెక్కి మిక్కిలి రొద సేయు కోయిలల రవంబు లనుశ్రుతులుగా షడ్జాది స్వరగతుల మూర్ఛనాదిభేదంబు లేర్పడం బాడు భిల్లపల్లవాధరల గానంబులు వీనుల కింపు సంపాదింప గుంపులు గొనిన హరిణపోతంబుల చరణఘాతంబుల సంజాతంబులగు ధరారేణువులు చదలఁ గుదుర్కొనిన (ప్రావృడం) బుదంబులను ప్రమోదంబునం [1]బెదరుగదుర నదవదలయి మానసోద్గమంబునఁ జెదరఁబాఱు కలహంసంబుల గరుజ్జాతవాతపోతఘాతంబులఁ జలించు సరఃపద్మంబుల పరాగపటలంబులు సైకతంబుపైఁ బర్విన నవి సత్తచ్ఛదకాండంబులవలన మెండుకొని కప్పురపుఁ దిన్నెలకన్న మిన్నలయి చెన్నువహింపం జొకలయిన పద్మాకరంబులం గ్రీడించు నిలింపసుందరులయందు సుందరంబులయిన మందారకుసుమ గంధంబులతో బెరసిన తత్తనుసౌరభంబుల సౌరులం[బొంది]కాసార కరశీకరంబులు సోఁకి కుముదకైరవాది రజఃపరంపరలఁ జెందియుఁ గేతకీకాంచనాశోక పున్నాగ మల్లికాకుంద కురంటకాది సవిధద్రుమకుంజపుంజరంజిత ప్రసూనామోద సంబంధంబు గలిగి పరితఃపరివృతంబైన మందగంధవహంబున నిరంతరఘుమఘుమితంబై యొప్పుచుండె. ౪౫

క. ఆ వనము పుణ్య నదులం, బావనఘనగిరులఁ దరుల ♦ [2]బహులతికాసం
భావితవరకుట్టిమముల, కేవలఁ దపముండ్రు మును ల♦కిల్బిషు లచటన్. ౪౬

క. ఒకనదితటమున మునిజన, నికర తపోవిభవ కల్ప ♦ నీయాశ్రమ ము
త్పుకత వెలుంగును విరజా, నికటస్థంబైన విష్ణు ♦ నిలయము పోలెన్. ౪౭

ఉ. అందు శరత్సహస్ర సమ ♦ యార్పిత మంత్ర విధిప్రయోగవాక్
స్పందిత దీక్షునైన ముని ♦ భవ్య మహానియమానురాగమున్
సుందర వేదికాత్రితయ ♦ శోభితవహ్నిహుతాజ్యభాగ మిం
పొందును సత్రయాగము స ♦ దూర్జిత సర్వ సుపర్వభోగ్యమై. ౪౮

వ. అట్టియెడ సూతుండు శౌనకాది మహర్షులకు భారతకథాశ్రవణంబు సేయించుచు శాంతనవుండు సకలధర్మంబులు నధ్యాత్మవిషయంబులైన

1. చ. చదరు. 2. చ. బహుళలతా.

యితిహాసంబులు యుధిష్ఠిరునకు బోధించిన యట్లంతవట్టును జెప్పిన విని వార లతని కిట్లనిరి. ౫౦

క. ఓ సుగుణాకర ముక్తి దు, రాసద మెబ్భంగిఁ బడయ ♦ నగుఁ దన్మూలం
బౌసాధన మెయ్యది యతఁ, డేసరణిం ధర్మజునకు ♦ నెఱుఁగం జెప్పెన్. ౫౧

క. అని తన్నడిగిన మునులం, గనుఁగొని సూతుండు పరమ ♦ కరుణోపేతుం
డనుదిన హరిపద సేవా, జనిత ప్రజ్ఞాతుఁ డగుచుఁ ♦ జయ్యనఁ బలికెన్. ౫౨

వ. మునీంద్రులారా మీరు నన్నడిగిన యీ ప్రశ్నంబు నిరుత్తమంబు ననవధికంబు నతిలోకంబు ననన్యసాధారణంబు సర్వ శ్రుతిశాస్త్ర రాద్ధాంతంబు లోకమతంబునుం. గావున శ్రీ వ్యాసప్రసాదప్రసాదిత ధిషణాగోచరం బయిన యంతవట్టును జెప్పెద వినుండు. ౫3

గీ. హరియె మోక్షాధిపతి మాని ♦ వర హృదబ్జ
కోశశిఖరాగ్ర సంస్థాప్య ♦ గురువిభుండు
కోరి భజియించువారికిఁ ♦ జేరుగడయు
ముక్తిదాయకుఁ[1]డును ముని ♦ ముఖ్యులార! ౫౪

సీ. హరిపాదచింతార ♦ సాయనం బెడఁగోలి, భవరోగదుఃఖముల్ ♦ పాయువలయు
వైకుంఠనుతిసుధా ♦ వార్ధిమజ్జనమాడి, కర్మతాపంబులఁ ♦ గడవవలయు
నారాయణధ్యాన ♦ నవ్యామృతమునాని, మరణప్రదాహంబు ♦ మాన్పవలయు
శ్రీనాథసేవాని ♦ ధానంబుసమకూర్చి, యవివేకదారిద్ర్య ♦ మణఁపవలయు
తే. జగదధీశ్వర పూజనాం ♦ జనము చేత
నాత్మనిధిఁ గాంచి సౌఖ్యంబు ♦ నందవలయుఁ
గలుగుఁ గైవల్య మితరముల్ ♦ గావు ముక్తి
కారకంబులు సంసార ♦ తారకములు. ౫౫

సీ. కమలాక్షుమూర్తినా ♦ కాంక్షఁజింతింపదే, మనము గాదది దుఃఖ ♦ వనముగాని
పరమాత్మ[2]చర్య లా ♦ దరణఁ గీర్తింపదే, నాల్కగాదది [3]చెడు ♦ ముల్కిగాని
భువనేశుపూజ లే ♦ ప్రొద్దాచరింపదేఁ, గరము గా దది భవా ♦ కరము గాని
కేశవార్పిత విధి ♦ క్రియలందు బడలదే, మూర్తి గా దది రుజా ♦ స్ఫూర్తిగాని

1. చ. 'డగుముని'. 2. చ. 'చరిత'. 3. చ. 'చెడుముల్కి'.

తే. పరమ పురుషావలోకన ♦ పారవశ్యుఁ
డగుచు సర్వేంద్రియ వ్యవ ♦ హారములను
హరిపరాయత్తుఁడై యుండఁ ♦ డయ్యెనేని
నరవరుఁడు గాఁడు వాఁడు వా ♦ నరవరుండు. ౫౬

క. కావున నిత్యము హరిపద, సేవాశాణ ప్రఘృష్ట ♦ చిత్తమణి లస [౫౭
ద్భావుఁ డగు నెవ్వఁ డతనికిఁ, గైవల్యం బనఁగ నొక్క ♦ కబళము గాదే.

వ. కావున భగవద్భక్తి విజృంభితంబులైన సాంఖ్యయోగంబులవలన జ్ఞానంబు ప్రకాశించు నదియె మోక్షంబునకు ముఖ్యసాధనంబు. ఈ యర్థంబు ధర్మజుండు భీష్ము నడిగిన నత ఁడతనికి హరసనత్కుమారసంవాదంబను నితిహాసంబువలన బోధించె నది మీకునుం జెప్పెద నట్లడిగిన ధర్మజువలన సంతసించి యతండు పుత్త్రా యిది సకల నిగమ గోప్యంబయిన యర్థంబు. దీనికి హరసనత్కుమార సంవాదంబను నితిహాసం బుత్తరంబగు నోయీ విను మని యిట్లు చెప్పందొడంగె. ౫౮

మ. క్రతుభుగ్యోషిదుపత్యకాస్థిత సరః ♦ కంకేళి వైమానిక
ప్రతివప్రార్పితచిత్రపాళి శిఖర ♦ ప్రాంతోత్థ ఘూసస్పృహా
గతగౌరీశమహోక్ష కంఠవిల స ♦ ద్ఘంటానినాదాతిభీ
గత సత్త్వాళి నగేంద్రమాళి ధరఁబ్ర ♦ ఖ్యాతంబు రౌప్యాకృతిన్. ౫౯

సీ. నెత్తమ్మిరాతళ్కు ♦ మొత్తమ్ముల కడాని, చట్టుపట్టులరాగ ♦ చర్చికలను
శేజేలతేని రా ♦ జిల్లుమబ్బులఁ దోఁచు, పటికంపుగుమిచుక్క ♦ తుటుము లమరఁ
దెలిచాయ వలినిగ్గు ♦ లలను దిక్కుల నెల్లఁ జికిలి వెన్నెలఁ దోఁచు ♦ చకచకలను
మగరాల జిగితోడ ♦ నిగనిగల్ సాగయించు, వెండిరా చరులరే ♦ వెన్నె లలరఁ
తే. గరికరంబుల వెదురులు ♦ మురియ[2] నెరయు
కళుకు ముత్తెల బెళకుల ♦ కరము లమర
సంజకడఁ దోఁచు పున్నమ ♦ చందమామ
[3]పగిదిఁ గన్పట్టెఁ గైలాస ♦ నగవరంబు. ౬౦

సీ. తనపాండురుచులు చి ♦ త్తజుభూతిగతినొప్ప, ఘనకాంతి గజచర్మ ♦ మన[4]ఁదనర్ప
గైరికచ్ఛాయలఁ ♦ గలిసి ఝరాంబువుల్, కటిమించు పులితోలుఁ ♦ గాసెగాఁగ

1. చ. 'దుచ్చ'. 2. క. మురియు కరికరమెత్తిల బెళుకులకరములమర.
3. చ. 'సిరులఁ గన్పట్టెరాజతశిఖర మాళి'. 4. క. మనితలంప.

సాన్వబ్జరాగ సు♦చ్ఛాయా సమూహముల్, ప్రాలంబి ఘనజటా♦ప్రతతిఁ గాఁగ
నాకూటకటక రా ♦ ప్యాశ్మసంక్తి కపాల, మాలికాభరణైక ♦ లీల గాఁగ
తే. నధికృతాధిత్యకా లోకి ♦ తాభ్రగంగ
తలధరించిన యలయేటి ♦ చెలువు మీఱ
బహుసురసమాశ్రితానంత ♦ పాద మగుచు
హరునిగతి నొప్పెఁ గైలాస ♦ గిరివరంబు. ౬౧

క. నీలమణిసానుఝురజల, పాలితమై వంశసుషిర ♦ పవనధ్వనులన్
హేలావేణురవాంచిత, నీలాంబరుకరణి నగము ♦ నెగడెన్ ధాత్రిన్. ౬౨

చ. అసరసాద్రి కూటమున ♦ హాటకరశ్మి విచిత్రసాలస
ద్భాసము భర్మహర్మ్య మణి ♦ భాను విలాసము శైలజాహరా
వాసము వీరశైవవిధి ♦ వర్తివికాస మనంగ నొప్పెఁ గై
లాసము మండలాధిపతి ♦ లాలితమౌళిసమానభాసమై. ౬౩

సీ. ఆవీట నెచ్చోట ♦ హాటకాంచితకుడ్య, జాలవైడూర్య సం ♦ జాత [1]మలర
నాప్రోల నేమూల ♦ నతిలాలితనికాయ, తోరణ మౌక్తిక ♦ స్తోమ మెలయ
నాయూర నేమోర ♦ నా గౌరఘనసౌధ, సోపాన విద్రుమ ♦ స్తోమ మమర
నావాడ నేజాడ ♦ నతిగాఢ సుకవాట, ఖచిత నీలోపల ♦ కాండ మొప్ప
తే. నెచటఁ గనుఁగొన్న మణిదీప్తు ♦ లెనక మెసఁగఁ
దత్పురీమూర్తిఁ బూని ర ♦ త్నాకరుండు
హరసపర్యాక్రియా స్పృహ ♦ నందు నిలిచి
నట్టులై యొప్పెఁ గైలాస ♦ పట్టణంబు. ౬౪

వ. మఱియు నప్పురశృంగారలక్ష్మి వణిక్పథసీమంతప్ర[2]స్తారిత పూగీకృతనైకమణీలలామయుఁ గుడ్యజాలముఖవలయాకారఖచితానర్ఘ్య హీరతాటంకయుఁ బురద్వారమౌక్తికతోరణకంఠహారయుఁ బ్రవాళస్తంభాధోభాగచక్రాకారగారుత్మతపీత ప్రభావలయ హరిన్మణికంకణయు, బహురత్న విచిత్ర సౌవర్ణప్రాకారకాంచీదామయు, ఖేయాంతర్విలోకితఫణిరాజఫణాసహస్రవిద్యోతమానమాణిక్యప్రభాభాసుర పాదకటకయు, బహువిధ ప్రాకారభిత్తి[3]గోపురసౌధాదికనానామణిరుచిచ్ఛటానూత్నవిచిత్ర చిత్రాం

1. ముదగ. 2. చ. ప్రసాదిత. 3. క. సా.......దికళా నానా.

బరయు, నభినవ[1]పద్మరాగఫలకాంచితగోపురకాశ్మీరతిలకయు, నికటాక్రీడసకలలతాంతమాలికాభిరామయు, ప్రతికుడ్యవిలిప్తచందనాగురు కర్పూర కస్తూరికాది సుగంధవాసితయు నై భవపాణిగ్రహణసమయాలంకృత భూధరేంద్రకన్యావిభవంబు ననుకరించి యొప్పుచుండె. అచ్చట నుభయ భాగంబుల యంగడుల బసిండి లోఁపలిక్రేవలం గేవలమరకతమణుల రావి రేకలమొనల మొనయుఁ దనర్చిన కెంపువగల నిగనిగమను మాణిక్యంబుల బింబఫలబుద్ధిం జేసి శుకనికరంబులు ముక్కుమొనలఁ బెకపెకఁ బెకలింపఁ జలింపకున్న విన్నదనంబు నం[2](దె) ననం దన్నికట భిత్తిజాలజాలంబులం జాలుకొనం జొరంబడం బెడం గడరు వైడూర్యంపునిగనిగల ధిగిలు ధిగిల్లురని గుండియలు వగుల్ప నెగలి నలుదిక్కులం బఱచి అచ్చపట్టులం బట్టగు దట్టంపుఁ దియ్యమావి జొంపంబుల సొంపు నింపు సంపూర్ణ ఫలరసంబులు మెసవి యెసఁగి యసమాస్త్రి భటుల బటువులం దుటుములుగొని చరియించు కలకలంబులు బలిమిగల రాజమార్గంబుల నెడఁబడని యొడుపునం దడఁబడక గురురథ గజ హయ పదాతివర్గపద [3]నిర్ఘాతజాతానర్గళధరాపరాగంబులు మిన్నుఁ దన్ని పన్నిన యున్నతంపు మిన్నయేనుంగు దున్నల మదప్రవాహంబుల నింకి పంకిలంబైన రొంపులగుంపులు గొని [4]యరుగు జనుల [5]యొరయిక నొరయమణి భూషణరజంపు మొరప . . . మట్టివలనం గట్టిపడి సుగమంబులగు విపణులుం గలిగి భువనమోహనలక్ష్మీవిభవంబు దెలుపు నప్పట్టణంబు. ౬౫

ఉ. ఆపుర[6]గోపురధ్వజ మ ♦ హార్భటిఁ గయ్యను తేరివారువం
బేపు దొలంగఁగాఁ దొలఁగి ♦ యిట్టటుగా నరుణప్రయత్న వ
ల్గోపనిరోధముం గొనక యోరగిలం జన నంశుమాలికిం
జూపఁడె దక్షిణోద గుప ♦ శోభిమహాయనయుగ్మ మెయ్యెడన్. ౬౬

చ. మృగమద చర్చితాంగణ సు ♦ మేదుర మౌక్తికరంగవల్లికల్
దగ భుజగాండ కాండమతిఁ ♦ దార్క్ష్యనఁగా గ్రసనేచ్ఛఁ బోయి యం
దగణిత కుడ్యజాల ఖచి ♦ తామల నూత్న విదూరజప్రభన్
బెగడుచుఁ బాఱు నప్పురము ♦ పెంపుడు బర్హిణు లర్హసంస్థితిన్. ౬౭

1. చ. నవస్వర్ణపద్మ. 2. చ. నంబునంది..స్థే దన్నికట. 3. క. నిర్ధూతజార.
4. క. అనుంగు. 5. చ. నులవదరవరక. క. పరపరీక. 6. చ. 'పురి'.

సీ. ఘనయోగబలమునఁ ♦ గన్పట్టు నచలత, వనవాసమునమహ ♦ త్త్వంబు [1]దోఁపఁ
దారకాగ్రహమున్నత ♦ త్త్వంబు సూచింపఁ బవనరోధ మహీన ♦ పటిమఁ దెల్ప
సుమనః ప్రచారత ♦ చూప నభ్రవ్యాప్తి యంతఃప్రభ గుఱున ♦ మర్థత నన
వాహినీ సంగతి ♦ వరదీప్తి గనిపింప నాత్మదార్ఢ్య మనుద్ధు ♦ రాప్తిఁ జెప్ప
తే. నతులభూతి బలాను భూ ♦ తాప్రమేయ
వైభవంబున జగతిపై ♦ వార్త కెక్కి
యార్తభవభయహరణ స ♦ న్మూర్తిఁ దనరి
సాల[2] మీప్రోల యోగీంద్రు ♦ లీల నమరె. ౧౮

తే. మొదలఁ గూర్చినవారి సం ♦ పదలఁ బొదలి
వడ్డిచేఁ బెంచుక వరాల ♦ దొడ్డు గాంచి
[3](తుదిని) గొమ్మలచేఁ బెంపు ♦ దొరసి మెరసి
కోట యవ్వీట నధమర్ణు[4] ♦ సాటి నలరె. ౧౯

ఉ. [5]వాకొ్కక రాత్రియందు శశి ♦ వోవుచు మార్గనిరోధి సాలపుం
జొక్కపుఁ జేరుగండి వడిఁ ♦ జొచ్చుతఱిం గనుపించ[6] నిద్దరం
జొక్కక తేల[7] లంగమునఁ ♦ జుట్టి చనం [8]గనఁ గోరు వప్రగుల్
నెక్కొను మార్గబోధమహ ♦ నీయత కె[9]త్తిన ది[10]వ్వెపో యనన్. ౨౦

ఉ. కొమ్మల నిక్కిచూచు పురి ♦ కొమ్మలనిద్దపుమోముఁ దమ్ములన్
[11]గుమ్మని వాసనం గలయఁ ♦ గ్రుమ్మిన తెమ్మెరసోఁకి[12] యింటియే
ఱిమ్ములఁ దుమ్మెదల్ చని త ♦ దీయసు[13]నాసలు చంపకాళి రా
రమ్మని మల్లెఁ గోటఁ బగరా యిడి ♦ భీతియ కాదె యేరికిన్. ౨౧

ఉ. కొమ్మల రత్నముల్ గలుగు ♦ కోట గనంబడె నాయగడ్తలోఁ
గమ్మనితమ్మి పుప్పొడులు ♦ కట్టలసందుల తేఁటనీట న

---

1. క. బు ‘పోవ’. 2. సాలవన... మో న.
3. క. కాంచి...దొరసి అని. 4. చ. అధముని పాటి.
5. చ. వాకొ్కక రాత్రులందు శశివొచ్చుచు. ఈ పాఠమున రెండపభ్రంశములు.
6. చ. ‘పించె’. 7. చ ‘రెలలంగ్గమున’. 8. చ. ‘చనంగననంగొరు’.
9. చ. ‘కెక్కిన’. 10. చ. ‘దివ్య’. 11. చ. ‘గమ్మని...గ్రమ్మ’.
12. చ. ‘సువాసన’, క. గోటపగరాజనభీ. 13. చ. సోకెయే.

ద్దమ్మునఁ బోలె నీడయెడ ♦ దం దనవేయగు మస్తకమ్ములన్
బమ్మి ధరాతలప్రబల ♦ భారము మోఁచిన శేషుఁడో యనన్. ౨౨

చ. కుచముల క్రిందఁ గొమ్మ లుప ♦ గూహన మొప్పఁగఁ జారబంభరీ
కచ లటఁ గోటపై నిలిచి ♦ కన్గొన ఖేయము తజ్జలంబులం
దచలతఁ దోఁచు నీడలకు ♦ నాత్మ[1]సతీభ్రమ భోగు లేఁగఁ గాం
చుచుఁ గెలనన్ హసింతు రహి ♦ సుందరులెప్పు డమంద వైఖరిన్. ౨౩

క. పురివిచ్చియాడు నప్పురిఁ, బొరిఁబొరిహర్మ్యములు ♦ యగరుపొ[2]గ లెగయ మొగుల్
తఱియని నెమ్మలు ఇమ్ములఁ దరలక పికరవములలరుఁ ♦ దలిరుల వనులన్. ౨౪

చ. మెఱుఁగు [3]కడాణి మేడలను ♦ మీనవిలోచన లెక్కు వేళ నొం
డొరులకుఁ బన్నిదంబు లిడి ♦ యూరులపైఁ జెయిదమ్ము లూఁదుచున్
బరువుల సోబనంబు లెగఁ ♦ బ్రాకి సురాపగచల్వనీటి తె
మ్మెర దగఁ దీర్చి [4]తళుక్కు జిగి ♦ మేనులఁ జెమ్మటలార్తు రప్పురిన్. ౨౫

ఉ. [5]ఆళు లలంకృతాకృతికి ♦ హర్మ్యతతీసతి కిచ్చుధూప ధూ
మాళి నివాళిదీవెలు ప ♦ యః ప్రయతత్వసముక్షి[6] తాంబువా
స్ఫాలితచామరానిలము ♦ బల్మి ఘనం బగు నట్లు కానిచో
మేలన ఖేలనం బగునె ♦ మిన్నున నిన్నిటి కిన్నిభంగులన్. ౨౬

మ. పురసౌధోపరికుంభగారుడదృష ♦ త్పుంజంబులన్ రాయ స్వీ
యరథాంగంబు తదుత్థరేణువులు [7]రే ♦ పైపేచువెన్గాడ్పు భా
సురతం ఘోటకపంక్తిపై [8]నెరపె నా ♦ శోభిల్లు వాహాళిచే
హరిదశ్వుం డనుపేర [9]భాస్కరుఁ డ ♦ వార్యస్ఫూర్తి నొప్పెందగన్. ౨౭

ఉ. శారదపూర్ణిమానిశలఁ ♦ జందురుఁ డేఁగఁ బురంబుమేడలం
జేరువ[10]యయ్యెఁ బాంధులకుఁ ♦ జేవడునో పతియంచు భీతిచేఁ

---

1. చ. ‘ఆత్మసతిభ్రమభోగులేఁగఁగాం’. క. అత్మపతిభ్రమభోగు లెల్లఁగా.
2. క. ‘యగరువొగలే ముగల్’. 3. చ. ‘కడాణిమేడ’. క. కడాణిలుప్తము.
4. క. ‘తక్కు’. 5. చ. ఇదిలేదు. 6. ‘పయఃప్రయ మాత్రతాం’.
7. చ. ‘రేపైదర్చు’. 8. చ. ‘నెరపఁగా శోభిల్లెఁబోభానుఁడా’.
9. చ. పేరధారుణి నవార్వ స్ఫూర్తి పెంపొందగన్. 10. చ. ‘యియ్యె’.

GOVERNMENT ORIENTAL MSS

గారియఁబడ్డ తత్పతుల ♦ ఘర్మకణంబులొ నాఁగ నిందుకాం
తారచితోజ్జ్వలత్ప్రతిమ♦లందుల నీరము లుబ్బెఁగొబ్బునన్. ౭౮

మ. పురసౌధాంగనలాడఁ బిల్చియమరీ ♦ పుంజంబు రా నందు వి
స్ఫురదిందూపల పుత్రికాతతుల [1]వీపుల్దాపుగా డాసి భా
సురతద్బింబమయాకృతుల్ ప్రతిమ ల ♦ చ్చోఁగన్యలన్ బుద్ధి దోఁ
ప రసక్రీడలఁ దేలువారి నగుచున్ ♦ బ్రాపింతు రత్యున్నతిన్. ౭౯

సీ. అవధి [2]మోచినకళ ♦ లభ్యసించుటె కాని, పూర్వపక్షేతర♦స్ఫూర్తి లేదు
సద్గతిగను నొంటి ♦ సంచరించుటె కాని, దోషాకరక్రియ ♦ దోలఁగ లేదు
సుమనోరుచిని మేని♦సొమ్ము నీఁగుటె కాని, రాజయక్ష్మ హరించు♦నోజ లేదు
మేలిమి [3]ధారాళి ♦ మిన్ను ముట్టుటె కాని, పాంథాతిహితకర ♦ ప్రతిభ లేదు
తే. కర్మవిధులెవ్వి యితనికిఁ ♦ గావటంచు
నపహ[4]సింతురు ద్విజరాజు ♦ నాఖ్యవలన
నియమజితమతు లప్పురి ♦ నిగమధర్మ
రతుల మించిన ద్విజపతు ♦ లతులకృతులు. ౮౦

మ. అరిభూభృన్మథనేంద్రులున్ రిపుసమూ ♦ హారణ్యవైశ్వానరుల్
పరవీరాంతకు లాప్తపుణ్య జనులున్ ♦ భవ్యానుకంపాంబుధీ
శ్వరులున్ బావనమూర్తు లర్థిధనదుల్ ♦ సంగ్రామ భీమాకృతుల్
నరనాథుల్ హరిదీశ్వర ప్రభలఁ గా ♦ నంబొల్తు రప్పోలునన్. ౮౧

ఉ. కోటికి నొక్కటొక్కటిగఁ ♦ గోటులు కోటులు ద్రవ్యవాటులన్
నాటిన పెక్కియంబు లట ♦ నవ్యమణీరుచు లభ్రవీథిలో
దూటియహఃపతి ప్రభల ♦ తోఁ గలయంగ ననంతరత్నజం
ఝూటములై [5]వెలింగె రుచి ♦ సంపద వైశ్యులవాడవాడలన్. ౮౨

మ. నికటక్షోణిని నంఘ్రిజుల్ కృషి సము ♦ న్నిద్రాళులై దేవమా
తృకకేదారము లందమర్చు కృషిను ♦ ద్దీపించు శాల్యంకురా
ళికిఁ గాపుండిన శాలిగోపసతు లో ♦ లింగూయ చైత్రర్తునం
బికరావంబు లివంచుఁ బాంథజనముల్ ♦ భీతిల్లునందెప్పుడున్. ౮౩

1. చ. 'వీపుల్ దాపుగాడాఁగి'. 2. చ. 'దోచిన'. 3. చ. 'మేలిధారాళితో'.
4. చ. 'హాకంతు'. 5. వెలుంగె.

చ. సరసత మిత్రరాజ వర ♦ చక్రగతిన్ మహితాచ్యుతేషుయు
క్సరథులఁ బూనిసుశ్రుతులఁ ♦ జాలు హయంబులఁ బొల్చు తేరులన్
దరలక గోత్రధర్మధృతిఁ ♦ దప్పక వైరిపురప్రహారులై
పురహరుతోడఁ బోలుదురు ♦ వారథికుల్ నగరీవరంబునన్. ౮౪

చ. అరికరహేతిఘట్టనల ♦ యప్పుడు పైఁ జనకున్నఁ గల్గె దు
ర్భరత నగాఖ్య మా కనుచుఁ ♦ బ్రాకృతవృత్తిఁ దొలంగి యద్రులి
ద్ధరణిఁ దదత్యయోన్నతప ♦ దస్థితి నొందెనునాఁగ నొప్పె న
ప్పురిఘన గంధనాగములు ♦ పూత్కృతిధూతవిపక్షవేగముల్. ౮౫

మ. పవమానాశుగనామ విగ్రహముచేఁ ♦ బట్టించి వెన్నాడి త
జ్జవమున్ మించిననో ప్రభంజనత వా ♦ చాచర్చితంబైనయ
య్యవమానంబు వహించె నాతఁడు తురం ♦ గాఖ్యం జగద్గీతభా
వవహస్ఫూర్తులఁ దాల్చి యొప్పెసఁగెన ♦ శ్వవ్రాత మిప్రోలునన్. ౮౬

చ. పలువుల సింగమున్ గదిసి ♦ పట్టుదు రొక్కెడఁ గుంభికుంభముల్
పఱియలు వాయ మోదుదురు ♦ బాహుబలంబున ధిక్కరించి వే
మెఱసి సురేంద్రుతో నయిన ♦ మేకొనఁ జూతురు వీరపాణులై
ముఱియుచు నాగిరీశపురి ♦ ముఖ్యమహాభటు లుద్భటంబుగన్. ౮౭

సీ. [1]నెఱికప్పు నెఱికొప్పు[1]♦సరిబాఁపి చంద్రక, హరిచాపముల బర్హ♦[2]జలధరముల
ముద్దుమోముల యుద్ది♦పద్దు కొద్దిగ దిద్ది, యంకాళుల శశాంక♦పంకజములఁ
జనుదోయి యనఁ దప్పు♦గని తీర్చి యంభోధి[3], మదరేఖ గిరి కరి♦మస్తకముల
సన్న నెన్నడుముల ♦ సాటి గీటిడి సున్న, చేఁ జిత్తున నభోణు ♦ సూచితముల
తే. నజుఁడు దననూతనాభ్యాస ♦ మవలఁ ద్రోసి
ప్రౌఢ శిల్పప్రయాస వి ♦ భ్రమము జగతి
నెఱపఁ జేసినగొప్ప మా ♦ నికపు బొమ్మ
లనఁగ నన్నగరాంగనా ♦ జనము దనరె. ౮౮

సీ. పరమేష్ఠిశిల్పి క♦స్తూరిమైనమునఁ దీర్చి, పంకజాసనరజః ♦ పంక మలఁది
కొనికొల్మి శశిబింబ♦మునిచి రే యనుతిత్తి, నురిదిగాఁ గళలెల్లఁ♦గరఁగనూఁది

1. సరిఁబెంపు. 2. ధరధర. 3. యంభోద.

యలరాహువనుకారు ♦ నలమివళ్ళులపోఁత, నించిన రసశేష ♦ మంచుగట్టి
గట్టియై విధుఁడయ్యెఁ ♦ బట్టికళంకంబు, క్రొమ్మించు ఖడ్గాన ♦ బొమ్మపిండు

తే. చెక్కడపు నున్నపని దీర్చి ♦ చిగురుటాకు
సానగురువిందమున నిగ్గు ♦ రానొనర్చి
బ్రాఁధిమెఱసిన యమృతంపుఁ ♦ బ్రతిమ లనఁగ
వెలసి రతిలోకగరిమ న ♦ వ్వీటిచెలులు. ౮౯

సీ. నెఱిమించు కురులచే♦నిరసించి యళులను, బొమలచే నతను వి♦ల్లొకమరుఁగేరి
చూపుల నసమాస్త్ర♦తూఁపులఁ బోనాడి, మోముందములఁ జంద♦మామదూఱి
కెమ్మోవుల నిగుల్లఁ ♦ గ్రిందుపడం జేసి, పలుకుల శుకరాజిఁ ♦ బరిహసించి
వలిగుబ్బలనుకోక ♦ కులము నుల్లసమాడి, నడలచే నంచల ♦ బడలుపఱచి

తే. చెదరె విటిగెను వాడెను ♦ జిన్నపోయెఁ
బసరుగొనెఁ బట్టువడెఁ జోడు ♦ వాసె మునిఁగె
ననుచు మరుక్రొత్త జత తమ ♦ యంగములుగ
విటులఁ దలఁపింతు రవ్వీటి ♦ విలువచెలులు. ౯౦

సీ. కాంతులఁ దమకన్నుఁ ♦ గనలె మరుల్కొల్పఁ, గలువల నేటి కం ♦ గల్లఁ బెట్టఁ
బురుషులఁ దమమోము సిరులె లోఁబఱసంగ, ♦ రాజీవముల నేల ♦ రచ్చఁ బెట్టఁ
గొమిరెలఁ దమకుల్కు ♦ గుబ్బలె ధృతివాప, విరిచెండ్ల నేటికి ♦ వెచ్చపెట్ట
నాథులఁ దమ చిఱు ♦ నగవులే వలపింప, మల్లెల నేటికిఁ ♦ గొల్లవెట్ట

తే. ననుచు జారులు తము నాడ ♦ నసమశరుని
శరములకు నీడుజోడైన ♦ గరిమ నమరె
సరసగతు లొప్ప నొప్పె న ♦ ప్పురవరంబు
రాజవీథులఁ బుష్పలా ♦ వీజనంబు. ౯౧

మ. శివసేవానిరతుల్ శివప్రియకరుల్ ♦ శీలాగమాధ్వన్యులున్
శివసల్లాపవదావదుల్ శివపదా ♦ క్షీణాత్మసంధానులా
శివునిటం గల సర్వజాతు లహహా, ♦ చింతింప బ్రహ్మాదిదే
వవరేణ్యాధికులై మహావిభవులై ♦ వర్తింతు రెల్లప్పుడున్. ౯౨

వ. అట్టి కైలాసపురంబునందు. ౯౩

క. నవనీలోపల వప్రము, శివపురలక్ష్మికిని నీలి ♦ జిగి కంచుకమై
తవణింపనొప్పె నచ్చట, శివనిలయం బతులరత్న ♦ చిత్రప్రభలన్. ౯౪

సీ. కనక గోపుర రత్న ♦ కాంతుల రహిగల్గి, వల నొప్పఁ గేతనా ♦ వళులు గల్గి
కమనీయ మణికవా ♦ టముల సంగతిగల్గి, పసగల్గు వాఁకిళ్ల ♦ మిసిమిగల్గి
జీవకళోల్లాసి ♦ చిత్రవైఖరిగల్గి, యలరుహాటక కుడ్య ♦ ములునుగల్గి
సోపాన విద్రుమ ♦ స్తోమంబులునుగల్గి, భాసిల్లు మణిసౌధ ♦ పటలిగల్గి

తే. మరకత స్తంభములు హీర ♦ మణులవేదు
లభినవ స్వర్ణపాలిక ♦ లలర హొన్ను
పట్టు మేల్కట్లు కేలికా ♦ భవనములును
గలిగి విలసిల్లు శివుని ని ♦ కాయ మచట. ౯౫

వ. అట్టి గృహమధ్యంబున విశాలరమణీయంబగు చంద్రకాంతమణివేదికయు, రత్నకీలితంబులై చతురశ్రంబులైన పసిండి గోడలును, నీలంపు గద్దియలం గుదిర్చిన ప్రవాళ స్తంభంబులపై డంబుగల వైడూర్యంపు బోదెలమీఁదం గుదిరిన మరకతస్థగితంబులగు దూలంబులునుం, గెంబట్టు మేల్కట్లునుం గలిగి పరపైన యాస్థానమంటప మధ్యంబున మహోన్నతంబైన రత్న సింహాసనంబునందు. ౯౬

సీ. ముకుళిత హస్తుఁడై ♦ ముందర నిలుచుండి, చతురాననుఁడు వేద♦సరణిఁ బొగడ
సరసనుండి మురారి ♦ చతురవచస్స్ఫూర్తి, నర్మభాషణముల ♦ నయమెనర్ప
నింద్రాది దిక్పతు ♦ లెలమి సూఁకెలనుండి, సద్భక్తిఁ బరిచర్య ♦ సలుపుచుండ
భృంగి తాండవము సం ♦ ప్రీతితో నొనరింప, నారదు వీణాస్వ ♦ నంబు చెలఁగ

తే. సకల దివిజులు ప్రమథులు ♦ జ్వ్వలతఁ గొలువ
నప్సరస లాడఁ దుంబురుఁ ♦ డర్థిఁ బాడ
గౌరి వామాంగమున నుండ ♦ గరిమ నభవుఁ
డెలమిఁ గొలువుండి యప్పుర ♦ మేలుచుండె. ౯౭

వ. అట్లప్పురంబు రాజధానిగా దినదినంబును త్రిభువనశాసనంబు చేయుచుండఁ గొన్నిదినంబులు సనిన యనంతరంబ. ౯౮

క. వచ్చె వసంతము మనముల, నచ్చుపు సిరి దొలఁక మిగుల ♦ నానందింపన్
నిచ్చలుఁ బికకుల మిగురుల, పచ్చిక మచ్చికల హెచ్చు♦పంచమరుతులన్. ౯౯

సీ. విరహులపై దాడి ♦ వెడలిన మరుదండు, వీడు పట్టన నొప్పె ♦ వివిధవనము
లలవసంతుండను ♦ దళవాయి గూర్చిన, బలమున శుకరాజు ♦ పరిఢవిల్లె

వీరభటార్భటీ ♦ విభవంబులో యనఁ, బికరావమున దిశల్ ♦ పిక్కటిల్లె
నౌర లూఁచ్చిన కఠార ♦ వరముల గతి జీర్ణ, దళము రాలి చిగుళ్లు ♦ తళుకుఁజూపెఁ

తే. జికిలి చేసిన మదనాస్త్ర ♦ నికర మనఁగఁ
గుసుమ సముదయ మంతంతఁ ♦ గొమరు మిగిలెఁ
దూర్య రుతిరీతి భృంగ సం ♦ దోహగతిని
భాసురం బయ్యె మధుమాస ♦ వాసరమున. ౧౦౦

వ. అట్టి వసంతాగమంబునఁ బల్లవితరసాలంబులును, బుష్పితలతా పుంజంబులును, ఫలిత నానానోకహంబులును, రంజిత పద్మాకరంబులును నయియొప్పు వనంబుల ఘనంబులగు నావర్తపవనోత్క్షిప్త జీర్ణపర్ణ ప్రసూన పరాగంబులు వియద్వాహిని యప్పులం గప్పిన తెప్పలపై నొప్పుగా నెప్పుడుఁ గుప్పలుగొని క్రీడింప నిలింపభామలకుఁ బ్రేమ లుద్దామంబు లయ్యె నక్కాలంబున శంకరుండు నిఖిలసురగణంబులు గొలువఁ గొలువున్న యవసరంబున.

సీ. పద్మినితో నల్గి ♦ ప్రణయకోపము చేతఁ, జరమాద్రి మఱుఁగున ♦ జరిగె ననఁగఁ
జాయ వేఁడికి నోడి ♦ డాయక వెన్కకు, జుణిఁగిన విరహాబ్ధి ♦ మునిఁగె ననఁగఁ
బూర్వహార్ద్రము గల్గి ♦ భోగేచ్ఛ మైఁజొచ్చెఁ, బశ్చిమ భామినీ ♦ భవనమనఁగ
నంధకార విరోధి ♦ యడరి వెన్నాడిన, నపరాంబు నిధిలోన ♦ నడఁగె ననఁగ

తే. దనదుకర తీక్ష్ణహతుల వే ♦ దనల జనులు
తల్లడింపంగ దయదీప్తి ♦ దాఁచెననఁగఁ
జారచోరులు సవరణల్ ♦ చక్కసేయ
నతను దీప్తుల భాస్కరుఁ ♦ డస్తమించె. ౧౦౧

చ. భానుఁడు వాయఁ బద్మినులఁ ♦ బ్రబ్బినయా విరహాగ్నిరీతిఁగెం
పూనిన కాంతి దిక్కుల మ ♦ హోన్నతి దోఁచె వియోగజాతిపై
మానము గొల్లఁబట్టఁ జన ♦ మన్మథసేనల వీడుమోసిన
ట్లైె నెరసెం ద్విజప్రకర ♦ మంతఁదమిస్రము దోఁచె సాంద్రమై. ౧౦౩

తే. అంధకారంబు కాఁటుక ♦ యలఁదినట్లు
నింపఁబర్విన మిను దాన ♦ నేర్పరింప
విధి యొనర్చిన గురుతుల ♦ విధము దోఁపఁ
జతలఁ జుక్కలగములు పెం ♦ పొదవె నంత. ౧౦౪

సీ. అర్థి లేఖులు సుధ ♦ నారగించుటకును, బ్రాగ్గిరి పైనిడ్డ ♦ పళ్లె మొక్కొ
మదనుండు విరహుల ♦ నుదుటు వేదనఁ బెట్టఁ, బన్నిన విషయంత్ర ♦ పటల మొక్కొ
ప్రాచీసతీఫాల ♦ భాగంబున వెలుంగు, లాలిత హార ల ♦ లామ మొక్కొ
చేరి సురాసురుల్ ♦ క్షీరాబ్ధి మథియింప, గనఁబడ్డ నవనీత ♦ ఖండ మొక్కొ

తే. కుముదినికిఁ గోర్కు లీడేర్పఁ ♦ గోరివచ్చు
భూషితంబైన విభుమోహ ♦ వేష మొక్కొ
యనుచు జగమెన్న దిక్కులం ♦ దంత వెల్గు
జోక నుదయించి మించె సు ♦ ధాకరుండు. ౧౦౫

వ. అట్టి నిశాసమయంబున సభవుండు భవానియుం దానును రత్నకలితంబైన హంసతూలికా తల్పంబున నభ్యంతర వినోదంబునఁ గొంతప్రొద్దు గడపి యనంతరంబ సుఖనిద్రఁజెంది వేగుటయు వందిమాగధస్తుతుల మేల్కని యూడిగంపుఁ జేడియలు పసిండి గిన్నియల నొసంగు పన్నీటం జలకంబు దీర్చి. ౧౦౬

సీ. పులితోలు కాసె రిం ♦ గులువాఱ బిగియించి, కరికృత్తి వలెవాటు ♦ గా నమర్చి
భసితంబు మైనిండఁ ♦ బసగుల్క సవరించి, నెలవంక తలమీఁద ♦ నలవరించి
ఫాలరిబునఁ ద్రిపుండ్ర ♦ భావ మేర్పడఁ దీర్చి, రుద్రాక్ష హారముల్ ♦ మూఁపఁ దాల్చి
మేఖలకొక నాగ ♦ శేఖరు నమరించి, పదనూపురములుగా ♦ ఫణులఁగూర్చి

తే. యఱుత శేషుని దండమై ♦ యమరఁ దాల్చి
కాల కరణీయవిధిఁ దీర్చి ♦ గరిమ మెఱయ
గౌరియునుదాను పన కేళి ♦ కాంక్షఁ దవిలి
మించి యాస్థానభూమి కే ♦ తెంచె నంత. ౧౦౭

వ. అప్పుడు. ౧౦౮

గీ. అమర భోగీశ్వరాన్వయ ♦ మందుఁ బుట్టి
యాదిదేవుని హృదయమం ♦ దాను పుణ్య
మబ్బెఁ ద్రిభువన సామ్రాజ్య ♦ మయ్యె నాకుఁ
జాలదే యని ఫణిపతి ♦ సంతసించె. ౧౦౯

క. కనక మయోన్నత సింహా, సనమునఁ గూర్చుండి యమర ♦ సంఘము చే వం
దనములు నుతులుంగొని తన, మనమున వనదర్శ నేచ్ఛ ♦ మలయఁగ వెడలెఁ.

సీ. చలిమల కొమరిచే ♦ సామేను దులకింప, నెలవంక మాళి వె ♦ న్నెలలు చిల్కఁ
దలయేటి కెంజమ్మ ♦ లలమినజడలొప్ప, మూఁడు కన్నుల మోము ♦ మురువుసూప
మెడకప్పు చిగిరింత ♦ తొడవట్టు రహిఁగుల్క, మువ్వన్నెయుల్లు చే ♦ నువ్విలింప
డమరుక మృగపినా ♦ కము లూఁదికరములఁ, బ్రమథులు తనవెంట ♦ బలసి నడవ

తే. గాయజారాతి గిబ్బహూ ♦ మాయి నెక్కి
నవ్య వనభూముల విహార నటన ♦ లొప్ప
నాచరింపుచుఁ జనిచని ♦ యానలఁ గాంచెఁ
భావనంబైన యొకబద ♦ రీవనంబు. ౧౧౧

వ. కని దరియం జొచ్చి చని చని. ౧౧౨

ఉ. ఆవలఁ బుష్పకోరక ఫ ♦ లాంచితసాలలతానికుంజముల్
తావలమైన యాశ్రమము ♦ దగ్రత నొప్ప మునీంద్రకృత్యయా
గావహితాత్త దీపనిచ ♦ యప్రతివాసర సంకులంబునై
పావన హోమధూమ సము ♦ పస్థిత ధూపసుగంధగంధియై. ౧౧౩

వ. ఆ పుణ్యప్రదేశంబుఁ గని దాయం జను సమయంబున. ౧౧౪

శా. ఆబుష్యాశ్రమమందు దీపిత మనో ♦ జ్ఞాకారుఁ డధ్యాత్మయో
గారూఢ ప్రతిభావిహారుఁడు చిదా ♦ త్మైక్యానుసంధాన ధీ
సారుం డంచిత తత్త్వబోధన పటి ♦ ష్ఠప్రౌఢ వాక్పూరుఁడున్
ధీరుండైన సనత్కుమారుఁడు గనెన్ ♦ దేవాదిదేవున్ హరున్. ౧౧౫

క. కని సంభ్రమమున మునిజను, లనుగతులుగ నెదురునడచి ♦ యతిమోదమునన్
గనుఁగవ సానందాశ్రులు, దనుక నమస్కృతులు చేసి ♦ తనగృహమునకున్.

వ. తోడి తెచ్చి యున్నతంబైన యాసనంబిడి సభక్తికంబుగా నర్ఘ్య
పాద్యాది విధులం దేవోపచారంబునం బూజించి ముకుళితశయకుశేశయుండై
యిట్లని స్తుతియించె. ౧౧౬

మత్తకోకిలాగర్భిత సీసము:
(భావజాంతక భక్త పాలన ♦ పాలితా, ఖలవిష్టపా) సర్వబల పరాకు
(దేవదేవ మహేశ దివ్యసు ♦ ధీజనాం, తరుపాసితా) కారవర పరాకు
(సేవకావనభావ భావిత ♦ చిత్సుఖా, నుభవాత్మకా) మానినుత పరాకు
(జీవజీవన దేవపావక ♦ శీతభా, సురవీక్షణా) జగద్వర పరాకు

తే. గజవరాజినవసనసం ♦ గత పరాకు
పతితపావన నిగమాంత పద ♦ పరాకు
సురగణార్చితపద కామ ♦ హర పరాకు
పార్వతీధవ పరమేశ ♦ భవ పరాకు. ౧౧౭

మ. పరమాత్మా, నినుఁగొల్చు భక్తజనముల్ ♦ భవ్యప్రభావాఢ్యులై
దురితంబుల్ వెడఁబాసి శుద్ధతనులై ♦ దూరీకృతత్రాసులై
నిరతానంద సుఖానుభావు లగుటల్ ♦ నిక్కంబు నీపాదపం
కరుహంబుల్ పొడఁగంటి ధన్యమతినై ♦ కైకొంటిఁ గైవల్యమున్. ౧౧౯

వ. అని యనేకప్రకారంబుల వినుతించిన సనత్కుమారునెడ సంతు
ష్టాంతరంగుండై యంగజారాతి యతనితో నిట్లనియె. ౧౨౦

ఉ. నీవు విధాత్మ సూనుఁడవు ♦ నిత్య తపోవిభవామలైక స
ద్భావుఁడ వాత్మ బోధసుఖ ♦ పారగతుండవు సర్వలోక సం
భావిత వర్తనుండవు ♦ శుభంకరమై తగు నీదు దర్శనం
బీవసుధన్ జనప్రతతి ♦ కిట్టినినుంగని వేడ్కమీఱఁగన్. ౧౨౧

క. నీతోడుత భాషించుట, చేతోహర్షం బటంచుఁ ♦ జిత్తం బలరన్
బ్రీతిం జనుదెంచితి నిట, కాతత గుణశీల నిన్ను ♦ నడిగెద నొకటిన్. ౧౨౨

శా. కైవల్యైక నిధానమై యమలమై ♦ కర్మప్రవిధ్వంసమై
భావాభావ పరంబునై విషయదు ♦ ర్భావాపహ ప్రౌఢమై
జీవాత్మైక్య పథంబునై నిరతమై ♦ చిన్మాత్రమై స్వప్రభా
భావంబై కను బోధ మేవలన సం ♦ భావ్యంబగున్ దెల్పుమా. ౧౨౩

క. అని యడిగిన హరునకు ని, ట్టనియె నల సనత్కుమారుఁ ♦ డానందంబున్
వినయము ముప్పిరిగొనఁగా, ననుపమ వాక్ప్రతిభ మెఱయ ♦ సద్భావార్భటులన్.

ఉ. నీవు పరాపరాత్ముఁడవు ♦ నిర్మలతత్త్వమయుండ వాత్మవి
ద్యావహమూర్తివిన్ గుణవి ♦ హార విదూరుఁడవైన బ్రహ్మకో
దేవ సమస్తమున్ భవద ♦ ధీనత నుండగ, నీ కగోచరం
బేవిషయంబు, నేఁ దెలుప ♦ నెంతటివాఁడను నీకు బోధమున్. ౧౨౫

వ. అయినను నాయందుఁ గటాక్షబాహుళ్యంబున నీవు నన్నడుగు టయ్యది మదీయ ప్రసిద్ధికొఱకై యుండుంగాని యన్యంబుగాదు కావున నంబుధి జలంబుల నంబుధికి నర్ఘ్యం బిచ్చి తృప్తుం జేయుచందంబున భవత్స్వరూప విజ్ఞాన విషయంబులైన యుత్తరంబులు నీతోడుత భాషించి నిన్ను సంతుష్టుం జేయుట మేలుకాదే నీ ప్రసాదంబున నాకు గోచరంబైన యంతయుం జెప్పెదఁ గాక యని పల్కి హరిమూర్తియైన సదానందపరబ్రహ్మంబు నిట్లని స్తుతియించె. ౧౨౬

ఉ. ఏ పరమేశ్వరుండు జగ ♦ మింతను సృష్టిఁ బ్రవృద్ధి సంహృతిన్
స్వాపరమైనమాయఁ దనయాజ్ఞ ♦ నొనర్పఁగఁ జేసియందును
దీపితభంగి లోఁబడని ♦ తేజమునై యఖిలప్రవృత్తులన్
జూపు విభూతి నట్టి పురు ♦ షున్ వినుతించెద భక్తిమ్రొక్కెదన్. ౧౨౭

సీ. శ్రుతిశిరోభాగసం ♦ గతి నొప్పు నకలంక, ముక్తాలలాము మే ♦ ముఖ్యపదము
భువనంబులకు నెల్లఁ ♦ బుట్టుచోటై యుండి, భావనిక్షిప్త మే ♦ దేవుమూర్తి
భావ పంచకమునో ♦ బద్ధేంద్రియాదుల, తగులంబు లుడుపు నే ♦ ధన్యసేవ
భద్రాత్ము లాత్మలఁ ♦ బ్రభవించు విజ్ఞాన, దీపిక నెవ్వాని ♦ దీప్తిఁగండ్రు

తే. ఏ మహాత్ములు మనముల ♦ నెపుడుఁ దగిలి
తలఁచి సేవించి యన్యంబు ♦ దగిలి ఘనులు
గరిమఁగాంతురు కైవల్య ♦ గౌరవంబు
నా సదానందు హరి నెప్పు ♦ డాత్మఁగొలుతు. ౧౨౮

చ. సకల నియంతయై త్రిగుణ ♦ సంగతి లేకయ కల్గినట్టి పో
లికకు నవిద్య లోఁబడిన ♦ లీల ననేకములైన భంగులన్
బ్రకటవినోదుఁడయ్యుఁ బర ♦ భారత నూరక యుండు నిట్టి రెం
డొక పరిసేయుదేవు మది ♦ నోపి భజించెద నిష్టసిద్ధికిన్. ౧౨౯

చ. అవికల భక్తి నెవ్వని మ ♦ హాత్ములు చిత్తములందుఁ జేర్చి బా
హ్యావిరతిం బూని సత్కృతి స ♦ మర్పణ లొప్పఁగ నర్థిఁ జేయుచున్
దవిలి సమాధి యోగములఁ ♦ దత్పరులై భజియించి మృత్యు పా
శవిరహులై సుఖింతు రని ♦ శంబును నాహరి కేను మ్రొక్కెదన్. ౧౩౦

సీ. భక్తిమైఁ దపసులే ♦ ప్రభుని పాదాబ్జంబు, లాత్మల నిలిపి య ♦ న్యంబు మాని
తలఁచుచు నిత్యంబు ♦ ధ్యానించుచును బూజ, లర్థితోఁ జేయుచు ♦ ననుదినంబు
సేవింపుచును గుణ ♦ చింతనంబులు సేసి, భద్రచారిత్రముల్ ♦ పాడుకొనుచు
సతతంబు హరికథా ♦ మృతము వీనులఁ గ్రోలి, సొక్కుచు మదినిండి ♦ పిక్కటిల్ల

తే. నాత్మల రమించి పరవశు ♦ లగుచుఁ బ్రకృతి
వికృతులను బాసి శాశ్వత ♦ విభవమైన
పదముఁ బ్రాపింతు రెవ్వని ♦ పరమకరుణ
నట్టి భగవంతుఁ బ్రణుతింతు ♦ ననుదినంబు. ౧౩౧

మ. చిరమై నిర్మలమై మహావిభవమై ♦ చిన్మాత్రమై సత్యమై
పరమై సంతతసంయమీశ్వగమనః ♦ ప్రత్యక్షమై నిత్యమై
దురితారణ్యదవార్చియై మదిని భ ♦ క్తుల్ గోరు నర్థంబునై
స్థిరభావంబులఁ దోఁచు బ్రహ్మము మదిన్ ♦ సేవింతుఁ దత్త్వార్థినై. ౧౩౨

సీ. నిగమగోచరునకు ♦ నిర్వాణ భర్తకు, నవ్యక్త పురమున ♦ నలరువాని
కజునకు శుచికి స ♦ ర్వాంతరాత్మునకును, గరుణాంబుధికి యోగ ♦ గమ్యునకును
సర్వజ్ఞునకు సదా ♦ సాక్షి కవ్యయునకు, నాదరూపునకు న ♦ నాథనిధికి
మహదాదులకు మీఁద ♦ మలయుచుండెడువాని, కాత్మేశునకుఁ బ్రభు ♦ వైనవాని

తే. కమర గణసేవ్యునకు నక్ష ♦ రాత్మునకును
లోకము లడంచి చీఁకటి ♦ లోనవెల్గు
నైక తేజంబునకును న ♦ నేకరుచికి
సుందరాకృతి కొనరింతు ♦ వందనములు. ౧౩౩

శా. ఏసర్వేశ్వరునాజ్ఞ వీచుఁ బవనుం ♦ డింద్రుండు వర్షించు నే
యేసస్యంబుల నీను ధాత్రి దివసా ♦ ధీశుండు వర్తించు మ
ర్త్యాసృగ్గ్రాహిణి మృత్యు వగ్ని కృతమ ♦ ర్త్యాదుండు యాగాదులం
దాసర్వప్రతిపాదకున్ భువనర ♦ క్షాధ్యక్షుఁ గీర్తించెదన్. ౧౩౪

చ. సకల నియంతయున్ సుజన ♦ సంతతికిం దగువాఁడు భూతసం
ఘకలిత దివ్యధామమునఁ ♦ గన్గొనఁ జాలెడుమూర్తివాఁడు సే
వకహితుఁ డప్రమేయగుణ ♦ వర్తనుఁ డున్నత యోగవిద్యచేఁ
బ్రకటితమైన తత్త్వమగు ♦ బ్రహ్మము నాకుఁ బ్రసన్నుఁ డయ్యెడున్. ౧౩౫

సీ. మాయ యెవ్వని యాజ్ఞ ♦ మహదాదుల సృజించు, నెవనిచే భువనంబు ♦ లింపు
దోఁచు
నఖిలాత్మలకు నెవ్వఁ ♦ డాత్మయై ప్రాపించు, నిగమంబు లెవని వ ♦ ర్ణించుచుండు
బ్రహ్మదు లెవ్వని ♦ ప్రభుత సేవింపుదు, రధ్యాత్మవిద్య యే ♦ యధికుఁ జూపు
సర్వగతుండయ్యు ♦ సర్వంబుఁ జూచుచు, మనసు వాక్కుల మీఱి ♦ మలయు నెవ్వఁ

తే. డెవ్వఁ డన్నింటికాదియై ♦ నివ్వటిల్లు
సత్యపదమున నెవ్వని ♦ జాడఁ గంద్రు
విబుధు లట్టి సదానంద ♦ విభుఁడు నాకు
సులభదీప్తిని మదినిండి ♦ వెలుఁగుఁగాత! ౧౩౬

క. జను లీస్తవదశకముఁ బ్రొ, ద్దున మేల్కని వార్చి భక్తిఁ ♦ దోఁగిన మదితో
దినదినమును బఠియించిన, ననుపమ సుజ్ఞానవిభవ ♦ మందుదు రెలమిన్. ౧౩౭

క. ఇది భక్తి వినిన వ్రాసినఁ, జదివినజనములకుఁ గల్గు ♦ సంపత్సుఖముల్
పొదలును నాయు వరోగత, చెదరును దురితములు జయము ♦ చేకుఱు నవనిన్

వ. అని సనత్కుమారుం డనేకప్రకారంబుల భగవంతుండైన పరబ్రహ్మం బును స్తుతియించి శంకరుంజూచి 'మహాత్మా, చెప్పెద' విను మని యిట్లనియె. స్వప్రకాశ పరోక్షవిజ్ఞానంబు భగవద్భక్తి ప్రేరితంబులైన సాంఖ్య యోగంబుల వలనం గాని సిద్ధింప దందుఁ గర్మంబునుం బర్యాయంబున జ్ఞానసాధనంబగు నది యెట్లనిన. ౧౩౯

కర్మయోగలక్షణము.

క. సనిమిత్తము ననిమిత్తము, ననఁగాఁ గర్మంబు ద్వివిధ ♦ మగు సనిమిత్తం
బనఁదగు నౌపాధిక మ, య్యనిమిత్తం బొప్పు నిర్గ ♦ తౌపాధికమై. ౧౪౦

తే. అందు సఫలంబు సోపాధి ♦ కాఖ్యకర్మ
మఫల మనిమిత్త మనఁబడు ♦ నాగమముల
రమణ లౌకిక వైదికా ♦ రంభములకు
సఫల మఖిల జనైకాను ♦ సరణ మనఘ! ౧౪౧

ఉ. లౌకిక మర్థకామముల ♦ లాలితమై చను వైదికంబు ధ
ర్మాకలితంబు ధర్మమున ♦ కాస్పద మర్థము కామ మాటచే

లౌకిక మూలకంబగు ని ♦ లన్ శ్రుతికర్మము నిర్మలక్రియం
జేకొని చేయనొప్పు ఫల ♦ సిద్ధికి నిశ్చయబుద్ధి చొప్పడన్. ౧౪౨

క. లౌకికమనఁ గృష్యాదిక, మాకర్మారంభమందు ♦ నఖిలజనులకున్
మేకొను ఫలసంశయమది, చేకుఱు దైవికముగల్గఁ ♦ జెడు లేకున్నన్. ౧౪౩

తే. దాన నైహికఫల సంవి ♦ ధాన మమరు
నదియు నాయాసబాహుళ్య ♦ మల్పసుఖము
మూఢు లొనరింతు రదియపో ♦ ముఖ్య మనుచుఁ
గాలహరణంబు దానిచేఁ ♦ గాదె యభవ! ౧౪౪

వ. కావున నిక్కర్మంబు ధర్మానుకూలంబుగా నాచరించెనేని యది యిహపర సాధకం బగుటం దదుపార్జితధనంబు యాగాధ్యయనదానాదులయందు వ్యయం బగుటం జేసి లౌకికంబును వైదికకర్మసాధనంబునగు నవ్వైదికలక్షణం బెట్లం టేని.

క. యాగతపోదానప్రముఖాగమవిహితములు వైది ♦ కాఖ్యము లవిలోఁ
జాగించు పారలౌకిక, భోగముల ననూననియతి ♦ బుధవర్యులకున్. ౧౪౬

క. శ్రుతివిహిత వ్రతనియతుల, నతిగాఢశ్రద్ధబలిమి ♦ నమరించిన య
క్క్రతువున స్వర్గద్వారము, వితతంబగు నఖిలసురని ♦ వేశం బగుటన్. ౧౪౭

ప. అది తామసరాజస సాత్త్వికంబులన మూఁడు తెఱంగుల నమరుఁ దత్ప్రకారంబు లెఱింగించెద విను మని యిట్లనియె. ౧౪౮

క. లోక విగర్హితములు శ్రుతి, సాకల్యాబోధితములు ♦ సంతతహింసా
వ్యాకీర్ణంబులు నగునవి, ప్రాకటముగఁ దామసప్ర ♦ భవకర్మంబుల్. ౧౪౯

క. అవి యాసురంబు లిహసుఖ, మవిలంబస్థితినొసంగు ♦ నంతమునఁ గదా
తవిలించు నరకబంధం, బవిచారు లొనర్తు రట్టి ♦ యల్పక్రియలన్. ౧౫౦

చ. ఒకఁ డొసఁగన్ ధనం బతని ♦ కొప్పుగఁ జేయు మఖంబు పూని డాం
బికమున వేదపద్ధతులఁ ♦ బెంపగు నేమము లందు శ్రద్ధలే
క కడఁగి సేయు కర్మమునఁ ♦ గల్గదు సత్ఫల మెన్నిచూడ గా
ధకలుష రాజసాఖ్య మగు ♦ టన్ విఫలం బది యెన్నిభంగులన్. ౧౫౧

మ. నియమాయాస ధనవ్యయార్తిఁబడి ని ♦ ర్ణీతాంగమాచార సం
క్షయభీతిన్ బహుయత్నమూని యధిక ♦ క్షాంతిం బ్రశాంతాత్ముఁడై

నయమార్గంబున శ్రద్ధతో నలుపునా ♦ నవ్యాధ్వరం బౌ హరి
ప్రియముం సర్వసుపర్వభోజ్య మగు ను ♦ ర్విన్ సాత్త్వికాఖ్యాతమై. ౧౫౨

క. యజ్ఞమయుండు యజ్ఞేశుండు, యజ్ఞహవిర్భోక్త విమల ♦ యజ్ఞఫలదు డా
యజ్ఞాంగుండు హరి యనుచును, బ్రాజ్ఞులచే నెన్నఁబడును♦బటువాక్పణితిన్

వ. 'జ్యోతిష్టోమేన స్వర్గకామో యజేత' యను శ్రుతివచనంబుం గలదు గావున నట్టి సాత్త్వికయోగపరుం డనేకకాలంబు స్వర్గసుఖం బనుభవించుచుఁ బౌనఃపున్య జన్మకృతంబులవలన నాముష్మికఫలానుభవతృప్తుండై కర్మపాకంబునఁ గొంత కాలంబునకు 'క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి' యను వాక్యంబునంగీకరించి స్వర్గాదిసుఖంబులు పుణ్యానుభవక్షీణంబులు జన్మహేతువులుంగాని నిత్యంబులు గావుగదా! ఈ జన్మరాహిత్యం బేమిట నగు నొకో యనువిచారంబు వొడమిన శ్రుతిస్మృతులు విచారింప ఫలబుద్ధింజేయుకర్మంబుల నిత్యవిధంబుఁ గనఁగ నేరము. సర్వంబును హరిమయంబ కావునం జేయు సుకర్మంబు భగవదర్పితం బగునేని యది శాశ్వతపదహేతు వగు ననునిశ్చయంబు వొడమిన. ౧౫౩

మ. హరిసర్వాత్మయు సర్వకర్తయును స ♦ ర్వాధారుఁ డీసర్వమున్
హరిచేఁ బుట్టును వృద్ధిఁబొందు లయమౌ ♦ నాత్మేశుఁ డాత్మస్థుఁడా
త్మరతుం డాత్మయు నాతఁడే యనుచు ని ♦ త్యంభూతబుద్ధిన్ స్వయం
కరణత్వస్పృహమాని చేయుమది ని ♦ ష్కా[1]మంపుయాగం బగున్. ౧౫౪

సీ. సతతంబు హరికథా♦శ్రవణంబు సేయుచు, (హరియె)యిహప(రము)♦లనుచు
నెపుడుఁ
గాయ మస్థిర మింతె ♦ కాని నిత్యము కాదు, దారపుత్త్రక్షేత్ర♦ధనగృహాదు
లెన్నఁగాఁ గలవంటి ♦ వింతియెకాని, నిత్యంబులు గావు స ♦ ర్వార్థములును
మనసుచే నగునంచు ♦ మదివిచారించుచు, వేదాంతమార్గ సం♦విదులవలనఁ

తే. దత్త్వమార్గంబు లరయుచు ♦ ధర్మనియతు
లెఱిఁగి కొనుచును గామాది ♦ హీనగుణము
లవలఁ ద్రోయుచు విజితేంద్రి ♦ యత్వగరిమ
నలరి హరనామచింతన ♦ లందుఁ దగిలి. ౧౫౫

1. 'నిష్కా......యాగయాన'.

క. అవతారకథలు తాత్ప, ర్యవిశేషముచేత వినుచు ♦ నధికప్రీతిన్
దవిలి పఠించుచు నిత్యం, బవిగత సత్కర్మ మతని ♦ కర్పింపఁ దగున్. ౧౫౬

మ. హరినామస్మరణంబులున్ హరికథా ♦ వ్యాసంగ మెల్లప్పుడున్
హరిపాదాంబుజచింతనం బతనిది ♦ వ్యాకారమీక్షించు త
త్పరతం జిత్తము దత్తరింప మదిలోఁ ♦ బ్రత్యక్షముల్ గోరి యా
తురతం జీరుచు నొంటియా నెడల సా ♦ ధుప్రక్రియారంభియై. ౧౫౭

వ. నిరంతరంబును హరిమంత్రంబులు జపించుచు, హరిప్రతిమాస్థాపనంబును హరిపూజనంబును, హరివాసరంబుల నుపవాసంబును, భాగవతసేవయుఁ బుణ్య తీర్థావగాహంబును, బుణ్యదినంబులయందు హరికి సమర్పణంబుగా యథోచిత బ్రాహ్మణసంతర్పణంబుం జేయుచు సర్వంబును భగవదర్పితంబుగా నొనరించు నది బాహ్యప్రకారం బంతకన్న నంతర్యాగం బుత్తమం బది యెట్లనిన. ౧౫౮

అంతర్యాగప్రకారము.

ఉ. అంతర్యాగమహత్త్వ మెన్నఁగలరే ♦ యంభోజగర్భాదు ల
త్యంత శ్రీనిలయంబు పుణ్యతమ ము ♦ ద్యద్భక్తి యోగోత్కటం
బంతశ్శుద్ధికరంబుఁ గల్మషసమూ ♦ హధ్వంసకం బౌఁగదా
చింతింపన్ సరిగావు కర్మవిధు ల ♦ క్షీణప్రభం దానికిన్. ౧౫౯

సీ. యజమాను నాత్మగా♦నమరించి సద్బుద్ధి, పత్నిగా మనసు యూ♦పంబు గాఁగ
తనుశాల నధికనుం♦దరవేది హృదయంబు, గానగ్ని హరిమయూ♦ఖంబు గాఁగ
కరణాలిస్రుక్స్రువా♦ఘంబుగాఁగామ రా, గము లాజ్య హవిరుద♦కములు గాఁగ
బ్రాణుఁ డుద్గాత స♦ద్భావుండు హోతగా, వైరాగ్యుఁ డధ్వర్యు♦వరుఁడు గాఁగ

తే. వెస నుపద్రష్ట సదసద్వి ♦ వేకుఁ డధిక
శాంతవర్తన బ్రహ్మయై ♦ జరుగఁ జేసి
మోహపశువును విశసించి ♦ ముదముతోడ
నాహుతిగఁ జేయునది యాత్మ ♦ యజ్ఞసరణి. ౧౬౦

మ. ఇది లోకోత్తర మిష్టసిద్ధికరమౌ ♦ నెన్నంగ సన్న్యాను లిం
పు దలిర్పన్ మదిఁబూని సేయుదురు సం ♦ బోధాస్పదం బౌటచే
నుదితప్రౌఢిమఁ బూని సేయఁదగు న ♦ త్యుత్సాహులై సజ్జనుల్
సదసత్ప్రావిధ వివేక మబ్బుటకు నీ ♦ సత్కర్మ మెల్లప్పుడున్. ౧౬౧

వ. అని చెప్పి 'పాండవాగ్రజా, యతం డింక నొక్కవిశేషంబుం జెప్ప వింటి' నది యెయ్యది యనినం జెప్పెద వినుము. ౧౬౩

క. అంతఃపూజామహిమం, బింతింతని చెప్పఁగూడ ♦ దెట్టిఘనులకుఁ
జింతాసంహారక మ, త్యంత శ్రీనిలయ మగును ♦ హతకిల్బిషముఁ. ౧౬౪

తే. బాహ్యపూజలు పదివేల ♦ భంగులైన
మానసార్చల కెనగావు ♦ మనుజనాథ
హరికి సంతృప్తి దానిచే ♦ నైనయట్టు
లితరమతములు దలపోయ ♦ నింపు లగునె? ౧౬౫

సీ. కమనీయ హృదయ పం♦కజకర్ణికామధ్య, మమున సుజ్ఞాన స♦న్మండపమున
నతులవైరాగ్యసిం♦హాసనం బమరించి, కమనీయ సుందరా ♦ కారుధీరు
నీలనీరదవర్ణు ♦ నిరుపమాజస్కుని, నినకోటి సమరత్న ♦ ఘనకిరీటుఁ
గర్ణకుండలకాంతి ♦ కాంత గండస్థలుఁ, గౌస్తుభమణిహార ♦ కలితవక్షుఁ
తే. శంఖచక్రగదాశార్ఙ్గ ♦ సహితబాహుఁ
గనకకటిసూత్రు మహితకం ♦ కణపదాబ్జు
నిందిరాశ్రితవామాంకు ♦ నీశు హరిని
నందు నావాహనము సేసి ♦ యధికభక్తి. ౧౬౬

వ. మఱియు నిష్టం బాసనంబును బ్రాణం బర్ఘ్యంబును భావంబు పాద్యంబును నియమం బాచమనీయంబునుగా నమరించి హర్షాశ్రుజలంబుల నభిషేచనం బొనర్చి సాత్త్వికభావంబను ధౌతవస్త్రం బలంకరించి యకారాది త్రివర్ణక కలితం బయిన యక్షరరవంబను యజ్ఞసూత్రం బిడి శుద్ధవాసనయను సుగంధం బలంది యత్యంతానురాగాక్షతము లుంచి సర్వాంగవిమర్శనంబను రత్నాభరణంబు లిడి సుగుణసముదయపుష్పంబులం బూజనం బొనర్చి విషయత్యాగంబు ధూపంబును నిర్మలజ్ఞానంబు దీపంబునుఁ, నిశ్చలధ్యానరసామృతంబు నైవేద్యంబును గుణత్రయంబు తాంబూలంబును భగవత్పారతంత్ర్యవ్యవహారంబు ప్రదక్షిణంబు నాత్మసమర్పణంబు నమస్కారంబునుంగా నిట్లు షోడశోపచారంబుల నిరంతరంబు నీశ్వరారాధనంబు సేయుట పరమధర్మంబని చెప్పంగావునఁ బాండవాగ్రజా, నీవు నిట్లభ్యంతర సపర్యావిధానం బలవఱుచుకొను మని మఱియును. ౧౬౭

శా. కైవల్యైకనిదాన దానవబలా ♦ ఘూతస్ఫురత్కాండకాం
డావాసోదరభార భారహితవి ♦ శ్వాలోక లోకానులీ

లావాసప్రతికాయ కాయజహరా ♦ ద్యాకారకారాధ్య పా
దావిర్భూత సుపర్వనిమ్నగ నగా ♦ ద్యాద్యామరాభ్యర్చితా ౧౬౮

క. సంగరహిత యమిపుంగవ, రంగచ్చిత్తాబ్జభృంగ ♦ రమణీయాంగా
అంగీకృత నతజన నిగ, మాంగణ విహరణ సుశీల హాటకచేలా ౧౬౯

మాలిని. భరతభువనశాలా ♦ భక్తచింతానుకూలా
సురనతపదపద్మా ♦ శుద్ధభావైకసద్మా
దురితదళననామా ♦ దుష్టరక్షోవిరామా
చిరముని నుతకీర్తీ ♦ శ్రీ సదానందమూర్తీ. ౧౭౦

గద్య: ఇది శ్రీమదద్వయవిద్యారహస్యావబోధన నిపుణతాధురీణ సాక్షాన్మహేశ్వర శ్రీ సదానందావధూత సద్గురురాయపట్టభద్రకరుణాతరంగిణీ రంగత్తుంగాభంగతరంగ హేలాడోలాందోళిత హంసడింభాయమానేశ్వరాన్వయ సంభూతేశ్వరభట్టతనూజఫణిభట్టప్రణీతంబైన పరతత్త్వరసాయనంబను మహాకావ్యంబునందు యుధిష్ఠిర సంవాదంబును హరసనత్కుమార సంవాదోపాఖ్యానముఖంబున నతండు ధర్మజునకు బోధించుటయుఁ గర్మయోగలక్షణంబును గర్మద్వయవిభాగంబును నంతర్యాగప్రకారంబును మానసపూజావిధానంబునను వార్తలంగలిగి కర్మయోగప్రకారంబు ప్రథమాశ్వాసము. ౧౭౧

GOVERNMENT ORIENTAL MSS LIBRARY
20 OCT 1943
TRIPLICANE P.O. MADRAS

పరతత్త్వరసాయనము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీసంధానకటాక్షవి, భాసురభువనత్రయప్ర ♦ భవవృద్ధివినా
శాసాదితమూర్తిత్రయ, యాసన్న సురార్తిహర స ♦ దానందవరా! ౧౭౨

వ. దేవా, గంగాపుత్త్రుండు ధర్మజున కిట్లనియె నట్లు కర్మయోగంబు సవిస్తరంబుగాఁ దెల్పిన సనత్కుమారుండు హరున కిట్లనియె ‘నయ్యా, సాంఖ్యయోగంబులు వేర్వేఱ వివరించెద నందు సాంఖ్యంబు పరాపరవివేకంబులన రెండు విధంబులై యుండు. ౧౭౩

చ. అపర మనాత్మ యాత్మ పర ♦ మండ్రు వివేకసమర్థు లందు న
య్యపర విచారధీపరత ♦ నాత్మ నెఱుంగనె పోలుఁ గావునన్
సుపథము తత్త్వవిజ్ఞతయె ♦ సువ్వె మహాపదమందఁగోరు బు
ద్ధిపరుల కేర్పడన్ వినుము ♦ తేటపడన్ వివరించి చెప్పెదన్. ౧౭౪

సీ. ఆదినేకార్ణవ ♦ మందు విభూతిమై, యోగనిద్రారతి ♦ నున్నయట్టి
భగవంతుఁడగు హరి ♦ పరమేశ్వరుఁడు మేలు, కాంచినతనవిలో ♦ కమునఁబొంది
మాయఁగల్పించెను ♦ మహదాఖ్యమునుమున్ను, దాన నహంకార ♦ తత్త్వమయ్యె
నందున నాకాశ ♦ మాకాశమునవాయు, వవ్వాయువున నగ్ని ♦ యగ్నివలన

తే. జలము జలమున నవనియుఁ ♦ గలిగె నిట్టు
లైన మహదాది సప్తక ♦ మావరించి
హేమమయమైన యండమై ♦ యింపొనర్చె
నందు సౌవర్ణరాజాఖ్య ♦ నధివసించి. ౧౭౫

క. పురుషాకృతి నాత్మాంశ, స్ఫురణమ్మునభమైకలీలఁ ♦ బొందివెలుంగుం
బురుషుఁడు పురుషోత్తముఁడనఁ, బురహర యతఁడాతఁడండ్రు ♦ బుధు లనె ననిన్

మ. విని పాండుక్షితిపాత్మజుం డతిముద ♦ న్వీతాత్ముఁడై యిట్లనున్
మునిసంస్తుత్యచరిత్రుతో హరికథా ♦ మోదస్ఫురద్గాత్రుతో

ఘనదీక్షాసుపవిత్రుతో నమరగం ♦ గాపుత్త్రితో మిత్రుతో
వినయోపేతమనస్కుఁడై మృదుల వా ♦ గ్విన్యాస సంధాయియై. ౧౭౭

వ. మహాత్మా, నీచేత వినిపింపంబడ్డ యీ బ్రహ్మాండకోశంబు జగత్కారణం బని తోఁచుచున్నయది యందలి యాకాశాది పంచభూతంబులును గారణంబులు. అవి శబ్దాదిగుణగ్రాహ్యంబులై యింద్రియగోచరంబు లెట్లయ్యె. చక్షుస్సంబంధంబున ఘటంబుదోఁచు నింతియ కాని ఘటకారణంబైన మృత్పిండం బెఱుకపడునె యీ సంశయంబుం బాయునట్లుగాఁ దెల్పవే యనిన నతండు ప్రహర్షచిత్తుండై యిట్లనియె. ౧౭౮

క. నీమతి విమలంబైనది, కామాదివిరోధిజయ వి ♦ కాస మ్మగుటన్
ధీమంతుఁడ వగు దడిగితి, నామతి మెచ్చంగ వినుము ♦ నయచారిత్రా! ౧౭౯

వ. అని మఱియు నిట్లనియె నవ్యక్తంబులును మహదహంకార గగనపవనజ్వలనజలధరణులు ప్రకృతిరూపంబు లివియె ప్రకృత్యష్టకం బనంబడు నియ్యష్టవిధంబులై ప్రకృతివికారంబులై కార్యరూపంబులైన పంచమహాభూతంబులు శబ్దాదిగుణాశ్రయంబులై యింద్రియగ్రాహ్యంబు లగుచుండు నివియె పంచీకృతంబు లయి ప్రపంచం బనఁబడు నట్లగుటఁ బంచీకృతాపంచీకృతంబులును కార్యకారణంబులును స్థూలాస్థూలంబులునై భూతంబులు రెండు విధంబు లయ్యె.

తే. అనిన ధర్మజుఁ డిట్లను ♦ నతనితోడ
నీమహాభూతతతి యెట్టు ♦ లో మహాత్మ
తవిలి పంచీకృతంబులై ♦ తనరె నదియుఁ
దెలుపు మన భీష్ముఁ డనె దయ ♦ తేటపడఁగ. ౧౮౦

పంచీకరణప్రకారము.

క. విను మభ్ర మైదుభాగము, లనఘ నిజాంశంబు జ్ఞాన ♦ మై పవమానా
ద్యనుగతి నా ల్గంశంబులు, మనమున్ ధీచిత్తములును ♦ మఱి యహ మయ్యెన్.

క. పవనం బైదై నిజ మా, సవిశేష వ్యాననామ ♦ సంగతి నెగడెన్
దవిలి గగనాదికము నా, ల్గవి యయ్యె సమానమాది ♦ యైనవిధంబుల్. ౧౮౨

క. అనిల నిజాంశము చక్షువు, లనఁదగుఁ దక్కటివి నాలు ♦ గంశము లభ్రా
దిని గలసి శ్రోత్రచర్మర, సనములు ఘ్రాణమును నయ్యెఁ ♦ జతురతతోడన్. ౧౮౩

క. సలిలనిజాంశము రస మ, వ్వలి నాలుగు నాలుగింట ♦ వరుసఁ గలిసి తా
రిల శబ్దము స్పర్శము రూ, పలలిత గంధంబు లయ్యెఁ ♦ బరికింపంగన్. ౧౮౪

క. ధరణీభాగము గుద మగు, వరుసం జతురంశభూత ♦ వర్గైక్యముచే
స్థిర మై వాక్కర్మేంద్రియ, చరణంబులు గుహ్యములు వి♦చక్షణతఁ దగన్. ౧౮౫

వ. అందు సమానశ్రోత్రశబ్దవాక్కు లాకాశమందలి యాకాశాది భూత పంచకం బగు మనోవ్యానత్వక్స్పర్శపాణులు, వాయువందలి యాకాశాదిభూత పంచకంబు బుద్ధ్యుదాన చక్షూరూపపాదంబులు, వహ్నియందలి యాకాశాది పంచకంబు చిత్తప్రాణరసన రసగుహ్యంబులు, జలంబునందలి యాకాశాదిపంచకం బగు అహంకారాపానఘ్రాణ గంధగుదంబులు, పృథివియందలి యాకాశపంచకం బగు నందు జ్ఞానంబాత్మాంశంబైన కేవలాకాశమయం బగుట నాత్మావలంబియై యంతఃకరణోపక్షీణం బయ్యెఁ గావున దానికిఁ బృథక్ప్రకాశత లేకుండుటవలనఁ దత్త్వంబులు చతుర్వింశతి సంఖ్యాకము లయ్యె నా పురుషుండు జ్ఞానరూపుం డగుటఁ బంచవింశకుం డనంబడె నిట్టి పంచ పంచకంబులైన బంచవింశతి తత్త్వంబులం జేసి జీవునికి భోగభాజనం బైన స్థూలశరీరం బయ్యె నివి స్థావరజంగమాత్మకంబులై యుండు నిందుఁ బురుషుండు మాయానులీనుం డయి దేహేంద్రియాదులైన సప్తోపాధులవలనం గర్మదేహంబులయందహంమమత్వాద్యభిమానంబున గర్మవాసనాబద్ధుండై స్వసంకల్పిత గుణావరణంబునఁ జిక్కువడ్డ తంతువాయకీటంబుచందంబునఁ గర్మపాశవిమోక్షణంబునం దసమర్థుండై చచ్చుచుం బుట్టుచుఁ బిపీలికాది బ్రహ్మపర్యంతంబులైన తిర్యఙ్నరామరాది నానా యోనిద్వారంబులువెడలి పుణ్యపాపంబులవలన స్వర్గ నరకాది సుఖదుఃఖంబు లనుభవించుచు నిట్లు కర్మదేహంబులు విస్తరింపుచుండు. ౧౮౬

మ. విను మీదేహమునందు జీవుఁ డెసఁగున్ ♦ విశ్వుండునా నక్షసం
జనితానూన పదార్థభోగ మది దాఁ ♦ జర్చింప జాగ్రత్త్వ మం
చననోమాతృకయా నకారముల వి ♦ శ్వాదిత్రయీమూర్తులన్
విను మోధర్మజ, సూక్ష్మదేహ మెఱుఁగన్ ♦ విన్పింతు వాగ్వైఖరిన్. ౧౮౭

క. అమర నపంచీకృత భూ, తమతీంద్రియ వాయుపంచ ♦ ధాకృతులును స్వాం
తమునున్ బుద్ధియు నను నివి, క్రమమున సప్తదశధాతికం బౌ ననిరన్. ౧౮౮

తే. ధర్మజుం డనుఁగార్య భూ ♦ తంబు లెఱుక
పడెడుఁ గాని వివేకింపఁ ♦ బడవు సూక్ష్మ
భూతములు తేటపఱపంగఁ ♦ బోలు నేనిఁ
దెల్పు నావుడు జాహ్నవీ ♦ దేవికొడుకు. ౧౮౯

వ. అతని బుద్ధికౌశలంబునకు నీప్రశ్నం బపూర్వకం బగుట నతిప్రమదరస నిమగ్నమానసుఁడై యిట్లనియె. 'నృపాలక, వినుము చెప్పెదఁ దేజోమయం బైన యాత్మాంశసంభవంబు లగుటం జేసి యాకాశాదిభూతంబులు నీలధూమ్ర రక్తధవళ పీతప్రభలై యాత్మనివాసంబైన పావనస్థానంబునకు మేలుకట్టులుం బోలె వెలుంగుచుండు స్వసంబంధంబులైన యింద్రియంబులవలనఁ దత్తద్విషయంబులుం దోఁచు నెడఁ దదంతఃకరణప్రధానత గలిగి యుండు. ౧౯౦

క. గగనగుణశబ్ద మెఱుఁగం, గగనాంశజ్ఞానమయుఁడు ♦ గావునఁ బురుషుం
డగుపవన గుణస్పర్శకు, నగణితముగ మనసు ముఖ్య♦మై వర్తించున్. ౧౯౧

తే. రూపమెఱుఁగుట కనలాంశ ♦ మై పొసంగు
బుద్ధిముఖ్యంబు రసగుణం ♦ బునకుఁ జిత్త
మమరు సలిలాంశమగుటచే ♦ నవనినాథ
గంధ మెఱుఁగ నహంకృతి ♦ ఘనము సువ్వె. ౧౯౨

వ. పుత్త్రా, యీ యంతఃకరణంబులకు విషయవ్యవహారంబులఁ దత్తద్భూతసంబంధంబువలనఁ బృథక్ప్రధానత చెప్పవలసె నింతియె కాని యొక్కొక్కట నన్నియు సమర్థంబులే యవి యెట్లనినం బురోవర్తిఘటంబునందుఁ జక్షుస్సంబంధంబువలన సన్మాత్రంబైన యెఱుక వొడము ననంతరంబు గ్రీవాదిమత్త్వ నీలత్వ పరిణామాదివిచారంబులు ననంతరంబ ఘటనిశ్చయంబునుం బుట్టు నామీఁదఁ జలానయనసంకల్పంబు నంతట మమత్వాభిమానంబును దోఁచుం గావున విషయవ్యవహారంబులు సర్వాంతఃకరణప్రాధాన్యంబు లనిన ధర్మజుండు వెండియు నిట్లనియె. భిన్నవ్యవహారంబులవలన నంతఃకరణంబులు భిన్నంబులుగా నొక్కొక్క విషయగ్రహణంబునందు దోఁపవలవదే నావుడు శాంతనవుం డిట్లనియె నేకకాలీనంబులై యేకాకారతాపరిణతంబులగుటవలన వృత్తిభేదంబు లెఱుకపడకుండుఁ దద్విభేదంబు యోగదృష్టి నెఱుంగంబోలు నని చెప్పిన విని ధర్మజుండు వెండియు నిట్లనియె. ౧౯౩

ఉ. కారణ మంద్రు జీవునికిఁ ♦ గర్మమునందును మోక్షమందుఁ బెం
పారయ మానసంబ యెపు ♦ డాంతరితాక్షము లన్ని నీవచ
స్సారములం బ్రధానముల ♦ చందములై మతిఁ దోఁచుచున్నవో
ధీరవిచార, నా కిచటఁ ♦ దేటపడన్ వివరించి చెప్పవే. ౧౯౪

తే. అనిన గాంగేయుఁ డిట్లను ♦ నవనినాథ
యింద్రియంబులఁ బ్రేరేఁచు ♦ నెపుడు మనసు
దాన సర్వప్రవర్తనఁ ♦ దనరుచుండుఁ
గాన నది యన్ని పనులకుఁ ♦ గారణంబు. ౧౯౫

క. అనిన విని యాతఁ డిట్లను, మన సొక యింద్రియమునందు ♦ మలఁగఁగ జను నే
పనులకు నితరేంద్రియములు, కనుకని ప్రేరకము లితర ♦ గతిమై నుండున్. ౧౯౬

క. నావుడు భీష్ముం డిట్లను, నీ వడిగితి విచట లెస్స ♦ నిజమెఱిఁగింతున్
కేవలజాగ్రద్వాసన, తావలమై యుండ మనసు ♦ తఱి యన్నిటికిన్. ౧౯౭

చ. దొర గొలువుండ భృత్యతతి ♦ దూకొనుఁబో తమవృత్తులందు వి
స్ఫురిత చమత్క్రియాపటిమ ♦ పొల్పెసలార మనంబు మిక్కిలిన్
దొర యగుఁగాదె యన్నిటికి ♦ దుర్జయలీల సమస్తముఖ్యతా
స్ఫురణ చెలంగఁ దద్భటుని ♦ పోలిక దానివశంబు లక్షముల్. ౧౯౮

సీ. అని చెప్పి గాంగేయుఁ ♦ డనియె ధర్మజుతోడ, నల్లైన సూక్ష్మ దే ♦ హంబునందుఁ
దైజసుం డనఁగ క్షే ♦ త్రజ్ఞుఁడు వర్తించు, జాగ్రత్త్వసంసార ♦ జాతమైన
విషయవిభ్రాంతి యె ♦ విలసిల్లు నదిస్వప్న, మీమూఁడును నకార ♦ మింక వినుము
కారణతను లెఱుఁ ♦ గంగఁజెప్పెదగుణ, త్రయవర్ణకలితమై ♦ తనరునిట్టి

....

[1]యలయహంకృతికారణం ♦ బైన తనువు
దాని మెఱుపులు నీలపీ ♦ తములు ధవళ
విధము పురుషుండు ప్రాజ్ఞుఁడై ♦ వెలుఁగు నచట. ౧౯౯

వ. సాత్త్వికాహంకారంబువలనం దిక్కులు వాయువు సూర్యుండు వరుణుండు నశ్వినులు నగ్నియు నింద్రుండు విష్ణుండు మిత్రప్రజాపతులును జంద్రుండు

1. ఒక పాదము లుప్తము.

బ్రహ్మయు క్షేత్రజ్ఞుండును రుద్రుండునుం బుట్టిరి. వైకారికంబయిన రాజసాహంకారంబువలనఁ జతుర్దశేంద్రియంబులును దామసాహంకారంబువలన భూతంబులును భూతంబులవలన భౌతికంబులైన విషయంబులుం బుట్టె. నిట్లుపుట్టిన యింద్రియాధిదైవంబు లింద్రియంబులు విషయంబులవలని తాపంబు లాధ్యాత్మికాధిభౌతికాధిదైవికంబులను తాపత్రయం బనంబడు నని చెప్పి భీష్ముండు మఱియు నిట్లనియె. ౨౦౦

తే. ఇట్టి కారణ దేహ మం ♦ దింద్రియములు
మనసునం దింక మనసు దా ♦ మతి నణంగు
బుద్ధివృత్తివిహీనమై ♦ పొందు నాత్మ
నాత్మ సుఖవృత్తి నొందుట ♦ యది సుషుప్తి. ౨౦౧

క. అది సంవిన్మాత్రంబునఁ, గుదుకును లేకున్న నెట్లు ♦ గూడును నేనీ
పదన సుఖనిద్రఁ జెందితి, గద యని చిత్తమున కెఱుక ♦ గనుపడియుండన్. ౨౦౨

మ. నృప యీమూఁడు మకారమా వివిధ వ ♦ ర్ణీభూత విశ్వాది జీ
వపదంబుల్ ముఖకంఠహృద్వనజముల్ ♦ వాసైన శక్తిత్రయం
బు పఠింపం దగుఁబో క్రియేచ్ఛలు దగం ♦ బొల్పొంద జ్ఞానంబునాఁ
గపటస్ఫూర్తుల నొప్పుమాయ యిటులై ♦ కల్పించు నెల్లప్పుడున్. ౨౦౩

వ. ఇట్లు శరీరత్రయంబునందు జీవత్రయంబునందు వాసనాత్రయంబుచేత గుణత్రయంబువలనఁ గర్మత్రయపాశబద్ధుఁడై యవస్థాత్రయంబుఁ బొందుచుఁ దాపత్రయంబున బొరలుచుఁ బురుషుండు లోకత్రయంబునం దిరుగుచుండు.

చ. అనవిని ధర్మజుం డను మ ♦ హాత్మక, యిట్టులు జీవుఁ డేమిటన్
నెన్నయుటఁ జేసి బద్ధుఁడగు ♦ నిర్గతి నెట్టులుపొందుఁ బొందఁదాఁ
గనుపడు నెట్లు సంసృతి వి ♦ కల్పితమై తెగిపోయు నేమి వా
సిన నిది మిక్కిలిం దెలియఁ ♦ జెప్పుము నావుడు భీష్ముఁ డిట్లనున్. ౨౦౪

బంధమోక్షములు—సంసార స్వరూపము.

క. సంకల్పంబగు బంధము, సంకల్ప వివర్జనం బె ♦ సఁగు ముక్తియనన్
సంకల్ప మణఁగు నింద్రియ, సంకలితముగాక మన మ ♦ చంచల మైనన్. ౨౦౫

తే. ఇంద్రియాధీనగతి యయ్యె ♦ నేని మనసు
బుద్ధి మానసవశత న ♦ ప్పుడు వసింప
నెగడు సంకల్పజాలంబు ♦ లగణితముగ
నాత్మ తద్భ్రాంతిహృదయవ ♦ శాప్తి నలరు. ౧౦౭

సీ. దేహంబు రథ మగుఁ ♦ దివిరి యింద్రియములు, ఘోటముల్ మనసు దా ♦ వాటమయిన
రజ్జువు బుద్ధియె ♦ రాజిల్లు సారథి, రథికుఁడు జీవుండు ♦ రాజసర్య
వెరవరియైన వి ♦ వేకునిచే శిక్ష, లేకున్న సారథి ♦ జోక దప్పి
యేమఱి యుండంగ ♦ నింద్రియాశ్వంబులు, విషయభూముల వెంట ♦ వెడల నీడ్చి
తే. కొనుచుఁ గొనిపోయి రథికునిఁ ♦ గూల్చునంతఁ
గామముఖ శత్రుషట్క వి ♦ క్రాంత భూమిఁ
గర్మపాశంబు లనువారు ♦ గట్టివైవ
దీనమతి నుండుఁ బురుషుండు ♦ తెలివి లేక. ౧౦౮

తే. బుద్ధి వశమైన మనసును ♦ బొందు నింద్రి
యములు నామీఁదఁ జెడు విష ♦ య వ్యవస్థ
వాసన యడంగి సంకల్ప ♦ వర్జ్య మయిన
నాత్మసుఖబోధమయతఁ దా ♦ నతిశయిల్లు. ౧౦౯

క. మమకారంబున సంసా, రము విస్తృతిఁ బొంది మిగుల ♦ రాయిడి వెట్టున్
మమకారమె మోహాంకుర, ము మమతయే పురుషు నొంచు ♦ ముక్షుద్రాఢబలెన్

వ. దేహాభిమానంబునం బురుషుండు నేను నాయదియని పుత్త్రధనదార గృహక్షేత్ర బంధుమిత్రపశుధాన్యాదులయందు మమత్వాభిమానంబున నిరంతర వృథాప్రయాసంబువలనఁ గృశీభూతశరీరుండై ధనంబు లార్జింప వహ్నిచోర రాజాద్యుపద్రవంబులచే నగు తదీయహానికిం గుందుచు నిట్లు బహుళంబులైన చిత్తక్షోభంబులవలన నాయుర్వ్యయం బగుచుండఁ గొన్నిదినంబులకుం జరాభరంబు పొందిన నంగవైకల్యంబున సంచారక్షమత లేక మలినశరీరుండై మలమూత్రంబులం బొరలుచుఁ గఫపిత్తాది రోగబాధితుండై బుద్ధివైకల్యంబున భ్రాంతవ్యవహారుం డగుచు బంధు తిరస్కృతుండై పొరలుచుండఁ గాలంబు వేచి మృత్యువు సన్నిహితంబైన బెగ్గడిల్లి పుత్త్రకళత్రాది వియోగభరంబునం బెట్టు

పలవరించుచుండఁ గాలపాశంబుల బంధించి శమనకింకరులు గదాఘాతంబులు సేయుచుం గొనిపోవుచుండు నప్పుడు. ౧౧౧

చ. మఱచితి నయ్యయో విషయ ♦ మత్తుఁడ నైతి వృథాప్రవృత్తులం
జరపితిఁ గాల మెల్ల హరి ♦ సంస్మరణం బొనరింప కిట్టులే
మఱితిఁగదే విధీ యనుచు ♦ మాటికి మాటికిఁ బల్వరింపఁగా
నెఱి నరకంబు సేర్చి కడు ♦ నిష్ఠురవృత్తిని దద్భటావళుల్. ౧౧౨

సీ. కాలదండాత్యుగ్ర ♦ ఘట్టనంబులచేతఁ, గుర్కుర ఖరదంత ♦ కోటిచేత
నాయసతుండయు ♦ గ్వాయసావలిచేత, నసిపత్ర వన చిత్ర ♦ హతులచేత
వైతరణీ వహ్ని ♦ హేతి ఘాతలచేత, తర్జన భర్త్సన ♦ ధ్వనులచేత
విణ్మూత్ర కర్దమా ♦ విలఖనిస్థితిచేత, శితకర్కశాళి దు ♦ ష్కృతులచేతఁ
తే. బలుదెఱంగుల బాధింప ♦ బహుదినంబు
లలమటలఁ గుంది యటమీఁద ♦ నల్పసుకృత
వశత యాతన దొఱఁగి సం ♦ విశద దివ్య
దేహియైయాత్మఁ బ్రాపించి ♦ దేవపదము. ౧౧౩

గర్భోత్పత్తి—వైరాగ్యము.

ఉ. దేవసమానుఁడై విమల ♦ దివ్య సుఖంబుల పూర్వ పూర్వ పు
ణ్యావధివృత్తిఁ బొంది కృత ♦ మంతటఁ దీరిన వర్షవారితో
భూవలయంబునందుఁ బడి ♦ పొందుచు నోషధులందు నన్నమై
తా వసియించు భర్తయెడఁ ♦ దద్రసశుక్లమయత్వవర్తనన్. ౧౧౪

క. ఋతుకాల మరసి పురుషుఁడు, సతితో రమియింప రక్త ♦ సంకలితంబై
స్థిత మయ్యెను దద్రేతము, వితతంబుగఁ బాది నిడిన ♦ విత్తనముబలెన్. ౧౧౫

సీ. ఒక నాటఁ గలలమై ♦ యొదవు నేనాళ్లకు, బుద్బుదాకృతిఁ బూని ♦ పొసఁగునంత
దశవాసరంబులఁ ♦ దనరును గల్కమై, పదియేనిటను నండ ♦ ఫణితి నొప్పు
మాసంబునకు శిరో ♦ మండలం బుదయించుఁ, గనిపించు రెణ్ణెల్లఁ ♦ గరపదములు
మూన్నెల్ల నఖరోమ ♦ ములు నస్థిచర్మముల్, లింగాదు లుదయించు ♦ లీల మెఱయ
ఆ. వె. ధాతు సప్తకంబు ♦ దగు నాల్గు నెలలకు
నైదు నెలలఁ దృష్ణ ♦ యాఁకలగును

మాసషట్కమైన ♦ మతిపూర్వదుష్కర్మ
మెన్నుకొనుచు రోయుఁ ♦ దన్నుఁ దాన. ౧౦౬

క. అంతట సప్తమ మాసం, బెంతే దినదినము దుఃఖ ♦ మినుమడి గాఁగా
సంతాపంబున గర్భము, నంతం బొరలాడు వేద ♦ నాపన్నుండై. ౧౦౭

చ. అమిత కటూష్ణ తిక్తలవ ♦ ణామ్లకషాయము లెల్లఁ దల్లి ప్రే
మమున భుజింప దుర్వ్యథల ♦ మాటికి మాటికి మూర్ఛ నొందుచున్
గ్రిమిమలమూత్ర సంజనిత ♦ కిల్బిషముల్ తను వొంప మిక్కిలిన్
భ్రమగొని యంతలోఁ దెలివి ♦ పాదుకొనన్ సువివేకశీలుఁడై. ౧౦౮

క. పరిలబ్ధ జ్ఞానంబున, హరిపాద పయోరుహంబు ♦ లాత్మ నిలిపి లో
వెరవున వినుతించునున, క్కరుణాకరు దేవదేవు ♦ గణనాతీతున్. ౧౦౯

ఉ. ఓ పరమేశ, నిన్నుమది ♦ నోపి భజింపఁగ నెంతవాఁడనేఁ
గోపి నికృష్టమానసుఁడఁ ♦ గుత్సితుఁడన్ బహుగర్భవాస సం
తాపవిపన్నచిత్తుఁడను ♦ దామసవర్తనుఁడన్ మహాత్ములు
ద్దీపిత యోగమార్గములఁ ♦ దెల్పి గణింపఁగలేరు నీ కథల్. ౧౧౦

మ. జగదుత్పత్తి వివర్ధనక్షయములో ♦ జం జేయు చెల్లప్పుడున్
సుగతి ప్రాప్తికి హేతుభూతములునై ♦ శోభిల్లు రూపంబు లీ
వు గణింపంగ నశక్యమైన గతులం ♦ బూనెంగదా లోకముల్
దగఁబాలింతువు నీకు మ్రొక్కెదను హ్రా ♦ ద్గర్భవ్యథం బాపవే. ౧౧౧

వ. అని భగవంతుని స్తుతియించుచుఁ బ్రసూతి వాయుహతుల కోర్వం జాలక జరాయువేష్టితశరీరుండై గర్భంబు వెడలింపు మనుచు దైవంబునకు మొఱలు వెట్టుచుండ నష్టమ మాసంబు వెడలునంత నవమ మాసంబున. ౧౧౨

సీ. గర్భజాతుఁడనైన ♦ గడు దుష్కరంబున, సంసారవార్ధిలోఁ ♦ జాల మునిఁగి
కామాది భీకర ♦ గ్రాహపీడలఁ బొంది, విషయోర్మిఘాతల ♦ వీఁగి తూలి
వాంఛా విశాలశై ♦ వాలవేష్టితుఁడనై, మోహకర్దమమున ♦ మునిఁగి మునిఁగి
పుత్త్రకళత్రాది ♦ భోగిసంకులరాగ, జలములఁ దగనీఁద ♦ బలము లేక

తే. జననమరణాది దుఃఖ సం ♦ జాతవేద
నాతురతఁ జిక్కి వెక్కసం ♦ బైన కర్మ

మనుభవింపఁగఁ జాలనే ♦ నాత్మ నీశుఁ
దిరముగా నిల్పి కైవల్య ♦ గరిమఁ గాంతు. ౧౧౩

క. అనుచుఁ గృతనిశ్చయుండై, మనమున భగవంతు హరిని ♦ మహితవివేకం
బునఁ దగఁదలఁచుచు గర్భం, బును వెడలక యుండ మాస ♦ పూర్ణత కతనన్. ౧౧౪

వ. అధోముఖుం డగుటయు నజ్ఞానధ్వాంత తిరోహిత స్వాంతుండై యేమియు నెఱుంగని జడత్వంబున భూపతితుండై రక్తకర్దమంబునం బొరలుచుండి మాత్రాది రచిత ఖట్వాశయానుండై స్తన్యపానంబున క్షుత్తృషలు నివారించుచు మశకమత్కుణ మక్షికాద్యుపద్రవ కండూయనంబునం దసమర్థుండై రోదనంబు సేయుచు సులమూత్ర లులిత తనుఁడై యుండి కొన్ని దినంబులకు నించుక సంచార క్షమత గల్గి యొంటిం బోవుచు నెచ్చోటనైనం బొరలాడుచు నెద్ది యేనిం బట్టుచు విధి నిషేధంబులు మేధ్యామేధ్యంబులు హితాహితంబులు నెఱుంగక యేమేని భక్షించుచు నిట్లు బాల్యంబునఁ గొన్ని యేండ్లు సనిన యనంతరంబ. ౧౧౫

క. గురుదీక్ష వడసి యధ్యయ, నరతిన్ శుశ్రూషణముల ♦ నానాఁటికి దు
ర్భర దుఃఖంబుల దినములు, పరిపరి గతి నడప నంతఁ ♦ బ్రాయంబైనన్. ౧౧౬

క. కామవ్యామోహితుఁడై, కామినులం దెపుడు మిగుల ♦ గాసిల్లుచుఁ ద
త్కామశర విద్ధమానస, మోమికొనన్ లేక తిరుగు ♦ నూఱటపడకన్. ౧౧౭

తే. విషయభోగంబులను జాల ♦ వెతలు గుడిచి
పుత్త్రమిత్ర కళత్రాది ♦ పోషణలకు
బైసిచెడి యాసచే గాసి ♦ పడుచు నలసి
యలమటలఁ గుందుఁ బురుషుండు ♦ నహరహంబు. ౧౧౮

వ. ఇట్లు మోహమమకారంబులవలన నైన నిరవధిక సంసారచక్రంబునందుఁ బురుషుండు నిరంతర పరిభ్రామ్యమాణుం డగుచుండు. ౧౧౯

సంసృతి విమోక్షణంబులు.

మత్త. పాయరాని యపాయముల్ బహు ♦ పంక హేయ మమేయదో
షాయనంబు విషాదసంహిత ♦ మంతికస్థిత మృత్యు వీ

కాయమేమి నిజంబు నమ్మఁగఁ ♦ గాదు దీనిని జంచలం
బేయెడన్ సతమంద్రు బుద్ధివి ♦ హీనచిత్తులు మూఢతన్. ౧౩౦

శా. సంసారాటవిలోనఁ గాడుపడ వాం ♦ ఛాఘాత దుర్లోక్యమున్
హింసా దోషరసంబు నింద్రియఘనా ♦ హివ్యాప్త మంతర్ద్విష
త్సంసర్గామిత సంకటంబగు గృహ ♦ ధ్వాంతోగ్ర కూపంబునన్
సంసిద్ధంబగు మృత్యుపాశహతి దు ♦ ష్కామాంధులౌ వారికిన్. ౧౩౧

లయ. గ్రా. పుత్రి గృహవిత్త సుక ♦ ళత్రహిత బాంధవులు,
మిత్రులని నమ్ముచ ప ♦ విత్రమతి నంత
శ్శత్రులు బలోన్నతి వి ♦ చిత్రగతి నొంపఁదగు,
రాత్రులుఁ బగళ్లు లవ ♦ మాత్రము సుఖింపన్
బాత్ర మటుగాక తన ♦ గాత్ర మల కాల మణు,
మాత్ర మెడలంబడిన ♦ ధాత్రి యమభృత్యుల్
వేత్రహతి నొంప నసి ♦ పత్రములఁ జింప బహు,
మాత్ర దురవస్థల స ♦ దా త్రసన మొందున్. ౧౩౨

మ. ప్రమదాదృగ్ఘన వాగురాగత మృగ ♦ ప్రాయుల్ సదాత్మార్థ కా
మ మతాలాపవదావదుల్ శమనసం ♦ బంధాంగులం గా మదిం
దమ నూహింపమి సుందరీ తరుణ సౌం ♦ దర్యప్రవిష్టాత్ములై
సుమధన్వాంబకసాన్ననస్కు లతి నీ ♦ చుల్ గారె యూహింపఁగన్. ౧౩౩

సీ. వేదశాస్త్రాది నేక ♦ విద్యాబలంబుల, వెఱ్ఱులై కడువిఱ్ఱ ♦ వీఁగువారు
శైవ వైష్ణవ మతా ♦ చారానురోధులై, యన్యోన్య దూషకు ♦ లైనవారు
దుష్ట శాక్తేయాది ♦ దూష్య మతారంభ, విపరీత గతులచే ♦ వెలయువారు
దిశలేని పశువుల ♦ విశసించి యాగాది, విధులందు బడలుచు ♦ వేఁగువారు
తే. నాశ్రమంబుల నియమ ప్ర ♦ యాసములకుఁ
దపముల వ్రతంబులను దాన ♦ ధర్మములను
సారె దేవార్చనల నొప్పు ♦ వారు కాను
మోహ మోహితులే కాక ♦ ముక్తి పరులె. ౧౩౪

క. ఆరసి యివి యన్నియు వి, స్సారంబులుగా నెఱుంగఁ ♦ జాల రసద్వ్యా
పారతఁ గుందుదు రలసం, సారపు బీదలను జెప్పఁ ♦ జాల నృపాలా! ౧౩౫

వ. ధర్మజ, వినుము మమతామూలంబును (నహంకారా)లవాలంబును మోహస్కంధంబును మనోరథానేక శాఖోపశాఖంబును నాశాపల్లవంబును విషయదళంబును వాసనాత్రితయపుష్పంబును పుణ్యపాక పరిపాక సంప్రాప్త స్వర్గనరక ఫలంబునైన సంసారద్రుమంబును వైరాగ్య పరిలబ్ధంబైన నిర్మమత్వ సాధనంబున నున్మూలనంబు చేసి సర్వసంగపరిత్యక్తుండై విడివడిన యేనుంగువోలె స్వేచ్ఛావిహారంబున యథేచ్ఛను వర్తించు నతండు కైవల్య సామ్రాజ్య భోగం బనుభవించు ననిన ధర్మజుం డిట్లనియె. ౧౩౬

క. ఏమి వలన నగు జీవుం, డేమయిన నుపరతిఁ బురుషుఁ ♦ డెనయును మిగులన్
ధీమంతుఁ డెఱుఁగు నెయ్యది, కామాది విరోధు లెచటఁ ♦ గనుపడ రనఘా! ౧౩౭

ఆ. వె. అనుచు ధర్మజుండు ♦ ఘనతర ప్రశ్నంబు
లడుగ భీష్ముఁ డనియె ♦ హర్ష మెసఁగ
జీవలక్షణంబుఁ ♦ జెప్పెదఁ దెలియఁగ
విను మటంచుఁ బలికె ♦ వేడ్కమీఱ. ౧౩౮

క. మాయా సాన్నిధ్యమ్మునఁ, బాయక యటఁ జిత్తు మిగులఁ ♦ బ్రతిఫలితంబై
యాయెనొక కల్పితుఁడు భ్రమ, నాయన జీవుండు గాఁడె ♦ యారయ బుద్ధిన్. ౧౩౯

క. తా ననఁగఁ గల్గు తన్నుం, గానక తా ననఁగ మాయ ♦ గనఁబడు భ్రమయే
పూని యవిద్య యనం జను, దానఁ గదా జీవుఁ డనఁగఁ ♦ దగు ధరణీశా! ౧౪౦

క. మాయా మయ(మగుభా)తిక, కాయమునకు వేఱ తన్నుఁ ♦ గనువెఱ వెడలన్
బాయని మోహాంధత నతఁ, డాయత సంసార వార్ధి ♦ కగపడియె నృపా! ౧౪౧

తే. పాయని యవిద్య పెంపునఁ ♦ బ్రబలు నట్టి
జీవుఁ డెనయుఁ బరంబు సం ♦ సిద్ధ శాస్త్ర
మార్గ గురుబోధ వలన న ♦ మ్మాయఁ బాసి
తన్నుఁ దాఁగన్న విద్యచే ♦ ధరణినాథ! ౧౪౨

వ. అవిద్యా లక్షణంబు వక్ష్యమాణంబైన యాత్మవివేకంబునందు విస్తారంబుగాఁ జెప్పంబడియెడు ధీమంతుండైనవాఁడు సద్గురూక్తంబైన తత్త్వమస్యాది మహావాక్యార్థంబువలన ధారణావశంబునఁ దన్నుఁ దాఁ గాంచుచు సర్వంబును దానకా నెఱుంగు. ౧౪౩

GOVERNMENT ORIENTAL MSS LIBRARY
20 OCT 1943

కామాదిగుణస్వరూపము.

సీ. ధాతకై ననుదలఁ ♦ దాఁకకుండదు గదా, మఱిఁ బాదుకొనిన కా ♦ మంబుచేత
వెన్నునకై నను ♦ వెఱ్ఱి వట్టునె కదా, మఱిఁ బాదుకొనిన కా ♦ మంబుచేత
హరునకై నను మేన ♦ నరవొందునే కదా, మఱిఁ బాదుకొనిన కా ♦ మంబుచేత
సురరాజుకైనఁ గు ♦ క్కుర రూప మాఁగదా, మఱిఁ బాదుకొనిన కా ♦ మంబుచేత

తే. మునులకైనను దాలిమి ♦ ముసుకు వఱచు
శాంతి జీమూతమునకు ఝం ♦ ఝానిలంబు
చపల దుష్కర్మముల కెల్ల ♦ జన్మభూమి
కామ వార్ధిని జను లీఁదఁ ♦ గలరె యహహా! ౨౮౪

సీ. యోగచతుష్టయ ♦ సాగరంబులనాఁగు, మహి మహావేల కా ♦ మంబకాదె
కమనీయ వైరాగ్య ♦ కలహంసము నదల్చు, నంబుదాగమము కా ♦ మంబకాదె
యురుతర జ్ఞానభా ♦ స్కరు నుగ్రగతి మ్రింగు, మదరాహు వనఁగఁగా ♦ మంబకాదె
శాంత పద్మవనాళి ♦ చండగతిం జెండు, మత్తద్విపంబు కా ♦ మంబకాదె

తే. మునుల కెల్లను కామంబు ♦ ముక్కుబంటి
యహహ, కామంబు కంటెఁ గీ ♦ డ వనిఁ గలదె
తెగువ నిట్టట్టు సేయు ము ♦ జ్జగము నెపుడు
నజసురాదులు కామోప ♦ హతులు గారె. ౨౮౫

వ. ఇట్టి కామవిషదగ్ధుండైన వాఁడు సద్గురునాథచంద్రకిరణావలోకనసుధా సారంబునం దోఁగి తృణకణంబుగా దాని నపనయించునది యెట్లనిన. ౨౮౬

క. గురు లభ్యస్వానుభవ, స్ఫురణంబున దృశ్య మెల్లఁ ♦ బొడచూపనిచో
స్థిరతం బొందును మది యది, నిరతము ధారణ యనంగ ♦ నెగడుఁ ధాత్రిన్. ౨౮౭

తే. ధారణా నియమము తోడఁ ♦ దగిలి నట్టి
మనసుచే నింద్రియంబుల ♦ మగుడఁ దివిచి
హృదయ వృత్తి యడంచు కో ♦ విదుఁడు వేగఁ
గామజలధి ననాయాస ♦ గతిని గడచు. ౨౮౮

క. సంకల్ప విసర్జనమునఁ, గొంకక కామంబుఁ జెఱిచి ♦ గురువర బుద్ధిన్
శంకలు దఱఁగిన యతనికి, నంకస్థము ముక్తి యష్ట ♦ దైశ్వర్యములున్. ౨౮౯

వ. ఇట్లు కామ విజయుండయిన ధన్య (పురుషుండు) ఇహాపర భోగంబులం దృణీకరించి సమలోష్టకాంచనుండై సతులఁగన్నఁ గుణపంబుల భంగి నిరసింపుచు సర్వసమభావంబున నిత్యానందుండై యేమిటం దగులంబు లేక విహరించు నని చెప్పి భీష్ముండు మఱియు నిట్లనియె. ౨౯౦

సీ. క్రోధాగ్ని జనియించి ♦ గొందకొని మనసెల్ల, ముందఱ దహియించి ♦ మొనసి తనువు
తపియించి మించి యం ♦ తట నప్పరిజనంబు, నేర్చినచో హాని ♦ యొనుమడించు
నింటఁ బుట్టిన [1]చిచ్చు ♦ ఇల్లాపి పొరుగింటి, కేఁగును గోపంబు ♦ సేఁగి గాదె
హింసానిదానం బ ♦ హీనకిల్బిషజన్మ, భూమి నిష్ఫలములై ♦ పోవుఁ బుణ్య

తే. కర్మములును దపోవిఘ్న ♦ కారి యరయఁ
గోపమే కాదె రూపింపఁ ♦ బాప రాశి
ప్రబలతర దుఃఖ సముదయ ♦ ప్రాప్తి కరము
క్రోధమే కద దుర్గతిఁ ♦ గూల్చు నరుని. ౨౯౧

క. కోప రహిత [2]మానవునకుఁ, గోపోద్ధతతాపసుండు ♦ గుఱిగాఁ డరయన్
గోపమును మిగులు పాపము, రూపింపఁగ నితర మొకటి ♦ రూఢిం గలదే. ౨౯౨

ఉ. ఇట్టి మహాక్రుధాగ్ని హరి ♦ యింపఁ బయోదము పోలి యొప్పు నె
ప్పట్టున [3]శాంతమంతఁ గనఁ ♦ బ్రాకృతభేదనివృత్తి హేతువై
మట్టునుమీఱుఁ దా నిరభి ♦ మానము దాన దయా సుహృత్త్వముల్
పట్టువడున్ మనంబునకుఁ ♦ బాయు విరోధము సర్వ భూతముల్. ౨౯౩

వ. ఇట్లు నిరభిమానుండైనవాఁడు నిందాస్తుతుల మానావమానంబుల సమంబులుగాఁ జూచుచు భూతంబులవలనం దనకును దనవలన భూతంబులకును భయంబు లేక దయా సుహృద్భావంబులు గలిగి సర్వజన హితుం డగుచు శాంత భావంబున వర్తించుఁ గావున నతండు క్రోధరహితుండై యేమిటను సుఖంబ కాని దుఃఖలేశం బొందక నిత్యానందుఁడై విహరించు నని చెప్పి యతండు మఱియు నిట్లనియె. ౨౯౪

ఉ. లోభము సద్గుణ ద్రుమ వి ♦ లూనకుఠారము సత్యవాగ్విధి
ప్రాభవవార్ధి కౌర్వశిఖి ♦ భవ్య యశోధనచోరమూర్తి సం

---

1. చిచ్చుయిల్లాని. 2. హీనునకు గోపోద్ధతి. 3. శాంతమందు...బ్రవృహ...నీతి.

శోభిత ధైర్యగోత్రపవి ♦ శుద్ధతపోగ్నిపయోధరంబు నా
లోభము కాదె యయ్యుభయ ♦ లోకసుఖాహరణంబు చూడఁగన్. ౨౫౫

క. కావున లోభోపహతిం, బోవక ధైర్యమున బుద్ధిఁ ♦ బొందించి యస
ద్భావనలు సర్వ వాంఛలు, పో విడిచిన యతని మనసు ♦ పొందు సుఖంబున్.

తే. అమిత ధైర్యంబుచే నాశ ♦ లన్ని గెలిచి
సౌఖ్య సామ్రాజ్యమును బొందు ♦ సజ్జనుండు
అమిత ధైర్యంబుచే నాశ ♦ లన్ని గెలిచి
సౌఖ్య సామ్రాజ్యమును బొందు ♦ ఋష్ణపు పగిది. ౨౫౬

వ. ఇట్లు ధైర్యంబున విజిత లోభుండైనవాఁడు సర్వంబునుం దృణీకరించి నిస్స్పృహుండై, హితైషణుండును వినిర్మూలిత కాముండును, నిర్ధూతబంధకుండును, నిర్గతక్లేశుండును, నై నిత్యానందంబున యథేచ్ఛం జరియించు నని చెప్పి భీష్ముఁడు మఱియు నిట్లనియె. ౨౫౭

సీ. మోహాంధుఁ డగు వాఁడు ♦ ముందఱ గానక, కామాటవీ వీధిఁ ♦ గాడు పడిన
నెచ్చోట విషయాహు ♦ లెందు నింద్రియ కంట, కంబు లెప్పట్టునఁ ♦ గర్మ లతలు
నెచట నాశాతృణ ♦ ప్రచయంబు లేజాడ, నురు సౌఖ్య దుఃఖ ని ♦ మ్నోన్నతములు
నేధాత్రి నతిజవ ♦ క్రోధాగ్ని రోచులు, నెట నంత రహిత దుర్ఘట మృగములు

తే. కలఁగి కలఁచంగ నిట్టట్టు ♦ దొలఁగ రాక
పాప పంకిల సంసార ♦ కూపమందుఁ
గూలి మృత్యువుచేఁ జిక్కి ♦ తూలు నహహ
మోహమే కాదె సంసార ♦ మూల మరయ. ౨౫౮

ఉ. మోహమహాగ్రహంబు వడి ♦ ముజ్జగముల్ కబళింప నెవ్వరున్
సాహసవృత్తి దీకొన ర ♦ సాధ్యము గావున దాని నోర్చుఁ బ్ర
జ్ఞాహిత రాగ వర్జనతఁ ♦ గన్పడు నిర్మమతావిభూతిచే
నీహ దొలంగి సద్గురు మ ♦ హేశ్వర బోధిత మాంత్రికుం డిలన్. ౨౫౯

వ. ఇట్లు విగతమమకారుండైన ధీరుండు సర్వ సంగంబులం బాసి జితమోహుండై లాభాలాభంబులవలన మోదఖేదంబులం బొందక నిశ్చల భావంబున నిత్యైశ్వర్యం బనుభవించు నని మఱియును. ౨౬౦

చ. మదమున దుర్జనుం డితర ♦ మాన మెఱుంగక నిందసేయుఁ బెం
పు దఱుగుఁ గిల్బిష క్రియలఁ ♦ బూని యొనర్చును సాధుసేవకుం
గుదురఁడు సద్గుణాళి మదిఁ ♦ గూర్పఁడు దుర్విషయాభిలాషలం
బొదలెడిఁ గాని సద్గురు సు ♦ బోధిత మార్గము నంటఁ డెన్నఁడున్. ౨౬౧

క. కావున నిరహంకృతిచేఁ, బోవిడిచి మదంబు విమల ♦ బోధము మదిలోఁ
దావు కొలిపి బుధజనసం, సేవను కైవల్య గరిమఁ ♦ జెందన్ వలయున్. ౨౬౨

వ. మదరహితుం డైనవాఁడు సాధుసేవా నిరతుండును శ్రద్ధాగరిష్ఠుండును నియమయుక్తుండును నై పర్యాయ సాధితం బైన యోగబలంబున లబ్ధజ్ఞానుండై కైవల్యంబుఁ బొందు నని మఱియును. ౨౬3

మ. అతిదోషాకర మన్యజీవనసమా ♦ హారక్రియాపాది దు
ర్నతిబీజంబు కృపావిఘాతి విషసా ♦ మ్యక్రోధవహ్న్యింధనం
బితరప్రీతిలతాలవిత్ర మయశం ♦ బేపార మాత్సర్య మ
ప్రతిమక్రూరవిచారతం గలఁచునే ♦ భవ్యాత్మునిం బొందినన్. ౨౬౪

క. మత్సరము బుధుఁడు శమమున, నుత్సాదవ్య మొనర్చు వేగ ♦ నురుతర శమమున్
సత్సంగతిచే నెగడున్, దత్సుఖముం బోలవెట్టి ♦ తపముల్ ధాత్రిన్. ౨౬౫

వ. ఇట్లు శమ విజిత మత్సరుండును సర్వభూతహితుండును సకల జనపూజ్యుండును నై నిర్మల భావంబున నిత్యసుఖానుభవుండగుచు యథేచ్ఛాగతిం జరియించుం గావున నసంకల్పితయు నిరభిమానత్వంబును, గతస్పృహయు నిర్ధూతమమకారంబును జితాహంకృతియు శమత్వంబునుం గలిగినఁ గామాద్యంత శ్శత్రు వర్గంబు దలసూపక యడఁగు నట్టి మహానుభావుండు మోక్షరమావిభవం బనుభవించు నని యనాత్మవివేకం బజాత శత్రునకు భీష్ముండు సంక్షేప రూపంబునఁ దెలియఁ జెప్పి మఱియును. ౨౬౬

మత్త. పంచ భూత మయాండమధ్య వి ♦ భాసురాగ్ని రవీందు బిం
బాంచితామృత వార్ధిహైమ మ ♦ హోన్న విగ్రహభావనో
దంచితోత్తమ యోగిలబ్ధ స ♦ మగ్ర ముక్తి నిదాన ధీ
సంచితార్థ విభేదవర్తన ♦ జాలతూలమహానిలా! ౨౬౭

క. సర్వ ప్రపంచ కారణ, నిర్వాణ సుఖ ప్రదాన ♦ నిగమాంతపదా
దుర్వారిత పూర్వామర, గర్వాద్రి విభంజనేంద్ర ♦ కరుణా సాంద్రా. ౨౬౮

మాలిని. సకల భువన రక్షా, ♦ శాశ్వతైశ్వర్య దక్షా
వికట దనుజ శిక్షా, ♦ విశ్వ నిర్మాణ దీక్షా
ప్రకట నిగమ వర్తీ, ♦ భద్రచారిత్ర కీర్తీ
సకరుణ గుణ వృత్తీ, ♦ సత్సదానందమూర్తీ. ౨౬౯

గద్య: ఇది శ్రీమదద్వయ బ్రహ్మ విద్యా రహస్యావబోధన నిపుణతాధురీణ సాక్షాన్మహేశ్వర శ్రీ సదానంద సద్గురురాయ పట్టభద్ర కరుణాతరంగిణీ రంగత్తుంగా భంగ తరంగ హేలాడోలాం దోళిత హంస డింభాయమానేశ్వరాన్వయసంభూతేశ్వరభట్టతనూజ ఫణిభట్టప్రణీతంబైన (పరతత్త్వరసాయనం)బను మహా కావ్యంబు నందు సాంఖ్యంబునఁ బరాపర వివేక విభాగంబును, భూతోత్పత్తియుఁ బంచీకరణ ప్రకారంబును నంతఃకరణ విమర్శయుఁ దనుత్రయవిభాగంబును బంధమోక్షంబులును సంసార స్వరూపంబును గర్భోత్పత్తియు వైరాగ్యంబును సంసృతి విమోక్షణంబులును బ్రహ్మైక్య సూచనంబును గామాదిగుణస్వరూప పరిహార ప్రపంచంబులును నను వార్తలం గలిగిన యనాత్మ వివేకంబు ద్వితీయాశ్వాసము. ౨౭౦

పరతత్త్వరసాయనము.

తృతీయాశ్వాసము.

క. శ్రీమత్కైవల్య మహో, ద్దామ మునిస్తుత్య నామ ♦ తరణి హిమకరో
ద్దామ విలోచన ఘనకరు, ణామేయ విహారి శ్రీస ♦ దానందహరీ! ౨౭౧

వ. దేవా, శాంతనవుం డజాతశత్రున కిట్లనియె నట్లు సనత్కుమారుండు హరునకుఁ బరవివేకలక్షణం బేర్పడం జెప్పి పరంబైన యాత్మవిచారం బవగతంబైన భంగి విన్నవించెద నవధరింపు మని యిట్లనియె. ౨౭౨

సీ. దేహంబు లందుండి ♦ దేహేంద్రియాదుల, కవ్వల వెలుఁగొందు ♦ నతఁడె యాత్మ
గుణ రహితుం డయ్యు ♦ గుణ సంగతిని జేసి, యఖిల క్రియలొనర్చు ♦ నతఁడె యాత్మ
భూతాది వికృతులఁ ♦ బొందకుండియు భాతి, నాకృతుల్ దాల్చెడు ♦ నతఁడె యాత్మ
భేద్యుండు గాకయు ♦ భిన్న భావంబుల, వితత భంగులఁ దోఁచు ♦ నతఁడె యాత్మ

తే. సకల నిలయుంబునై సమ ♦ స్తంబులోనఁ
దాన యుండియు సర్వ వి ♦ ధాయి యగుచు
ద్రష్ట్ర దర్శన రూప ప్ర ♦ ధాన లీల
లనర నేకాకృతిఁ జెలంగుఁ ♦ నతఁడె యాత్మ. ౨౭3

సీ. విమల భావంబుల ♦ విస్తరిల్లుచు నుండి, యఖిల దేహములలోన ♦ నమరు నెఱుక
సర్వంబుఁ దానయై ♦ సర్వంబుఁ జూచుచు, సర్వ గతంబైన ♦ సహజభావ
మాద్యంతరహితమై ♦ యాద్యంతములు గల్గి, యాది యనాదియై ♦ యమరు విభువు
చూపు రూపమునైనఁ ♦ జోద్యంపు రూపయ్యుఁ, జూపులఁ జూపునై ♦ చూపు చూపు

తే. ప్రాణులకు నెల్ల హృద్గుహా ♦ భ్యంతరమునఁ
గాన రాకున్న నిధి వోలెఁ ♦ గలుగు కలిమి

యగుచు దుగ్ధంబులోని యా ♦ జ్యంబు కరణి
నంతట వసించు నెయ్యది ♦ యదియె యాత్మ. ౨౭౪

శా. ఆ యాత్మేశుఁ డనంతుఁ డాద్యుఁడు విభుం డ ♦ ధ్యాత్మ వేద్యుండు దా
మాయాసన్నిధిఁ దద్గుణ ప్రభలచే ♦ మాయై తదీయభ్రమం
బాయఁగ రాని యనేకకర్మలతికా ♦ బద్ధత్వముం బొందుటం
గాయాధీనత మోహియై తనకుఁ దాఁ ♦ గల్పించు జన్మాదులన్. ౨౭౫

క. ఈ గతిఁ బ్రకృతిపరవశ, త్వాగత దేహాభిమాని ♦ యై జీవాఖ్యం
జాగించు గర్మరాసుల, భోగించు సుఖాసుఖములు ♦ పురుషాకృతియై. ౨౭౬

తే. తనకుఁ దానయైన ♦ ఘనమోహ బంధంబు
వలన దేహిదేహ ♦ వాంఛఁ జిక్కి
కర్మ సమితియందుఁ ♦ గర్త దానను నహం
కారవశతఁ దన్నుఁ ♦ గానలేక. ౨౭౭

వ. అంధకార గృహంబునఁ గంటక యుతంబైన రజ్జువుం ద్రొక్కి సర్ప దష్టుండ నైతి నని భయవిభ్రాంతిచేతఁ (గలుగు) వికారంబులు విషవేదనలుగాఁ దలంచుచు సమ్యగ్విచారదూరుండై దీనుండైన మూఢుని తెఱంగున నాత్మ యసద్రూపంబైన యజ్ఞానాంధకారంబునం దిరోహితస్వప్రకాశుండై మాయా భ్రమిం జేసి తదీయ గుణత్రయ వికారంబులం బొందుచుఁ బ్రకృతిమయంబైన శరీరం బభిమానించి దేహకృతంబులైన కర్మంబులం దహంకర్తృత్వంబు గలిగి సుకృత దుష్కృతంబులవలన స్వర్గనరక పునర్భవాది సుఖదుఃఖంబు లనుభవించు వానిఁగాఁ దన్నుఁ దలంచుచుండ నిట్టి జీవసంజ్ఞితంబైన యాత్మాంశంబునకుం [1]బరుండైన యీశ్వరుండు. ౨౭౮

సీ. సర్వజ్ఞమూర్తియు ♦ సర్వ కారణమును, సర్వేంద్రియుండును ♦ సర్వమునకు
స్రష్టయుఁ ద్రాతయు ♦ సంహార కర్తయు, సర్వేశ్వరుండునై ♦ చదలు భంగి
నఖిల దేహముల బా ♦ హ్యాంతరంబులఁగాల, పురుషాహ్వయంబులఁ ♦ బొంది వెలిఁగి
యాత్మీయ మాయచే ♦ నంతర్హితుండైన, జీవుని గుణకర్మ ♦ చిహ్నములకుఁ

1. బదుండై.

తే. గారకుండయ్యు నందు లోఁ ♦ గాక సాక్షి
యగుచుఁ జిచ్ఛక్తిఁ గూడి యీ ♦ యఖిలములను
గలుగఁ జేయును నణఁగించుఁ ♦ గర్త యయ్యుఁ
గాక యుండును నాతఁడే ♦ కాలమునను. ౨౭౯

ఆ. వె. అతనియందె పుట్టు ♦ నఖిల భూతంబులు
వెలయు నడఁగు నందె ♦ విశదభంగి
నతఁడు గలిగి యుండు ♦ నన్నింట మణిహార
మధ్యగత గుణంబు ♦ మాడ్కి నభవ. ౨౮౦

ఉ. ఆహరిమాయఁ గన్ భ్రమసి ♦ యస్థిర దేహములందుఁ బ్రాణి దా
మోహ మొనర్చి దుర్విషయ ♦ ముల్ సుఖబుద్ధిఁ బరిగ్రహించు నే
యూహయు లేక యాతని మ ♦ హోన్నతి కబ్జభవాది దేవ సం
దోహ మడంగఁగా నెఱుఁడు ♦ ద్రోయు నొకో కడ కవ్విచిత్రముల్. ౨౮౧

వ. ఇట్టి పురుషోత్తముండైన యీశ్వరునకు శీర్షంబు సత్యలోకంబు లలాటంబు తపోలోకంబు కంఠంబు జనలోకంబు హృదయంబు మహర్లోకంబు హృదయమూలంబు సువర్లోకం బుదరంబు భువర్లోకంబు నాభి భూలోకం బతలంబు కటితటంబు జఘనంబు వితలం బూరువులు సుతలంబు తలాతలంబు జానువులు మహాతలంబు జంఘలు రసాతలంబు గుల్భంబులు పాతాళంబు పాదంబులు; నంఘ్రులు విష్ణుండును మేఢ్రంబు ప్రజాపతియు గుదంబు మృత్యువు హస్తంబు లింద్రుండును వాక్కు వహ్నియు వరుణుండు రసనయు నశ్వినులు నాసిక యినుండు చక్షువులు దిశలు గర్ణంబు లనిలుండు త్వగింద్రియంబు మనంబు చంద్రుండు బుద్ధిబ్రహ్మయు క్షేత్రజ్ఞుండు చిత్తంబు రుద్రుం డహంకారంబునై సర్వ దేహాత్మకుండును సకల భువనమయుండైన యతని ముఖంబున బ్రహ్మకులంబును బాహువుల నృపకులంబును నూరువుల వైశ్యకులంబును బాదంబుల శూద్రకులంబును బాదాంగుష్ఠంబున సకల నదులునుం బుట్టె నతనికిఁ గుక్షి సాగరంబులును శల్యంబు లద్రులు రోమంబులు తరులతా గుల్మంబు లహోరాత్రంబు సర్గప్రళయంబులునై సర్వాత్మకుండైన యీశ్వరుండు.......... గత..........(మా) య నావేశించి వ్యాప్య వ్యాపక భావంబుల దృశ్యంబును ద్రష్టయు భోగ్యంబును భోక్తయునై యసత్కృతంబులైన చిత్తవికారంబుల

వలన ననేక భంగులఁ దోఁచుచుండు నతం డాత్మ యని చెప్పె ననిన వీని యజాతశత్రుండు గాంగేయున కిట్టు లనియె. ౨౮౨

ఉ. ఓ మహితాత్మ నీ కరుణ ♦ నుజ్జ్వలమైన వివేక మాత్మకై
మామక చిత్త సన్నిహిత ♦ మంజులమై మదిఁ గల్గెడిఁ లోఁ
దామసవృత్తి మానె హరి ♦ తత్పర మాచు మనంబు గోరెడిన్
నీ మహనీయ వాక్సురభి ♦ నిర్గత దేవ మహత్త్వదుగ్ధముల్. ౨౮౩

సీ. హరినామ కథన జం♦ఝూనిలోద్ధతిచేతఁ, దూల దే ఘోరాఘ♦తూలసమితి
కంజాక్ష వర్ణనా ♦ కర్ణనాక్కని చేతఁ, బాఱదే మాయాంధ ♦ కారపటలి
విష్ణుసేవామృత ♦ వృష్టి ధారలచేత, నాఱదే కర్మతా ♦ పానలంబు
కమలేశ్వరధ్యాన♦గారుడాస్త్రము చేత, విరియదే విషయాహి♦విషభయంబు
తే. జన్మలయ వేల మగు దుర్వి ♦ చార వారి
పూర దుర్వార కామాది ♦ ఘోర నక్ర
చార సంసార వారాశి ♦ సమసి పోదె
పంకజోదర పదభక్తి ♦ బాడబమున. ౨౮౪

వ. కావున. ౨౮౫

క. ఇంకం దనివోవక నే, శంకించెద నిన్ను(బుద్ధి) ♦ చాతుర్యగుణా
లంకరణ తెల్పవే భవ, పంక కలంకాపహరణ ♦ పటు వాగ్విధులన్. ౨౮౬

క. అగుణుండును నిర్మలుఁ డగు, భగవంతున కెట్లు గల్గెఁ♦బ్రకృతి గుణమయ
త్వగతి య నలార్చిఁ గప్పఁగ, నగునే కార్పాస విరచి♦[1]తావృతి ననఘా!

క. అని యడిగిన నతనికి నతఁ, డనుపమ వాక్ప్రతిభ నిట్టు♦లనియె మహాత్మా
ఘనతర హరిచరితము గని, వినుతింపఁగ లేరు వినుము♦విధిరుద్రాదుల్.

చ. ఇతరు లనంగ నెంత పర ♦ మేశ్వరు లీలలకైన నీవు సం
తత హరిసేవనారతిని ♦ ధర్మవిధిజ్ఞత సత్యవృత్తులన్
హితుఁడవు గావునన్ మది న ♦ హేతుకయా కృప నాకు నీయెడన్
సతమగు విన్మ చెప్పెద వి ♦ శారదమై మదిఁ దోఁచినంతయున్. ౨౮౯

1. తాకృతి.

చ. నటుఁడు చమత్క్రియా పటిమ ♦ నవ్య విభూషణ వస్త్రచిహ్నముల్
పటువులుగా నమర్చి యెలఁ ♦ బ్రాయపు లేను విధంబుఁ దోఁపఁగా
నటనము చేసి చేసి బహు ♦ నాటకముల్ గనుపించి వెన్కనే
మిటుఁ జెడనట్టు లాత్మగుణ ♦ మిశ్రితుఁ డయ్యును గాక యుండెడున్. ౨౯౦

ఆ. వె. దాసనంపుఁ బువ్వు ♦ దగ్గఱఁ బటికంబు
శోణమైన భంగిఁ ♦ జూడఁబడెడు
నట్లు వర్ణరహితుఁ ♦ డగు నాత్మ త్రిగుణ ప్ర
భా త్రివ(ర్ణక)లిత ♦ భావ మొందె. ౨౯౧

మ. నది వెంటం జను నావపై నరుఁడు గ ♦ న్నం దీరభూజచ్ఛటల్
గదలం బాఱెనయట్లు దోఁచుగతి మే ♦ ఘచ్ఛన్న శీతాంశుఁడం
బుద([1]వర్గంబు ల) వారిఁ బాఱఁజననౌ ♦ పోల్కిం జలద్దేహ సం
గ దురీక్షం జలనంబు దేహగతమై ♦ కన్పట్టు మిథ్యారతిన్. ౨౯౨

క. కావున గుణసంగము సం, భావన గలయట్లు గానఁ ♦ బడు పురుషుండున్
గేవల సదాత్మ దృష్టిని, భావింపఁగ లేదు ప్రకృతి♦బంధం బనఘా! ౨౯౩

వ. విను వత్స విశేషించి తెలియం జెప్పెద నసంగుండును విమలుండును స్వయం జ్యోతియునైన పరమాత్మునకు సద్గుణ సంగమంబును శరీరాభిమాన మాలిన్యంబును సుఖదుఃఖాది ద్వంద్వంబులునుం గల యట్లుం దోఁచుట యజ్ఞానంబు ప్రకృతికంటెఁ బురుషుండు భిన్నుం డయ్యుభయమునకు నేకత్వము లేదు కావున. ౨౯౪

క. క్షేత్ర క్షేత్రజ్ఞులకును, బాత్రమతిం బేరు దెలియుఁ ♦ బ్రతిబింబితమా
గాత్రము నాదర్శమునవలె, సూత్రం బవిబోధమునకు ♦ సువ్యక్తముగన్.

ఆ. వె ప్రకృతియందె యుండి ♦ ప్రకృతికి భిన్నుఁడై
ప్రకృతి నావహించి ♦ ప్రబలు నతనిఁ
బ్రకృతిచేతఁ దెలిసి ♦ ప్రకృతిఁ బోఁద్రోచినఁ
బట్టువడును దెల్వి ♦ పదిలముగను. ౨౯౬

1. బుద......వారిబారు నోజననౌ పోల్కిన్.

క. అనినం ధర్మజుఁ డిట్లను, ననఘా, యేవెరవుచేత ♦ నయ్యుభయంబుల్
గనఁబడు నేర్పాటున నన, ననె నతఁ డతిహర్ష భా ♦ వాదరమతియై. ౨౯౭

చ. అనఘ యనేకజన్మ సము ♦ పార్జితమైన వివేక సంపదం
గననగుఁ గాని యీ నెఱి వి ♦ కల్పమతిం బహువేద శాస్త్రముల్
పనివడి యారయన్ మదికిఁ ♦ బట్టగునే సుకరంపుఁ డెల్వి దా
దినకరుఁ బోలె సద్గురుఁడు ♦ తెల్పినఁ గాక యవిద్యఁ ద్రోయుచున్. ౨౯౮

వ. అది యెయ్యది యంటేని. ౨౯౯

క. విద్య యనఁగ గురుబోధము, ప్రద్యోతిత మది యె యయ్యు ♦ భయభేదవివే
కోద్యమ మంబుపయోభే, దాద్యంబగు హంస మట్టు ♦ లవనీ నాథా! ౩౦౦

వ. అనిన నతం డతని కిట్లనియె. ౩౦౧

క. విద్యయు నవిద్య యనఁగా, నాద్యులచే విందు నదియు ♦ నదియు వివేక
ప్రద్యోతనఁ దెలియఁగనా, కాద్యంతముఁ దెలుపవే ద ♦ యామతి ననినన్.

గీ. అతని కిట్లను నమరాప ♦ గాత్మజుండు
విద్య యన నొప్పు సుజ్ఞాన ♦ విభవ మధిప
యమరు నజ్ఞానమున కవి ♦ ద్యాభిధాన
మవియె దేహికి బంధమో ♦ క్షాస్పదములు. ౩౦౩

క. విను భూతతతికి [1]వేఱనఁ, జను శబ్దాదికము విషయ ♦ సమితికిఁ గర్తా
దినివహ మట మనసు మనం, బునకు మఱియు దానికంటెఁ ♦ బురుషుఁ[2]డవిద్యన్.

క. పురుషునకు నాత్మ, విద్యా గరిమంబు పరాపరాత్మ ♦ కంబులుగా నీ
వరయుము విద్యావిద్యలు, సరసత నెఱిఁగింతు రిట్లు ♦ సాంఖ్య విధిజ్ఞుల్.

ఉ. తక్కిన వన్ని పూర్వము ను ♦ త్క్రమత గాంచుఁ బరం బెఱుంగ వ
య్యక్కజమైన యాత్మ పర ♦ మన్నిటికిం దనమీఁద నొండు లే
దెక్కువయాటఁ జూచు నతఁ ♦ డిన్నియు నవ్విభువైన వాని నే
చక్కి నెఱుంగనౌ నది వి ♦ చక్షణు లుత్తమవిద్య యం డ్రొగిన్. ౩౦౬

తే. అదియ యధ్యాత్మ విద్యనా ♦ నతిశయిల్లు
దానమోక్షంబు సులభం బు ♦ దగ్రధిషణ

1. విద్యన.
2. మూఢువిద్యన్.

యలవరింపుము మనమున ♦ నధికనియతి
నధిప యన నిట్టులనె వేడ్క ♦ నతని కతఁడు. ౩౦౭

సీ. ఓ మహాత్మక, యిట్టు ♦ లొనరంగ నీచేత, వినఁగంటిఁ బురుషాది ♦ వివిధవస్తు
తతి యవిద్యయు, నాత్మ ♦ తా విద్య యని తోఁచె, నటు లవిద్యామయుం ♦ డైన జీవుఁ
డేగతిఁ బరముఁ దా ♦ నెఱుఁగుఁ దద్విధమెల్లఁ, దెలియంగఁ జెప్పవే ♦ ధీరహృదయ
క్రిందట బుద్ధ్యాది ♦ కిల్బిషార్థంబులు, గనుచుండె మీఁదెఱుఁ ♦ గంగలేని

తే. యట్టి వానికి నీ తెల్వి ♦ యెట్టు లమరు
శంకితంబైన నామది ♦ వంక లొత్తి
చక్కఁబెట్టుము నీవిచ ♦ క్షణత వెలయ
ననిన నిట్లనె భీష్ముండు ♦ హర్ష మెసఁగ. ౩౦౮

వ. వత్సా, నీ బుద్ధి విశారదత్వంబునకు నాయందు హర్షం బుత్కటం బయ్యె నిదియె కా దింక నేమేని యడిగెద వవి యెల్లం బుద్ధిం దోఁచిన యట్లు చెప్ప నిచ్ఛ పుట్టెడుం గావునఁ జెప్పెద సావధానుండవై విను మని యిట్లనియె.

చ. అరిది నసత్స్వభావ మతఁ ♦ డంటికదా తనుఁ గానకుండుటం
దొరకొనె నజ్ఞరీతి నిజ ♦ దోషము గా దిది ద్రోయఁజాలు నీ
నెఱిన గురూక్త మార్గమున ♦ నిక్కముగాఁ దనుఁ దా నెఱింగెనా
తొలఁగు నవిద్యయుం, బరతఁ ♦ దోఁచును వేఱొకటై పరంబునన్. ౩౦౯

తే. అనిన నతనికి నతఁ డిట్టు ♦ లనియె మఱియు
ననఘ యచ్ఛిద్రమైన య ♦ నాద్యవిద్య
పురుషుఁ డొకపరి గురువచ ♦ స్స్ఫురణ వలనఁ
ద న్నెఱింగినమాత్రన ♦ తలఁగు నెట్లు. ౩౧౦

వ. అనిన నతనికి గాంగేయుం డిట్లనియె నయ్యా, యిట్టి సుజ్ఞాన విభవం బనేక జన్మాచరిత తపస్సంప్రాప్తంబు నియమ శ్రద్ధాభక్తి సమన్వితుండయిన సాధకోత్తమునకు యోగబలంబున భావంబు విమలం బయ్యెడుకొలంది హృదయాకాశకుహరంబునం బరంజ్యోతి యను నంతరాత్మ యంతంతకు సూక్ష్మంబయినఁ దన్మయత సిద్ధియగు శ్రద్ధారహితునకుఁ దమోమయం బయిన యజ్ఞానాకరంబున మలిన భావంబునం బొడము చిత్తవికృతులవలన

నాత్మజ్ఞానంబు దుర్ఘటంబై తోఁచుఁ గావున శ్రద్ధాయుక్తంబయిన ధ్యాన యోగంబు జ్ఞానసాధనంబు. ౩౧౨

సీ. శ్రద్ధ గల్గిన మన♦శ్శాంతి దా నొనఁగూడు, శాంతిచే నింద్రియ♦జయము నక్ష
జయముచే విషయ వా♦సన యడంగును వాస, నాక్షయంబున వృత్తి♦నాశ
నగును
వృత్తి నాశంబున♦విమల మౌఁ జిత్తంబు, శుద్ధచిత్తతఁ బొందు♦సుస్థిరతను
స్థిరమానసముపొందు♦దృఢతనే కాగ్రత, యేకాగ్రమతి నాత్మ♦నెఱుఁగనగును

తే. ఆత్మ సాక్షాత్కరించుట ♦ యది యనంత
సౌఖ్య సామ్రాజ్య విభవమై ♦ చాల వెలయు
నదియె మోక్షంబు శ్రద్ధా ♦ సమర్థనీయ
భక్తి యోగంబుచే దానిఁ ♦ బడయ వచ్చు. ౩౧౩

మ. తపముల్ దానము లాశ్రమ వ్రతములు ♦ ద్వ్యద్దైవతా రాధనల్
జపయోగాధ్యయనాది పుణ్య నియతుల్ ♦ శ్రద్ధావిహీనంబులై
విపరీతస్థితి నిష్ఫలంబు లగు భా ♦ వింపగ శ్రద్ధానను
గ్రపవిత్రక్రియ లిచ్చు నిష్టఫలముల్ ♦ కల్పద్రుశాఖాకృతిన్. ౩౧౪

వ. కావున ముముక్షుండైన వాఁడుత్తమ శ్రద్ధాసంపన్నుండై సాక్షాత్పర మేశ్వరుండైన సద్గురునాథుఁ జేరి సర్వసంగమంబులయందు నిరసన బుద్ధిం గుదుర్చుచు నింద్రియద్వారంబుల వెడలి విషయంబులం దగిలి పాఱెడి మనో మత్తగజంబును వివేకసహితంబైన బుద్ధ్యంకుశంబున మ్రొగ్గం దిగుచుచు నిరభి మానుండై కింకరుల యట్ల యతని పరిచర్య చేయునప్పుడు వాఙ్మనః కాయంబు లేకాకారంబులుగా నడచుచు వంచనారహితంబులై ద్వాదశాబ్దంబులు శుశ్రూషణంబు సేయుచుండ నతండు గరుణించి తన్ను శిష్యుంగాఁ బరిగ్రహించి సర్వశ్రుతిశాస్త్ర సమ్మతంబునుం దత్త్వమస్యాది మహావాక్యార్థంబునైన స్వస్వరూపోపదేశంబు సేసెనేని నమ్మహా గురువాక్య శ్రవణంబున నంతర్జ్యోతి యైన తన్నుం దాన హస్తామలకంబు భంగి నెఱింగి శాస్త్రదృష్టిం గృత నిశ్చ యుండై గురుదేవతాభక్తి దినదిన ప్రవర్ధమాన యగు నట్లుగా నలవరించుచు నియతాశనుండై కామాద్యంతశ్శత్రువర్గంబునకుఁ జొరవ యీక యింద్రియ పరంబైన మనంబునందుఁ బ్రాణంబును బ్రాణేంద్రియానుగుణ్యంబైన మనం

బును బుద్ధిని చేష్టారహితమైన బుద్ధిని క్షేత్రజ్ఞుండైన తన్నునుం గూర్చుచు నిట్లు శ్రవణ మనన నిదిధ్యాసలవలన నాత్మసాక్షాత్కార పర్యంతంబుగా యోగంబు సాధింపవలయు. ౩౧౫

సీ. భక్తపాతకతమః♦పటలంబుఁబరిమార్చు, హరిదశ్వుఁడనఁగ స♦ద్గురుఁడ కాఁడె
సేవక జనమన♦శ్చింతారుజ హరించు, పరమామృతంబు స♦ద్గురుఁడ కాఁడె
శిష్య సంచిత కర్మ♦జీమూతములఁ జించు, ఘోరానిలుండు స♦ద్గురుఁడ కాఁడె
తత దుర్భవాబ్ధి వి♦స్తృతి నెల్ల నింకించు, నురుతరౌర్వాగ్ని స♦ద్గురుఁడ కాఁడె

తే. యాశ్రితాళికి హృదయ గు ♦ హాంతరమున
వెలుఁగు నాత్మ నిధానంబు ♦ వెలయ నిచ్చు
దాత సద్గురుఁడే కాఁడె ♦ తలఁచి చూడ
నతఁడు సాక్షాత్పరేశ్వరుం ♦ డఖిలమునకు. ౩౧౬

సీ. గురుపదాబ్జ ధ్యాన♦నిరతుఁడౌ నెవ్వాఁడు, వాఁడె పో సురలోక♦వందనీయుఁ
డాచార్య సేవనా♦యత్తుఁడౌ నెవ్వాఁడు, వాఁడె పో సర్వ త♦త్త్వజ్ఞమూర్తి
దేశికాజ్ఞావచ♦స్స్థిరచిత్తుఁ డెవ్వాఁడు, వాఁడె పో యానంద♦వార్ధిమగ్నుఁ
డుపదేష్టృ భక్తిసం♦యుక్తుఁడౌ నెవ్వాఁడు, వాఁడె పో లోకైక♦వర్ణనీయుఁ

తే. డతని యెడఁ జిత్త మర్పించి ♦ యనుదినంబు
తలఁచి ధ్యానించి పూజించి ♦ తగ భజించి
యంచితారాధనములచే ♦ నతనిఁ దనకు
వరదుఁగాఁ జేయువాఁడె కై ♦ వల్య విభుఁడు. ౩౧౭

చ. హరి పురుషోత్తముండు పర ♦ మాత్మ త్రయీమయుఁ డార్యమానస
స్థిరతరమూర్తి కేవలుఁడు ♦ దివ్య మహోదక మండలత్రయాం
తరమునఁ బూరుషాకృతిని ♦ దద్దయు వెల్గెడు నక్షరుండు స
ద్గురుఁడ కదా తలంప బుధ ♦ కోటికిఁ బ్రాణసముం డుపాస్యుఁడున్. ౩౧౮

మ. గురునం దిష్టముఁ జేర్చి భక్తుఁ డితర ♦ క్షోభంబులం బాసి కిం
కరుపోల్కిం బరిచర్య తత్పరమతిం ♦ గావింపుచుం జిత్తమా
హరియాకారమునం దగిల్చి నిరత ♦ ధ్యానామృతం బానుచున్
దురితోన్ముక్త విశుద్ధభావుఁడయి పొం ♦ దున్ వేగఁ గైవల్యమున్. ౩౧౯

శా. సాకారుండగు సద్గురు ప్రభుని ని ♦ చ్చల్ భక్తిధ్యానింపఁగా
లోకాతీత తదద్భుత క్రియల నా ♦ లోకించి కీర్తించుచు
న్నేకార్పణ్యము లేక భక్తుఁ డితరా ♦ న్వేషంబు లేకుండి యా
శ్రీకాంతున్ భజియించి మృత్యుకృతికిం ♦ జేఁబోఁడు నిర్భీతుఁడై. ౩౨౦

వ. అట్టి గురురాయం డెట్టివాఁ డనిన. ౩౨౧

గురూపదేశక్రమము.

సీ. ఆధారమాదియౌ ♦ నాఱు పద్మములెకా, వరుసఁ దద్రసవారి ♦ నెరయఁ గ్రోలి
స్వస్వరూపవసంత ♦ సౌఖ్యమున్నతిఁ గాంచి, మానసోద్గమన స ♦ మ్మర్ద మణఁచి
ప్రాణ మపాన మన్ ♦ పక్షముల్ గదియించి, పరతత్త్వబోధన ♦ స్వరము లెనసి
యమితయోగరసామృ ♦ తాబ్ధి వీచులఁ దోఁగి, యమనస్కసుఖనిద్ర ♦ యమరఁ బొంది

తే. తామసావిష్ట సౌఖ్యులు ♦ బ్ధకుల కెపుడు
దలఁచి పట్టంగ రాక స ♦ ల్లలిత మహిమ
నుల్లసిల్లంగ సజ్జను ♦ లెల్లఁ బొగడ
భవ్యగతి నొప్పు సద్గురు ♦ పరమహంస. ౩౨౨

సీ. రాజయోగోత్తర ♦ రమణీయ శాంభవీ, విద్యాధురీణత ♦ వెలయఁ గాంచి
యాసనబంధ ము ♦ ద్రాది చిహ్నంబుల, విశదయోగ సమాధి ♦ విస్తరిల్ల
నాత్మోపరతిచేఁ జి ♦ దాదిత్యు భేదించి, యటఁ జంద్ర మండలి ♦ నంటి యమృత
కబళంబుచేఁ దృప్తి ♦ గల్గి యాత్మగుహను, శాయియై సుఖనిద్ర ♦ జడత లేక

తే. ప్రకృతి వికృతుల నెడఁబాసి ♦ భవ్య నిత్య
సచ్చిదానంద సామ్రాజ్య ♦ సౌఖ్య విభవ
మనుభవించుచు నిస్తరం ♦ గాబ్ధి రీతి
సర్వ పరిపూర్ణుఁ డగువాఁడె ♦ సద్గురుండు. ౩౨౩

శా. వర్ణాతీతుఁడు నాశ్రమాది నియమ ♦ వ్యాసంగనిర్వ్యాజుఁ డ
భ్యర్ణస్థ విభూతి సేవితుఁడు స ♦ త్యాసత్యదూరుండు సం
పూర్ణ స్వానుభవ ప్రభావుఁ డగుచుం ♦ బొల్పొందు నాతండు వి
స్తీర్ణఖ్యాతి గురుండు నావెలయు ధా ♦ త్రిన్ సర్వసంసేవ్యుఁడై. ౩౨౪

సీ. [1]వక వేళ సంసారి ♦ వలెనుదావర్తించు, వకసారి నిస్సంగు ♦ వడువుఁ జూపు
నొక పూఁట ననురక్తి ♦ యుండు పోలిక నుండు, నొకసారిని విరక్తి ♦ నుద్ధరించు
నొక పట్టునను సర్వ ♦ మొనరించు నట్టుండు, నొకట నేమియు లేక ♦ యూరకుండు
నొకజామునను వైభ ♦ వోన్నతుండై తోఁచు, నొకమాటు ననదయా ♦ నునికిచూపు

తే. నొకట దాతృత్వమును ధైర్య ♦ మొక్క దిక్కు
గలిగి నటులుండు నిప్పుడీ ♦ కరణి ననఁగ
రాక యవధూత రూప వి ♦ భ్రాజమానుఁ
డగుచు విహరించు గురువర్యుఁ ♦ డనునతండు. ౩౨౫

వ. అట్టి మహానుభావుం డతివర్ణాశ్రమాచారుం డగుచు విధినిషేధంబులు నిందాస్తుతులు మానావమానంబులు లేక సుఖదుఃఖాది ద్వంద్వ రహితుండై శత్రుమిత్ర భావంబు లెఱుంగక సర్వ జనులకు నాప్తహితుం డగుచు నిహపరంబులను భేదంబు లేక యేకాకారంబైన నిత్యైశ్వరం బనుభవించు నతనికి శరీరంబునం దత్యంత మృదుత్వంబును నయనప్రకాశంబును ముఖసౌందర్యంబును దేహంబునకుఁ గాంతియు సమత్వంబును నల్పాహారంబును నల్ప విణ్మూత్రంబులు గలిగియుండు నతండు సాక్షాత్సదానంద పరబ్రహ్మంబు గాని యన్యుండు గాఁడు. కావున ముముక్షుండైనవాఁ డట్టి మహాగురునాథునం దత్యంత శ్రద్ధాసమన్వితుండై భక్తి సేయవలయు. ౩౨౬

క. అతఁ డున్నభూమి సుఫలిత, యతిసౌఖ్యం బచటఁ బ్రజల ♦ కగు వర్షాదుల్
సతతము నివి గని సుజనుం, డతనిం భజియించి మోక్ష ♦ మందు నరేంద్రా!

వ. అనిన ధర్మజుం డిట్లనియె. ౩౨౭

అవస్థాత్రయ కథనము.

చ. అనఘచరిత్ర నీ కరుణ ♦ యన్ ఘననావ భవాబ్ధి దాఁటినా
జననము సార్థకంబు బహు ♦ సమ్మదవృత్తి మనంబు పొంగెడిన్
దనియదు బుద్ధి దుఃఖచయ ♦ తారక మైచను నీవచోవిలా
సనిపుణతాని వేద్యహరి ♦ సచ్చరితామృత మాని యానియున్. ౩౨౮

1. 'ఒక' కు రూపాంతరముగా 'వక' గ్రహించి 'వ' కారయతి కవి ప్రయోగించియుండును.

క. కావున నింకను వేఁడెద, దేవా నా కానతిమ్ము ♦ దృఢముగఁ బురుషుం
డే విధి ననవస్థాత్రయ, భావితుఁ డగు నివియు నెట్టి ♦ వస్థతి నొప్పున్. ౩౩౦

చ. అన విని యాపగాసుతుఁడు ♦ హర్షకృపారసపూరితాత్ముఁడై
మన మలరంగ నిట్లనియె ♦ మంజువచోరచనాచమత్కృతుల్
పెనుపడ ధర్మసూతి మదిఁ ♦ బేర్చిన కౌతుక ముబ్బ దేఱఁగా
వినుతి యొనర్ప సమ్మనులు ♦ వేల్పులు నీ భువి నాదివిన్ వెసన్. ౩౩౧

క. అవ్యక్తావరణతమో, భవ్యావస్థలకు నాత్మ ♦ పాల్పడియెడు నం
చవ్యక్త ప్రతిబింబిత, దివ్య దినుండై చరించు ♦ తేఱఁగా నటులన్. ౩౩౨

వ. ప్రకృతి పరవశుండైన జీవునికిఁ దదీయంబులైన జాగ్రత్ స్వప్న సుషుప్తు లనియెడు నవస్థలవలన 'సుప్తోహం భోగరతోహ' మను భ్రమలఁ దగిలి సుఖదుఃఖ సాక్షాత్కారానుభవ భాజనంబులైన స్థూల సూక్ష్మ కారణ శరీరంబులను పురత్రయంబునఁ గ్రీడించుచుండు నది యెట్లనినఁ గేవల సహజ సర్వభేదంబుల నవస్థలు మూఁడు దెఱంగులం బ్రవర్తిల్లుఁ దత్ప్రకారంబుల సంక్షేప రూపంబులం దెల్పెద వినుము. ౩౩౩

క. నిద్రాంతావిర్భూతా, నిద్రయు నై విషయ భోగ ♦ నిర్ణీతగతిన్
భద్రమున నదియుఁ గేవల, ముద్రిత జాగ్రత్త్వమహిమ♦మున వెలయు నృపా!

తే. అయ్యవస్థకు స్థూల దే ♦ హంబు నిలయ
మదియుఁ దత్త్వసమష్టియై ♦ యమరు నందు
నాత్మ విశ్వాత్మ నేత్రస్థుఁ ♦ డై యతండు
వ్యావహారిక వృత్తిచే ♦ వాసి మెఱయు. ౩౩౫

ఉ. కన్నది విన్నదిన్ మొదలు ♦ గాఁగ సమస్తమునందుఁ జిత్ప్రికా
శోన్నతి నొప్పుచుండియు న ♦ హో పురుషుం డిది గంటి వింటి నే
విన్నను వొప్ప నంచు మది ♦ వింతలచేత విభిన్న భావనా
పన్నత నొందు వాసనలఁ ♦ బాల్పడి మోహతమోనిమగ్నుఁడై. ౩౩౬

వ. ఇది కేవల జాగ్రదవస్థ యనంబడి దేహికి సకల క్రియాసాధనం బగుట బంధమోక్షకారణం బగుఁ గావున నవస్థాత్రయంబున నిదియె ముఖ్యావస్థ యింకఁ గేవలస్వప్నం బెట్టి దనిన, ౩౩౭

క. జాగ్ర దవసాన నిద్రా, ప్రాగ్రమ్యం బుభయభిన్న ♦ పద మను నదియే
సాగ్రముగ స్వప్న మని విబు, ధాగ్రణు లెన్నుదురు వాగ్వి♦హార మెలర్పన్.

ఉ. స్థూలము వాసి సూక్ష్మతను ♦ శోభితుఁడై పురుషుం డెలర్చున
క్కాలమునం బహిర్విషయ ♦ ఘర్షణ లేకయె యింద్రియాలి యా
లోలగతిన్ మనంబునకు ♦ లో రచియింపఁ దదీయ కల్పనా
జాలము దాన దేహి బలు ♦ చాయలఁ బొందు విపర్యయావృతిన్. ౩౩౯

వ. జాగ్రద్వాసనావశంబున విషయంబులు లేకయే విషయానుభవంబు మనంబునఁ గలిగినయట్లు దోఁచుటం జేసి భ్రమరూపంబైన స్వప్నంబు మిథ్య యయ్యె నాస్వప్నంబునందు జీవుండు సూక్ష్మాభిమానియుం బ్రాతిభాసికుండు కంఠస్థుండునై యుండు నది తామస రాజస సాత్వికంబు లన మూఁడు విధంబులు తత్ప్రకారంబు లెట్టి దనిన స్వప్న బాహుళ్యంబున నెఱుక లేక మఱలు నట్టి స్వప్నంబులు దామసంబులు గజాశ్వాద్యారోహణ రాజ్యలాభ చోరదండన కూపపాతనాది సుఖదుఃఖ నిమిత్తంబులు రాజసంబులు భవిష్యత్ఫలాఫల సూచకంబులును దేవతారాధనాదివిశేషంబులు నైనవి సాత్త్విక స్వప్నంబు లని విద్వాంసులచే నిందు నింకఁ గేవల సుషుప్తి లక్షణంబు వినుము. ౩౪౦

మ. మృగయాలోలనృపాలుఁ గొంచు హయ ము ♦ న్మీలత్వరం బోయి పం
కగతంబై కదలింప లేనటులు గాఁ ♦ గానుల్ల మాత్మాశ్రయం
బగుచున్ సర్వము మ్రింగి కారణతమో ♦ వ్యక్తంబునం బొందఁగా
నగు నిర్వృత్తిపదంబు దాని కది ని ♦ ద్రాఖ్యం బ్రవర్తిల్లెడున్. ౩౪౧

తే. స్థూల సూక్ష్మంబులను బాయఁ ♦ ద్రోసి యాత్మ
కారణావ్యక్త స దన త్ప్రి ♦ కారుఁ డగుట
నతఁడు సంవిత్స్వ రూపుఁడై ♦ యమరు నెఱుక
మఱచు నానిద్ర ధీవృత్తి ♦ మట్టు వడుట. ౩౪౨

వ. ఇట్లు తమోమయుండై తన్నును విశ్వంబును నెఱుంగక యూరకుండుటం జేసి యిది కేవలసుషుప్తి యనఁ జను నప్పు డతని హృదయ ప్రదేశంబు మిథ్యాకల్పితం బగుట నజ్ఞానసుఖసంపాదకం బగుటను స్వప్నసుషుప్తులు నిరర్థకంబు లింక సహజావస్థలం జెప్పెద. ౩౪౩

ఉ. సాగరజాతభంగముల ♦ చాడ్పునఁ గేవలనామ జాగ్రద
భ్యాగతి భిన్నవస్తు విష ♦ యానుభవంబు లనేకభావచే
ష్టాగమున ప్రయోజకము ♦ లై సకలేంద్రియ సంచితార్థ ధీ
భాగము లైకదా సహజ ♦ భావిత జాగ్రదవస్థలై చనున్. ౩౪౪

క. ఒకయింద్రియమున జీవుం, డొక టెఱుఁగుచు నెఱుఁగఁ డితర ♦ మొకటె యెుడలన్
వికలుఁడు గాకయుఁ గరణ, ప్రకటిత కించిజ్జ్ఞుఁ డగుచు ♦ బహు భావములన్.

వ. ఇట్లు జీవునికిఁ బృథగ్విషయానుభవంబులు సహజ జాగ్రదవస్థ లనం దగి సుఖదుఃఖ సంపాదకంబు లగు నింక స్వప్నలక్షణంబు వినుము. ౩౪౬

ఉ. ప్రాగనుభూత వస్తువులఁ ♦ బాటిలు వస్తువులన్ మనంబులో
నీ గతి నీ పురంబు నిపు ♦ డిట్టి దటంచును బూర్వసంస్కృతుల్
చాగెడు నెప్పుడున్ సహజ ♦ సంజ్ఞలచే నగు స్వప్నమున్ దదు
ద్యోగ విభిన్న భావనల ♦ నొందును దేహి సుఖాసుఖంబులన్. ౩౪౭

క. అంబర విరచిత చిత్రా, డంబర మన మనసు తా దృ ♦ ఢంబగు నాత్మన్
శంబరునివిద్యబలె నే, ర్పుం బరిణతియు మెఱయంగ ♦ బూమెలు చేయున్

వ. అల కేవలజాగ్రదవస్థయందె సహజంబులై యింద్రియాంతః కరణ జాతంబులైన యనుభవసంసరణంబులు కల్పితభావ వికారంబులై మోహ పరవశుండైన జీవుని నిరంతరంబును ద్రిప్పులఁ బెట్టుచుండు నింక సహజ సుషుప్తి స్వరూపంబుఁ దెల్పెద. ౩౪౯

క. పరయవసగ్రహణంబునఁ, బరిలబ్ధ ప్రాక్తృణంబుఁ ♦ బాయు జలూకన్
సరి బోల్ప మనసు దొఱఁగుం, బరిచిత మన్యేంద్రియాను ♦ భవచరితంబై.

తే. అందుఁ బూర్వానుభవజాత ♦ మైన యట్టి
గాఢ సంసార ముద్బోధ ♦ కంబు గాక
యుండ నెప్పటి విస్మృతి ♦ యొప్పు సహజ
నిద్ర యనుపేర సుగుణాస ♦ ముద్ర వింటె. ౩౫౧

వ. ఇట్టి యెఱుక తలంపుమఱపులను పాశంబులం గట్టువడి జీవుండు నిరంతరసుఖదుఃఖానుభవుం డగుచుండు నీ కేవల సహజావస్థలు స్థూల

సూక్ష్మావస్థ లనం జను పరావస్థలు [1]కారణమునందుఁ జెప్పంబడు నివియునుం దోఁచిన యట్లుం జెప్పెదఁ బ్రకృతిమయంబైన మోహాంధకారంబునఁ దన్నెఱుంగని యజ్ఞానం బను మహాసుప్తియందుఁ గలలం బోలెడి గృహధన పశుకాంతా పుత్త్రి రాజ్యాదులైన యిహభోగంబులను బుణ్యానుభవ క్షీణంబులైన స్వర్గాది సుఖంబులను మహా స్వప్నంబునఁ బుట్టు........లుచున్న జీవునికిఁ గారణగురుం డను బోధకుండు గలిగెనేని యతండు స్వస్వరూపాపరోక్షబోధంబు వలన మేల్కొలిపినఁ దన్నెఱుంగుటయును మహా జాగ్రత్త్వ మందు. ౩౫౨

ఉ. కానఁగఁ నైన మాయికము ♦ కల్ల గదా యని చూపు నిల్పి యా
నేను నిజంబ[2]దే యెఱుక ♦ నిశ్చలబుద్ధిఁ బరిగ్రహించుటే
పూని యెఱుంగఁ జెప్పఁ దగుఁ ♦ బో పరజాగ్రదవస్థ యంచు నో
మానవనాథ ముక్తిగను ♦ మార్గ మిదే కద యెన్ని భంగులన్. ౩౫౩

క. ఈ యెఱుక బలిసి యలవడ, మాయావాసన యణంగి ♦ మనమున్ మనమా
నాయెడ విశ్వము స్వప్న, ప్రాయంబై తోఁచు నది ప ♦ ర స్వప్న మగున్. ౩౫౪

క. భూత భవిష్య త్కార్యము, లాతతిఁ దలపోయ దెప్పు ♦ డమ్మానసము
ద్ద్యోత ప్రవృత్త విషయ, వ్రాతం బాభాసమాత్ర ♦ వర్తన నడపున్. ౩౫౫

క. అపుడింద్రియములు మనమున, నుపరతములు గాఁగ హృదయ ♦ ముద్గత మైనం
జపలత యుడిఁగిన బురుషుం, డపరిమితం బూర్ధ్వరేత ♦ మగు సుఖ మొందున్.

వ. ఇంకఁ బరసుషుప్తిలక్షణంబు చెప్పెద. ౩౫౭

సీ. పిండాండ మధ్య హృ ♦ త్పుండరీక పురాఖ్య, మండలంబు గురూక్త ♦ మార్గ మచట
నియత యోగాభ్యాస ♦ నిర్ణీతమైన యా, దహరాభ్రవీథి మ ♦ ధ్యమము నందు
నణువై దురవగాహ ♦ మై యమంద్ర ప్రాప్య, మై యొప్పు సూక్ష్మ గు ♦ హాంతరమునఁ
బటు చి దేకార్ణవ ♦ పర్యంత శోభిత, జ్యోతిమై నిత్య వి ♦ భూతియందు

తే. నుపరతేంద్రియ వాయు ధీ ♦ యుక్తుఁ డగుచు
సామరస్యంబుఁ బొందునే ♦ సజ్జనుండు

1. 'వారణ'. 2. 'నిజంబనేయు'.

GOVERNMENT ORIENTAL MSS LIBRARY
20 OCT 1943

పరవశుండౌచు నాతండు ♦ మఱచు సర్వ
మదియె పరనిద్ర యని చెప్పి ♦ రార్య జనులు. ౩౫౮

సీ. అది గదా గురుసుధా♦మృదు వచస్సురతరు, ప్రత్యగ్ర శాఖాగ్ర♦ఫలగుళుచ్ఛ
మది గదా విదిత వే♦దాంత సద్విధి(ఖని), ప్రబల యోగాంజన♦ప్రాప్యరత్న
మది గదా మదమనో♦గద హరత్పటుతర, స్వానుభావైకభై♦షజ్యసార
మది గదా స దస ద♦భ్యుదిత ప్రభావ ని, త్యానంద రస సుధాం♦భోనిధాన
తే. మదిగద సుధీజన స్పృహా ♦ స్పద సదాత్మ
యోగసాధన మథన స ♦ ముత్థితాప
రోక్ష మత్యుద్రబోధంబు ♦ మోక్షనిలయ
మది గదా సంయమిప్రాప్య ♦ మైన నెలవు. ౩౫౯

వ. అదియె యయ్యవస్థాత్రితయంబు మీఱిన నిర్విషయానుభవానందం బగుటం దుర్యావస్థ యనం దగి సద్గురు సంసేవనాలబ్ధంబైన విజ్ఞానం బనం జను నిట్టి యవస్థాత్రయ లక్షణలక్షితమైన మాయ యను పాశంబునం గట్టువడి జీవుండు బద్ధుండగు నాత్రివిధావస్థానిర్ముక్తంబైన తురీయంబువలన నతండె ముక్తుం డగుం గావున స్థూల సూక్ష్మంబులైన కార్యావస్థలం బరిత్యజించి కారణ గురుకటాక్షలభ్యంబులగు నిక్కారణావస్థలలోన నుత్తమంబైన పరమసుషుప్తి యను తుర్యావస్థం జెందినవాఁడు మోక్షపద ప్రాప్తుం డగు నని చెప్పిన విని యజాతశత్రుండు గంగాపుత్త్రున కిట్లనియె. ౩౬౦

మత్త. ఓ[1] దయామృత సాగరా నినుఁ ♦ బోలు తత్త్వరహస్యసం
వేది నెన్నఁడుఁ జూడ మిట్టి వి ♦ వేక చిత్రిత వాక్సుధా
మోద మాదటఁ గ్రోలి సోలి య ♦ మోఘ సౌఖ్యముఁ బొందితిన్
నాదు జన్మ మమేయ పుణ్య స ♦ నాథ మయ్యె మహాత్మకా! ౩౬౧

ఉ. సత్త్వరజస్తమోగుణ వ ♦ శంగతుఁడై చనుజీవుఁ డిట్టి ని
స్తత్త్వము నిర్గుణంబు పర ♦ దైవమునం గల బ్రహ్మమందు నే
కత్వముఁ బొందు టెట్లు వినఁ ♦ గాఁ గడుఁ జోద్యము నాకు నీవివే
కత్వర మీఱఁ దెల్పఁగదె ♦ గాథ గుణత్రయచర్య మున్నుగన్. ౩౬౨

1. 'వో' అను భావముతో 'పో' అనుదానిని యతిగా ప్రయోగించియుండును.

వ. అనిన నారాజనిశాకరునకు నా సుగుణరత్నాకరుం డిట్లనియె. ౩౬౩

క. వినవయ్య నీవు వినఁదగు, ననుపమసత్త్వాదిగుణ వి ♦ హారము వానిన్
మునివర తెలియక యుండినఁ, బనుపడు నే విద్య యెట్టి ♦ భవ్యాత్మునకున్. ౩౬౪

క. కావున నడిగితి విది మే, లావిధ మెఱిఁగింతు నాయ ♦ హంకారము దా
భావింప మూఁడుఁ దెఱఁగులఁ, దావలమై యగుణసగుణ ♦ తాస్థితి. మాన్చెన్. ౩౬౫

ఆ. వె. ధవళపీత నీల ♦ తరనిజప్రభలచే
నాత్మ నావహించి ♦ యా యహంబె
సాత్త్వికంబు రాజ ♦ సము తామసం బనఁ
దనరు ననిరి మునులు ♦ ధరణినాథ! ౩౬౬

ఉ. శ్వేతగుణప్రభావమును ♦ జెందిన యప్పుడు చిత్తశుద్ధి య
నీత శమత్వ మభ్యుదిత ♦ నిర్మల పుణ్యవిచారముల్ జన
ప్రీతికరంబు తాపసులఁ ♦ బెంపు వహించుట దేవతాగురు
వ్రాతములందు భక్తి యను ♦ వర్ణితవృత్తుల జీవుఁ డొప్పెడిన్. ౩౬౭

క. అవి సాత్త్వికగుణవిధములు, సువిచారుల కిహపరైక ♦ శోభనకరముల్
సవిశేష మోక్షలక్ష్మి, ధవతకు నీనడక గాదె ♦ తావల మధిపా! ౩౬౮

క. పీతరుచివలన విషయ, వ్రాతప్రీతియును లోక ♦ వర్తనులందున్
చాతుర్య ముబ్బు గర్వము, చేతోనైపుణ్య మొప్ప ♦ జీవుం డలరున్. ౩౬౯

చ. బలువిడి రచ్చలందుఁ బటు ♦ భాషల శాస్త్రము లుగ్గడించి మె
చ్చులు గొను నేర్పు డాంబికము ♦ చొప్పడఁ జేయు మఖక్రియాదు ల
న్యులఁగడుఁ జుల్కనాడుట య ♦ నూన సమర్థత నాత్మసంస్తుతుల్
దలకొని చేయుటల్ బహు వి ♦ ధంబుల రాజసవృత్తు లిన్నియున్. ౩౭౦

క. [1]నైల్యంబున జీవుఁడు వై, కల్యముఁ బొందుటను మిగులఁ ♦ గామాతురుఁడై
లౌల్యంబున[2] మానస చాం, చల్యముచేఁ జేయుఁ బాప ♦ జాతము నెపుడున్. ౩౭౧

ఉ. కోపము చింత యుబ్బు మఱి ♦ కుత్సిత చేష్టలు బుద్ధిమాంద్యమున్
జాపల మల్పకృత్యములు ♦ చాల విచారము లన్యమేలుచూ

1. 'కైవల్యం'. 2. లౌల్యగదా.

పోషమి లోభ మాశ కఠి ♦ నోక్తులు దుర్వ్రతమందుఁ బ్రీతి హిం
సాపరతల్[1] గదా తెలియఁ ♦ జాలెడిఁ దామసవృత్తు లై యిలన్. ౩౨౨

తే. ఆ యహంకార వర్ణత్ర ♦ యాప్తిఁ గాదె
నిష్కళుండయ్యు సకళత్వ ♦ నియతిఁ బూన
[2]నాత్మ కిట్టి చరిత్రంబు ♦ లావహిల్లెఁ
దెలివి లేకున్నఁ దొలఁగ నీ ♦ త్రివిధగతులు. ౩౨౩

గుణత్రయవిభాగము.

వ. ఈ సత్త్వరజస్తమోగుణంబు లుత్తమ మధ్యమాధమంబులు పూర్వకర్మవశంబున జీవుం డొక్కొక్క కాలంబున నొక్కొక్క గుణంబు నావేశించుచు నిట్లు త్రిగుణకలితులయిన జీవులలోన నొక్కొక్కనికిఁ బూర్వవాసనా విశేషంబున నొక్కొక్క గుణంబు ప్రధానం బగుం గావున సుకర్మ మధ్యకర్మ దుష్కర్మంబులవలన స్వార్గిక మార్త్యలౌకిక నారకీయఫలంబు లనుభవించుచుండుదు రందు.

క. మోక్షపదాపేక్షితరతి, దీక్షితుఁడై సాత్త్వికంబు ♦ దెరలక యుండన్
రక్షింపవలయు నిత్యం, బక్షీణ సుఖంబు దాన ♦ నగు ధర్మసుతా! ౩౨౪

సీ. శాంతియు దాంతి ని♦శ్చల భావము వహింప, సత్య శౌచము లతి♦శ్రద్ధ ధృతియు
నప్రమాద మదంభ ♦ మనహంకృతి విరాగ, మార్యసేవయు నింద్రి♦యాప హృతియు
గురుభక్తి సుజన స♦ద్గోష్ఠి సంతోషంబు, కామాది వికృతులఁ♦గడచుటయును
సర్వభూతములందు♦సమబుద్ధి మైత్రియుఁ, గారుణ్య మనిరుద్ధ♦కాంక్ష నెపుడు
తే. యోగసుధన నియమంబు ♦ లొక్కయెడలఁ
జెదర నీ కభ్యసించుట ♦ మొదలుగాఁగ
సత్యవర్తనములు నిన్ని ♦ సాత్త్వికంబె
యమృతపద మెక్క నిచ్చెన ♦ యదియె కాదె. ౩౨౫

క. ఈ సాత్త్విక ధర్మంబుల, నోసరిలఁ జనంగనీక ♦ యురుతర యోగం
బాసక్తి నలవరించిన, యా సభ్యుఁడు త్రిగుణవృత్తి♦నందక వెలుఁగున్. ౩౨౬

1. సాపరతం. 2. పూనుడాత్మ.

ఆ. వె. నియతి రాజ యోగ ♦ నిష్ఠ నెవ్వం డైన
సర్వ ధర్మవృత్తిఁ ♦ జలిపెనేని
నతఁడు త్రిగుణరహిత ♦ మా పరం బందును
సాత్త్వికంబె ముక్తి ♦ సాధనంబు. ౩౨౭

వ. మోక్షపదాపేక్షితుండగు సుజనుండు శ్రద్ధాపత్నీ సమేతంబుగా సద్గురుసేవా నియ[1]మదీక్షితుండై సర్వేంద్రియంబులను నశ్వవారులకు వశంగతంబై విషయభూముల వెంటఁ దఱుముంబడి పరువు లిడుచుండియు సద్విచారంబను సులక్షణంబుగల మనంబను నశ్వంబును గురుదీక్ష యను లలాటపట్టికం గట్టి విడిచి సద్బుద్ధియను దండనాథుని సుగుణసముదయ చతురంగంబులం గూర్చి వెంట ననిచిన నయ్యశ్వంబు విశృంఖలగతిం బుణ్యపథంబునం జనుచుండఁ గామాది శత్రుభూపతులు పట్టవచ్చిన నద్దండనాయకుండు నిజసేనాసహితంబగు భండనంబున వారలం దండించి విడిపించుటయు నయ్యశ్వంబు మరలి చనుదెంచినఁ బరిత్యక్తసర్వసంగంబగు హృదయంబను పుణ్యభూమిస్థంబైన యహంకార సువర్ణశాలయందుఁ బ్రణవయూపంబునఁ బ్రాణాపానంబులం బెనఁచిన రజ్జువుచే నప్పశువుం దిగిచి బంధించిన సత్త్వరజస్తమోగుణంబులను నాహవనీయ గార్హపత్యదక్షిణంబు లనియెడు వేదికాత్రయంబునందు నాత్మాగ్ని ప్రజ్వరిల్లుచుండ సువిచారుం డుపద్రష్టయు సద్భావుండు హోత వైరాగ్యం డధ్వర్యుండు నిశ్చయుండు బ్రహ్మయుంగా సుజ్ఞానంబను సాధనంబున నప్పశువును విశసించి సాత్త్వికంబను నాహవనీయ వేదియందుఁ బ్రజ్వలితంబైన యాత్మాగ్నికిం బూర్ణాహుతి యొసంగి నిత్యానందరసామృతం బను సోమపానంబు చేసి సంపూర్ణభావవార్థియం దవభృథస్నాతుండై నిష్కళసత్య నిరంజనపథంబను బ్రహ్మరథం బెక్కి యప్రతిహతగతి నయ్యాజకుండు విహరించుం గావున నిట్లంతరి తాశ్వమేధఫలంబైన మోక్షంబు సాత్త్వికంబున సిద్ధించుటం జేసి సత్యవర్తనలయం దప్రమాదుండై రజస్తమోవృత్తులం జొరనీక నియమంబున గురుసేవావ్రతంబు నలుపుచు నిత్యంబు యోగంబు సాధింపవలయు. ౩౨౮

చ. ప్రవిమల సాత్త్విక స్థిరతఁ ♦ బాచి రజోగతిఁ దామసంబు న
య్యవికల శుద్ధమానసము ♦ నక్షరతత్త్వమునందుఁ గూర్పఁ దు

1. నియమాత్తు......డై.

ర్య వశత నాగుణం బడఁగు ♦ నచ్చట నే కదళీవినాశ కో
ద్భవఫలసామ్యమై త్రిగుణ ♦ భావ విహీనత ముక్తి యయ్యెడున్. ౩౭౦

చ. అన విని ధర్మసూనుఁ డతి ♦ హర్ష మహాద్భుత వార్ధిమగ్నుఁడై
వినయముదోఁప నిట్లనియె ♦ వెండియు నెమ్మదిఁ గోర్కులూరఁగాఁ
దనదు వివేకమున్ సుగుణ ♦ దార్ఢ్యము శాంతనవుండు మెచ్చఁగా
ననుపమ వాక్చమత్కృతికి ♦ నచ్చటి తాపసు లెల్ల మే లనన్. ౩౭౧

క. అవ్యక్త మనఁగ నెయ్యది, యవ్యక్తం బన నెఱుంగ ♦ నగు నే బుద్ధిన్
సువ్యక్తంబుగ నంతయు, భవ్యగుణా నాకుఁ దేటపడఁ ♦ బలుకు మనన్. ౩౭౨

వ. విని యతిహృష్టాంతరంగుం డగుచు నతం డిట్లనియె: ౩౭౩

క. విను చెప్పెద నవ్యక్తం, బన మాయ యసత్తుఁ బ్రకృతి ♦ యనఁగాఁ జనుఁబో
ఘనమగు నావరణంబై, తనరిన మఱపనెడి భ్రాంతి ♦ త న్నెఱుఁగనిదై. ౩౭౪

తే. అయ్యవిద్యా తమోమయ ♦ మైన మాయ
వలన నీశుండు పురుష భా ♦ వంబు నొందె
నదియె నే నను భ్రాంతిచే ♦ నవనినాథ
కల్పితం బిది సకలవి ♦ కల్పభూమి. ౩౭౫

క. ఆవరణశక్తి యనఁగాఁ, దా వెలయున్ మఱపు గాఢ ♦ తమమై దానన్
భావన కల్పిత పురుషుఁడు, జీవుండనఁ దనరు ననిరి ♦ సిద్ధమునీంద్రుల్. ౩౭౬

సీ. తరళ వికారమై ♦ తన్యజాలము లెల్లఁ, గలుగు సంతతము న ♦ క్కడనె కాదె
జీవనిబంధన ♦ ప్రావీణ్య ఘనమోహ, తమ ముప్పతిల్లు నా ♦ స్థలినె కాదె
మానస చాంచల్య ♦ మదవికారము లెల్లఁ, బలిమిఁ గన్పట్టు న ♦ ప్పటలిఁ గాదె
విషయస్ఫురీచికా ♦ విభ్రమభ్రమదేహి, కళవళం బందు న ♦ క్కలనఁ గాదె

తే. విశ్వమంతయు ముకురసం ♦ విశదనగర
సమముగాఁ దోఁచు నా మండ ♦ లమునఁ గాదె
జగదుపాదాన మజ మ ♦ సత్యప్రకార
మఖిల మేకంబునౌ మాయ ♦ యదియె కాదె. ౩౭౭

వ. అది లోహిత శుక్లకృష్ణవర్ణంబులచేత నాత్మ నావహించి సత్త్వరజస్త
మోగుణాత్మకంబైన యహ మనియెడి వాచకంబునకు వాచ్యమై కల్పితంబగు

భౌతిక శరీరాభిమానంబున జీవునికి జాగ్రత్స్వప్న సుషుప్త్యవస్థలవలన నిరంతర
సుఖదుఃఖానుభవంబు గలిగించుచుండు. ౩౭౮

క. మృగతృష్ణా సదృశంబుం, గగన సుమప్రాయ మభ్ర ♦ గతవిభ్రమసా
మ్యగ మగణిత రజ్జువునం, దగుసర్ప భ్రమవిధంబు ♦ దా మాయ యగున్. ౩౭౯

సీ. మహదాది భూతముల్ ♦ మహిత తన్మాత్రంబు, లింద్రియ సముదయం ♦ బెన్న
మాయ
ప్రాణాది వాయువుల్ ♦ భవ్యమనోబుద్ధ్య, హంకార చిత్తంబు ♦ లవియు మాయ
దేహత్రయంబును ♦ దెలియగుణత్రయం, బలయవస్థాత్రయం ♦ బరయ మాయ
కర్మత్రయమ్ము న ♦ గ్గలమైన వాసనా, త్రయ మెన్నఁగా మల ♦ త్రయము మాయ

ఆ. వె. పంచకోశములును ♦ బంచ చక్రంబులు
పంచ దైవతములు ♦ పంచ శక్తు
లరయ మాయ యన్న ♦ యననేల దృశ్యంబు
మాయమాయ నెఱుఁగు ♦ మహిమ మాయ. ౩౮౦

క. సకల ప్రపంచజాలము, వికటం బగు మాయవలన ♦ వెలసిన దనఁగా
నొకటైన మాయగా నిది, ప్రకటగుణా, తెలివి పొందు ♦ భాషింపంగన్. ౩౮౧

క. ఆవరణ శక్తియది దా, నావల విక్షేపశక్తి ♦ యనఁ గల్గి మనో
భావిత చింతాసముదయ, మై వెలయు నగణ్యాకార ♦ ణాకృతి యనఘా! ౩౮౨

వ. అయ్యావరణవిక్షేపశక్తిద్వయరూపిణియైన మాయాశక్తి జీవుని
విభ్రాంతి నొందించి నిరంతర మోహవికార చైతన్య జాలంబులవలనఁ జిక్కు
వఱచి సకల లోకంబులం ద్రిప్పుచుఁ బడరాని పాట్లం బడఁద్రోయుచుఁ జొర
రాని చోట్లం జొరంజేయుచు ననేక ద్వారంబులఁ దూఱింపుచుఁ బరాధీనుం
జేసి యనేక విజృంభణంబున నతని నాచ్ఛాదించి సకలంబును దనమహిమం
బకా విహరించుఁ గావున. ౩౮౩

శా. ఆ మాయాతమ మేఁగు నొక్కత్రుటియం ♦ దంతర్హితంబై వడిన్
ప్రేమోద్యద్గురునాథచంద్ర కరుణా ♦ భివ్యక్త సత్యాత్మ బో
ధామేయద్యుతిభాస్కరోదయముచే న ♦ త్యద్భుతం బెన్నఁగా
ధీమంతుల్ గను త్రోవ నాత్మ నెఱుఁగం ♦ దేటయ్యెడిన్ సర్వమున్. ౩౮౪

వ. అని చెప్పిన విని ధర్మజుం డతని కిట్లనియె. ౩౯౫

క. ఓ సుగుణస్తుత్యభవ, ద్భాసురవాక్ప్రతిభ బోధ ♦ పనుపడియెడునా
యీ సంశయంబు వాసిన, నే సొబగున నాత్మయనఁగ ♦ నెద్ది దయాబ్ధీ! ౩౯౬

ఆ. వె. నావు డిట్టులనియె ♦ దేవవ్రతుం డతి
ప్రముదితాత్ముఁ డగుచు ♦ భావమలర
విను కుమార యాత్మ ♦ విధము నేఁ దెలిసిన
ట్లేర్పరింతు బుద్ధి ♦ నేర్పు కొలఁది. ౩౯౭

ఆత్మస్వరూపనిర్ణయము.

క. విను దేహేంద్రియములు మన, ము నుధీ చిత్తంబు లహము ♦ మునుకొని ప్రాణం
బను నీ సప్తోపాధుల, నెనసి యహం ప్రత్యయాది ♦ నిలయం బగుచున్. ౩౯౮

క. వటబీజము దానవ్వట, విటపంబు నొనర్చి తుదల ♦ వెలసిన యట్లే
మటుమాయపుఁ గల్పితమున, కటనిట నేమెఱుక యమరు ♦ నది యాత్మ
యగున్. ౩౯౯

సీ. దేహంబు నేఁ గాను ♦ వృథమిది యింద్రియ, గణము గాను మనంబుఁ గాను బుద్ధి
గాను జిత్తము నేను ♦ గా నహంకరణంబుఁ, గాను నేఁ బ్రాణంబు ♦ గాను ఇన్ని
నాచేత నెప్పుడు ♦ నావిగా నెఱుఁగనొఁ, గాన నేవేఱని ♦ కన్న తెలివి
తొలఁగింప నిన్నియుఁ ♦ దొలఁగిన పిన్మట, నిలుచు నెయ్యది యది ♦ నే ననంగ

తే. నదియె చిచ్ఛక్తి సర్వంబు ♦ నంద కలుగు
వెలుఁగు నడఁగు నవస్థాత్రి ♦ విధ విధాన
దక్ష మదిగాదె యాత్మనాఁ ♦ దనరు నధిప
తెలియఁ దగుదాని సద్గురు ♦ దేవువలన. ౪౦౦

ఉ. నే ననునాకు నేనన న ♦ నిత్య శరీరము దోఁచు భ్రాంతిచే
నేనను నేన నేననిన ♦ నిర్మల నిత్యత గల్గుఁ గావునన్
నేనను దాని కాదియగు ♦ నేఁ గద యాత్మన దానిఁ గన్గొనం
బూని యొనర్చు యోగమునఁ ♦ బొందఁగవచ్చు సమాధి సౌఖ్యముల్. ౪౦౧

క. అది యాది బీజ మమృతం, బది సర్వము నక్షరంబు ♦ నాద్యము నిత్యం
బది మోక్షానందకరం, బదియెకదా నిగమగణ స ♦ మాఖ్యాత మిలన్. ౪౦౨

దండకము.

శ్రీమన్మహారాజ యోగప్రసిద్ధుల్ ప్రసన్నైక చిత్తావధాన ప్రవీణత్వ
సంప్రాప్త యోగాధిరూఢుల్ నిరూఢుల్ చిదానంద సౌఖ్యోన్నతిన్ మన్న
విన్నాణు లెన్నంగఁ జోద్యంబుగా మున్ను మోక్షేచ్ఛలం దుచ్ఛ సంసార
బంధ ప్రవిచ్ఛేదముం జేసి సర్వంబునుం ద్రోచి యాసించి సేవానురక్తిన్
విరక్తిన్ దముం జేరి సద్వృత్తులౌ ఛాత్రు లాత్మాంగ భావాదిసేవల్ బహు
శ్రద్ధలన్ శుద్ధసంబద్ధులై సేయ నాయయ్య లయ్యర్భకశ్రేణి నెంతే కటాక్షే
క్షణాక్షీణ పూర్ణాను కంపామృతశ్రీ రహింపంగ నీక్షించి వీక్షింపఁ దా రెంచి
రౌలే యిహాముత్ర భోగస్పృహాదూరులు న్నిత్యము న్నిత్యమం దున్న నిత్యంబు
నందున్ విచారించు ధీమంతులు న్నేలు శాంత్యాది షాడ్గుణ్యు లెన్నన్
ముముక్షుల్ గదా వీరలే యంచు నీ రీతి సర్వాధికారంబులన్ మెచ్చి యెంతేఁ
గృపన్ మెచ్చి యంతేనివాసౌఘముల్ వేగమే చేరఁగాఁ బిల్చి యయ్యంతిక
క్షోణి బద్ధాసనాసీనులం జేసి యమ్మాను లాశిష్యమస్తంబులం జన్మ జన్మార్జితా
త్యంత దుర్వార ఘోరాఘ సంఘాత జీమూత జంఝాఖ్య వాతూలముల్
క్రూరదుర్వారసంసార దావాటవీదావ వహ్నిజ్వల జ్జ్వాలికోత్తాలముల్ మోక్ష
కన్యాప్రదానైక సుశీలముల్ పుణ్యమూలంబు లౌనట్టి యాత్మీయ హస్తాబ్జ
జాలంబులన్ మోపి యా "నేతి" వాక్యప్రకారంబునం దేహబుద్ధీంద్రియా
దుల్ వెస న్నేను గా నన్నమాత్రా ననే దొల్గఁగాఁ ద్రోయఁగా నందు శేషించి
యున్నట్టి యా తెల్విమాత్రంబు నీవంచు నా తత్త్వమస్యాది వాక్యార్థమూలం
బుగాఁ జూపు లక్ష్యంబు నీక్షించి వారల్ పరిత్యక్త సందేహులై దేహమోహా
పరిగ్రాహులై సాహసం బొప్పఁగాఁ దమ్ము విశ్వంబులో విశ్వమాత్మాలయం
బంచుఁ బొందన్ విలోకించుచున్ సొంపునం దింపునం బెంపుగన్నట్టి యానంద
వారాశి కల్లోల మాలాసుధా శీకరాకారతం గన్నులం జాఱు హర్షాంబు
పూరంబులం జారు భక్తాఘవిధ్వంసనా పాదముల్ జన్మవిచ్ఛేదముల్ సేవకానీక
దుఃఖాపనోదంబులన్ జాతిసమ్మోదముల్ నైన యా శ్రీగురుశ్రేణి సత్పాద
ముల్ సక్తముల్గాఁగ సద్భక్తి సాష్టాంగ దండప్రణామంబులుం జేసి యత్యంత

తాత్పర్యధుర్యంబు లుద్యత్సుధా స్వాదుమాధుర్యముల్ హార్యముల్ గా వచశ్చర్యలన్ వారి నత్యంతముల్ స్తోత్రముం జేసి నిశ్చింతులై శాంతులై సంతతైకాంతులై యంతరంగంబునం దాత్మయోగానుభూతిన్ సుఖస్వాంతులై కాదె వర్తింతు రట్లాట నే నన్న నే తాను దేహత్రయవ్యాప్తిచేతం ద్రిధా వస్థలం బొందు నెందుం దదాధిక్య వస్త్వంతరం బెన్నఁగా లేదు శోధింపఁగా ద్రష్టయుం దానె దృగ్దృశ్యముల్ తానె పోకర్తయుం భోక్తయుం జ్ఞాతజ్ఞానంబు జ్ఞేయంబునుం దానె భూతాదియున్ భూతరూపంబు భూతేశుఁడున్ భూతి కాఖ్యుండు తద్భూత సాక్షిత్వమాత్రుండు నాతండె యెట్లాట నయ్యాత్మ మూర్తిం ద్రిలింగున్ త్రిలింగాతి తేజోమయున్ భక్తిఁ గీర్తింతు నో దేవదేవా, పరంధామ విశ్వంబు విశ్వస్థు లవ్విశ్వకర్తల్ మఱిన్ విశ్వబీజంబు నీవేకదా సర్వదేహాంతరోద్యత్ప్రభారూపమై యోగు లయ్యోగమార్గంబునం జూడఁ గన్పట్టు తేజంబు నీవే మఱిన్ నీవె నే నన్నదిన్ నీవ త్రైగుణ్యభావంబులన్ బ్రహ్మ విష్ణుండు రుద్రుండు నై సర్గసంస్థాన నాశాదులం జేయు దీవంచు నెంచున్ శ్రుతుల్ నిన్నుఁ గీర్తింపఁగా లేరు బ్రహ్మాదు లేనెంత నీ సత్యచారిత్రముల్ వర్ణనల్ సేయ మా యయ్య నా నేరముల్ చూడకే నన్ను మన్నించి నీ దాసులం దొక్కనింగాఁగ వీక్షించి నీ సేవకుం బాత్రునింగాఁ గటాక్షించి రక్షింపవే దేవతాచక్రవర్తీ జగద్గీతకీర్తీ సదానందమూర్తీ నమస్తే నమస్తే నమః ౮౦౩

చ. సకల మునీంద్ర యోగవిధి ♦ సాధితమై నిగమాంత వేద్యమై
యకలుష భావగోచరము ♦ నై యుభయాత్మకమై సమస్తమై
ప్రకటమనోజ్ఞ చిద్గగన ♦ భాసురభానునిభప్రభావమై
సుకర పరాత్మ తత్త్వమునఁ ♦ జొప్పడు నే నను తెల్వి సత్యమై. ౮౦౪

వ. అది వ్యక్తావ్యక్త రూపంబును భిన్నంబు నభిన్నంబును భిన్నాభిన్నంబును, భావంబు నభావంబును, భావాభావ వర్జితంబును సగుణంబును నిర్గుణంబును ద్వైతంబును నద్వైతంబును ద్వైతాద్వైతంబును, జ్ఞానజ్ఞేయ స్వరూపంబును, అకారాది త్రివర్ణకలితంబును వర్ణరహితంబును, నతీంద్రియంబు నమనోగోచరంబును (స)దేహంబు నదేహంబును జాగ్రత్స్వప్న సుషుప్తికారణంబును మహాకరణంబును గారణకార్య నిర్ముక్తంబును సకల ప్రాణులకు గూఢంబై

యాత్మాంతరాత్మ లనియెడువాచకంబులవలన సూచితంబునైన కేవలానుభవ పరబ్రహ్మంబదియె కావున నిట్టి పరమాత్మ నే నని తన్నుఁ దానెఱింగి తద్ధ్యాన సమాధివలనం బృథివి గంధంబున నగ్గంధతన్మాత్రంబు నుదకంబున నుదకంబు రసంబున నారసతన్మాత్రంబు నగ్నిని నయ్యగ్ని రూపంబున నారూపతన్మాత్రంబుఁ బవనుని నవ్వాయువు స్పర్శంబున నా స్పర్శతన్మాత్రంబు నభంబున నయ్యాకాశంబు (శబ్దంబుననా) శబ్దతన్మాత్రంబున నదియు నయ్యహంకారంబున నయ్యహంకారంబు త్రిగుణమేళనంబుగా మహదావరణంబున నమ్మహత్తత్త్వంబు వ్యక్తంబున (వ్యక్తం బవ్యక్తంబున) నవ్యక్తంబు శివాభిధానుండైన దన్నును సదానంద పరబ్రహ్మతత్త్వంబునం దైక్యంబు చేసినయతండు సర్వనిర్ముక్తుం డిదియె మోక్షం బని మహామునియైన సనత్కుమారుండు హారునకెఱింగించె నిది సాంఖ్యప్రకారంబు సర్వధర్మంబులకంటె నత్యుత్తమంబు ధర్మజా బహుప్రయత్నంబున దీని నీ చిత్తంబున నలవఱుపు మని చెప్పిన విని యజాతశత్రుం డత్యంతప్రహర్షపూరిత లోచనుండును బులకితతనుండును నగుచు నంజలిపుటంబు నిటలతటంబునం ఘటియించి వినయ సమ్మోదంబులు మనంబునం బెనంగొన నిట్లనియె. ౮౦౫

సీ. నిగమార్థసారముల్ ♦ నిర్ణీత బోధ వి, స్తారముల్ దురిత సం♦హారములును
జన్మవిచ్ఛేదముల్♦సౌఖ్య సంపాదక, మానసా మోదముల్♦జ్ఞానదములు
యమి జనానందముల్♦హతకర్మ బంధముల్, కమనీయ గుణబృంద♦కందములును
శ్రుతిసుధాప్రాయముల్♦సుజన వాగ్గేయముల్, దళితమాయక మోక్ష♦దాయక [ములు
తే. నగుచు లోకహితంబులై ♦ యమరునీదు
వచనములు విని తామసా ♦ వరణ మెడలె
నీ కృపాదృష్టి సువివేక ♦ నిశ్చయంబు
నా మనంబునఁ గుదురైన ♦ నయము దోఁచె. ౮౦౬

శా. ఏ జన్మంబునఁ జేయు పుణ్యముననో ♦ యీ దేహముం బొంది యం
భోజోద్భూత సురేంద్రు లాదిగ మదిన్ ♦ బూనంగఁ లేనట్టి వి
భ్రాజద్దివ్యను నీ పదాబ్జయుగళీ ♦ పాంసుచ్ఛటాచ్ఛాదినై
నా జన్మంబు కృతార్థతం బొరయఁ గా ♦ నం గంటి నీ సత్కృపన్. ౮౦౭

వ. అని యనేకప్రకారంబుల శాంతనవుం గొనియాడి ధర్మపుత్త్రుం డెండియు నతని కిట్లనియె. మహానుభావా, సాంఖ్యంబు శాస్త్రంబు దీనం

దెలివి నొందుటయె కాని యుపాసనాక్రమం బెఱుకపడదయ్యె నీ యాత్మ నిజం బెఱింగి యుపాసించుట యెట్టు లదియునుంగాక మొదల మీరు సాంఖ్య యోగంబులు రెం డని విభజించి కదా సాంఖ్యం బుపదేశించితి రింక యోగ ప్రకారంబును దెలియ వినిపింపవే యని యడిగిన. ౪౦౮

లయగ్రాహి. సేవకజనాఘవన ♦ పావక కృపావనధి
దేవమునిసమ్యగను ♦ సేవితపదాబ్జా
కేవలచిదాకృతి సు ♦ భావసముపాస్య భువ
నావనకటాక్ష నత ♦ జీవనమనోజ్ఞా
పావనచరిత్ర హత ♦ దేవరిపు గోత్ర విధి
భావజ హ రార్చిత వి ♦ భా వహనదక్షా
ధీవహజనస్తుత క ♦ థా విశద సద్గుణగ
ణావహిత కీర్తిఘన ♦ భావభవమూర్తీ. ౪౦౯

క. నిగమగుణస్తుత సద్గుణ, జగదవనాచరణ, కరుణ ♦ సతోద్ధరణా
సుగతిశరణచరణాంబుజ, ఖగరాట్ చంచరణనుహిత ♦ కౌస్తుభభరణా. ౪౧౦

మాలిని. ప్రకట నిగమ సారా ♦ భక్తరక్షావిచారా
వికట దనుజభేదీ ♦ విశ్వనిర్మాణవేదీ
వికలుషమునిసాధ్యా ♦ వేదవేదాంతవేద్యా
సకలభువనభావా ♦ సత్సదానందదేవా! ౪౧౧

గద్య. ఇది శ్రీమ దద్వయబ్రహ్మవిద్యారహస్యావబోధన నిపుణతాధురీణ సాక్షాన్మహేశ్వర శ్రీసదానందసద్గురురాయపట్టభద్ర కరుణాతరంగిణీ రంగత్తుంగాభంగ హేలాడోలాందోళిత హంసడింభాయమానేశ్వరాన్వయ సంభూతేశ్వరభట్టతనూజ ఫణిభట్టప్రణీతంబైన పరతత్త్వరసాయనంబను మహాకావ్యంబునం దాత్మలక్షణంబును జీవేశ్వర భేదప్రకారంబును విరాడ్వర్ణనయును భ్రమనిరూపణంబును దేహదేహి విభేదనకథనంబును విద్యావిద్యానిరూపణంబును, గురూపదేశక్రమంబును సాధనలక్షణంబు గురువర్ణనము నవస్థాత్రయ కథనంబు గుణత్రయవిభాగంబు నవ్యక్తకథనంబు నాత్మస్వరూప నిర్ణయంబు నను వార్తలం గలిగి(న) యాత్మవివేకంబు తృతీయాశ్వాసము. ౪౧౨

పరతత్త్వరసాయనము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీమదఖండచిదాత్మక, ధామత్రయనిలయ నిగమ ♦ తాత్పర్య ముని
స్తోమారాధితపద సుగుణామితసంచార శ్రీస ♦ దానందవరా! ౪౧౩

వ. దేవా, గంగాపుత్త్రుం డతని కిట్లనియె నట్లు సనత్కుమారుండు సాంఖ్యప్రకారంబు సవిస్తరంబుగా శంభునకు వినిపించి మఱియు నిట్లనియె. నయ్యా, యోగతంత్రంబును భవత్కరుణావిశేషంబునఁ దోఁచిన యట్లు విన్నవించెద నవధరింపవే యన. ౪౧౪

సీ. యోగంబ కాదె స ♦ ద్యోముక్తిహేతువ, య్యోగంబు కాదె యం ♦ హోవిఘాతి
యోగంబ కాదె ప్ర ♦ జ్ఞోదయప్రతిపాది, యోగంబ కాదె వి ♦ రాగ[1]దంబు
యోగంబ కాదె య ♦ భ్యుదితాత్మబోధమ్ము, యోగంబ కాదె స ♦ ర్వోన్నతంబు
యోగంబ కాదె కా ♦ మోచ్ఛేద దక్షంబు, యోగంబ కాదె సౌ ♦ ఖ్యోత్కటంబు

తే. యోగమే కాదె సర్వార్థ ♦ యుక్తిదాయి
చిత్త చాంచల్య దుర్గుణ ♦ చ్ఛేద మగుచు
స్వాను భావైక సామ్రాజ్య ♦ సౌఖ్య మొసఁగు
యోగమునఁ గాదె మును లాత్మ ♦ భోగులగుట. ౪౧౫

సీ. ఘనతర మాయాంధ ♦ కార విచ్ఛేదంబు, స్వాత్మాపరోక్ష బో ♦ ధాస్పదంబు
కరణనిగ్రహ మ[2]హా ♦ కరణంబు దుస్సాధ, మష్టాంగ సావధా ♦ నాగతంబు
ప్రాణసంరోధనా ♦ పాదనప్రతిభంబు, ప్రబల త్రివిధబంధ ♦ బంధురంబు
భీమకామాద్యరి ♦ స్తోమఘాతసమర్థ, మంతరంగైకాంత ♦ హర్షదంబు

తే. శమ దమాదిక గుణరత్న ♦ జలధి సమ్య
గప్ర[3]భాతి ప్రభాతికి ♦ నాలవాల

1. రాగజంబు. 2. మహత్కరణంబు, 3. ప్రభూతి ప్రభూతికి,

మమృత పదమార్గ సోపాన ♦ మహహా యోగ
మఖిల నిగమార్థ సంప్రాప్తి ♦ కంజనంబు. ౪౧౬

ఉ. యోగముచేతఁ జిత్తజయ ♦ మున్నతశాంతియు భావశుద్ధి స
ర్వాగమసారబోధితప ♦ దార్థ వివేకసునిశ్చయంబునున్
ద్యాగము వృత్తిశూన్యత యు ♦ దంచితజీవపరైక్యబోధమున్
వేగమె కల్గుఁ బ్రాపకము ♦ వేల్పులకైనను యోగమేకదా! ౪౧౭

క. యోగరహిత మగుచిత్త, త్యాగము యోగంబులేని ♦ యాత్మసుఖైక
ప్రాగల్భ్యము[1] లేవగుటను, యోగమె కైవల్యసుఖమ♦హోన్నతి యొసఁగున్.

వ. అని చెప్పెననిన విని యజాతశత్రుండు సురనదీసూనున కిట్లనియె: నయ్యా, మున్ను సాంఖ్యయోగంబునన కైవల్యపదప్రాప్తి యగు నని యుపదేశించితి రిప్పుడు యోగంబు ముఖ్యసాధనం బని చెప్పెదరు భిన్నసామగ్రివలనం గార్యభేదంబు చెప్పవలయుంగాక యొక్కకార్యంబున కనేక కారణంబులుం జెప్పుట యుక్తం బగునే యనేకబీజంబులవలన నొక్క వృక్షంబు గలుగనేరదదియునుంగాక సాంఖ్యంబు సాధనంబైనయెడ యోగం బప్రయోజకంబగు యోగంబునెడ సాంఖ్యంబు వ్యర్థంబయ్యెడుం గావున నుభయవైయర్థ్యశంకాకలంకితుం డైతిఁగదే యనిన నగుచు నతని కతం డిట్లనియె. ౪౧౯

క. విను సాంఖ్య మనఁగ యోగం, బనఁగా విధిమాత్ర భేద♦మగు వస్తువునం
గనఁబడదు భేద మాజ్యం, బునకును నవనీతమునకుఁ♦బోలెం[2] ధాత్రిన్. ౪౨౦

క. ఆఁకొన్న నరుఁడు తఁడుల, పాకముచే నన్నమైన ♦ భక్షించికదా
చేకొను దృప్తిని భుక్తియుఁ, బాకము హేతువులు గావె♦పడయందుష్టిన్. ౪౨౧

ఆ. వె. అట్లు పోలె సాంఖ్య ♦ మందు నిశ్చితమైన
యాత్మ యోగసాధ్య ♦ మగుటవలన
స్వప్రకాశరూప ♦ సాంఖ్య సుజ్ఞానంబు
సాంగ మగును యోగ ♦ సంగతమున. ౪౨౨

చ. ఘనతర సాంఖ్య యోగములు ♦ గాఢ పరస్పర కాంక్షితంబులై
యనుపమ మోక్షసౌఖ్యదము ♦ లౌట శ్రుతుల్ ప్రకటించు నట్లనే

1. లేదగుటను. 2. బోలెడిధాత్రిన్.

మునివరులున్ వచింతు రిది ♦ ముఖ్యముగా మది నిశ్చయింపుమీ
యని కరుణార్ద్రచిత్తమున ♦ నాతనితోఁ దగ భీష్ముఁ డిట్లనెన్. ౪౨౩

వ. సనత్కుమారుం డనిన తెఱంగు సెప్పెద. ౪౨౪

చ. ప్రకటితమంత్రయోగమును ♦ భాసురమైనలయంబు కాయసి
ద్ధికిఁ దగునాహఠంబును సు ♦ధీజనసేవిత రాజయోగము
న్నకలుష కారణంబు లగు ♦ నాలుగు యోగము లుర్వి నొప్పు నం
దొకటికి నొక్క టెక్కుడగు ♦ నుత్తమ మన్నిట రాజయోగమే. ౪౨౫

వ. అందు. ౪౨౬

మంత్రయోగము.

శా. ఆ మంత్రంబు జపాజపాఖ్యలసమా ♦ ఖ్యాతంబు ద్వైవిధ్యమై
సామర్థ్యం బగు బీజ శక్తుల ఋషి ♦ చ్ఛందంబులం గీలకో
ద్దామంబై తగు జాప్య మిర్వఁ బ్రణవా ♦ ద్యం బార్య లేకాంతులై
నేమం బొప్ప జపింతు రెప్పు డది ని ♦ ర్ణీతంబు గాయత్రియై. ౪౨౭

వ. వేదమాత గాయత్రి యను శ్రుతివచనంబు గలదు కావునఁ బ్రణవార్థంబైనబ్రహ్మప్రతిపాదకం బగుటం జేసి ప్రణవమయం బైన గాయత్రిమంత్రంబు సర్వవేదంబులకును సకలమంత్రంబులకును జన్మస్థానంబు. ౪౨౮

క. భాసుర లంగన్యాస, వ్యాసంగము తోడ నెప్పు ♦ డతినియమకళా
భాసురవిధిఁ బ్రాణాయా, మాసాదిత గా జపింప♦నగు గాయత్రిన్. ౪౨౯

క. ఇంతకు నుత్కృష్టం బగుఁ, జింతింపఁగ నజపమంత్ర ♦ శేఖర మదివో
సంతత మకృతకమై తగి, యంతరమున హంస యనెడి♦యక్షరయుగమున్.

క. ఇడ యనఁ బింగళ యనఁగల, కుడియెడమల నాడులందుఁ గొనకొని నిరతం
బెడపక ప్రాణ మపానము, వడి శ్వాసోచ్ఛ్వాసగతుల♦వలనఁ జరించున్. ౪౩౧

క. అందు సవిసర్గసాంతముఁ, బొంది వెలి న్నిగుడుచుండుఁ ♦ బోపుహబిందా
క్రందితమై లోపలి కిటు, లందంబై హంస దేహు♦లందుఁ జలించున్. ౪౩౨

తే. ఒనర దినదిన మిరువది ♦ యొక్కవేయు
నాఱునూఱగు నెన్నిక ♦ నదియె యజప

మంత్రజపమునఁ గలిగి య ♦ పందలీల
జీవుఁ డొనరించు నిరత మ ♦ చ్ఛిద్రభంగి. ౪౩౩

వ. ఆధార స్వాధిష్ఠాన మణిపూరకానాహత విశుద్ధాజ్ఞా సహస్రారంబులను సప్తాధారంబులు గల వందు ౪౩౪

శా. ఆధారంబు చతుర్దళారుణ కళా ♦ వ్యాప్తంబు నోలిన్ వసాం
తాధిష్ఠానము నై గణేశ నిలయం ♦ బై యొప్పు నా మీఁదటన్
స్వాధిష్ఠానము లింగమందు దళముల్ ♦ షట్సంఖ్య.విద్యుత్ప్రభా
ప్రాధాన్యంబు బ లాంత్య వర్ణయుతమై ♦ బ్రహ్మాది దైవం బగున్. ౪౩౫

మ. మణిపూరాబ్జము రక్తవర్ణకము స ♦ మ్యఙ్నాభి దేశంబునై
గణియింపం దళపత్ర సంగత డ ఫా ♦ ఖ్యాతాక్షరాధిష్ఠిత
ప్రణుతం బచ్చటనుండు విష్ణుఁ డపలన్ ♦ భాసిల్లుహృత్పద్మ మీ
ఫణితిం ద్వాదశపత్రవర్ణకరసం ♦ భావ్యంబు హేమంబునై. ౪౩౬

క. అందు మహేశుఁడు దైవము, ముందట [1]విను తాలుమూల ♦ మునను విశుద్ధం
బందురు షోడశదళములఁ, బొందిన స్వరసమితివలనఁ ♦ బొలుపగు దానిన్. ౪౩౭

క. ఆ చక్రము జ్యోతిర్మయ, మై చెలఁగును జీవుఁ డుండు ♦ నచ్చట నవలం
గోచరమగు భ్రూమధ్యము, సూచిత మాజ్ఞాభిధాన ♦ శోభిత మగుచున్. ౪౩౮

క. అది ద్విదళము ముక్తాభము, మది జూడఁగ హంక్ష మనెడి ♦ మాత్రలఁ రెంటన్
విదితం బాత్మస్థితికిం, బద మవల సహస్రపత్ర ♦ పద్మం బమరున్. ౪౩౯

తే. అచట సద్గురుమూర్తి దా ♦ నధివసించు
నదియె పరమంబు నిర్వాణ ♦ పద మటంచు
నార్యజనములు చెప్పుదు ♦ రట్టి పద్మ
సప్తకమ్మున దేవతా ♦ సప్తకంబు. ౪౪౦

వ. సర్వ దేహంబులయందుఁ గల దం దుత్తమంబులు మనుష్య శరీరంబు లట్టి దేహములలోన నే పురుషుండు బ్రాహ్మముహూర్తంబున యుక్తానుష్ఠాన పరుండై గురువచనానుక్రమంబున సంకల్ప న్యాసధ్యానాదు లొనర్చి మునుపు

1. ఘమని,

చెప్పిన నిశ్శ్వాసోచ్ఛ్వాస రూపంబైన హంసగాయత్రిఁ బూర్వదినంబు నజపంబు జీవుం డొనర్చిన యిరువదియొక్కవేయునార్నూఱును నాధారస్థితుండైన గణపతికి షట్ శతంబును, స్వాధిష్ఠానగతుండైన చతుర్ముఖునకు షట్ సహస్రంబును, మణిపూరకంబున విష్ణునకు సహస్రషట్కంబును ననాహతవాసుండయిన మహేశునకు నాలు [1]సహస్రంబులును నామీఁద విశుద్ధాజ్ఞా సహస్రారంబులఁ గల జీవపరమాత్మగురులకు నొక్కొక్క వేయునుంగా విభాగించి సమర్పింప వలయు నిట్లు దినదినంబు నర్పించు నతండు పరమహంసపద ప్రాప్తుం డగు నది మంత్రయోగప్రకారంబు. ౪౪౧

లయయోగము.

ఆ. వె. దీనికన్న నెక్కు ♦ డానంద నిలయంబు
పూనిచేయు యోగి ♦ పుంగవునకు
లయ మనంగఁ గల్గు ♦ లాలితయోగంబు
యోగవిదులు చెప్ప ♦ నొప్పుచుండు. ౪౪౨

క. ఆ లయ మమరు సపాదం, బౌలక్ష విభేదముల మ ♦ హర్షులచేతన్
లాలితమై యందులోన మేలగు నాదంబు సుఖస ♦ మృద్ధిద మగుటన్. ౪౪౩

శా. ఆనాదంబు దశప్రకారముల స ♦ మ్యగ్వృత్తి వర్తించుఁ దా
నానాదేహములం దనారత మనూ ♦ నధ్వాన వర్ణాఖ్య శ
బ్దానూనప్రభ వైఖరీవశసము ♦ ద్యద్వైభవోపేతమై
పూనున్ బంచదశాక్షరోదితపద ♦ స్ఫూర్తిన్ వచోజాలముల్. ౪౪౪

వ. అది చిణియుం జిణిచిణియు ఘంటికారవంబును వేణువీణాస్వనంబులు దాళధ్వనియు శఖభేరీమృదంగ మేఘధ్వానంబులన దశప్రకారంబుల ఘోషించు నివి ప్రాణఘోషంబు లెవ్వండేని హృదయాకాశమధ్యంబున నీ నినదంబుల నేర్పరించి విననేర్చు నతండు భేదనవకంబునుం బరిహరించి దశమంబైన మేఘ రవంబున శ్రవణసహితంబుగా మనంబుఁ గూర్చి నిరాశ్రయపారంబుగా నిలిపి బాహ్యంబు మఱచెనేని నా మానసముం దల్లీనం బగుట నానందావాప్తియగు నిది లయయోగప్రకారంబు. ౪౪౫

1. నాలుసహస్రశతంబులును.

హఠయోగప్రకారము.

తే. దీనికన్నను నధికమై ♦ తేజరిల్లు
నఖిల మహిమల కాస్పదం ♦ బగుచుఁ గాయ
సిద్ధికరమగు శాస్త్రప్ర ♦ సిద్ధమైన
హఠము పటుమాని ఘటితంబు ♦ కఠినతరము. ౨౨౬

సీ. చటుల మాయాతమః ♦ పటలీ పరిధ్వంస, పటు భాస్కర ప్రభా ♦ స్ఫుటము హఠము
కుటిల సంసారాభ్ర ♦ పటుతావిధూననో, త్కటచండమారుతో ♦ ద్భటము హఠము
కటు కిల్బిష సముద్య ♦ దటవీదవాగ్నిదు, ర్ఘటహేతి చిటచిటా ♦ ర్భటము హఠము
ఘటితాంగనాడీ వి ♦ కట మలక్షాళనో, ద్భటవారి దీర్ఘికా ♦ పుటము హఠము
తే. ఘటితయమనియమాది లం ♦ పటము హఠము
పుటనిరుద్ధానిలాంగసం ♦ కటము హఠము
త్రుటిత భవవిల[1] యోద్య మ ♦ చ్ఛటము హఠము
రటిత నియమీంద్ర సంఘు ని ♦ ష్కుటము హఠము. ౨౨౭

వ. అట్టి యోగంబు సాధించు టెట్లనిన. ౨౨౮

క. ఆసనబంధన ముద్రా, యాసంబుల నియమధార ♦ ణాదుల మిగులం
గాసిలి యేకాంతమఠా, వాసం బొనరింపవలయు ♦ వనమధ్యమునన్. ౨౨౯

క. ఔషధ ఫలపుష్పద్విజ, భాషితములు సాధువస్తు ♦ భావ్యము లగుచున్
భూషితగతి వనమఠములు, యోషిజ్జన రహితములుగ ♦ నొనరుపవలయున్. ౨౩౦

ఉ. అందుఁ గుశాజినాంబరము ♦ లం దొకఁ డేనియుఁ బీఠకల్పనన్
బొంవొ నరించి పథ్యమును ♦ భూతలఘూత్తమమైన యన్నమం
దంద మితంబుగాఁ గొనుచు ♦ నాసనబంధనముద్ర లొప్పఁగాఁ
గ్రందగు లక్ష్యమున్ మనసు ♦ గాలియుఁ గూడఁగఁ గూర్చుటొప్పగున్. ౨౩౧

క. మనసును దృష్టియు నిలుచును, మునుపడఁగా గాలి నిలుచు ♦ మూఁడు నొకటియై
మొనసి నిలుచు నేయోగికిఁ, గనుపడు నాత్మప్రకాశ ♦ గతు లాతనికిన్. ౨౩౨

1. భవలయదుద్యమ.

క. కావున రేచక పూరక, భావంబుల తోడఁ బవను ♦ బంధించుటకై
వేవిధముల నభ్యాసము, గావింపఁగ వలయు గురు స ♦ కాశమున నొగిన్. ౨౩౩

క. ఇడ పింగళ యనునాడుల, నెడలం జననీక పవను ♦ నేకత్వగతిన్
నడువీథిఁ జొనుపఁగుండలిఁ, బడఁ ద్రోసి బిలంబు సొచ్చుఁ ♦ బటు వేగమునన్. ౨౩౪

తే. గాలి ప్రత్యాహతంబైనఁ ♦ గాని కాల
జయము కల్గదు దజ్జయ ♦ స్థగితమైనఁ
గాని గాయంబు నిలుపంగఁ ♦ గాదు కాయ
సిద్ధి హఠయోగమునఁ గాని ♦ చెంద దచట. ౨౩౫

అష్టాంగయోగములు.

వ. అట్టి హఠయోగంబున నష్టాంగయోగంబు లనఁగల వవి వేర్వేఱ వివరించెద నెట్లనిన యమనియమాసన ప్రాణాయామ ప్రత్యాహార ధ్యానధారణ సమాధులను పేళ్లం గలిగియుండు నందు. ౨౩౬

మ. యమ మస్తేయము బ్రహ్మచర్యమును ధై ♦ ర్యం బార్జవంబున్ క్షమా
క్రమమున్ సత్య మహింస శౌచముఁ గృపా ♦ రంభంబు భుక్తిక్రియా
ప్రమితింబొందుట భేదవృత్తులు దశ ♦ ప్రఖ్యాతిచేఁ జెల్వమై
యమరున్ జెప్పెద వానిచర్య లమిత ♦ వ్యాఖ్యాన వాక్ప్రౌఢిమన్. ౨౩౭

సీ. అస్తేయ మన నన్య ♦ వస్తువంచన మనో, వాక్కాయ ములలేని ♦ వరగుణంబు
కాంతారతి స్పృహ ♦ గల్గకుండుట యాత్మ, భార్యఁబొందుసమాఖ్య ♦ బ్రహ్మచర్య
మఖిల స్వహానికి ♦ నాప్తబంధు వియోగ, హింసల కచలుఁడౌ ♦ టెలమి ధైర్య
మొరుల కేయెడ నెగ్గు ♦ లొనరింప కాత్మనం, చన లేనివృత్తి యా ♦ ర్జవము దెలియఁ
తే. బ్రాణిఁ జంపక పరుల నె ♦ ప్పట్ల నొవ్వఁ
బలుకకుంట యహింసనాఁ ♦ బరగు జగతి
నున్న దున్నట్లు పలుకుట ♦ యొప్పకొదవు
మేలు కని యాడుకల్ల యె ♦ మ్మెయి నిజంబు. ౨౩౮

ఉ. శౌచము మృత్తికాదులను ♦ స్నానవిధిం దగు బాహ్యమందు మి
థ్యాచరితంబుగాఁగ నమ ♦ లాంచితభావవిశుద్ధి యాంతరం
బై చను సర్వజీవముల ♦ యందు దయామతి మైత్రిగల్గినా
యాచతురత్వ మొప్పుగల ♦ దేయనుకంప యనం దనర్చెడిన్. ౨౩౯

క. దేహబలము చెడకుండఁగ, నాహారము మితముగాఁగ ♦ నతిలఘువస్తు
వ్యూహముతోఁ గొను టొప్పెడు, నూహింపఁగ నశననియతి ♦ యోగుల కెల్లన్.

ఆ. వె. దైవికంబులైన ♦ తను సంకటములకుఁ
బరకృతంబులైన ♦ బాధలకును
అర్థ బంధునాశ ♦ మగుటకుఁ జిత్త సం
కటము లేని యోర్పు ♦ క్షమ మహాత్మ. ౪౬౧

క. యమ మీదశవిధములచే, నమరును నియమం బనంగ ♦ నట్లన తద్భే
దములు వివరించి చెప్పెదఁ, గ్రమ మొప్పఁగ సన్మునీంద్ర ♦ గణ్యము లగుటన్.

వ. యోగశాస్త్రరతియుఁ బాత్రదానంబును సంతోషంబు లజ్జయు వ్రతంబు మతి యాస్తిక్యంబు నీశ్వరార్చనంబు దపంబు జపంబును ననంగ దశవిధంబులందు. ౪౬౩

ఆ. వె. వాద భేదశాస్త్ర ♦ వర్గంబు లుదరపో
షణము కొఱకటంచు ♦ సంత్యజించి
మోక్షమార్గ బోధ ♦ మునకు వేదాంతాది
సమత నరసికొనుట ♦ శాస్త్రరతియ. ౪౬౪

క. తనయంతన వచ్చిన యా, ధనమున్ సద్గురుద్విజార్థి ♦ తతి కతిభక్తిన్
దినదిన మర్పించిన నది, యనుపమగతిఁ బాత్రదాన ♦ మండ్రు మహాత్ముల్. ౪౬౫

క. లాభాలాభంబులకును, శోభనముల కశుభములకు ♦ సుఖదుఃఖమహా
ప్రాభవములకుఁ బడని య, క్షోభమె సంతోష మండ్రు ♦ కోవిదు లవనిన్. ౪౬౬

క. మున్నిటి యవగుణములు మది, నెన్నుకొనుచు సుజన సమితి ♦ యెదిరించినచోఁ
దన్నును దా నిందించుచు, నున్నతగుణ సమితిగలుచు ♦ టొగి లజ్జ యగున్. ౪౬౭

ఆ. వె. పరుల మేలుకొఱకుఁ ♦ బట్టిన కార్యము
త్యలఘువైన నడపు ♦ నదియ ధర్మ
మొకటిఁ బూనివిడువ ♦ కొనరించు నదికదా
వ్రత మనంగఁ దనరు ♦ వసుధ యందు. ౪౬౮

చ. గురు మత యోగసాధకుల ♦ కున్ బహురోగము లేదు సంశయం
బురుతర శాస్త్రవాదరస ♦ యోగ కుమ ర్త్యసమాగమంబులు

ద్ధురవిషయానుషంగ మను ♦ దుష్టవిఘాతము లెన్నియైన వి
స్ఫురితగతిం దొడంగు పరి ♦ శుద్ధత యే మతి యండ్రు ధీజనుల్. ౪౬౯

మ. అతి తేజోమహనీయు నాత్మహృదయా ♦ భ్యంతస్థు నీశున్ సుని
శ్చితబుద్ధిన్ గురుబోధచే నెఱిఁగి పూ ♦ జింపంగఁ గానిచో
హితబుద్ధిన్ దృఢలోహమృచ్ఛిలల నా ♦ హింపంగ నొంటన్ మనో
హితమూర్తిన్ రచియించి పూజ లిడుటా ♦ నెన్నంగ నీశార్చనల్. ౪౭౦

క. నిక్కువ మని గురువచనం, బక్కజముగఁ బూని నడచు ♦ నపు డొకనియతిం
దక్కువ పడకుండఁగ మది, గ్రుక్కక యొనరింప వ్రతము ♦ సువ్యక్తమగున్. ౪౭౧

క. జప యజపయు ననఁ గలిగిన, జపములలో నొకటి పూని ♦ సాధింపంగా
జప మండ్రు దాని సుమహితు, లు పాంశువాక్కులన మంత్ర ♦ మొప్పఁ దపంబై.

వ. ఈ యమనియమంబు లనియెడి వింశతివృత్తులు భావశుద్ధికరంబులు గావున వీనివలన నంతశ్శుద్ధి వహించుచు నాసనస్థిరత్వంబు గావింపవలయు నాసనంబులు శివుం డెనుబదినాల్గులక్ష లనుసరించి యందులో లక్షకొకటి యేర్పరించి యెనుబదినాల్గు గావించె నవియునుంగాక వసిష్ఠమత్స్యేంద్రాది సిద్ధమతంబులు పెక్కులుం గల వట్టి యాసనజయంబునం గాని వాయుమనఃకాయజయంబులుం గలుగ వందు సుఖకరంబులు సర్వసిద్ధిప్రదంబులునైన యాసనంబులు నాలుగు గల వవి యెయ్యవి యనిన. ౪౭౩

ఆసనంబులు.

గీ. సిద్ధ భద్రపద్మ ♦ సింహాసనములన
నమరు నందు శ్రేష్ఠ ♦ మండ్రు సిద్ధ
పీఠ మఖిలసిద్ధి ♦ పెంపు వహించుట
సకల మునిజనాను ♦ సారితంబు. ౪౭౪

వ. అది యెట్టిదనిన. ౪౭౫

క. ఎడమ మడమ మేఢ్రముపై, నిడిపాదము దక్షిణోరు ♦ వెలయించుచు నా
కుడిమడిమ దానిపై నిడి, యెడమతొడం బదము సేర్ప ♦ నిది సిద్ధ మగున్. ౪౭౬

క. ఒక గుల్భము యోనిన యిడి, యొక మడమను లింగమునకు ♦ నుపరిస్థితి ని
ల్పక దేహ మవక్రముగా, నకుటిలగతి నునుప నిదియు ♦ నగు సిద్ధమనన్. ౪౭౭

వ. ఇది మత్స్యేంద్రమతం బిదియె వజ్రాసనంబు ముక్తాసనంబు గుల్ఫాసనంబు నని కొందఱు చెప్పుదురు యమంబులు పదింటిలోన మితాశనంబు నియమ దశకంబులో నీశ్వరార్చనంబు నాసనంబులలో సిద్ధాసనంబుఁ గుంభకంబులలోఁ గేవల కుంభకంబును ముద్రలలో ఖేచరీముద్రయు ముఖ్యంబులని సిద్ధవరులచేఁ జెప్పంబడుచుండు. ౪౭౮

చ. అజప సమానమంత్రము న ♦ నాహతతుల్యలయంబు సిద్ధ మ
న్న జననుతాసనంబుసరి ♦ నాఁదగు పీఠము గుంభకంబులం
దు జగతిఁ గేవలోపమము ♦ దుర్ఘట ఖేచరిఁ బోలు ముద్రయుఁ
ద్రిజగము లందులేవు గురు ♦ దీపిత మోక్షరమా విభూతికిన్. ౪౭౯

క. కావున నాసనములలో, భూవిదితం బఖిల మౌని ♦ పుంగవులకు నీ
కేవలసిద్ధాసనమునఁ, బావన కుంభకజయోప♦పత్తి లభించున్. ౪౮౦

క. ప్రాణాయామం బొనరుప, ఘోణాపుటయుగవిముక్తి ♦ గొనకొని మధ్య
శ్రేణి నడచు మారుతమునఁ, బ్రాణిగతం బాత్మసిద్ధి♦పవన జయంబున్. ౪౮౧

ఉ. నాడులయందు దుర్మల వి ♦ నాశము కుంభక సిద్ధిఁ గాక చే
కూడునె యొండొకొంట నవి ♦ కుంచిత సర్వ శిరాప్రపూర్తియై
యాడుచు నంతరాంతర త ♦ దున్నతకల్మషపంకమూర్పులన్
గూడక మారుతంబు బుధ ♦ కోటి కొనర్చును గాయసిద్ధియున్. ౪౮౨

క. వెలయఁగ సుషుమ్నానాడియు, మలశోషణమైనఁ గాక ♦ మహితోర్ధ్వగతిన్
బొలయుట యెట్లగుఁ బవనం, బలయు ననం బొంద నెట్టు♦లగు నితరమునన్.

మ. నరకద్వార కవాటబంధ మమలా ♦ నందార్థ లాభాంజనం
బురుపాపౌఘతృణాగ్ని పుణ్యతమ మ ♦ త్యోజస్స్వ మాయత్త మా
దరణీయాప్తవిభూతికం బరుజ మం ♦ తర్బాహ్యశౌచప్రదం
బరయం గుంభకలాభ మెన్నసరియే ♦ యన్య క్రియారంభముల్. ౪౮౪

ప్రాణాయామము.

శా. ఏ కర్మంబును నేజపంబుఁ దపముల్ ♦ నే యోగ మే దానముల్
లోక శ్రీకర సద్విధానములు బా ♦ లుర్ వృద్ధు లెవ్వారలే

యే కాలంబుననైనఁ జేయు నెడలం ♦ దీ దుర్మల క్షాళనో
త్సేక ప్రాణ నిరోధనంబు వెలిగాఁ ♦ జేయంగరాదెయ్యెడన్. ౪౮౫

క. కావునఁ బ్రాణాయామం, బేవలనను సద్ద్విజ ప్ర ♦ హితమంచు శ్రుతుల్
వావిరి వర్ణించునిదే, కైవల్య శుభప్రదైక ♦ కారణ మనుచున్. ౪౮౬

తే. ధ్యాన యాగయోగ ♦ దాన తీర్థస్నాన
శత సహస్రములును ♦ సమము లగునె
సద్గురూక్తసరణిఁ ♦ జలుపు ప్రాణాయామ
మందు నొక్క షోడ ♦ శాంశమునకు. ౪౮౭

వ. ఇది యాణవకార్మికమాయామలంబుల హరియించుఁ గావున మలత్రయశోషణంబునం దేహత్రయశుద్ధి యగు రోగజరామృత్యుజయ మూలం బగుట గాయసిద్ధిప్రదంబగుం గావున నట్టి ప్రాణాయామ లక్షణం బెట్టిదనిన నల్పద్వార నీరంధ్రం బత్యౌన్నత్య నీచత్వరహితంబును నౌషధఫల పుష్పాది సకలవస్తు సంపన్నంబునుం గా శాస్త్రోక్తమార్గంబున మఠంబు రచియించియందు.

క. అతితీక్ష్ణం బతిశీతల, మతిజడమౌ నశన ముడిగి ♦ యసులాన్నంబున్
మితముగ గోక్షీరాంబువు, లతిపానం బుడిగికొనుట ♦ యగు నాదియెడన్. ౪౮౯

క. ఆపోవని తిండియు మఱి, యూపిరి గొనరాక పలుకు ♦ టుద్ధతవుఁ బనుల్
రాపగు గతియు నధైర్యం, బేపట్టుల నుడుగవలయు ♦ నెలమిన్ మొదలన్. ౪౯౦

క. భూతప్రేత పిశాచ, వ్రాతోచ్చాటన పవిత్ర ♦ వర్ధన కరమున్
శీతం బుష్ణము నగుటన్, భూతిఁ బడయవలయు యోగి ♦ పుంగవు లెలమిన్.

వ. ఇట్లు సర్వప్రయత్నంబుల గురుసకాశంబునఁ బవనాభ్యాసంబు సేయవలయుఁ దత్ప్రకారం బెట్టిదనిన. ౪౯౨

ఉ. కుంభక మయ్యెఁ బ్రాకృత మ ♦ కుంచితవైకృత ముత్తమక్రియా
రంభము కేవలం బనఁ గ ♦ రంబుఁ బ్రవృత్తుల నొండొకంటికిన్
సంభరితాధికంబులగు ♦ సన్నుత కేవల కుంభకంబులన్
గుంభకరాజమై నిగమ ♦ గోచరమై తగు సర్వసిద్ధులన్. ౪౯౩

క. బహుభావ లుడిగిమిక్కిలి, బహిరనిలా హతినిబడక ♦ పయనపుటలతల్
ఐహియింపక భారంబుల, నహిమద్యుతి కాకవడక ♦ యసులిన వృత్తిన్.

ఇది ౪౮౯ పద్యముతర్వాత నొకప్రతిలోఁ గలదు.

క. అజపాక్షరంబులను నా, సుజన స్తవనీయ హంస ♦ శోభిత పవనం
బు జగతి నిశ్శ్వాస సోచ్ఛ్వా, స జనితమై ప్రాకృతం బె♦సఁగుఁ గుంభకమై. ౯౪

ఆ. వె. ప్రణవ పూర్వకమునఁ ♦ బవను రేచక పూర
కములు గూడఁ గుంభ ♦ కం బొనర్ప
వైకృతంబు దీని ♦ వలన నంతర్నాద
సరణిఁ జిత్తవిలయ ♦ గరిమఁ గండ్రు. ౯౫

క. ఇడ పింగళ యనఁ గలిగిన, యెడమకుడుల్ చంద్ర సూర్యు♦లిందొకటి వెలిన్
విడుచుట రేచకమగులో, నడచుట పూరకము నిల్వ♦నగుఁ గుంభకమై. ౯౬

చ. అలయక నాసికాగ్రమున ♦ నంటఁగఁ జూపులు గూర్చి భానుమం
డలగత చిత్ప్రకాశ మచ ♦ టం గని చిత్తము దగ్గతంబుగా
నిలిపి నిరంకుశక్రమ వి ♦ నిర్గత వాయునిరోధనంబునం
దాలఁగక యోగి వొందుఁ బరి ♦ తోష మహామృత వార్ధిమగ్నతన్. ౯౭

క. కట మధ్య గోస్త నాభ ని, కటగత లస దింద్రయోనిఁ ♦ గదిసిన జిహ్వన్
ఘటితమగునేని నమృతము, ఘటియించును బవనకుంభ♦కం బలవడినన్. ౯౮

వ. ఇట్టు లుభయ నాడులయందు రేచకపూరకంబులు సవ్యాపసవ్యంబులుగా నొనర్చుచు సగర్భప్రాణాయామంబు లిరువదేసిగాఁ బ్రాతర్మధ్యాహ్న సాయంకాలార్ధరాత్రములు ప్రతిదినం బెనుబదేసిగా నొనర్చునప్పుడు దేహోపద్రవంబులు వొడమిన గురువచనానుక్రమంబునఁ దత్తదుపచారంబు లొనర్చి పరిహరింపుచుండం ద్రిమాసంబులకు నాడీశుద్ధియగు ననంతరంబ కతిపయ దినంబులకుఁ బవనజయంబున నజరామరత్వంబు దేహకాంతి నయనసౌందర్యంబును, క్షుత్తృష్ణానిద్రాదులం జయించుటయు నభోగమన దూరదృష్టి దూరపాత దూరశ్రవణాదులు నాదలయంబును గలుగు నింకఁ గేవల కుంభకం బెట్టిదనిన. ౯౯

ఉత్సాహ. సర్వయోగ సిద్ధిదంబు ♦ సన్నుతాప వర్గమున్
నిర్వహించు సాధకం బ ♦ నిత్య దేహమోహ దు
ర్గర్వ పర్వతంబుఁ ద్రుంచు ♦ గాఢవజ్రమాఁ గదా
యుర్విఁ గేవలాఖ్య కుంభ ♦ కోపమంబు గల్గునే. ౧౦౦

తే. అల యపానంబుతోఁ బ్రాణ ♦ మనుగమించి
పశ్చిమంబునఁ జనుచు న ♦ భంగలీల
నూర్ధ్వ కుండలిఁ బడనూఁకి ♦ యొనర నడిమి
బిలము సొచ్చుఁ దనంత న ♦ భేద్యలీల. ౧౦౧

ఆ. వె. అపుడు మూలశక్తి ♦ యాకుంచనము నొందు
మిగుల మధ్యశక్తి ♦ మేలుకాంచు
నూర్ధ్వ శక్తిపాత ♦ మొదవుఁ ద్రిబంధమ్ము
లగుట మధ్యపదవి ♦ ననిలుఁ డరుగు. ౧౦౨

క. మూలా కుంచనముగ న, మ్మూల నిబంధనము నాభిఁ♦బొందఁగ నియతిన్
మేలిమి యుడ్డీయానము, జాలంధర మమరుఁ గంఠ♦సంకుచితంబై. ౧౦౩

మ. గుద మాకుంచనమై యపానమెగువం ♦ గూడన్ దిగన్ బాహ్యస
త్పద మందుండన ప్రాణ మొయ్యనఁ దమం ♦ తన్ రెండు నాభీస్థలిన్
గదియన్ గుంచిత నాభి వెన్కకొదువం ♦ గా గాలి వెన్నంటిపో
నదనం గంఠ నికుంచనం బడఁపఁగా ♦ నాకుండలిం ద్రోయుచున్. ౧౦౪

తే. మధ్య బిలమునఁ జొచ్చి చి ♦ న్మయత నొందు
సరగ నంతర్నభంబు ని ♦ శ్శబ్ద మగుడు
సర్వ పరిపూర్ణభావవి ♦ స్రంభ మొదవు
కంఠముద్రిక గాలిఁనాఁ ♦ గంగ వేగ. ౧౦౫

క. ఆకుంచిత కంఠనిరో, ధాకలనం బొదవ నమృత ♦ మగ్నిఁ బడక నే
లోకువగు స్వానుభూతికి, నీకరణిఁ ద్రిబంధములు న♦హీనత నమరున్. ౧౦౬

క. వెలయుం గేవల కుంభక, మలవడి గుహ్యంబు పవన ♦ ముప్పట్టున దా
నిలుపకయ నిలుచు సద్గురు, వలనం గాకెట్లు తెలియ ♦ వలనా దీనిన్. ౧౦౭

క. రేచక పూరకములకును, సూచకమై నిమిషమునన ♦ స్రుక్కించుచుఁ దా
వాచాతీతంబు మనో, గోచరమై చరమవస్తు♦గుప్తం బగుటన్. ౧౦౮

వ. రాజయోగం బన నీకుంభకంబ యగుఁ గావున హఠరాజయోగంబులకు మూలంబైన యా కుంభకంబున నగ్ని ప్రజ్వలితంబగు నందున శరీరం బత్యుష్ణంబైన భయము నొందక గురునిచేఁ దదుపశాంతి వడయుచు సాధింపఁ

గుంభకసిద్ధి యగుడు నతఁ డణిమాద్యష్టైశ్వర్యంబులతోడ నపవర్గరమా విభూతి ననుభవించు నిది కేవలకుంభకం బిట్లు ప్రాణాయామంబు త్రివిధంబై యొప్పుచుండు. ౧౦౯

మ. గురుబోధాంచిత బుద్ధిచేత మనముం ◆ గుందించి పంచేంద్రియ
స్ఫురణల్ మానసమం దడంప నది యొ ◆ ప్పుం గూర్మమాత్మాంగ సం
హరణం బెట్లొనరించు నట్లగుట ప్ర ◆ త్యాహారమన్పేరఁదా
నురువాయుస్థితియుం మనస్స్థిరతయ ◆ త్యూర్ధ్వప్రవాహమ్ముం జొప్పడుం. ౧౧౦

క. కుంభక మన మానస సం, రంభం బుడుపుచును బాహ్య ◆ రంగస్ఫురణో
జ్జృంభిత పంచేంద్రియముల, డంభంబుడుపంగవలయు ◆ ధైర్యం బెసఁగన్. ౧౧౧

సీ. దుర్భావ వైకల్య ◆ దోషనిర్ముక్తమై, సంగమత్యాగ ప్ర ◆ సన్న మగుచు
శాంతమై యతుద్ర ◆ సత్యప్రధానమై, కౌటిల్య వంచనా ◆ క్రమము లుడిగి
గురుసేవ నా సక్తిఁ ◆ గొమరొంది తద్వచ, శ్శ్రవణార్థమనన ప్ర ◆ శస్తి గాంచి
పవన సంగతి నూని ◆ పంచేంద్రియంబుల, నుపసంహరించు నే ◆ ర్పొప్పఁ గలిగి

తే. లాలితంబైన మనసు న ◆ ల్లన గురూక్త
లక్ష్యమునఁ గూర్పు (నదియు) న ◆ ట్లన దిరంబు
గాఁగ నన్నిట సంతృప్తిఁ ◆ గాంచినపుడు
స్వానుభవ మగ్న మగు డది ◆ ధ్యానమండ్రు. ౧౧౨

వ. అట్టి ధ్యానస్థలంబు లాధారాది షట్చక్రంబు లవి యోగీంద్ర వర్ణితంబులై యుండు నెట్లనిన. ౧౧౩

షట్చక్రంబులు.

శా. ఆధారంబన బ్రహ్మదైవత మహా ◆ నావాసమౌ నం దధః
ప్రాధాన్యాంచిత శక్తియొప్పు దళముల్ ◆ వర్ణంబులౌ నాల్గు నా
స్వాధిష్ఠానము వైష్ణవంబది గదా ◆ షడ్వర్ణ వర్ణాంకమౌ
శోధింపన్ మణిపూరముం దశదళా ◆ స్తోకాక్షరావాసమై. ౧౧౪

ఆ. వె. రుద్రుఁ డొప్పు నందు ◆ రూఢిఁ గుండలియన
మధ్యశక్తి యతిత ◆ మంబు నొంది
యుండుఁ గమల మవల ◆ నొక టనాహతనామ
కంబునై యధోము ◆ ఖంబు నగుచు. ౧౧౫

మ. పదిరెండక్షరముల్ దళంబు లచటన్ ◆ భాసిల్లు నీశుండు పెం
పొదవన్ షోడశపత్రగస్వరమయం ◆ బొప్పం గళాగ్రంబునం
దదియౌఁ గాదె విశుద్ధనామకము నూ ◆ ర్ధ్వాఖ్యాతశక్తిస్థలం
బదనం గంఠనికుంచనం బొదవఁగా ◆ నాశక్తి పాతం బగున్. ౧౧౬

క. భ్రూమధ్యమమునఁ గలయా, వ్యోమబిలం బేర్పడంగ ◆ నొగిఁ జొచ్చిన గా
డ్పామనను చూపు నెనసి క, దా మఱి జయ లలమి నిలుచుఁ ◆ దలఁగని బలిమిన్. ౧౧౭

క. ఆజ్ఞాభిధాన మది దాఁ, బ్రజ్ఞాచక్షువు ననంగఁ ◆ బడు ద్విదళాంకం
బజ్ఞానహరము శివనిల, యజ్ఞాపిత మక్షరములు ◆ హంసాఖ్యంబుల్. ౧౧౮

వ. ఈ షట్చక్రంబులు ధ్యానస్థానంబు లిందుఁ గొందఱు దళద్వితయంబును సుధాస్రావకంబునైన యింద్రయోనియుంగూడ నవాధారంబు లని చెప్పుదు రిట్టి ధ్యానంబులవలనంగాని జ్ఞానం బుత్పన్నంబుగాదు సుజ్ఞానంబకాని మాయాపటలవిచ్ఛేదకం బన్యం బొం డెద్దియును లేదు కావున సర్వప్రయత్నంబున ధ్యానం బలవఱచుకొనుటయె సకల యోగీంద్ర ప్రయోజనంబు. ౧౧౯

క. ధ్యానం బలవఱిచిన న, మ్మానసము దిరమ్ము కాఁగ ◆ మది నిలుకడదాఁ
బూనిక ధారణయనఁగా, నొ నతి నిశ్చలత నాత్మ ◆ నంటుట కిరవై. ౧౨౦

ధారణాపంచకము.

మత్త. గురు సపర్యయు శాస్త్రగోష్ఠి య ◆ కుంఠితార్థ విరక్తియున్
గరణ నిగ్రహణంబు సజ్జన ◆ గాఢసంగతి సత్త్వవి
స్ఫురిత బుద్ధియు శాంతముం మిత ◆ భుక్తి తామసనిద్రయున్
బరిహరించుట లిన్నిధారణ ◆ బల్పు సేఁతకు హేతువుల్. ౧౨౧

కాంతి. పంచభూత విభ్రమ ప్ర ◆ పంచితంబు ధారణా
పంచకంబు యోగివర్య ◆ భావనీయ మంఘ్రిజా
న్వంచితంబు ధాత్రిబ్రహ్మ ◆ యందు దైవమైకడున్
మించు నాలకార మన్న ◆ మేటివర్ణ మొప్పఁగాన్. ౧౨౨

క. అచ్చుట లకార సంగతి, యచ్చుపడన్ వాయుధార ◆ ణాభ్యాసముతో
నిచ్చుట బ్రహ్మను దలఁచెడు, సచ్చరితున కవనిజయము ◆ సమకూరు వెసన్. ౧౨౩

క. జానువులాదిగ నాభి, స్థానావధి జలమువాయు ◆ ధారణను వకా
రాన్వానసంగతముగా, ధ్యానింపఁగ విష్ణుజలజ ◆ యంబగు నచటన్. ౧౨౪

గీ. నాభి హృదయంబు నడుమ నె ♦ న్నంగ నగ్ని
రేఫతోఁ గూడ గాలిఁ బూ ♦ రించి రుద్రు
నచటఁ దలఁపంగ వేగంబె ♦ యగును వహ్ని
జయము యోగుల కిది శాస్త్ర ♦ సమ్మతంబు. ౨౫

చ. హృదయ గళాంతరాళతల ♦ మేర్పడ మారుతమందు యాక్షరం
బొదవిన యాశుగ స్థిరత ♦ నూని మహేశ్వరు నందుఁ జిత్తముం
గదలఁగ నీక నిల్పినను ♦ గాలి గుణంబులు పొంద వాతని
బొదలును గంతమాదియగు ♦ భ్రూయుగ మధ్యమ మధ్య మభ్రమై. ౨౬

క. అందు హకారము తోడం, బొందించుచుఁ బ్రాణపవనుఁ ♦ బూరించి శివుం
బిందు మయవ్యోమాంగుని, నందంద తలంపఁ దన్మ ♦ యత సిద్ధించున్. ౨౭

వ. ఇట్లు ధారుణియు వారుణియు నాగ్నేయి మారుతి వ్యోమ్ని యను పంచధారణల నలవరించిన యోగిభూతపంచకంబు జయించి భూతాతీతుండై నిర్వాణపదంబు నొందు నిది ధారణాయోగంబు. ౨౮

సీ. ఆసన జయమున ♦ నతిదుష్కరంబైన, కుంభక సిద్ధిచేఁ ♦ గుటిలమైన
మాయాంధకారంబు ♦ మహనీయ సుజ్ఞాన, దీపంబుచేఁ బాచి ♦ దీప్తమైన
మనసు నాత్మాకాశ♦మున గూర్చితన్మయ, స్ఫురణచే నణిమాది♦భూతు లమర
సర్వభూత సమత్వ♦శాంతవృత్తులను బెం, పొంది యోగవియోగ♦యుక్తులెడలి

తే. సకలసిద్ధుల నతిలోక ♦ చరితఁ దనరి
బ్రహ్మపదమున సులభ సం ♦ ప్రాప్తమైన
భావ మతినిశ్చలానంద ♦ భరితమగుట
బోధ మహనీయు లదియె స ♦ మాధి యండ్రు. ౨౯

మ. అతి భావ్యంబగు నీ సమాధి యుల య ♦ ష్టాంగంబులందెల్ల స
న్నతితో యోగు లతిప్రయాసముల నా ♦ నా యోగసంధాన సం
గతులై ప్రాణమనోవ్యథాగమములం ♦ గాసిల్లి యేకాంత సం
స్థితి ధ్యానక్రియ లభ్యసింతురు సమా ♦ ధిం బొందు వారేకదా! ౩౦

వ. ఇట్టి యష్టాంగంబులచేత నేకాంతమఠావాసంబున గురుసకాశంబునఁ గుంభకంబులతోడ యోగంబు సాధించునప్పు డతనికి బహువిధ సిద్ధులు వొడము నెట్లనినఁ బ్రథమాబ్దంబున నరోగతయగు ద్వితీయహాయనంబునఁ

గవిత్వంబుఁ దోఁచుఁ దృతీయంబున విషయజయంబును జతుర్థవత్సరంబున క్షుత్తృష్ణానిద్రాలస్య శీతవాతోష్ణంబులు లేకుండుఁ బంచమవర్షంబున వాక్సిద్ధి దూరశ్రవణ పరకాయప్రవేశాదులు గలుఁగు నాఱవయేఁట భర్గాదులచేత నభేద్యుండగు సప్తశరత్సమయంబున భూమిం బొందుట లేకుండు నెనిమిదవసమ నణిమాద్యష్టైశ్వర్య సంపన్నుండగు నవమంబున నభోగమనుండై త్రిలోకార్చితుండగుచు నన్నిదిక్కుల నప్రతిహతగతిఁ జరించు దశమాబ్దంబున మనోవేగియై తలఁచిన చోట్లకెల్ల స్వేచ్ఛాగతి నరుగుచుఁ జిత్సుఖానందభరితుండగు నేకాదశవత్సరంబునఁ జరాచరరూప ప్రపంచంబంతయు వశంబుగాఁగ సర్వసిద్ధుల నాజ్ఞాకృత సకలభువనుండై నడచు ద్వాదశసమను సాక్షాచ్ఛివుండయి, సర్వంబును సంహరింపను సృజింపను సమర్థుండగుచు యథేచ్ఛాగరిమంబున వర్తించు నిది హఠయోగప్రకారంబు. ౩౧

క. గురుకరుణను విఘ్నంబులఁ, బొరయక పండ్రెండు వర్ష ♦ ములు సాధింపన్
దొరకు నణిమాది భూతులు, నరయంగాఁ గాయసిద్ధి♦యపవర్గంబున్. ౩౨

వ. ఈ ప్రకారంబున మంత్రలయ హఠయోగంబులు హరునకు సనత్కుమారుండు వినఁ జెప్పినయట్ల భీష్ముండు ధర్మజునకుఁ దెలియం బలికి మఱియు. ౩౩

ప్రహరణము: సురనతచరణా ♦ సుగుణవిహరణా
చరమపదసమా ♦ చరణకభరణా
పరమపదసుఖా ♦ స్పదఘనకరుణా
శరణతరణ భా ♦ స్వరరుచికరణా. ౩౪

వనమయూరము: యోగిజనమానస ప ♦ యోరుహవిహారా
సాగరసుతాహృదయ ♦ సద్మ భవదూరా
భోగవిముఖాత్మపర ♦ భోగదశరీరా
యాగమశిఖార్థకథి ♦ తాదిమవిహారా! ౩౫

మాలిని. సకలసురసపర్యా ♦ సంతతానూనచర్యా
ప్రకటితగుణగణ్యా ♦ పద్మవాసానుగుణ్యా
వికచకమలనేత్రా ♦ విశ్వహేత్వాదిగాత్రా
సకరుణగుణవర్తీ ♦ సత్సదానందమూర్తీ. ౩౬

GOVERNMENT ORIENTAL ... 20 OCT 1943 TRIPLICANE P.O. MA...

గద్య. ఇది శ్రీమదద్వయ బ్రహ్మవిద్యారహస్యావబోధన నిపుణతాధురీణ సాక్షాన్మహేశ్వర శ్రీసదానంద సద్గురురాయ పట్టభద్రకరుణాతరంగిణీ రంగత్తుంగాభంగతరంగ హేలాందోళిత హంసడింభాయమానేశ్వరాన్వయసంభూ తేశ్వరభట్టతనూజ ఫణిభట్టప్రణీతంబైన (పరతత్త్వరసాయనం)బను మహాకావ్యంబునందు యోగతంత్రంబును, యోగచతుష్టయ విభాగంబును, మంత్రయోగంబును జపాజపప్రకారంబులును లయయోగంబున నాదదశకంబును, హఠయోగంబును మఠప్రకారంబును సాధకలక్షణంబును యమనియమాది భావంబులు, సిద్ధాసనలక్షణంబును ప్రాణాయామ త్రికప్రకారంబును ప్రత్యాహారధ్యానాదిస్వరూపంబులు, ధారణాపంచకంబును, సమాధివర్ణనయునను వార్తలం గలిగి(న) యోగత్రయలక్షణంబు చతుర్థాశ్వాసము. ౯౩౭

పరతత్త్వరసాయనము.

పంచమాశ్వాసము.

క. శ్రీముక్తి రమాధవ భువ, నా మంగళకరణదితి సు ♦ తాంగవిభంగో
ద్దామకర నఖరనృహరి ద, యా మహితాకార శ్రీస ♦ దానందపరా. ౯౩౮

వ. దేవా శంతనునందనుండు శరతల్పగతుండై పాండవేయున కిట్లనియె నట్లు సనత్కుమారుండు శివునకు యోగత్రితయంబు వినిపించి తురీయంబైన రాజయోగలక్షణంబు పలికిన తెఱం గెఱింగించెద. ౯౩౯

శా. శ్రీవిభ్రాజిత రాజయోగము మహా ♦ చిత్రంబు యోగీంద్ర స
ద్భావారాధ్యము మోక్షసౌఖ్యదము దు ♦ ష్పాపౌఘఘోరాట వీ
దావాగ్నిప్రతిమాన మాత్మసుఖ సం ♦ ధానాభిరామంబు సం
భావింపందగు నీ జగంబునఁ బర ♦ బ్రహ్మైక్యభావోన్నతిన్. ౯౪౦

సీ. అజపాఖ్యమగుఁ గాని ♦ యస్మంత్ర యోగమ, వ్యక్షరద్వయమూల ♦ మంట లేదు
నాదలీనమనః ప్ర ♦ మోదమేయగుఁ గాని, లయమనాహతనిజా ♦ లయముగాదు
దేహజరామృతి ♦ ద్రోహముల్ సెడుఁగాని, హఠయోగమున నాత్మ ♦ నందరాదు
తత్త్వార్థమునను ప్ర ♦ ధానంబ యగుఁగాని, సాంఖ్య మా యపరోక్ష ♦ సౌఖ్య మీదు

తే. కాదుకాదన్య మున్నత ♦ గతికిఁ బాదు
సాధు బోధప్రబోధ్యమై ♦ సన్మునీంద్ర
భోగదంబైన శ్రీరాజ ♦ యోగమునకు
సమము లే దండ్రు భువనత్ర ♦ యమున నరయ. ౯౪౧

చ. శ్రీగురుపాదభక్తి రతిఁ ♦ జేకుఱుఁ దత్కరుణావలోకనా
భ్యాగతమై సదాభ్యసన ♦ యత్నుల కన్యపరాఙ్ముఖత్వ సం
ధాగరిమన్ హృషీకములఁ ♦ దాల్చి మనం బునిజాత్మఁ బొందు నా
భోగము రాజయోగ మనఁ ♦ బూర్ణసుధాంశుకళామయాత్మమై. ౯౪౨

క. చిత్తైకాగ్రత కగునని, మిత్తం బాత్మైక్యసుఖ స ♦ మృద్ధి సదాస్వా
యత్తకర మష్టసిద్ధుల, నుత్తమగతి రాజయోగ ♦ మొనరించు వెసన్. ౧౪౩

సీ. రాజయోగసుఖాంత ♦ రంగుం డసంగుండు, నాత్మానుభవ పరా ♦ యణుఁడు గుణుఁడు
పరమామృతాస్వాద ♦ నిరతుండు విరతుండు, బ్రహ్మ సాక్షాత్కార ♦ పరుఁడు గురుఁడు
పరతత్త్వబోధ వి ♦ స్ఫురణుండు కరణుండు, చిత్ప్రకాశోదయాం ♦ చితుఁడు మతుఁడు
శాంభవీవిద్యా ప్ర ♦ శస్తుఁ డభ్యస్తుండు, స్వానుభావోదయ ♦ జ్ఞాని ధ్యాని

తే. నిరత కుంభకమార్గ సం ♦ భరితపవన
జయ స మున్నతుఁ డఖిల దు ♦ ర్జయుఁడు ప్రియుఁడు
నిఖిల నిగమార్థ సంధాన ♦ నిపుణసూక్ష్మ
యోగసామ్రాజ్య భోగసం ♦ యుతుఁడు హితుఁడు. ౧౪౪

సీ. అసమాన రాజయో ♦ గాంజనంబునఁగాని, పరమార్థ లాభంబుఁ ♦ బడయరాదు
తారకధ్యాన పో ♦ తప్రాప్తిచేఁగాని, ఘనమోహవారాశిఁ ♦ గడవరాదు
గురులభ్య నిజధామ ♦ మరసి చేరినఁగాని, దుర్భవారణ్యముల్ ♦ దొలఁగరాదు
స్వాత్మాభిరతి సుధా ♦ స్వాదనంబునఁగాని, దురిత సంతానముల్ ♦ ద్రోయరాదు

తే. పరమనిర్వాణపదవీ వి ♦ భాసమాన
శాంభవీ యోగసామ్రాజ్య ♦ శాసనమునఁ
గాని మానసశత్రు వ ♦ ర్గంబు నడఁప
రాదు గా దన్యమానం[1] ద ♦ లతకుఁ బాదు. ౧౪౫

క. [2]కట్టడ యోగుల కెల్లను, దట్టపు మాయాతమంబుఁ ♦ దలఁగింపఁగఁగ
న్పట్టు సహర్పతి విధమున, గుట్టగు నీ రాజయోగ[3] ♦ గురుమహిమమిలన్. ౧౪౬

1. 'నందరతికిద్రోవ'! ముద్రితము. నందలతకు వాదు, వ్రాఁత. రలయతి.
2. కట్టిడి. ముద్రితము. రట్టడి–వ్రాఁత.
3. యోగి,....మమునన్. ముద్రితము. యోగరాజు,....మునన్. వ్రాఁత.

వ. అట్టి యోగంబునం దష్టాంగంబు లనాయాసంబులై సంక్షేపరూపంబునఁ జెప్పంబడు నెట్లనిన నాహారనిద్రేంద్రియాది జయంబును వికల్పాది దోషరహితంబై యసంశయంబుగాఁగల గురుభక్తియు, యోగానురక్తియు, యదృచ్ఛాలాభసంతుష్టియు, విరక్తి[1]భావంబును, నేకాంతవాసపరత్వంబును, గరణనిగ్రహంబును, నియమంబు, నిష్టాసనసిద్ధియు, సర్వోదాసీనత గల్గి మనంబాత్మయం దాసన్నంబగుట యాసనంబనంజను, రేచకపూరకసూచకంబై యుభయవిరహితంబైన యనిరుద్ధకుంభకంబునఁ బ్రాణంబులు తిరంబుసేయుట జగంబులు మిథ్యయని తలంచుట ప్రాణాయామంబు, అంతర్ముఖంబై యమలంబైన చిత్తంబు బహిర్విషయ సంగంబులం బాసినఁ జైతన్యజాలంబులుపసంహృతంబు లగుటవలన మనంబు విక్షేపశూన్యంబగుం గావున వృత్తికల్పనలఁ దొలంగంబెట్టి నిర్వ్యాపారంబుగా నిలుపుట ప్రత్యాహారంబు, సోహంభావంబున నద్వయంబైన యాత్మానుభవంబున సర్వంబును నాత్మగా నెఱుఁగుచు సకల భూతదయా సమత్వంబులు నిత్యతృప్తియుఁ గల్గుట ధ్యానంబు, బాహ్యాంతఃప్రకాశంబు నేకంబును స్వతేజోమయంబుగాఁ బరతత్త్వంబునఁ గాంచి తదీయధారణ నలవరించుటయును జిత్తంబుచలనరహితంబుగా నిల్చుటయు ధారణయని మహాత్ములు చెప్పుదురు. మఱియును. ౧౪౭

గీ. ధారణాభ్యాసమున సావ ♦ ధానమగుట
చిత్తమేకాగ్రమైనచో ♦ జీవుఁ డాత్మ
నెనసి జలశర్కరాన్యాయ ♦ మున నఖండ
బోధ మొందిన నదియె స ♦ మాధి యండ్రు. ౧౪౮

శా. నిర్వాణాలయమై మహామహిమమై ♦ నిత్యాత్మ జీవైక్యమై
సర్వాధారమునై మనః పవనదృ ♦ క్సంధాన ముద్రాంకమై
పర్వేందు ప్రతిమాన బోధమహిమ ♦ ప్రారంభమై సర్వదా
దుర్వారాజ్ఞత నీ సమాధి దొలఁగం ♦ ద్రోయున్ మనోవేగమై. ౧౪౯

సీ. నిందాస్తుతుల విన్కి ♦ చందమొక్కటియైన, మహనీయ సౌఖ్య స ♦ మాధి యదియె
శీతోష్ణముల నొక్క ♦ రీతి నంటుటయైన, మహనీయ సౌఖ్య స ♦ మాధి యదియె

1. మార్గంబు. ముద్రితము.

యంగనా కుణపంబు♦లం దొక్క చూపైన, మహనీయ సౌఖ్య స♦మాధి యదియె
షడ్రసంబుల నొక్క ♦ సమతఁ గ్రోలుటయైన, మహనీయ సౌఖ్య స ♦ మాధి
యదియె

తే. గంధదుర్గంధముల నొక్క ♦ గతిని గొనుట
యదియె సౌఖ్య సమాధియై ♦ యనుభవైక
వేద్యమైద్వంద్వ నిర్ముక్త ♦ వికృతిశూన్య
నిశ్చలైకాంత భావంబు ♦ నెగడునిటుల. ౫౫౦

సీ. సర్వేంద్రియవ్యాప్తి ♦ సంహరించిన చిత్త, సంచారమేమిట ♦ సమసిపోవు
దేహాద్యుపాధులఁ ♦ దెగనాడి తనయంత, దీప్తమై వెల్గునే ♦ తెల్వి నిలిచి
యన్య సంబంధంబు ♦ లన్నివీడి నిజప్ర, భావమై యాత్మాను♦భవము దెలియ
నేకాగ్రమైనచో ♦ నెఱుక కేమియు లేక, నిర్భావశూన్యత ♦ నిండు నెద్ది

తే. యదియె నిశ్శబ్ద పరిపూర్ణ ♦ మద్వయంబు
వాఙ్మనోతీత సహజ సం ♦ వర్ధితాను
భవ మనంగ సమాధి నే ♦ ర్పడి మునీంద్ర
సేవితంబయ్యె మోక్షసం ♦ సిద్ధిఁగొఱకు. ౫౫౧

క. ఏ యాశ్రమమున నున్నను, నే యాచారమున నడవ ♦ నే భోగంబుల్
వాయక యున్నసమాధి స, మాయత్తున నొక్క విధమ♦యగు నేపట్లన్. ౫౫౨

వ. అట్టి యష్టాంగయోగంబులఁ బ్రకాశించు నా రాజయోగలక్షణంబుఁ దోఁచినయట్లు సంక్షేపరూపంబుగా విన్నవించెద నవధరింపవేయని యిట్లనియె.

తే. అతుల హంసాక్షరములు సి ♦ ద్ధాసనంబు
కేవల ఖ్యాతకుంభక ♦ క్రియయు నాద
మనఁగఁ గల్గిన నాల్గింట ♦ నలరి సర్వ
యోగపరికరమై రాజ ♦ యోగ మమరు. ౫౫౪

క. ఖేచరి యనఁ గలముద్రయు, సూచితమై యమరు నదియుఁ♦జొప్పడు నుభయ
ప్రాచుర్యము బాహ్యాంత, ర్వాచకముగ నఖిలభూతి ♦ వర్ధనకరమై. ౫౫౫

క. ఇవి పూర్వోత్తర యోగము, లవహితమతు లాచరింప ♦ నగు మోక్షరమా
[1]ధవత దదనభిజ్ఞులు సం, భవకృతపూర్వ క్రియా వి ♦ పన్నులుగారే. ౫౫౬

1. ధవతనవఖి......భవ శత హేతుప్రియా. ముద్రితము.

శా. ఆ యోగద్వయ మొప్పుఁ దారకము వి ♦ ఖ్యాతామనస్కాఖ్య ప
ర్యాయంబై బహిరంతరోదిత విధా ♦ నాభ్యస్తముల్గాఁగ మో
క్షాయత్తుల్ గనుత్రోవలై యనుభవం ♦ బాద్యంత మూహింపఁ గా
ధీయుక్తిం గడు మూఁడులక్ష్యముల స్వ ♦ స్థేమాభిరామప్రభన్. ౫౫౭

వ. అవి బహిర్మధ్యాంతర్లక్ష్యంబులన మూఁడు తెఱంగు లందు వెలి నాసికాగ్రాలోకనంబున మనంబు పవనసంయుక్తంబై సుస్థిరత్వంబు నొందిన. ౫౫౮

బహిర్లక్ష్యలక్షణము.

క. చతురంగుళముల నైల్యం, బతులాంగుళ షడ్విలోక♦నాగ్రపవీతో
దితమగు ధూమ్రం బిభగణి, తతదాలోకనమునందుఁ♦దగు రక్తిమయున్. ౫౫౯

క. దశసంఖ్యను దరఁగలవలె, విశదము రవిమితముపీత ♦ విధ మిట్లు మనో
వశములగు పంచభూతము, లు శుభప్రభ నందితోఁచు♦లోకస్తుత్యా. ౫౬౦

చ. వెనుక నపాంగ దృష్టులను ♦ వేగమె కూర్చి శిరంబుమీఁదికిన్
జొనిపి తిరంబుగాఁ గనిన ♦ శోభిత చంద్రమయూఖదీధితుల్
గనుఁగొని యోగి తన్మయతఁ ♦ గాంచు సమభ్యసనానుమోదియై
యనయము చిత్తసంచలన ♦ మందఁగనీక దృఢంబు సేయుచున్. ౫౬౧

తే. హస్తయుగతర్జనీమధ్య ♦ మాగ్రమున న
నామికములును కర్ణముల్ ♦ నయననాసి
కాపుటద్వయి మూయుచు ♦ దీపసూర్య
చంద్రు లెదురుగఁ గనఁదోఁచు ♦ సాంద్రరుచులు[1]. ౫౬౨

క. ఇది షణ్ముఖి యనఁ దగియెడు, మదిఁ జూడఁగ లక్ష్యసమితి ♦ మహినగణితమై
విదితం బాత్మప్రత్యయ, [2]నిదర్శనమునకును మాని ♦ నిర్ణీతమగున్. ౫౬౩

వ. ఇంతవట్టును బహిర్లక్ష్యప్రకారం బింక మధ్యలక్ష్యవిధానం బెట్టిదనిన.

మధ్యలక్ష్యలక్షణము.

క. శ్వేతాది[3]ప్రభలన్నియు, నాతతమతి ఫాలమధ్య ♦ మాలోకనమం
దేతఱిఁ గనుపడునదిగద, ఖ్యాతిగ నిలమధ్యలక్ష్య ♦ మనఁగా నొప్పున్. ౫౬౪

1. రుచుల. 2. నిదరుశనంబునను. 3. ప్రభలన్ని.

శా. భ్రూమధ్యాంచిత దృష్టి నిల్పినఁ దటి ♦ త్స్రోద్యత్ప్రభా తారకో
ల్కా మేయాభ్రమరీచికామణిరుచుల్ ♦ వ్యాపింపఁ దత్ప్రత్యయ
స్తోమాలోకన తత్పరుండగుడు[1] సం ♦ తుష్టిన్ మనం బింద్రియ
ప్రేమల్ వాసి నిరంతరాభ్యసన పా ♦ రీణంబగున్ మాన్యతన్. ౧౬౬

క. రవిచంద్రవహ్నిదీప్తులు, నవిరళ విద్యుత్ప్రకాశ ♦ మణువు నభంబున్
వివిధములుగ నాత్మం గను, నవియెల్లను మధ్యలక్ష్య ♦ మనఁదగు జగతిన్. ౧౬౭

వ. మఱియు నిరవధికశూన్యం[2]బైన యాకాశంబును గాఢాంధతమో రూపంబైన మహాకాశంబును బ్రళయానలప్రభంబైన పరాకాశంబును నతిద్యుతిప్రచయంబైన తత్త్వాకాశంబును రవికోటిసంకాశంబైన సూర్యాకాశంబును నగు నీ యాకాశపంచకంబు నిరంతరంబు గను నతండు తన్మయుండై [3]నిరాకాశంబైన యాకాశసదృశుండగు మఱియును. ౧౬౮

క. ఈ లక్ష్యద్వితయంబును, జాలఁగ రవిరుచులు శాంత ♦ జనముల్ గనియున్
జాలరు కనుఁగొన నటులగుఁ, బోలఁగ నంతర్నిరీక్ష్య ♦ మును దెలియకయున్.

శా. అంతర్లక్ష్యముగాదె తారకము వి ♦ ఖ్యాతామనస్కంబ నా
నంతర్దృష్టి నిజాత్మమూర్తి గనుడా ♦ నా తారకం బౌల నే
కాంతబ్రహ్మపదైక్యమై యనహమై ♦ యద్వైతమై పూర్ణమై
సాంతత్యంబయి నిత్యబోధ మమన ♦ స్కంబయ్యె నూహింపఁగాన్. ౧౭౦

వ. ఈ పూర్వోత్తరరూపిణియైన యంతఃఖేచరియే శాంభవియనంజను నందుత్తరభాగంబు శివయోగం బనంజను నిట్లు తారకామనస్కంబు లన నుభయాత్మకమైన యోగమా యాంతర్లక్ష్యవిధానంబునం బ్రకాశించు నెట్లనిన.

సీ. ఏసుధావార్ధిలో ♦ నెసఁగు వహ్నిజ్వాల, యనఁగ నాపోజ్యోతి ♦ యమరఁబరఁగు
నే మహానభమున ♦ నెనసి భూతములైదు, బ్రహ్మాండకోశమై ♦ బలసియుండు
నే మహోదకమధ్య ♦ సీమ నారాయణ, ఖ్యాత హైరణ్యవి ♦ గ్రహుఁడు దనరు
నే పుండరీకాఖ్య ♦ మినవహ్ని శశిమండ, లత్రయ కర్ణికా ♦ లాలితంబు
తే. నీలతోయదమధ్య స ♦ న్నిహితవిద్యు
దాభనీవారశూక వ ♦ చ్ఛోభితాణు

1. డగుచు. 2. శూన్యభావంబైన. 3. నిరవకాశం.

పీతనిభమయ్యె ననిశ్రుతి ♦ చేతఁ బలుకఁ
బడుట నాంతరలక్ష్య సం ♦ భావ్యమయ్యె. ౧౭౨

క. శృంగాటక మనఁ గలదొక, శృంగారపు మేడ మేరు ♦ శిఖరం బనఁగా
సంగతిని దానినడుమను, బంగారపుఁ దీఁగెఁబోని ♦ బాలిక యొప్పున్. ౧౭౩

క. వెలికినిలోనై లోనికి, వెలియై వెలిలోనుగాక ♦ వెలిలోనుల కిం
పలరఁగ నడుమై కనుఁగొనఁ, గల దంతర్లక్ష్యమున జ ♦ గంబులు చూడన్.

క. సాకారదీపతచ్ఛిఖ, లాకడ నీవారశూక ♦ మంతటి యణువై
యాకరణి సగుణపంచక, మై కనుఁగొన నొప్పుఁ దార ♦ కాఖ్యం బగుచున్. ౧౭౪

ఆ. వె. కర్ణమధ్యమందుఁ ♦ గల హంసముఖమున
నీలబిలములోన ♦ నీటమత్స్య
మాడునీడఁ బోలె ♦ నాడఁ దాఁ గన్నదే
తారకంబు గోప్య ♦ తమము దెలియ. ౧౭౬

క. వెలువడని దృష్టిఁ దను దా, నలరం గనునపుడు మనసు ♦ నవధానమునన్
నిలునఱచి పవనసంగతి, యలవడ నది యున్మని యగు ♦ హతకిల్బిషమై. ౧౭౭

క. తనలోనఁ దన్నుఁ దాఁ గని, తనుఁ దాఁ జూడంగఁ దాను ♦ దానై యుండన్
మనసు పవనేంద్రియంబుల, నెనయుచుఁ దన్మయత నొంద ♦ నిది యున్మనియా.

సీ. శ్రీగురువాక్య వి ♦ శేషంబుచేఁగాక, మనుజుండు దనుఁ దాను ♦ గనుట యెట్లు
అతని సేవలఁదన ♦ యంగ మల్సినఁగాక, భవబంధములనెల్లఁ ♦ బాయుటెట్లు
ఆ మహాత్మునికర్థ ♦ మర్పించిననుగాక, కర్మబంధంబులఁ ♦ గడపుటెట్లు
తన్మూర్తిలోఁ జూపు ♦ తగిలి నిల్చినఁగాక, మానస శాత్రవుల్ ♦ మడియుటెట్లు
తే. తనమనోర్థంబు లతనిపైఁ ♦ దాను మెలఁగు
భక్తిచేఁగాక సత్కృపఁ ♦ బడయుటెట్టు
లతనిదయఁగాక యున్మని ♦ యబ్బుటెట్టు
లలరు బ్రహ్మాహ మనునర్థ ♦ మగుటయెట్లు. ౧౭౮

సీ. దేహాభిమానంబు ♦ దెగిపాఱు టదియెట్లు, కారణాచార్యుని ♦ కరుణ లేక
సర్వసంగవిరక్తి ♦ సంఘటించుటయెట్లు, కారణాచార్యుని ♦ కరుణ లేక
యీషణత్రితయంబు ♦ దోషముడుగుటెట్లు, కారణాచార్యుని ♦ కరుణ లేక
సకలవాంఛాలతా ♦ సమితిఁ ద్రెంచుటయెట్లు, కారణాచార్యుని ♦ కరుణ లేక

తే. మ[1]నసు విషయేంద్రియవ్యాప్తి ♦ మఱచి తన్ను
మ[2]రగి సంకల్పజాలంబు ♦ మడిచి శూన్య
భావనిశ్చల సౌఖ్యంబుఁ ♦ బడయు టెట్లు
కారణాచార్య సంపూర్ణ ♦ కరుణ లేక. ౧౮౦

సీ. ఏ మహాగురునిపై ♦ నిష్టంబుగలిగిన, భక్తిభావన పెంపుఁ ♦ బడయవచ్చు
నే దేశికుని ప్రాణ ♦ మెనసిన చిత్తంబు, విరతి సౌఖ్యమెఱింగి ♦ వెలయవచ్చు
నే బోధకుని భావ ♦ మెఱిఁగిన సుజ్ఞాన, చంద్రోదయక్రీడ ♦ సలుపవచ్చు
నే మాని తనయాత్మ ♦ కీశుఁడైనను మాయ, దూరంబుగాఁ దొల్గఁ ♦ ద్రోయవచ్చు
తే. నే గురుస్వామి కఖిలంబు ♦ నిచ్చి తాను
తొలఁగినను 'సోహ' మనునెడ ♦ నిలువవచ్చు
నట్టివాఁడగు సద్గురుం ♦ డఖిలజగతి
స్వామిమాత్రుఁడె కారణా ♦ చార్యవరుఁడు. ౧౮౧

చ. గురుపదసేవ నెమ్మనము ♦ గోర్కులు మీఱఁగఁ జేసిచేసి తత్
కరుణకుఁ బాత్రుఁడై యతని ♦ కన్గవసంజ్ఞ మెలంగనేర్చు నా
పురుషవరేణ్యు దేవతలు ♦ పూజ లొనర్పఁగ మర్త్యకోటిలో
నిరతము పూజ్యుఁ డన్న దొకఁ ♦ నేరిమిగా వచియింప నేటికిన్. ౧౮౨

మ. పరమబ్రహ్మము సద్గురుండగుఁ జుమీ ♦ భావింపనెట్లన్న దు
స్తరమాయాంధులలో నొకం డెఱిఁగి త ♦ త్పాదాశ్రయుండైనచోఁ
గరుణన్ వానికి నొక్కయుక్తిని మహా ♦ కల్పంబులం బోని దే
హారతిం ద్రోసి భవంబు ద్రుంచి ఘనమో ♦ హచ్ఛేదముం జేసెడిన్. ౧౮౩

క. రూపెల్ల నమృతపుంజము, చూపెల్లఁ గృపారసంబు ♦ సుఖలక్ష్మికిఁ బెన్
బ్రాపెల్లఁ బల్కు గురునకు, దీపిల్లఁగ సంగసమితి ♦ దేవగణంబుల్. ౧౮౪

శా. భూదేవోత్తముఁడై నిజాత్మరతుఁడై ♦ పూర్ణానుభావుండునై
మోదంబొప్ప నవర్ణుఁడై యకృతియై ♦ ముక్తాశ్రమాచారుఁడై
భేదాభేదములేని వర్తనలచేఁ ♦ బెంపొందియుం బూజ్యుఁడై
చోదల్ వాసి సదావధూతగతిఁ దోఁ ♦ చున్ సద్గురుం డెల్లెడన్. ౧౮౫

---

1. మఱియు. ముద్రిత. పా. 2. మఱచి. ముద్రిత. పా.

ఆ. వె. ఇట్టి గురునిఁ జేరి ♦ యేమియుఁ గోరక
సేవసేసి ముక్తిఁ ♦ జెందవచ్చుఁ
గాని యెన్నిపాట్లఁ ♦ గడగండ్లు వచ్చు టె
గాక తన్నుఁ దెలియఁ ♦ గలఁడె నరుఁడు. ౧౮౬

ఉ. తత్తరపాటుతో మిగులఁ ♦ దార్కికచాతురి మీఱి శాస్త్రముల్
కుత్తుక లెండఁ గూయుదురు ♦ కోరి గురున్ భజియించి నిత్య సౌ
ఖ్యోత్తమ మొంద నేర్పుగన ♦ నొల్లక యన్నిట విఱ్ఱవీఁగుచున్
మెత్తనితిండ్లకున్ వయసు ♦ మిండతగుబ్బల గ్రుమ్ములాటకున్. ౧౮౭

సీ. స్నానసంధ్యాద్యను ♦ ష్ఠానంబు లెన్నైన, గురుబోధలేక త ♦ [1]న్నరయరాదు
వేదశాస్త్రంబుల ♦ వెదకి చూచిననైన, గురుబోధలేక త ♦ న్నరయరాదు
తపముల జపముల ♦ నుపవాసములనైన, గురుబోధలేక త ♦ న్నరయరాదు
యాగదానధ్యాన ♦ యోగక్రియలనైన, గురుబోధలేక త ♦ న్నరయరాదు
తే. దండముండన కాషాయ ♦ ధారణముల
జటల భస్మవిలేపన ♦ చర్మ భృతులఁ
దీర్థయాత్రాదుల నునైన ♦ దివ్యమూర్తి
గురునిచేఁ గాక తన్నుఁ దా ♦ నరయరాదు. ౧౮౮

చ. ముదిమినిఁ జెడ్డచిత్తమును ♦ ముంచెడిఁ బో ఘనలోభ మోహముల్
వదలినయంగముల్ మిగుల ♦ వ్రాలిన యింద్రియ వర్గమేకదా
మది దనుఁబంపు సేయునను ♦ [2]మాట య దెట్లన యౌవనంబునన్
గుదిచి మనంబు సద్గురునిఁ ♦ గోరి భజింప లభించు సర్వమున్. ౧౮౯

వ. కావునఁ బరబ్రహ్మమూర్తియైన సద్గురుని సేవించి యతని యుపదేశంబున వేదాంతసిద్ధాంతంబైన చరమవాక్యార్థంబు కరతలామలకంబుగా నెఱింగి, తద్ధ్యానయోగావధానక్రమంబున స్వరూపసాక్షాత్కారంబైన మనంబును గత ప్రాణేంద్రియంబై తన్మయం బగుట యున్నని యనంబఱగు నెట్లనిన. ౧౯౦

సీ. ప్రణవరూపమున[3]లో ♦ పల ననాహతమైన, పలుకు నాదంబని ♦ పలుకఁ బడుసు
వృత్తులు నాలుగు ♦ నెనసి యేకంబైన, హృదయంబు బిందువై ♦ యెన్నఁబడును

---

1. క. 'తన్నెఱుఁగరాదు'. 2. మాటయదెట్లగు. 3. స్వరూపమైపరగనాహత.

అహమను చైతన్య♦మరయుజీవుఁ డేకళ, యని యాత్మవిదులచే♦నసఁగఁ బడును
నీ మూఁడు భావమం♦దేకమై యుండిన, [1]యెలమి యున్ననియని♦ తెలియఁబడును

తే. సత్తు స్వాయత్తమయ్యె నా ♦ చిత్తు దానె
యగుచు నానంద మగు నప్పు ♦ డదియె సోహ
మనఁగ హంసయనఁగ ను ♦ న్నని యనంగ
గణ్యతరమయ్యె హంసయో ♦ గంబు జగతి. ౯౧

సీ. స్ఫటిక భాండమ్ము లో ♦ పలి మానికంబట్లు, కదలకుండినదీప♦కళికయట్లు
నిండుపున్నమనాఁటి♦పండు వెన్నెలయట్లు, భానుబింబము మింటఁ♦బ్రబలినట్లు
నీరు లో వెలి నిండి ♦ నీటిలో ఘటమట్లు, గగనగతము కందు ♦ కమ్మినట్లు
పాలలో ఘృతము వే♦ర్పఱచి గైకొన్నట్లు, పుష్పగంధ మెఱుకఁ♦బొందినట్లు

తే. లోను వెలి యొక్కటిగ వెల్గి ♦ దేనివలనఁ
జలనమొందక శాంతమై ♦ స్వప్రకాశ
మగుచుఁ బరిపూర్ణమై యుండు ♦ నంట కుండ
మథిత మనుభవవేద్య ము ♦ న్మని యనంగ. ౯౨

ఉ. పట్టకనిల్చు వాయువులు ♦ బైలున నిల్పి తనంతనేమిటన్
ముట్టకమానసం బెచటఁ ♦ బొల్పగు దృశ్యము లేకయుండి యే
పట్టుననైన మూఁడునొక ♦ భాతిఁదనర్చి నిజాత్మబోధమై
నెట్టనఁదోఁచు నెయ్యెడల ♦ నేరిమియైనదె యున్మనం బగున్. ౯౩

క. జాగరణస్వప్నసుషు, ప్త్యాగమములు దీనివలన ♦ నగు నెం దణఁగున్
బాగున నది తుర్యం బని, యాగమవిదు లంద్రు పరము♦నక్షరమనుచున్. ౯౪

క. అహమస్మిబ్రహ్మమనఁగ, సహజం బపరోక్షమతి వి ♦ షయ మద్వైతం
బహ మనహంకృత మఖిలము, బహిరంతర్వ్యాప్తి యదియె ♦ పరమపదంబున్.

ఆ. వె. మూఁడు మూర్తులకును ♦ మూఁడక్షరములకు
మూఁడు గుణములకును ♦ మూఁడు లింగ
ముల కవస్థలకును ♦ మూలమైన స్వరాట్టు
బ్రహ్మమనఁగఁ దుర్య ♦ పదమునువ్వె. ౯౬

1. తెలివి.

ఆ. వె. పంచకోశములకుఁ ♦ బంచభూతములకుఁ
బంచశక్తులకును ♦ బహ్మలకును
బంచచక్రములకుఁ ♦ బంచనభంబుల
కవలియెఱుకదానె ♦ యక్షరంబు. ౯౭

ఆ. వె. అష్టమదము లడఁగి ♦ యష్టతనువులకు
నవుల నష్టవికృతు ♦ లంటకుండ
నష్టమూర్తు లొకటి ♦ యైన యానందంబె
యష్టమూర్తు లమరు ♦ నైక్యపదము. ౯౮

ఆ. వె. కలిగనేని మనసు ♦ కల్పనల్ వాసి ని
ర్వాసితంబుసూక్ష్మ ♦ భాసురంబు
నగుచు శివమయంబు ♦ నానంద మగుచుండు
నింద్రియంబు లగు శి ♦ వేంద్రియములు. ౯౯

క. ధ్యానధ్యేయధ్యాతలు, ఘూనిక దృగ్దృష్టిదృశ్య ♦ ములు నొక్కటియై
ధ్యానంబుడుగుటయును దాఁ, దానై వర్తించునది య♦థాతథమరయన్. ౧౦౦

క. ఎఱిఁగి యెఱుంగని యెఱుకై, యెఱుకకు మఱపునకు నడుమ ♦ నెడ తెగనిదియై
యెఱుకను మఱపును నెఱిఁగెడు, నెఱుకయె తానైనయది య♦నీశ్వరమగుచున్.

క. భావాభావపరంబును, భావాభావోభయ స్వ ♦ భావంబగుచున్
భావాభావం బెఱుఁగని, భావమె బ్రహ్మంబు మాని♦భావితమెపుడున్. ౧౦౨

క. జ్ఞానజ్ఞేయజ్ఞాతలు, తానై యెడలేకతైల ♦ ధారోపమమై
జ్ఞానాంశచిదాకాశము, మానిత దహరాభ్రమధ్య ♦ మణినిభమగుచున్. ౧౦౩

వ. అగుచు నపరోక్షాత్మకంబైన బ్రహ్మ సాక్షాత్కారంబై యున్న నీ భావం బది భవమహార్ణవతారకం బనందగి యమనస్కసిద్ధిదాయకంబగును. అమనస్కంబు రాజశివయోగంబనం దగి యతిగోప్యంబునునిర్వాణాతీతంబగు నెట్లనిన.

అమనస్కయోగము.

మ. అమనస్కంబదినిర్వచింప విధి దై ♦ త్యారాతి రుద్రాదులా
సమరుల్ మానులు యక్షకిన్నరులు వ్యా ♦ ళాధీశ్వరుల్ మానవ

ప్రముఖుల్ నేరరు వేదశాస్త్రములలో ♦ భావించి చెప్పంగరా
దు మనోవాగధికంబు గావున వచిం ♦ తుం దోఁచినట్లాహకున్. ౬౦౫

సీ. ధాతకుసృష్టి సం ♦ ధానక్రియయకాని, యమనస్కభావంబు ♦ నందరాదు
హరికిఁ బాలనయందె♦యతిచమత్కృతిగాని, యమనస్కభావంబు♦నందరాదు
శివునకుఁ గల్పాంత ♦ చిత్రంబులేకాని, యమనస్కభావంబు ♦ నందరాదు
మునులకుఁ దపములు ♦ మొనయప్రీతియెకాని, యమనస్కభావంబు♦నందరాదు

తే. యక్షకిన్నరగంధర్వ ♦ పక్షిరాజ
సిద్ధసాధ్యులకధిక ప్ర ♦ సిద్ధికాని
రాజయోగామనస్క సా ♦ మ్రాజ్యపదవి
పొందరా దొక్కగురుకృప ♦ పొందులేక: ౬౦౬

క. జీవన్మృతభావుండగు, జీవన్ముక్తుండె గురుఁడు ♦ చింతింపంగా
దేవతలకెల్ల దేవుఁడు, భావిత శూన్యస్వభావ ♦ భాసురుఁ డగుచున్. ౬౦౭

ఉ. కాలముదేశముం బ్రకృతి ♦ కారణకర్తృక గార్యభాగమున్
మేలికస్వప్నమున్ నిదుర ♦ మిథ్యయుఁ దథ్యము యత్తదుక్తులన్
బోలికలేకయాదినడు ♦ ముం దుదిలేక తనంత నిండి ని
ర్వేలపయోధిచందమున ♦ నిక్కముగా నమనస్కమయ్యెడిన్. ౬౦౮

వ. అట్టి యమనస్కంబు సాధకునకుఁ బర్యాయంబునం గాని సిద్ధింప దెట్లనిన జాగ్రత్స్వప్నసుషుప్తి తుర్యతుర్యాతీతంబు లను పంచావస్థలు గల వవి వేర్వేఱ వివరించెద. ౬౦౯

క. గురుబోధవలనఁ దత్త్వము, నిరువదినా[1]ల్గింటి కవల ♦ నేర్పడి తానై
యిరువదియైదవదనఁగా, నెఱుఁగుట జాగరము పరమ ♦ హితకరమరయన్. ౬౧౦

ఆ. వె. దేహమునకు వేఱ ♦ దేహి తా ననియెడు
నెఱుక జాగర మని ♦ యెన్నఁబడె[2]డు
నిల్లెఱింగి మనసు ♦ నింద్రియసమితితోఁ
బొందుపఱచి ధ్యాన ♦ మందు [3]మెలఁచి. ౬౧౧

1. ల్గింటినమసవరూ. 2. బడును. 3. మలచి.

మ. నిలుప న్నిల్వఁగ బాహ్యసంగరతిపై ♦ నిస్సారతం బొంది ని
శ్చలితంబైన మనంబు సర్వవిషయే ♦ చ్ఛల్ వాసినన్ వాసనల్
దొలఁగంగా సకలేంద్రియాంతరితమై ♦ దూరీకృతత్రాసమై
[1]వెలినిన్ లోన మెలంగ నేర్చునదిశీ ♦ విన్ స్వప్నమై యొప్పెడిన్. ౬౧౨

ఆ. వె. వెలిప్రపంచమందు ♦ విస్తరిల్లక పరా
ఙ్ముఖతఁ బొందుకతన ♦ ముఖ్యమైన
మనసు తన్నుఁదానె ♦ మథియించు చందమె
స్వప్న మనఁగఁ దనరు ♦ సత్యనియతి. ౬౧౩

క. ఇటు లభ్యస్తమనం బొక, కుటిలత్వములేక వెలి ని ♦ గుడక తిరంబై
పటుగతి మాయాజాలపు, నటలన్నియు మిథ్యయనెడి♦చందంబైనన్. ౬౧౪

చ. అపుడొకయింతయేని బహి ♦ రాప్తిని నిల్వకసత్యవస్తు వం
దపగతి నొందుచున్న నొక ♦ యాత్మకుఁ దెల్వి జనించు నంతనే
యపరిమిత ప్రపంచ మది ♦ యంతయు మిథ్యయు నాత్మ సత్యమై
యెపుడు కనంగనయ్యె నది ♦ యేకద దాను సుషుప్తియయ్యెడున్. ౬౧౫

చ. సకలము మిథ్యగాఁ గనుచు ♦ సంగముఁ బాసిన నాత్మసత్యమై
వికలతలేక సత్యమయ ♦ విస్ఫురితానుభవానుమోదియై
యొకగతినున్న భావమది ♦ యొప్పఁగఁదాఁ బరసుప్తి నిత్యబో
ధకపరమామృతంబు చవి ♦ దాల్చి తొలంగదు చిత్త మెప్పుడున్. ౬౧౬

క. జీవేశ్వరభావంబులఁ, దావలమగు నాత్మయందుఁ ♦ దవిలి మనంబే
త్రోవలఁ బోవక నిత్యము, భావించుపరంబు బాహ్య♦భావముఁ బాయన్. ౬౧౭

వ. ఇట్లు పురుషోత్తమభావంబుల నుభయాత్మకంబైన చైతన్యంబునం బొంది మనంబు విషయవాసనావిముఖంబై సర్వేంద్రియవ్యాప్తులు మఱచి దేహాభిమానరతిం దొఱంగి, యీషణత్రయదోషరహితంబై విరక్తిమార్గంబున సంసారబంధవిముక్తంబై యాత్మానుభవరసామృతపానంబునం జొక్కి తన్మయంబైన మనంబు స్వతంత్రత వాసి యాత్మపరతంత్రం బగుచుండు, నప్పుడు జీవుండును స్వతంత్రత దొఱంగి యీశ్వరాధీనుండగుచుండ నీశ్వరభావంబు సత్యంబై సర్వమయుండును సర్వగతుండును సర్వకర్తయు సర్వభోక్తయు సర్వ

1. వెలినిన్ లోన సెలంగ.

సంహర్తయునైన పరమేశ్వరునందు మనంబు పరమం బగుట నది తుర్యంబగు నదియెస్వారాట్టనునది యదియె పరమపదంబు అదియె యున్మని యనంబడు నందులోన నేపర్యంతం బాత్మ మనోదృశ్యంబగు నదియె మనోన్మని, యెప్పుడు దృగ్దృశ్య ద్రష్టృభావంబులం బాసి తాఁ దానయై ధ్యానరహితంబైన శివరూపానందంబునఁ జిన్మాత్రంబేకంబైన యెఱుక తానే సత్తామాత్రం బగు నప్పుడు మనంబు కలదు లే దనరాకుండు నది యున్మనియగు నది సర్వనిర్ముక్తంబు గావున దుఃఖధ్వంసియగుట మోక్షం బనం దగియుండుట తుర్యంబది యున్మని, మనోన్మని యను పర్యాయనామంబులఁ జెప్పంబడు నిదియె. సహజంబైన మనంబు సర్వేంద్రియప్రాణ పవనంబులతోడ నందు లీనం బగుట తుర్యాతీతం బగు నమనస్కం బది యజాడ్యనిద్ర యోగనిద్ర యనుపేళ్లం దగియుండు. ౬౧౮

క. నిర్లక్ష్యము[1] దుర్లాక్ష్యము, దుర్లోక్యము వచనమనన [2]దూరీకృతముఁ
నిర్లేప మనుపమంబును, నిర్లవ సంస్పర్శనంబు ♦ నిత్యోత్సవముఁ. ౬౧౯

క. సర్వాతీత మచింత్యము, నిర్వాణము నిర్గుణంబు ♦ నిగమాంతపదా
నిర్వాచ్య మచ్యుతంబును, బూర్వాపరరహిత మఖిల♦పూర్ణం బజముఁ. ౬౨౦

క. మనసును నింద్రియసముదయ, మును బ్రాణాపానగమన ♦ ములు లయ
మొందఁ
మునుకొని ధ్యానధ్యేయము, లును ధ్యాతయు లేక బయలు♦లో నొక టరయఁ.

ఆ. వె. ఘనతరేంద్రియాశ్వ ♦ గణసమాకృష్టము
శ్వాసనిశ్వసనసు ♦ చక్రయుగము
గలమనోరథంబు ♦ గలితాశ్వచక్రమై
విరథమైన రాజు ♦ వివశుఁడగును. ౬౨౧

ఆ. వె. అట్లయగుట యేమి ♦ యనరాని దమనస్క
మాదిమధ్యశూన్య ♦ మంత్యశూన్య
మఖిలశూన్యమగుచు ♦ నంతర్బహిశ్శూన్య
భావమగు నఖండ ♦ కేవలంబు ౬౨3

ము. కలదుఁ లే దనరానిదయ్యును ఘటా ♦ కాశంబు నాకాశముఁ
గలయం బర్వినరీతి నొక్కవిధమై ♦ కాలంబు దేశం బవ

---

1. దాక్షిణ్యా. 2. వాఙ్మనోతీదూర. ముద్రితము.

స్థలుఁ గార్యంబును గర్తృకారణ గురు ♦ త్వంబుల్ లఘుత్వంబు లే
దలరంగా సహజామనస్కపదమం ♦ దానంద సంపూర్ణతఁ. ౬౨౪

ఆ. వె. చెప్పఁజూపరాక ♦ చే తేమిటను లేక
పట్టివిడువరాక ♦ మట్టుగాక
యునికి మనికి లేక ♦ యూన మెన్నఁడుఁగాక
సహజభావ మగు న ♦ జాడ్యనిద్ర. ౬౨౫

ఆ. వె. శిఖినిగప్పురంబు ♦ జీర్ణమైనట్టుల
పాలఁ గలసినట్టి ♦ పాలభంగి
రూపరహితమగుచు ♦ రూఢి నభేద్యమై
జడ్డువాసినది య ♦ జాడ్యనిద్ర. ౬౨౬

క. కడ గనని వార్ధిరీతిని, నెడలేని నభంబుపగిది ♦ నింతిం తనుచుఁ
నుడువఁగరాక తనంతన, నిడుపఱచిన మహిమ యోగ♦నిద్ర యనంగఁ. ౬౨౭

చ. మలయజమందు గంధమును ♦ మ్రాఁకున వహ్ని ఘృతంబు పాలలోఁ
పలఁ జెఱుకందుఁ దీపు తెలు ♦ పన్నెల వీకడ దీని కన్నచోఁ
ప్పలవడకున్నయ ట్లవధి ♦ నందక యుండిన యోగనిద్రయఁ
సలలితనిత్యసౌఖ్య మొక ♦ చక్కఁగనుంగొనఁ బోల దేరికిఁ. ౬౨౮

సీ. వర్ణాశ్రమాచార ♦ వర్తనం బేటికి, నున్మనీభావమిం ♦ పొదవె నేని
యోగతపోనిష్ఠ ♦ లొందంగ నేటికి, నమనస్కసుఖకేళి ♦ యబ్బె నేని
ధర్మవర్తనలందుఁ ♦ దగులంగ నేటి క, జాడ్యనిద్రక్రీడ ♦ జరిగె నేని
నియమవృత్తుల మనో ♦ నిగ్రహం బేటికి, యోగనిద్రారతి ♦ యొదవె నేని

తే. ధ్యానసంధాననిపుణ ప్ర ♦ యాస మేటి
కఖిలపరిపూర్ణుఁడై యెందు ♦ నంటఁడేని
యింద్రియంబుల గుదియింప ♦ నేటికూర్ధ్వ
రేతసుండను హేలాను ♦ భూతుఁడేని. ౬౨౯

వ. ఇట్టి రాజశివయోగసామ్రాజ్య భోగరసామృత పానమత్తుఁడైన మహాపురుషుం డుత్తమోత్తముండును నిత్యముక్తుండునునై ప్రారబ్ధనాశనపర్యంతం బున్మత్తుం డొడల వస్త్రం బుండుం బోవు తెఱుంగని తెఱంగునఁ దనశరీరం బెరువుగా ధరియించి తదీయసుఖదుఃఖంబులు తనకుంగాక నిత్యోత్సవంబున

నణిమాద్యష్టైశ్వర్యసంపన్నుండును సర్వ[1]దేవాంగమయుండును సర్వతంత్రస్వతంత్రుండును సర్వజగత్పూజ్యుండును సాక్షాత్పరమేశ్వరుండునునై యథేచ్ఛాగరిమంబున వినోదించుచు విధినిషేధంబులు నిందాస్తుతులు మానావమానంబు లెఱుంగక శీతోష్ణసుఖదుఃఖాది ద్వంద్వరహితుండై పుణ్యపాపవిముక్తుండై సర్వభూతదయామైత్రీ సమత్వాదివర్తనలచేఁ గ్రీడించుచుండు. ౬౩౦

క. సకలంబు దానెయగుచును, నొకరీతియసంగిరాక ♦ యొదవినసుఖముల్
నొకటియుఁగాదన కనుభూ, తికి నేమియుఁ గడమగాక ♦ దివ్యరతుండై. ౬౩౧

క. ఏ యాశ్రమమున నుండిన, నే యాచారంబు నడువ ♦ నేస్థలి నిలువన్
[2]బాయఁడిల నొండు గోరఁడ, యే యెడ నొకరీతిగాఁగ ♦ నిన్నిటిఁ గాంచున్. ౬౩౨

ఆ. వె. తానకర్తయెందుఁ ♦ దనకెద్దియును లేదు
దైవతంబులైనఁ ♦ దన్నుఁ గొలుచుఁ
గాని యొకరివాఁడు ♦ గాఁ డతఁ డధికుల
కధికుఁ డతఁడె సువ్వె ♦ యరసి చూడ. ౬౩౩

శా. ఏ వేళన్ శమమే హితంబె యెపుడ ♦ య్యింపే సమస్తంబునన్
భావంబొక్కటె యన్నిటన్ దయమె యే ♦ పక్షంబునన్ మైత్రియే
యే వెంటన్ హితమే సుఖాసుఖములందే ♦ మేమి ప్రాప్తించినన్
శ్రీవిభ్రాజితరాజయోగసుఖసం ♦ సిద్ధాత్ముఁడౌ మానికిన్. ౬౩౪

చ. ఇదియది యిందునం దపుడు ♦ నిప్పుడు నా నెడలేక పట్టుటల్
వదలుట లేమి లేక తన ♦ వర్తన లేరికెఱుంగరాక పెం
పొదవి వినోదలీలల మ ♦ హోత్సవముల్ వెలయించుచుండు నా
సదమలమూర్తి పూర్వభవ ♦ సంచితపుణ్య సమాధిపూర్ణుఁడై. ౬౩౫

సీ. సంచారసహితుఁడౌ ♦ సంచారరహితుఁడౌ, నిచ్ఛాప్రవృత్తిచే ♦ నెసఁగు యోగి
భోగాభిరతుఁడౌ వి ♦ రాగానుగతుఁడునౌ, నిచ్ఛాప్రవృత్తిచే ♦ నెసఁగు యోగి
నిద్రాగతుండునౌ ♦ నిద్రాయుతుండునౌ, నిచ్ఛాప్రవృత్తిచే ♦ నెసఁగు యోగి
భుంజానకుండు న ♦ భుంజానకుండునౌ, నిచ్ఛాప్రవృత్తిచే ♦ నెసఁగు యోగి

1. వేదాంగ.   2. బాయఁడునువొండుగోరఁడు.

తే. మౌనధారియుఁ దత్త్వబో ♦ ధానుసారి
విజనవాసియు బహుజన ♦ వ్రజనివాసి
యగుచు నెల్లెనవర్తించు ♦ నంటకుండ
నెందు నిచ్ఛాప్రవృత్తిచే ♦ నెసఁగు యోగి. ౬౩౬

వ. ఇట్లు బహుజన్మపుణ్యపరిపాకంబున ననేకభవకృత తపోధ్యాన భక్తియోగనియమ వ్రతాచరణఫలంబున సాక్షాత్పరబ్రహ్మమూర్తియైన శ్రీసదానంద సద్గురురాయ పట్టాభిషేకశేఖరకరుణావలోకనామృత స్పర్శనామాత్రలబ్ధామనస్క సంపూర్ణసమాధిసుధార్ణవ మధ్యవిహరణవినోదనుండును నిత్యతృప్తుండగు మహాయోగిపుంగవుండు సాక్షాన్మహేశ్వరుం డఖిలజగత్పూజ్యుండునునై యగ్నిభంగిఁ బరమపవిత్రుండును సూర్యునిరీతి స్వప్రకాశుండును సాగరునివలె నతిగాంభీర్యుండును ఆకసంబు పోలుపున సర్వవ్యాపకుండును సంపూర్ణశశివిధంబున నతిశాంతుండై సర్వజనసేవ్యుండునునై నిత్యోత్సవుండునగుచు వినోదించుచుండు. ౬౩౭

మ. అతఁడే భూమిని నుండు నాస్థలమె పు ♦ ణ్యక్షేత్ర మాయోగి పా
దతలా[1]ంబుప్రకరంబు లభ్రతటినీ ♦ ధారాపమో బంధువుల్
[2]హితబుద్ధిన్నెవరా మహోత్తమునకే ♦ యేరీతి నర్పించినన్
సతతంబున్ హరిశంకరాది సురపూ ♦ జల్ గా లభించున్ సిరుల్. ౬౩౮

వ. ఇట్టి మహాయోగసిద్ధుండైన పుణ్యతముండు సంపూర్ణకళాసమగ్రుండతిమృదుళదేహుండును సుందరనయనుండును నల్పాహారుండును నల్పవిణ్మాత్ర విసర్జనుండగుచు నతిగోప్యవర్తనముల నేరికే ననిర్దేశ్యుం డగుచుండునట్టివాఁడు సాక్షాత్సదానందమూర్తియగు నిది నాకన్నంత సెప్పితి నింతయు నీవిలాసంబెకదా అభవ శంకర పరమేశ్వర సదాశివ పార్వతీరమణ మహాలింగ గురుమూర్తి నీకు నే నమస్కరించెద నవధరింపవే యని సనత్కుమారుండు శివునితో మఱియు నిట్లనియె. ౬౩౯

మత్త. దేవదేవమహేశసన్ముని ♦ దివ్యమానసపద్మ సం
భావితాకృతి భక్తపాలన ♦ భద్రకీర్తి దయామతీ

1. పాదతలార్ద్రాంబువులెంచ. ముద్రితము.
2. హితబుద్ధిన్యవరా. తాళపత్రము. హితులైనెవ్వరునా. ముద్రితము.

సేవకౌఘవిదూరవారిత ♦ చిత్తసంభవదేహ ని
న్నేవిధంబున సన్నుతింపఁగ ♦ నెంతవాఁడను మ్రొక్కెదన్. ౬౪౦

లయగ్రాహి. భద్రముగ నిన్మది న ♦ నిద్రత భజించిన ను
పద్రవము డిందియల ♦ భద్రగతిఁ జెందున్
రుద్రకరుణారస స ♦ ముద్ర[1]మహనీయతుహి
నాద్రితనయాహృదయ ♦ ముద్రితసురూపా
అద్రి(వరచా)ప త్రిపు ♦ రద్రుదవకోప ముర
జిద్ద్రుహిణముఖ్య సుర ♦ హృద్రథవిహారా
క్షుద్రమలకలభ్యుఁడవు ♦ సద్వ్రతులహృత్కమల
ముద్రికలెయిండ్లు సుఖ ♦ నిద్రలకు నీకున్. ౬౪౧

తే. అతిదయామతి [2]నీవు న ♦ న్నడుగు టెల్ల
నఖిలలోకాభినుతి నాకు ♦ నందఁ జేయు
కొఱకుఁ గా [3]దేని వేడ్కతోఁ ♦ గోరి యిట్టు
లడుగు టెక్కడ మ్రొక్కెద ♦ నవధరింపు. ౬౪౨

వ. అని సనత్కుమారుండు బహుప్రకారంబుల సంస్తుతించిన సంతుష్టుండై కరుణావలోకంబున నతని వీక్షించి శివుం డిట్లనియె. మహాత్మా నీవు బ్రహ్మమానసపుత్త్రుండవు బ్రహ్మనిష్ఠాగరిష్ఠుండవగుట నీతోడిగోష్ఠి వినోదం బభీష్టంబుగాఁగ మే మడిగినంత కధికంబుగా వివరించిన భవదీయానుభవ వాగమృతధారలు మన్మానసోల్లాసం బొనరించె. నీయితిహాసంబు సకలభువనప్రసిద్ధంబై లోకోపకారం బయ్యెడ[4]మని దీవించి యతనిచే మ్రొక్కులుం గైకొని యుమాసహితుండై కామారి యథేచ్ఛనరిగె నతండు ననేక మునిగణసమేతుండై యిచ్ఛాప్రవర్తనమున నుండె నని భీష్ముం డయ్యుధిష్ఠిరునకెఱుఁగం జెప్పి యిట్లనియె. ౬౪౩

శా. ఈ తాత్పర్యము బుద్ధినిల్పి మదిలో ♦ నేకోరికల్ లేక సం
ప్రీతిన్ యోగము నభ్యసింపుము మహిం ♦ బెంపొంది నిత్యోత్సవో
పేత శ్రీమహనీయరాజ్య విభవా ♦ భిప్రాయభోగైక వి
ఖ్యాతిన్ ధాత్రి బొగడ్తఁగాంచు సుజన ♦ గ్రాహ్యుండవై ధర్మజా. ౬౪౪

1. హిమాద్రితుహి. ముద్రితము. 2. దన్ను నీవ. వ్రాఁత.
3. "దని నిమెటుకోరి' యిట్లడ మ్రొక్కె". వ్రాఁత. 4. య్యెడుమని. తాళ.

క. ఏ చూపులయెడఁ బోవక, నీ చూపలపరపు[1] నియమి ♦ తేంద్రియగతిచే
నా చతురత ప్రాపించెదు, సూచితముగ బ్రహ్మపదము ♦ [2]చౌరవె మహాత్మా.

ఆ. వె. గోప్యములకుఁ బరమ ♦ గోప్యమీ యర్థంబు
కష్ట మతులకీకు ♦ మిష్టనియతి
భక్తిరతులకిమ్ము ♦ ఫలియించు శీఘ్రంబు
విమలభూమినిడిన ♦ విత్తుభంగి. ౬౪౫

వ. అని భీష్ముం డుపదేశించిన యుధిష్ఠిరుండు నిస్సంశయుండై యద్భుతరసావేశపరవశుండగుచుఁ గించిదున్మీలితబాష్పలోచనుండును బులకాంకితతనుండునగుచు నాత్మానుభవసుఖపరాయణుండై కొంతతడవు ప్రమాన్పడియుండి లేచి సప్రదక్షిణంబుగా నతనికి సాష్టాంగ దండప్రణామంబు లొనర్చి ముకుళితహస్తయుగళుండై యిట్లనియె. ౬౪౬

సు. జపమో దానమొ యాగమో నియమమో ♦ సత్యంబో సద్గోష్ఠియో
దపమో యోగమొ తీర్థయాత్రలో హరి ♦ ధ్యానంబో యేపుణ్యమో
యెపు డే పూర్వభవంబునం దెచటనో ♦ [3]యేంజేసి యీభూమియం
దిపుడీరూపున గంటి ముక్తిఁగృప నీ ♦ వియ్య న్నదీనందనా. ౬౪౭

సీ. నీ కృపామృతవృష్టి ♦ నిండఁ గల్గఁగఁగదా, కర్మసంతాపాగ్నిఁ ♦ గడవఁగంటి
నీ వాగ్రసాయన ♦ సేవనంబునఁగదా, భవరోగదుఃఖముల్ ♦ పాయఁగంటి
నీ పదాబ్జధ్యాన ♦ నిధి గల్గఁగాఁగదా, యజ్ఞానదారిద్ర్య ♦ మడఁపఁగంటి
నీ మూర్తిదర్శనో ♦ ద్దామ నావనుగదా, కలుషవారాశినిఁ ♦ గడవఁగంటి
తే. నీదు తత్త్వార్థబోధంబు ♦ నిఖిలసంశ
యంబుఁ దొలఁగింపఁ బరమంబు ♦ నద్వయంబు
పూర్ణ మానందరూపంబుఁ ♦ బొందఁగంటి
నీకు మ్రొక్కెదఁ గరుణింపు ♦ నిర్మలాత్మ. ౬౪౮

వ. అని ధర్మసుతుం డతని బహుప్రకారంబులు ప్రణుతించి పునః పునః ప్రణామంబులుం జేసి యతనిచేత ననుజ్ఞాతుండై సహోదర ద్రౌపదీ కృష్ణసమేతుండై యా భీష్మునవలని ప్రశంస లన్యోన్య సంభాషణంబులు సేయుచు హస్తిపురంబుఁ బ్రవేశించి రత్నసింహాసనాసీనుండై రాజ్యంబు సేయుచు

1. మెడల. 2. చౌరవ. వ్రాఁత. 3. ఇది వాడుకలోఁ గలదు.

సుఖంబుండెనని సూతుండు శౌనకాదుల కెఱింగించిన విని వార లా సూతుం బ్రస్తుతించి యతనికడ గోష్ఠీవినోదంబులం బ్రొద్దుపుచ్చుచుండి రంత. ౬౫౦

వన. దేవవర మౌళిమణి ♦ దీపితపదాబ్జా
సేవకజనావన వి ♦ శేషకరుణాఢ్యా
పావనమునీంద్రపతి ♦ భావిత శుభాంగా
కేవల చిదాత్మక య ♦ కించన మనోజ్ఞా. ౬౫౧

కాంతి. పంచభూతవిభ్రమప్ర ♦ పంచకల్పనాదికో
దంచితక్రియానుకూల ♦ హర్షమూర్తిధారిన
క్తంచరారి శౌరిసూరి ♦ కల్మషాపహారిని
ర్వంచితాత్మభక్తముక్తి ♦ వర్ధనాఢ్యసత్కృపా. ౬౫౨

మాలిని. సకలభువనరక్షా ♦ సజ్జనానందదక్షా
సకలుషరిపుశిక్షా ♦ సర్వనిర్మాణదక్షా
ప్రకటసుగుణపక్షా ♦ భక్తదాక్షిణ్యవీక్షా
స్వకరసుఖదిదృక్షా ♦ సర్వభక్తాఘమోక్షా. ౬౫౩

గద్య: ఇది శ్రీమదద్వయబ్రహ్మవిద్యా రహస్యావబోధన నిపుణతాధురీణ సాక్షాన్మహేశ్వర శ్రీసదానందసద్గురురాయ పట్టభద్రకరుణాతరంగిణీ రంగత్తుంగాభంగ తరంగహేలాందోళిత హంసడింభాయమానేశ్వరాన్వయసంభూతేశ్వరభట్టతనూజ ఫణిభట్టప్రణీతంబైన పరతత్త్వరసాయనంబను మహాకావ్యంబునందు రాజయోగమాహాత్మ్యంబును పూర్వోత్తరయోగవిభాగంబు (ల)క్ష్యత్ర యలక్షణంబును కారణాచార్య మహత్త్వసంకీర్తనంబును, ఉన్మన్యవస్థాలక్షణంబును పంచవిధావస్థలును అమనస్కవిధంబును యోగసిద్ధుని వృత్తులు నను వార్తలంగలిగి రాజయోగ ప్రకరణంబు పంచమాశ్వాసము సర్వసంపూర్ణము. ౬౫౪

సర్వం శ్రీఅవధూతసద్గురు బ్రహ్మార్పణమస్తు.

—శ్రీ శ్రీ శ్రీ—

GOVERNMENT ORIENTAL MSS. LIBRARY
20 OCT 1943
TRIPLICANE P.O.